ఈ ఉత్తర జిల్లాల ప్రధమ వార్షికోత్సవం సభ 1919 అక్టోబరు నెలలో కాకినాడ యందును, 1920వ సంవత్సరం అక్టోబరు నెలలో విశాఖపట్టణం అందును జరిగినది. ఈ సభలో వార్షిక సభలు ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క జిల్లాలో జరపుచుండవలిసిందిగా తీర్మానించిరి. 1922వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో గుంటూరులో జరిగిన వార్షిక సభలలో ప్రతీ సంవత్సరం వార్షిక సబలు ఫిబ్రవరి నెలలో జరపడానికి తీర్మానించారు. ఈ ఉత్తర జిల్లాల ఫెడరేషన్ అప్పటికప్పుడే కార్యస్థానము రాజమండ్రిలో ఏర్పాటు చేసి అందలి పనులు కాకపర్తి సత్యనారాయణగారు నిర్వహించుటకు నిర్ణయించారు. అలాగే రెండు ఫెడరేషన్‌లు కొంత కాలం విడివిడిగా సమావేశములు, ప్రచార కార్యక్రమములు నిర్వహించుతూ వస్తున్నారు. దక్షిణ భారతదేశమునకు జాయింట్ జనరల్ సెక్రటరీగానుండిన టి. రామచంద్రరావుగారు ఈ రెండు ఫెడరేషన్‌లు ఏకమై ఉండినచో ఎక్కువ పనిచేయుటకు వీలు అగునని సలహానిచ్చిరి. వీరి సలహా ప్రకారం సెంట్రల్ డిస్ట్రిక్ ఫెడరేషన్ వార్షిక సభలు 1927 సంవత్సరం ఆగష్టు నెలలో జరిగినప్పుడు రెండు ఫెడరేషన్‌లు కలుపుటకు ఆ సభలో తీర్మానమయ్యెను. అలాగే 1927 సంవత్సరం బెజవాడ పట్టణమందు జరిగిన విషేష సభలు రెండు ఫెడరేషన్‌లు కలుపుటకు అది ఆంధ్రా ఫెడరేషన్ అను పేరుతోను ఉండుటకు, దాని ప్రధాన కార్య స్థానము బెజవాడలో నుండుటకు నిర్ణయించి తీర్మానించిరి. అప్పుడు ఉత్తర జిల్లాల నుండి కార్యదర్శి, మధ్య జిల్లాల ఫెడరేషన్ నుండి సహాయ కార్యదర్శి ఉండుటకునూ తీర్మానించారు. ఆవిధముగా 1927 సంవత్సరం నవంబరు నెలలో రెండు ఫెడరేషన్‌లు ఏకమయ్యెను. దీనికి ఎ.ఎస్. రాజ గోపాలయ్యంగారు కార్యదర్శి అయినారు. అంతవరకు సెంట్రల్ ఫెడరేషన్‌కు అధ్యక్షులుగా నున్న కె. బ్రహ్మశాస్త్రి గారు సహాయ కార్యదర్శి అయ్యారు. ఎమ్. వెంకటరావు గారు, కె. నరసింహ శాస్త్రిగారు లాడ్జి ఆర్గనైజర్లుగా తెలుగు దేశ మందు పర్యటించారు. కాకపర్తి సత్యనారాయణ గారు రాజమహేంద్రవరం నుండి కార్యస్థానము పనులు చూస్తూ ఉండేవారు.ఆకాలమున దివ్య జ్ఞాన సమాజ మందు అత్యంత భక్తిశ్రద్ధలు కలిగి తమ వారి ధనమును, కాలమును సమాజానికై వినియోగించిన ప్రభుత్వ ఉద్యోగులు పలువురు కలరు. వారిలో టి. రామచంద్రరావు గారు పించను జడ్జి, వావిలాల శివ అవధానులుగారు ఫించను జడ్జి, వేలమూరి వేంకట సుబ్బారావు గారు సబ్‌జడ్జి, మన్యం వెంకటరామయ్య గారు జిల్లా మునసబు, ఎ.ఎస్ రాజగోపాలయ్యంగారు

అసిస్టెంట్ ఇంజనీరు, ఎస్. శేషాద్రి అయ్యరు అసిస్టెంట్ ఇంజనీరు, కె. శ్రీనివాస అయ్యంగారు అసిస్టెంట్ ఇంజనీరు పార్థసారధి, అయ్యంగారు అసిస్టెటంట్ ఇంజనీరు, మంత్ర ప్రగడ నరసింహ పంతులు గారు డిప్యూటి కలక్టెర్ పల్లం భోగప్పయ్య గారు డిప్యూటి కలెక్టర్ ఎమ్. అప్పారావు పంతులు గారు డిప్యూటి కలక్టెర్, యు. పార్వతీశం గారు, కె.ఎల్. నరసింహ మూర్తి గారు, స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్లు, కృష్ణమూర్తిగారు, నైజాం కళాశాల ఉపాధ్యాయులు, పెద్దిభట్ల సుబ్బారాయుడు గారు, సి.ఆర్. పార్ధసారధి అయ్యంగారు, హట్టి శంకరరావు గారు, తుమ్మలపల్లి గోపాల కృష్ణమూర్తి గారు, సోమంచి సీతారామయ్య గారు, గుంటూరు వేంకట సుబ్బారావు గారు న్యాయవాదులు, లక్ష్మయ్యనాయుడు వర్తకులు, ఇలా ఎందరో ప్రోత్సాహంతో ఆంద్రా ఫెడరేషన్‌లో దివ్యజ్ఞానం ఉరుకులు పరుగులుతో పోవుచుండెను. ఆంద్రా ఫెడరేషన్‌లో 1928 సంవత్సరం ప్రారంభం 531 సభ్యులుండగా ఆ సంవత్సరాంతమునకు 878 సభ్యులైరి.

కానీ ఇదే రీతిగా చిరకాలము సాగలేదు. జగద్గురువు జిడ్డు కృష్ణమూర్తిగారు ద్వారా లోకహితవు భోదించునను నమ్మకం సభ్యుల్లో వ్యాపించెను. కృష్ణమూర్తి గారు సంఘములు, నిర్మాణములు ప్రతిబంధక ములని చెప్పుట వలన దానితో దివ్య జ్ఞాన సమాజమందు అత్యంత ఉత్సాహం కలవారు ఈ సమాజమును వదలి వెళ్ళినారు. ఈ సర్కారు జిల్లాలో పెద్దలిచ్చిన ఉత్సాహంతో సమాజ మును నడుపువారు అగు యువజనులు తాడిమేటి సూర్య కుటుంబ శాస్త్రిగారు, పుణ్యమూర్తుల తమ్మిరాజుగారు సోమంచి లింగయ్య గారు, కాకపర్తి సత్యనారాయణ గారు, అయ్యంకి వెంకట రమణయ్య గారు వంటి వారు కలరు గాని మధ్య జిల్లాలలో సమాజం నడుపువారు దగ్గిరి.

1932వ సంవత్సరం అక్టోబరు నెలలో ఆంద్రా ఫెడరేషన్ వార్షిక సభ బళ్ళారి సన్మార్గ లాడ్జి యందు సిఆర్ పార్ధసారధి గారు అధ్యక్షతన జరిగెను. ఆ సభలోనే ఆంద్రా ఫెడరేషన్ తిరిగి రెండు ఫెడరేషన్‌లుగా విభాగమగుటకును, దేనికది ఆర్థిక స్వతంత్ర్యం కలుగుటకు తీర్మానించబడెను. అప్పటి నుండి ఆంద్రా సర్కారు ఫెడరేషన్, సెంట్రల్ జిల్లాల ఫెడరేషన్‌లు ఏర్పడి పనిచేయుచున్నవి.

సర్కారు జిల్లాల ఫెడరేషన్‌కు మొదటి కార్య స్థానము రాజమహేంద్రవరంలో ఉండి కాకపర్తి సత్యనారాయణగారే లాడ్జి ఆర్గనైజరు గాను, సహాయ కార్యదర్శి గాను ఉండి కార్యక్రమములు చేస్తూ వచ్చిరి. ఫెడరేషన్‌కు స్వంత భవనం లేదు. ఆంద్రా సర్కారు ఫెడరేషన్ ప్రధాన కార్యస్థానము శాశ్వతంగా "గుడివాడ"లో నుండ వలెనని తుమ్మలపల్లి గోపాల కృష్ణమూర్తి గారు గుడివాడలో వారి స్వంత స్థలమందు రమారమి 25000 రూ॥ వెచ్చించి ఒక పెద్ద భవనమును, అంతరంగ శాఖకు భవనంపైన ఒక పెద్దగది కట్టించి ఇచ్చిరి. అట్లు 1941వ సంవత్సరంలో సర్కారు ఫెడరేషన్‌కు నిలకడగా ఒక స్వంత భవనం లభించెను. అప్పుడు అంతర్జాతీయ నాలుగవ అధ్యక్షులైన "జనరాజదాస గారు" గృహప్రవేశమహోత్సవం గావించిరి. కార్యదర్శిగాని మరొకరు గాని గుడివాడను ప్రదాన కేంద్రంగా పెట్టుకొని దివ్య జ్ఞానమును, దివ్య జ్ఞాన సమాజమును అభివృద్ధి పరచుటకు వీలు అగునట్లు వారి నివాసమున ఒక భవనం కూడా ఆ ఆవరణలోనే గోపాలకృష్ణమూర్తి గారు కట్టించి ఇచ్చిరి. ఈ భవనంను ఇచ్చినప్పుడు దీనిని సజీవమైన కేంద్రంగా చేయుట మనసార కోరిరి కాబట్టి రమారమి 500 రూ॥ ఖర్చు చేసి గ్రంధములను, బల్లలను, తివాచీలను కృష్ణమూర్తిగారు ఏర్పాటు చేసిరి. అంతకు ముందే ఈ ఫెడరేషన్‌కు టి. రామచంద్రరావు గారు తమ పుస్తక బాండారమును అప్పగించిరి. ఆయన భార్య "రాగమ్మ" పేర పుస్తక భాండారం అడయారునందు ఏర్పాటు చేసిరి. దానిని సర్కారు ఫెడరేషన్‌కు అప్పగించినప్పుడు ఆ పుస్తకములను, బీరువాలను రాజమహేంద్రవరం తీసుకువచ్చి ఆ లాడ్జిలో పెట్టిరి. గుడివాడకు ఫెడరేషన్ స్వంతభవనం రాగానే దానిని గుడివాడకు చేర్చిరి. కృష్ణ మూర్తిగారు ఆయనకు చెందిన ఈ ఆస్తులు ఇచ్చుటయే గాక ఆయన భార్య దుర్గమ్మగారు ధర్మార్థ ఏర్పాటు చేసిన ట్రస్టునుండి వచ్చు కొంత ధనమును గుడివాడలో ఉపనిషద్విద్యా వ్యాపకమునకు ఈ ఫెడరేషన్ యాజమాన్యమున వెచ్చింపబడునట్లు ట్రస్టు ఏర్పాటు చేయించిరి. కృష్ణమూర్తిగారి ఇచ్చిన ఈ సంపదను సర్కారు ఫెడరేషన్ సంతోషముతో గైకొని తమ కృతజ్ఞతను

సూచించుటకు అందుకు పూర్వము ఫెడరేషన్ నిబంధనల ప్రకారం అధ్యక్ష పదవి లేకపోయినను ఆస్థానము కల్పించి కృష్ణమూర్తి గారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి. అప్పటి నుండి సర్కారు ఫెడరేషన్‌కు అధ్యక్ష స్థానం ఏర్పడి అనేక మంది అధ్యక్షులుగా కొనసాగుతూ వస్తున్నారు.

కాని అనుకొనిన వైభవంగాడి మీదకు రాలేదు. కృష్ణమూర్తి గారు కాలంచేసిరి. తరువాత చిట్టమూరి సుబ్బరామయ్యగారు కొంత కాలం అక్కడ ఉండి కృషి చేసిరి. కాకపర్తి సత్యనారాయణ గారు కూడా కొన్ని రోజులు ఉండిరి. కాని వారి కృషికి తగిన ఫలితం కనపడలేదు. గుడివాడ పట్టణమే దివ్యజ్ఞాన సమాజంనకు విముఖత కలిగినదని, ఫెడరేషన్ ఈ భవనం స్వీకరించుట వలన అనవసరమగు ఖర్చులు కలుగుట తటస్తించెనని ప్రయోజనం లేదని కొందరు తలచిరి. తరువాత ఫెడరేషన్ కార్యదర్శిగా తాడిమేటి సూర్య కుటుంబశాస్త్రి గారు ఉన్న స్వల్ప కాలంలో దీని ఉద్ధరణకు పూనుకొనిరి. రాజనిధి అను పేర తమ స్వంత భవనమును, వేయి రూపాయలు ఇచ్చి భవనం ప్రక్క అమ్మకమునకు వచ్చిన ఒక చిన్న ఇల్లు కొని ఫెడరేషన్ ఆస్తికి చేర్చిరి. కుటుంబశాస్త్రిగారు ఈభవనం సమీపంలోనే భోజనశాలను విద్యార్థి వసతి గృమంను, దివ్యజ్ఞాన దీపిక ముద్రాలయంను నెలకొల్పి సంకల్పించారు. కాని అవి సంకల్పముగా నుండగానే ఆ పదవి నుండి తొలగిరి. కుటుంబశాస్త్రిగారు తరువాత ఇక్కడ ఆస్తులు గురించి శ్రద్ధ చేసిన వారు మల్లవరపు వేంకట రమణయ్యగారు, ఆయన ఉద్యోగమునుండి పించను పుచ్చుకొని సహాయ కార్యదర్శిగా గుడివాడకు వచ్చిరి. కాని కొన్ని అభిప్రాయ బేదాలు వచ్చుటచే ఆయన అక్కడ నుండి వెళ్ళిపోవుట జరిగినది. చిట్టమూరి కృష్ణయ్య పంతులుగారు ఫెడరేషన్ కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయన గుంటూరులో నుండి స్వయంగా చూచుకొనిరి. సోమంచి సీతారామయ్య గారు, గుంటూరు వేంకట సుబ్బారావు అవసరాల రామారావు గారు కార్యదర్శిలుగా నున్నప్పుడు కాకపర్తి సత్యనారాయణ గారే తమ ప్రచారం పని సొమ్ముల జమ, ఖర్చులను తాము కాపురమున్న పట్టణమునుండియే నిర్వహించుచూ వచ్చిరి. హనుమంతరావు గారు, వెంకటచలం గారు కార్యదర్శిలుగా ఉండే ఈ జమా ఖర్చుల నిర్వహణము క్రమముగా గుంటూరు నుండి రాజమహేంద్రవరం నుండి చేసిరి.

సముద్రమునకు పోటు పాటు ఉన్నేట్లే మన ఫెడరేషన్‌కు పోటు పాటు కల్గినది. 1931 వరకు పోటు వచ్చి అప్పటి నుండి పాటు ప్రారంభించినదని చెప్పవచ్చును. ఈ పాటు సమయమున నిరుత్సాహము పడక ఫెడరేషన్‌ను నడుపువాని వచ్చిన వారిలో నలుగురును ప్రధానులుగా చెప్పవచ్చును. ఫెడరేషన్‌ను చాలా సంవత్సరములు కార్యదర్శిగాను, కొన్ని సంవత్సరములు అధ్యక్షుడిగాను ఉండి తాము చేసిన త్యాగమును కూడా బైటకు కనబనీయక నిరాడంబర జీవితంగడుపుచు తమ సర్వస్వము దివ్య జ్ఞాన సమాజమునకు ధారపోసిన గుంటూరు సుబ్బారావు గారు, ప్రభుత్వ ఉద్యోగమునకు రాజీనామా చేసి తమ జీవిత మంతయు దివ్య జ్ఞాన సమాజ సేవకు వినియోగించిన కాకరపర్తి సత్యనారాయణ గారు, పిలిచిన చోటనకు రాననక తమ స్వతం పనులను సైతం నిలుపుకొనుచు వెళ్ళి మనో రంజకముగా ఉపన్యాసములిచ్చి సభ్యులకు ఉత్సాహము కలుగచేసిన కేశవరపు కామరాజు గారు, సోమంచి లింగయ్యా గారు, వీరి తరువాతనే తక్కిన వారని చెప్పవచ్చును.

తెలుగు మాట్లాడే ప్రాంతాలైన రాయలసీమ, కోస్తా ఆంధ్ర, తెంగాణ ప్రాంతాలలో గల రెండు ఫెడరేషన్‌లు రెండుసార్లు కలిసి రెండుసార్లు విడిపోవుట జరిగెను. 1959వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో రెండు ఫెడరేషన్లు కలిసి తెలుగు ఫెడరేషన్ అను పేరుతో పునర్నిర్మాణము కాబడెను. మరలా చిత్తూరులో జరిగిన ఫెడరేషన్ మహాసభలలో 16-3-63 తేదిన రెండు ఫెడరేషన్‌లు విడిపోయి ఒకటి తెలుగు ఫెడరేషన్‌గాను, మరొకటి రాయలసీమ ఫెడరేషన్‌గాను వ్యవహరిస్తూ పనిచేస్తూ వస్తున్నాయి. ఇది 1959వ సంవత్సరం వరకు జరిగిన తెలుగు ఫెడరేషన్‌కు సంబందించిన చరిత్ర.

1959వ సంవత్సరంలో కీ॥శే॥ వేమూరి శ్రీనివాసరావు గారు వ్రాసిన ఆంధ్రా సర్కారు, రాయలసీమ ఫెడరేషన్‌ల చరిత్ర ఆధారంగా.....

**కె.ఎస్. రామచంద్రరావు, తెలుగు ఫెడరేషన్ అధ్యక్షులు**

# ఆంధ్రదేశములో దివ్యజ్ఞాన సమాజోద్యమ చరిత్ర



ఆంధ్ర ప్రదేశములో – ఆదిస్థాపకులు : కీ.శే॥ శ్రీ గుంటూరు వేంకట సుబ్బారావు

దివ్యజ్ఞానసమాజము 1875 సంవత్సరము నవంబరు 17వ తేదీని న్యూయార్కు నగరములో స్థాపింబడినది. అమెరికా వాస్తవ్యుడు కల్నల్ ఆల్కాట్, రష్యా దేశస్థురాలు మేడం బ్లవట్స్కీ అను ఇద్దరును కొందరు మిత్రుల సహాయముతో ఈ సమాజమును స్థాపించిరి. అది మొదలు, పరమ భక్తులయిన ఆ యిద్దరు మహనీయులు తమ జీవితమునంతయు ఈ సమాజం కొరకు ధారపోసి, నిద్రాహారముల నెరుంగక, నిందా స్తుతులను లెక్కచేయక ఆమరణాంతము పనిచేసిరి.

జాతి, మత, కుల, వర్ణ, లింగాది భేదములు లేని విశ్వసోదరత్వమును ప్రపంచములో నెలకొల్పటమే ఈ సమాజము యొక్క మూడు ఉద్దేశములలో మొదటి ఉద్దేశము, ప్రపంచమునందలి మతలములన్నియును మానవ ఆధ్యాత్మికపురోవృద్ధికి తోడ్పడుటకు ఉద్దేశింపబడినవే. ఉన్నది ఒక్క సత్యము. ఆ సత్యము ఆయాదేశకాలములకు అనుకూలముగ, జనులకు ఆచరణయోగ్యముగునట్లు భిన్నరూపములలో బోధింపబడినది. ఆ సత్యమును తెలిసికొన్నయెడల లోకములో మతవైషమ్యములు, మతమునందు అపనమ్మకముపోయి, శాంతి నెలకొని, జనులలో పారమార్థిక చింత వృద్ధి యగును. కనుక అన్ని మతములను తత్వశాస్త్రములను పరిశోధించి వానిలోని సత్యమును తెలిసికొనుట రెండవ ఉద్దేశము. మనుష్యుని లోను ప్రకృతిలోను ఇంద్రియములకు శక్తులనేకమున్నవి. ఆశక్తులను తెలిసికొని ఉపయోగించుట మూడవ యుద్దేశ్యము.

ఈ మూడు ఉద్దేశములను జాగ్రత్తగా పరీక్షించి చూచిన యెడల, ఆ కాలమున లోకములో ప్రబలియుండిన నాస్తికత్వమును పోగొట్టి ఆస్తికత్వమును బలపర్చి, అదివరకు, విరోధముల పైన ఆధారపడియుండిన నాగరికతకు బదులు మైత్రి, ప్రేమ, సహకారముల పైన ఆధారపడిన క్రొత్త నాగరికతకు దారి తీయుటకును ఈ సమాజము స్థాపించబడెనని విశదమగును.

ఈ సమాజములో చేరదలచిన వారు తమ మతమును గాని తమ అభిప్రాయములను గాని వదులుకోనక్కర లేదు. ఏ యొక్క సిద్ధాంతమునకు కట్టుబడి యుండనక్కర లేదు. ఇన్ని భేదము లెన్నియున్నను వానిని అర్థము చేసికొని, గౌరవించి, అందరును మైత్రితో

మెలుగుటకు, భేదములతో గూడిన యేకత్వమును నెలకొల్పుటకు, భేదములన్నిటిని ఉపయోగించి ఒక సమరసతను కల్పించుటకు ఈ సమాజ సభ్యత్వము సహాయపడును. ఈ సమాజము యొక్క ప్రధాన కార్యస్థానము 1879 సం!! ఆరంభములో న్యూయార్కు నుండి బొంబాయి నగరమునకు మార్చబడి, అక్కడనుండి 1882 సం॥ డిసెంబరులో మద్రాసు దగ్గర అడయారుకు మార్చబడి ఇప్పటివరకు అక్కడనేయున్నది(ఇప్పుడు అడయారు మద్రాసు నగరములో చేరిపోయినది).

కల్నల్ ఆల్కాటు, మేడమ్ బ్లావట్స్కి ఎక్కడకు వెళ్ళినను ప్రజలు బ్రహ్మాండముగ ఆదరించి గౌరవించిరి. అన్ని మతములకు చెందిన గొప్ప పండితులు వారిని సత్కరించిరి. బంగాళాలో గొప్ప హిందూ పండితులు కలనల్ ఆల్కాటు గారికి ఉపనయనము చేసి బ్రహ్మోపదేశము గావించిరి. ఆ కాలములో లోకము నందు ప్రబలియుండిన పాశ్చాత్య భౌతికవాదమునకు ఈ ప్రచారము గొడ్డలి పెట్టు అయి ఎవరి మతమునందు వారికి నమ్మకము కలిగి అన్ని మతములు నిద్రనుండి మేల్కొనినట్లు పునరుజ్జీవము నొందెను. ఈ ఉద్యమము ప్రపంచమున అన్ని మూలల వ్యాపించుచు రాగా, మానసిక వాతావరణములో సోదరభావము బలపడి క్రమముగా సకల లౌకిక వ్యవహారములలోను అన్ని దేశముల మధ్య ఐకమత్యమునకు పరస్పర సహకారమునకు మార్గమేర్పడినది.

ప్రయాణ సౌకర్యములు ఇప్పుడున్నంత ఎక్కువగాలేని ఆ రోజులలో, భారతదేశపు శీతోష్ణస్థితికిని, ఆచారములకును, సౌకర్యములకును అలవాటులేని సమాజస్థాపకులు ఈ దేశములో సంచారము చేయుటకు ఎంతశ్రమపడిరో, ఎంత త్యాగముచేసిరో చెప్పనక్కరలేదు. వారిద్దరును జీవన్ముక్తులైన మహర్షుల అంతరంగ శిష్యులు. "సమదు:ఖ సుఖ:స్వస్థ: సమలోష్టాశ్మకాంచన:" అయిన

యోగులు అగుట చేత, సమాజమును వ్యాప్తి చేసి తద్వారా లోక కల్యాణము చేకూర్చిరి.

సమాజ స్థాపకులు భారతదేశమునకు వచ్చిన కొద్దికాలములోనే ఎ.పి.సిన్నెటు అనే "పయొనీరు" పత్రిక సంపాదకుడు వారికి శిష్యుడై, వారిద్వారా హిమాలయాశ్రమ వాసులగు ఇద్దరు మహర్షుల కటాక్షమును పొంది వారినుండి ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా గ్రహించిన సత్యములను చేర్చి 'ది ఈసోటెరిక్ బుద్ధిజం', 'ది అక్కలు వరల్డ్' అను పుస్తకములను వ్రాసి ప్రచురించెను. దివ్యజ్ఞాన వాఙ్మయమున ఇవి మొదటి గ్రంథములు. దామోదర కె.మావంకర్ అను మహారాష్ట్ర యువకుడు స్థాపకులకు అండగా నుండి పనిచేసి 1885 సం॥ ఫిబ్రవరి 23 తేదీని అడయారు నుండి టిబెట్టు ప్రాంతములోని ఋషి ఆశ్రమమునకు వెడలిపోయెను. ఈయన చలువరాతి ప్రతిమ అడయారు కార్యాలయములో 1956 సం॥ డిసెంబరు 25 తేదీని ప్రతిష్ఠింపబడినది. స్థాపకులు ఆ కాలములో సహాయమొనర్చిన భారతీయుల పేర్లన్నియు నుదహరించుటకు ఈ వ్యాసములో అవకాశము చాలదు. వారిలో ఆంధ్రుల పేర్లు సందర్భమును బట్టి ఉదహరింపబడును. ..

క.ఆల్కాటు, మేడం బ్లవట్స్కీ వేసిన పునాది పైన డా॥అనిబిసెంటు మొదలైన మహానుభావులు బలమగు మందిరమును నిర్మించిరి. 1891 సం॥రము మేనెల 8 తేదీని బ్లవట్స్కీ గారు పరలోక గతులైనపుడు ఆమె స్థానమున ఆధ్యాత్మ విద్యాబోధకురాలు డా॥ అనిబిసెంటును నియమించిపోయెను. 1907 సం॥ ఫిబ్రవరి 17 తేదీ ఆల్కాటు స్థూలశరీరమును విడిచిన తరువాత డా॥బె సెంటు సమాజ అధ్యక్షురాలుగా ఎన్నుకొనబడెను. ఆ ప్రకారము సమాజమున రెండు విధములగు అధికారిక పదవులలోను ఆమె అపూర్వమయిన ప్రజ్ఞతో పనిచేసి లోకమంతటను కీర్తి గడించెను.

కల్నల్ ఆల్కాటు, మేడం బ్లవట్స్కీ గార్లు 1882 సం॥ఏ ఏప్రిల్ 23 తేదిని కలకత్తా నుండి చెన్నపట్టణము స్టీమరు మీద చేరుకొనిరి. అక్కడ వారు శ్రీ తల్లాప్రగడ సుబ్బారావుగారిని, శ్రీ ముత్తుస్వామి చెట్టిగారిని, మరి కొందరను సభ్యులుగా చేర్చి, ఒక సమాజ శాఖను స్థాపించిరి. అక్కడనుండి స్థాపకులిద్దరును నెల్లూరు వెడలిరి. ఇది ఆంధ్రదేశములో దివ్యజ్ఞానోద్యమమునకు ఆరంభము.

1881 సం॥ఏ మే నెల 3 తేది (మిసస్ థాంప్సన్ వ్రాసిన సమాజ చరిత్రలో 7 తేది అని యున్నది) సాయంత్రము గ॥ 7 లకు చెన్నపట్టణములో బయలుదేరి, బకింగ్ హాం కాలువ మీద నాటు పడవలలో ప్రయాణము చేసిరి. స్థాపకులును వారి వంట వారును ఒక పడవలోను, శ్రీ అయ్యాలు నాయుడు (నెల్లూరు వాస్తవ్యుడు, పింఛన్ తీసుకొన్న డిప్యూటీ కలెక్టరు) జి, సుబ్బయ్య సెట్టి మొదలగు సమాజ సభ్యులు ఒక పడవలోను ప్రయాణము చేసిరి. మరునాటి ఉదయమున పడవలను ఆపి, వంటలు చేసికొని భోజనములు చేసి తిరిగి బయలుదేరి సాయంత్రము 5 గంటలకు నెల్లూరుకు 15 మైళ్ళ దూరముననున్న ముత్తుకూరులో పడవలు దిగిరి. పగలంతయు ఎండ తీవ్రముగా కాయుచుండెను. కాని, స్థాపకులు అదివరకు ప్రయాణములచేత నిలవయుండి పోయిన వ్రాతపని నంతను పడవలో పూర్తి చేసికొనిరి.

నెల్లూరు నుండి ముత్తుకూరు వచ్చిన నెల్లూరు పురప్రముఖులు వారికచట బ్రహ్మాండమైన స్వాగతమిచ్చి, భోజనాది సదుపాయములు అమర్చిరి. సాయంత్రము భోజనములు చేసి నెల్లూరుకు ప్రయాణమైరి. స్థాపకులను ఒక గుఱ్ఱపు బండిలో కూర్చొనబెట్టి, దానిని ఏనాది జాతి మనుష్యులచే లాగించి తీసికొనుట వింతగా నుండెను. వారు నెల్లూరు ఆ రాత్రి 11 గంటలకు చేరుకొనిరి. అంత రాత్రి వేళ వారికి ప్రయాణ ఆయాసము తీర్చుకొనుటకైనను వ్యవధి నియ్యక, పురజనులు స్వాగత పత్రములు చదివి సత్కరించిరి. ఆ పత్రములకు క.ఆల్కాటు గారు సమాధానమిచ్చిన తరువాత విశ్రాంతి గైకొన వెడలిరి. మరునాడు క.ఆల్కాటు ఒక బహిరంగోపన్యాసము నిచ్చెను. ఆ తరువాత దినమున పురజనులనేకులు సమాజములో సభ్యులుగా చేరిరి, ఆ రాత్రి 11 గం॥లకు ''నెల్లూరు దివ్యజ్ఞాన సమాజము'' స్థాపించబడెను. ఆ వేళ గొప్ప పండితులు సమావేశమై బ్లావట్స్కి గారితో చాల సేపు అనేక విషయములను చర్చించిరి. దాని ఫలితముగ నెల్లూరులో ఒక వేదపాఠశాల నెలకొల్పబడెను. అది నేడు సంస్కృత కళాశాలగా విశ్వవిద్యాలయములో చేరి ప్రసిద్ధికెక్కి పనిచేయుచున్నది. ఆ దివ్యజ్ఞాన సమాజశాఖకు పాఠశాలకు శ్రీ బోడి రెడ్డిగారు దివ్యమగు భవనములను కట్టించి యిచ్చిరి. ఆ ప్రకారము దివ్యజ్ఞానసమాజము ఆంధ్రప్రదేశములో కాలు పెట్టెను.

9 తేదిని నెల్లూరులో క.ఆల్కాటు మరియొక ఉపన్యాసమునిచ్చి, మరికొందరు సభ్యులను చేర్చి, ఆ రాత్రి గుంటూరుకు వెళ్ళుటకు బయలుదేరిరి. 18 మైళ్ళ కాలవ ప్రయాణము తగ్గించుటకు వారిని మైపాడుకు తీసుకొని వెళ్ళి అక్కడ పడవలనెక్కించిరి. వారు పెదగంజాంలో పడవలు దిగి పల్లకీలలోను సవారీలలోను గుంటూరుకు

ప్రయాణమైరి. సవారీలను సామానులను మోయుటకు 53 కూలీల నిచ్చిరి. త్రోవలో వారొక యేరు దాటవలసి వచ్చెను. నీరు లోతుగా నుండుట చేత పల్లకీలు తడువకుండుటకై కూలీల నెత్తుల మీద పల్లకీ బొంగులను పెట్టుకొని నడుప వలసివచ్చెను.

ఏ ప్రమాదము లేకుండ ఏరుదాటి తోవ చూపుటకు వెలిగించిన కాగడాల పొగ ఆమె భరించలేక పోయినదట. త్రోవలో ఒక త్రాచుపామును చంపిరి. ఈ ప్రకారము ప్రయాణము చేసి మూడవనాడు సాయంత్రము గుంటూరు చేరిరి. గుంటూరులో ఇల్లు విడచి రాలేక ఉన్న వృద్ధులు, బాలురు, రోగులు తప్ప తక్కిన ప్రజలందరు ఊరుబైటకు స్థాపకులను దర్శింపవచ్చిరి. నగర పరిసరములలో ఒక డేరవేసి, దానిలో స్థాపకులకు గొప్ప స్వాగత మిచ్చి పౌర ప్రముఖులను వారి కెరుకపరిచిరి. పిమ్మట, వారిని పల్లకీలలో కూర్చొనబెట్టి వీధులలో ఊరేగించిరి. వీధులు తోరణములతోను, రంగు రంగు దీపములతోను అలంకరింపబడెను. జన సమూహమును తప్పించుకొని ముందుకు సాగుట కష్టమయ్యెను. అంత గొప్ప సన్మానం మరెక్కడను జరుగలేదని క.ఆల్కాటు వ్రాసిరి. ఊరేగింపు అయిన తరువాత స్థాపకులను బసలో ప్రవేశ పెట్టిరి. అక్కడ తిరిగి తెలుగులోను ఇంగ్లీషులోను సన్మానపత్రములను సమర్పించిరి. వాటిని కల్నల్ ఆల్కాటు జవాబు లిచ్చిన తరువాత మరికొందరు పెద్దలను వారికెరుక పరిచిరి. ఆ మరునాడు తొందరగా గ్రామాంతరము వెళ్ళవలసిన ఒక అభ్యర్ధిని సమాజ సభ్యునిగా చేర్చుకొని పిమ్మట విశ్రాంతికి వెడలిరి.

ఆ రాత్రి 10 గంటలకు పల్లకీలలో బయలుదేరి స్థాపకులు మరునాడు ఉదయమునకు బాపట్ల చేరిరి. (అప్పుడది యొక పల్లె) వారి సామాను ఆ రాత్రి 7 గంటల వరకు రాలేదు. అందుచేత వారక్కడ యెట్లో ప్రొద్దుపుచ్చి, రాత్రి ఎనిమిదిన్నర గంటలకు బయలుదేరి పెద్ద గంజాం చేరి, అక్కడ అసిస్టెంటు సాల్టు ఇన్ స్పెక్టరు శ్రీరామస్వామినాయుడుగారి పడవ కొరకు సాయంత్రము వరకు వేచియుండవలసి యుండెను.

మరునాడు పగలంతయు 109 డిగ్రీల వేడిమిలో ప్రయాణము చేసిరి. పడవలాగిన కూలీలు అలసిపోయిరి. పడవలోని వారికి వేదన హెచ్చయినది. ఇట్లుండగా రామాపట్నము అనునొక ఊరివద్ద ఆ ఊరివారు పడవలను ఆపి వారిలో కొందరిని సమాజంలో చేర్చుకొనుమని కోరిరి. ఆ కారణమున వారక్కడ నడిరాత్రివరకు ఉండిపోయి అందరును అలసట తీర్చుకొనిరి. అక్కడ నుండి బయలు దేరి మర్నాడు పగలు రాత్రి ప్రయాణము చేసి మూడవనాట ఉదయము 6 గంటలకు "మైపాడు" చేరిరి. నెల్లూరు మిత్రులు బళ్ళతో వారినక్కడ కలుసుకొనిరి. అక్కడినుండి 8 గంటలకు బయలుదేరి వేడిగాలిలో ప్రయాణము చేసి నెల్లూరు 11 గంటలకు చేరిరి. ఆ సాయంత్రము ఒక వేదాంత శాస్త్ర పండితుడు వాదమునకు వచ్చి బ్లవట్స్కీ చేత ఓడిపంబడెను. ఆ పండితుడు ఆ యోటమితో ఊరుకొనక దివ్యజ్ఞాన సమాజమునకు వైరిగా ప్రకటించుకొనసాగెను. వానిని గురించి కల్నల్ ఆల్కాటు "ఆయనకును, మా యితర వైరులందరకును శుభమగుగాక. వారి ద్వేషము వారికెంతమాత్రము హాని చేయలేదు. మా ఓడ ఒకరి అనుగ్రహము అనేగాలి సహాయమున నడువదు" అని వ్రాసెను.

ఆ మరునాడు కఆల్కాటు ఒక బహిరంగో పన్యాసము నిచ్చెను. మరి రెండు రోజులక్కడనే యుండి మూడవనాటి సాయంత్రం 5 గంటలకు 78 మైళ్ళ ప్రయాణము చేసి తిరుపతి వెళ్ళిరి. త్రోవలోను, తిరుపతిలో రైలుబండి కొరకు కనిపెట్టుకొని యుండిన 12 గంటల కాలంలోను ఎండవేడి భరించశక్యముగాకుండెను.

1883 సం. సెప్టెంబరు 27 తేదీన కల్నల్ ఆల్కాటు బయలు దేరి బళ్లారి, ఆదోని, హైదరాబాదు నగరములకు వెళ్లి, ఆయా నగరములలో క్రొత్త సభ్యులను చేర్చి, సమాజశాఖలను నెలకొల్పిరి. అప్పుడు స్థాపించిన బళ్లారి సన్మార్గసభ, హైదరాబాదు శాఖ ఇప్పుడు దివ్యమైన భవనములు, గ్రంథాలయములు గలిగి, చాలామంది సభ్యులతో చక్కగా పని చేయుచున్నవి. హైదరాబాదులో నర్సింహులు సెట్టిగారి యింట ఆయన బసచేసి యుండిరి. అక్కడకు డాక్టరు రుస్తుంజీ అనువైద్యుడు ఒక అంధునితో వచ్చి 'అయ్యా', ఇతనికి నేను నాచేతనైనంతవరకు ప్రయత్నించి వైద్యము చేసితిని గాని వీని దృష్టి బాగు పడలేదు. మీరేదైన వానికి సహాయము చేసెదరా" అని క.ఆల్కాటును కోరెను. ఆయన వెంటనే మెస్మరైజు చేసి (మంత్రించి) 20 నిమిషములలో వానికి దృష్టి వచ్చునట్లు చేసెను. అతడు తన సంతోషమును పట్టలేక క.ఆల్కాటుకు సాష్టాంగ పడిలేచి పరుగెత్తుకొని తిన్నగా స్వగ్రామమునకు పోయెను.

1883 సంవత్సరము నవంబరులో ఉత్తర భారతదేశ సంచారమును ముగించుకొని క.ఆల్కాటు మేడం బ్లావట్స్కి బొంబాయిలో బయలు దేరి గుత్తి పట్టణమునకు

వేంచేసిరి, అక్కడ జనులు ప్రేమ పూర్వకముగు స్వాగతమిచ్చిరి. మర్నాడు అక్కడ ఒక సమాజశాఖను స్థాపించి, ఒక బహిరంగోపన్యాసము నిచ్చి సాయంత్రము 4 గం॥లకు తిరిగి బయలుదేరి మర్నాడు ఉదయము గుత్తి చేరి అక్కడ సమాజమును బలపర్చి ఆ సాయంత్రము రైలెక్కి మద్రాసు 15 తేదీని చేరిరి (అప్పుడు గుత్తిలో చేరిన సభ్యులలో ముఖ్యుడు దివాన్ బహద్దర్ కేశవపిళై. ఆయన న్యాయవాది. మద్రాసు శాసనసభలో సభ్యుడు. దేశ సేవా పరతంత్రుడు. సమాజమునకు మంచి సేవచేసెను). 1883 సంవత్సరాంతమునకు సమాజము ప్రపంచములో చాలా వ్యాప్తి చెంది ప్రఖ్యాతి గాంచెను. ఆ సంగతి తెలిసి గొప్ప విద్యాభిమాని కళాపోషకుడు రసికుడు అయి విద్యల లభోజుడని కీర్తి పొందిన విజయనగర సంస్థానాధిపతి శ్రీ ఆనంద గజపతి మహారాజుగారు క.ఆల్కాటును ఆహ్వానించిరి. క.ఆల్కాటు 1884 సం. జనవరి 4 తేదీని బయలుదేరి సముద్రము మీద ఓడలో ప్రయాణము చేసి (అప్పటికి ఇంకను ఆ వైపు రైలు మార్గము పడలేదు) భీమునిపట్నంలో ఓడదిగి, అక్కడ సిద్దముగానున్న గుఱ్ఱపుబండిలో విజయనగరము వెళ్ళెను. అక్కడ ఆయన నాలుగు దినములుండి మహారాజు గారితో అనేక విషయములు చర్చించి, రెండు బహిరంగోపన్యాసములనిచ్చి, ఒక సమాజ శాఖను స్థాపించిరి. మహారాజుగారు సమాజములో చేరి, 500 రూపాయలు అడయారు గ్రంధాలయమునకు విరాళము నిచ్చిరి. ఆ లాడ్జి మహారాజుగారి గోత్రనామముతో వశిష్ఠలాడ్జి అని వ్యవహరించబడుచు, నేడు ఒక స్వంత భవనము కలిగిపని చేయుచున్నది.

1885 సం. సెప్టెంబరు 4 తేదిని కల్నల్ ఆల్కాటు తిరిగి హైదరాబాదు చేరెను. ఆ సమాజ సభ్యులలో ప్రముఖులు పార్శీమతస్థులు శ్రీ పెస్టోన్ పై దొస్యాభాయి దొరార్జీ బెజూన్జీ ఆదర్జీ. 14 తేదీని అక్కడ తిరువళ్ళూరు కాపురస్తుడు శ్రీ వేదాంత దేశికాచారి చేసిన అష్టావధానమును చూచి క.ఆల్కాటు చాలా మెచ్చుకొనెను. అక్కడ రెండు ఉపన్యాసములనిచ్చి అనేక ప్రశ్నలకు జవాబులిచ్చి, నూతన సభ్యులను చేర్చి, సభ్యుల సమావేశములలో మాట్లాడి, అక్కడి నుండి ఆదోని వెళ్ళెను. అక్కడ ఒక ఉపన్యాసమునిచ్చి గుత్తి వెళ్ళెను. అక్కడ అప్పటికి సమాజ సభ్యులలో ప్రముఖులు పైన చెప్పిన శ్రీ కేశవపిళ్ళై, శ్రీ తూ.రామచంద్రరావు, శ్రీ జంగము కోట శ్రీనివాసరావు గార్లు ఉండిరి. స్థాపకులు అమెరికా నుండి వచ్చిన కొద్ది దినములలో క.ఆల్కాటుకు బొంబాయిలో ఒక పాములవాడు ఒక మణినిచ్చెను. పడగనెత్తి ఆడుచున్న త్రాచుపాము ఆ మణిని చూచినంతనే వెనుకకు పడిపోయెనటు.

ఆ మణిని గుత్తిలో కూడ పరీక్షించగా ఆ ప్రకారము అది పనిచెయ్యలేదట. గుత్తిలో సమాజ సభ్యులు గవర్నమెంటు వేలంలో ఒక దివ్యమైన మందిరమును కొని దానిలో సమాజ శాఖను నెలకొల్పిరి. ఒక సంస్కృత పాఠశాలను కూడ నుంచిరి. (ఇప్పుడు అక్కడ వరండాలు లేని ఒక గదిగల యిల్లు ఉన్నది. అదే యిదేమో?) గుత్తికి ఒక ప్రక్క ఒ కొండయున్నది. దాని మీద ఒక కోట కలదు. అది శిధిలావస్థలో నున్నను కొంత భాగము స్వల్ప మరమ్మత్తులతో ఉపయోగించుటకు తగియుండెను. క.ఆల్కాటు దానిని కొని సమాజ సభ్యులలో పై దేశములనుండి వచ్చువారికి కొంతకాలము ప్రశాంతముగా నివసించుటకు ఉపయోగించవచ్చునని ఆలోచించెను. కాని, తరువాత ఆ ప్రయత్నము కొనసాగలేదు. ఆ కోటలో గౌతమ ఋషి (గౌతమబుద్ధుల వారు కాదు) గోరీ యున్నది. అది ఒక దివ్య క్షేత్రముగా ఎన్నబడుచున్నది. గుత్తినుండి ఎడ్లబండ్లలో బయలుదేరి అనంతపురం వెళ్ళి క.ఆల్కాటు అక్కడ 2 దినములుండి గుత్తికి మరలి వచ్చెను. ఈ ప్రకారము బండ్ల కుదుపులో నిద్ర లేకను ఇతర విధములగు అసౌకర్యములతోను సోదర సభ్యుల ఆదరమునే గమనించుచు క.ఆల్కాటు ఈ ప్రయాణములలో 112 దినములు గడిపి 56 బహిరంగోపన్యాసముల నిచ్చి, సన్మాన పత్రములకు జవాబులు చెప్పి, సభ్యులతో మాట్లాడి తుదకు అడయారు చేరుకొనెను.

1887 సం॥ సెప్టెంబరు 4వ తేదిన క.ఆల్కాటు బయలు దేరి భీమునిపట్నం మీదుగా విజయనగరము వెళ్ళి 9, 10 తేదీలలో అక్కడ రెండు బహిరంగోపన్యాసముల నిచ్చిరి. ఆ యుపన్యాసములకు విజయనగరం మహారాజా గారు అధ్యక్షుడుగనుండిరి. ఆ రెండు దినములు అనేక వేదాంత విషయములను గురించి క.ఆల్కాటుతో మాట్లాడి సమాజమునకు భూరివిరాళం ఇచ్చి, సత్కరించి, అక్కడ నుండి ఆయనను విశాఖపట్టణము పంపిరి. క.ఆల్కాటు విశాఖపట్నంలో రెండు దినములు శ్రీ అంకితం వెంకట జగ్గారావు గారు అనునొక జమీందారు అతిథిగా నుండెను. మరియొక ప్రముఖ జమీందారగు మహారాజా సర్ గోరే గజపతిరాయణి గారిని క.ఆల్కాటు దర్శించెను. అక్కడ రెండు బహిరంగోపన్యాసముల నిచ్చి ఒక సమాజశాఖను నెలకొల్పి, అక్కడినుండి సముద్రమార్గమున కాకినాడ వెళ్ళి,

అక్కడ ఒక సమాజ శాఖను స్థాపించెను. (అది గౌతమ దిస అను పేరుతో స్వంత భవనము కలిగి పెక్కుమంది స్త్రీలు యువకులు గల సభ్య బృందముతో చక్కని పని చేయుచున్నది.) కాకినాడ నుండి క.ఆల్కాటు గోదావరి కాలువ మీద పడవలో ప్రయాణము చేసి రాజమండ్రి వెళ్ళి అక్కడ నాలుగు దినములుండెను. అక్కడ ఆల్కాటు ఇచ్చిన ఉపన్యాసములు వినవచ్చిన శ్రోతల ప్రవాహమును అరికట్ట సాధ్యము కాలేదట. అక్కడ చాలా మంది సమాజములో చేరి ఒక శాఖను స్థాపించిరి. అక్కడినుండి క.ఆల్కాటు 24 తేదీని బయలు దేరి గోదావరి కాలువలో బెజవాడకు (విజయవాడ) ప్రయాణము చేయుచుండగా త్రోవలో ఏలూరులో పురజనులు ఆయనను ఆపివేసిరి. అక్కడ ఒక ఉపన్యాసమిచ్చి, చాలా మంది సభ్యులను చేర్చి ఒక సమాజ శాఖను స్థాపించి, అక్కడనుండి బెజవాడ 28 తేదీన చేరిరి. అక్కడ రెండు రోజులుండి ఒక సమాజ శాఖను స్థాపించి క.ఆల్కాటు ఎడ్లబండిమీద గుంటూరు వెళ్ళెను. అక్కడ అదివరకు స్థాపించబడిన శ్రీ కృష్ణ దివ్యజ్ఞాన సమాజ శాఖలో ముఖ్య సభ్యుడైన శ్రీ జి.సాంబయ్య శెట్టి గారొక సంస్కృత పాఠశాలను పెట్టి ఆ శాఖపక్షమున నడుపుచుండిరి. ఆ పాఠశాల వార్షికోత్సవమున క.ఆల్కాటు అధ్యక్షత వహించిరి. అనంతరము అక్కడ నుండి బెజవాడ మీదుగా మచిలీపట్టనం అక్టోబరు 5వ తేదిన చేరిరి.

ఆయన ఇచ్చిన రెండు ఉపన్యాసములకు క్రైస్తవ మిషనరీలు సహా వేలకొలది శ్రోతలు వచ్చిరి. 7 తేదిని ఉపన్యాసము వినవచ్చిన ఒక మిషనరీ క.ఆల్కాటుతో అనేక విషయములను గురించి బహు మిత్రభావముతో మాట్లాడెను. మచిలీపట్టణం నందలి హిందూ విద్యార్థులకు క.ఆల్కాటు 8వ తేది స్వీయమత ప్రాశస్త్యమ గురించి ఉపన్యసించి అక్కడ నుండి స్టీమరు మీద చెన్నపట్టణమునకు వెడలెను. శ్రీమతి డా॥అనిబిసెంటు 1889 సం.రం మే నెల 21 తేదిన (ఇంగ్లండులో) దివ్య జ్ఞాన సమాజములో చేరెను. వెంటనే ఆమెలో నిద్రితమైయుండిన పూర్వజన్మార్జిత జ్ఞానము మేల్కొని, ఆమె మేడం బ్లవట్స్కీ కి అంతరంగ శిష్యురాలై గుప్త విద్యా బోధకురాలయ్యెను. డా॥ బిసెంటు 1893లో ఇండియాకు బయలుదేరి త్రోవలో కొలంబోలో దిగెను. క.ఆల్కాటు ఆమెకు స్వాగత మిచ్చుటకు కొలంబో వెళ్ళి అక్కడనుండి ఇద్దరును సింహళములో పర్యటించిరి. అక్కడ డా॥ బిసెంటు ఉపన్యాసముల నిచ్చెను. వారు సింహళములో బయలుదేరి నవంబరు 16 తేదిని మాక్కుడిలో ఓడ దిగిరి. డా॥ అనిబిసెంటు ఈ జన్మలో భారతభూమి పై నడుగు పెట్టుటకు అదియే మొదలు. అక్కడనుండి దక్షిణ దేశమున కొన్ని పట్టణముల కేగి అక్కడ డా॥ అనిబిసెంటు ఉపన్యాసము లిచ్చెను. వారు డిసెంబరు 7 తేది మధ్యాహ్నము 3 గంటలకు బళ్ళారికి పయనమైరి. ఆ రాత్రి 10 గంటలకు వారు రైలులో నిద్ర పోవుచుండగా త్రోవలో పెనుకొండలో అదివరకు నెలకొల్పబడిన సమాజశాఖ సభ్యులు వారిని లేపి, సన్మానపత్రమును చదివి, పుష్పములు, పాలు, పండ్లు, ఫలాహారములు సమర్పించిరి. మరునాడు ఉదయము 10 గంటలకు వారు బళ్ళారి చేరిరి. అక్కడ గౌ? సభావతి మొదలియారు సన్మానపత్రము చదివి దానిని మైసూరులో చేసిన మంచిగంధపు పెట్టిలోనుంచి వారికి సమర్పించెను. తరువాత వారిని ఘనమైన ఊరేగింపుతో దీసికొని వెళ్ళి బసలో ప్రవేశ పెట్టిరి. ఆ పగలంతయు పౌరులు వారి దర్శనములనకు వచ్చి పోవుచుండిరి. సాయంత్రము డా॥ బిసెంటు దివ్యజ్ఞానము, భౌతికవాదమును గురించి ఉపన్యసించెను. ఆ యుపన్యాసము నందావె చూపిన వాగ్ధాటి అదివరకెన్నడును వినలేదని క.ఆల్కాటు వ్రాసెను. మరునాడు ఉదయము క.ఆల్కాటు పిల్లల కొరకు ఒక ఉపన్యాసమిచ్చి, వారొక సంఘముగా చేరునట్లు చేసెను. ఆ రోజున హిందూ స్త్రీలనేకులు వచ్చి డా॥ అనిబిసెంటును దర్శించి ఆమెను అత్యంత ప్రేమతో నింపివేసిరి. మరుసటి దినము ఫోటో గ్రాపు. బహిరంగోపన్యాసము, సభ్యులను చేర్చుకొనుట, అల్పాహారవిందు మొదలగు విశ్రాంతి లేని కార్యక్రమముతో నిండెను. నాడు నలుగురు హిందూస్త్రీలు సమాజంలో చేరిరి. ఈ ప్రాంతములో హిందూ స్త్రీలు సభ్యురాండ్రుగా చేరుటకు ఇదే మొదలుగ కనిపించుచున్నది. బళ్ళారిలో స్త్రీలకు ప్రత్యేకముగా మైత్రేయలాడ్జి అను పేరుతో ఒక శాఖ ఏర్పడియున్నది. ఆ రాత్రి భోజనానంతరము క.ఆల్కాటు, డా॥ అనిబిసెంటు రైలు స్టేషనుకు వెడలి అక్కడనే పండుకొని తెల్లవారగనే రైలు నెక్కి హైదరాబాదుకు వెళ్ళిరి. త్రోవలో రైలు ఇంజను చెడుటచేత ప్రయాణము ఆలస్యమై రాత్రి 8 గంటలకు హైదరాబాదు చేరిరి. అక్కడ దొరాబ్జీదోసాభాయి మొదలగు సభ్యులు వారిని ఎదుర్కొని, కొంతకాలం నైజాంగారి దివానుగనుండిన సర్ అస్మాన్జాలీగారి బషీర్ బాగ్ అను బంగళాలో క.ఆల్కాటుకు ఇచ్చిన పడకగదిలోని అలంకరణ బాహుళ్యమును ఆయన భరించలేక, నిరాడంబరముగనున్న కచేరి గదిలో పక్కవేసికొని పండుకొనెనట. మరునాడు ఉదయమున ఇద్దరును అయ్యాలునాయుడు కుమార్తెను చూడబోయిరి.

అడయారు బంగళా సమాజమునకు అయ్యాలు నాయుడు కొనిపెట్టెను. క్రయ ధనములో చాలా మొత్తము ఆయన కుమార్తె తక్కువ వడ్డీకి అప్పు ఇచ్చెను. ఆ ఉపకారమునకు ఆమెకు కృతజ్ఞత దెలిపివచ్చిరి. ఆ సాయంత్రము డా॥ అనిబి సెంటు 'దివ్యజ్ఞానము ఆధునిక భౌతికశాస్త్రము' గురించి బహిరంగోపన్యాసము నిచ్చెను. మూడవ దినము సాయంత్రము ఆమె 'మరణము, మరణానంతర జీవితము' నుగురించి సికందరాబాదులో ఉపన్యసించెను. బ్రిటిష్ ప్రభుత్వపు ప్రతినిధి ప్లీడర్ గారు, సేనాధిపతి మేజర్ జనరల్ సభకు వచ్చి, అన్ని మతగ్రంధములనుండి ఉదాహరణల నిచ్చుచు యుక్తియుక్తముగ ఇచ్చిన ఆ గంభీరోపన్యాసము విని తన్మయులైరి. డిసెంబరు 13 తేదీని ఫోటోగ్రాపులు, అయిన తరువాత సమాజ సభ్యులను, క్రొత్త సభ్యులను చేర్చుకొనుట జరిగెను. పిదప అతిథులు శ్రీ దోరాటీ గారింటికి వెళ్ళి, అక్కడ విందు ఆరగించిరి. ఆ సాయంత్రము డా!!బెసెంటు "మనుష్యుడు ఆత్మయా" అను విషయము గురించి ఉపన్యసించెను ఆ సాయంత్రం 8 గంటలకు బయలుదేరి రాజమండ్రికి పయనమైరి.

హైదరాబాదు స్టేషనులో క.ఆల్కాటు రైలుబండిలో ఎక్కి కూర్చొని యుండగా అందరు మిత్రులు ఆ రైలుబండిని నడిపే డ్రైవరును తోడ్కొనివచ్చి ఎరుకపర్చిరి. ఆ డ్రైవరు బ్రాహ్మణుడు. సంస్కృత పండితుడు. అతడు వారు హిందూ మతమునుద్ధరించుటకు చేయు మహత్కార్యమునకు కృతజ్ఞత దెలిపి, రైలుబండిని "మీకు కావలసినంత శీఘ్రగతినిగాని నడి పెదను సెలవిండు" అని కోరెనట. అటువంటి మాట బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ మొదలగు దేశములో వినబడునా అని క.ఆల్కాటు ఆశ్చర్యపడెను. ఆరాత్రి మరునాటి పగలు ప్రయాణము చేసి 8 గంటలకు రాజమండ్రి చేరిరి. గోదావరి యొడ్డున వారికొరకు వేలకొలది స్త్రీలు కని పెట్టుకొని అలంకరింపబడిన పందిరిలో వారికి స్వాగతమిచ్చి కాగడాల వెలుగులో మందుగుండు సామాను కాల్చుచు ఊరేగించి బసకు చేర్చిరి. త్రోవలో ఒక చోట వారికి వైశ్యులు ఒక సన్మానపత్రము సమర్పించిరి. ఆ రాత్రివేళ ఆ యూరేగింపు సౌందర్యమును చూచి క.ఆల్కాటు ముగ్ధుడైపోయెను.

16 తేది ఉదయము 7-30 గంటలకు వారు కాకినాడు చేరిరి. క.ఆల్కాటు క్రొత్త సభ్యులను చేర్చుకొని "గౌతమి దివ్యజ్ఞాన సమాజమ"ను పేరుతో వైశ్యులకొక సమాజశాఖను నెలకొల్పెను. ఆ సాయంత్రము డా. బిసెంటు "భౌతికవాదము చాలదు" అను విషయము గురించి రెండవ ఉపన్యాసము నిచ్చెను. మరునాడు ఉదయమున డా॥ అనిబిసెంటు సమాజ సభ్యులకు ఉపన్యసించిన తరువాత క.ఆల్కాటు పిల్లలకు ఒక గ్రంథాలయము నిమిత్తము ఒక నిధి నేర్పరిచెను. తరువాత వారు బసచేసి అమీరుద్దీన్ బంగళాలో అనేకమంది వారిని దర్శించిరి. ఆ సాయంత్రము డా॥అనిబిసెంటు పునర్జన్మకు సాంఘిక సమస్యలకు సంబంధము గురించి ఉపన్యసించెను. అది అయిన తరువాత వారిని ఊరేగింపుతో పడవ వద్దకు తీసుకొని వెళ్ళిరి. వారా రాత్రి పడవలో నిద్రించి, ఉదయము బయలుదేరి 18 తేది మధ్యాహ్నము 1-30 గంటలకు బెజవాడ చేరిరి. అక్కడ ఆ సాయంత్రము డా॥ బిసెంటు జీవాత్మ యాత్ర గురించి ఉపన్యసించెను. బెజవాడ అప్పుడు చిన్న ఊరు. అందుచేత, ఎక్కడకు వెళ్ళినను వేలకొలది శ్రోతలకు ఉపన్యసించు డా॥ బిసెంటు ఆ రోజున ఒక న్యాయవాది కచేరి సావిడిలో 75 శ్రోతలకు ఉపన్యసించుట సంభవించెను. ఉపన్యాసము ముగిసిన వెంటనే 7-30 గంటలకు బయలుదేరి పడవలో నది దాటి, ఆవలి యొడ్డున రైలునెక్కి చెన్న పట్టణమునకు వెళ్లిరి.

1835 సం మార్చి నెలలో లిలియన్ ఎడ్గార్ అను ఆంగ్ల యువతి క.ఆల్కాటుతో భారత దేశమంతటను సంచారము చేసెను. ఆ సంచారములో బళ్ళారి, గుత్తి, కడప దర్శించి, అక్కడ లిలియన్ ఎడ్గార్ ఉపన్యాసముల నిచ్చెను. ఇద్దరు ఆ పట్టణములలో అదివరకు ఉన్న సమాజ శాఖలను దర్శించిరి. 1900 సం జనవరిలో డా॥ బిసెంటు విశాఖ దర్శించి ఉపన్యాసము లిచ్చెను. కాని వానిని గురించి వివరములు తెలియలేదు.

ఇంతవరకు దివ్యజ్ఞానసమాజ స్థాపకులు ఇతర నాయకులు ఆంధ్రప్రదేశములో స్వయముగా సంచారము చేసి ఉద్యమమునకు వేసిన పునాది తెలియ చేయడమయినది. ఈ కాలములో పైన చెప్పిన స్థలములోనే గాక చాలా యితరచోట్ల కూడా సమాజ శాఖలు స్థాపించబడెను. మొత్తము మీద సమాజము చాలా వ్యాప్తి చెంది, అనేక గ్రంథములు వెలువడి, క్రొత్త దేశములలో సమాజ శాఖలు స్థాపించబడి లోకములో ప్రతిష్ఠ సంపాదించెను. డా॥బి సెంటు భారతదేశమునకు వచ్చి, దానినే తన మాతృభూమిగా గ్రహించి, అక్కడ నివాస మేర్పర్చుకొని దేశము ఆమూలగ్రముగ సంస్కరించి ఉద్ధరింపబూనుకొని మొదట హిందూమత పునరుజ్జీవనము నకు, పిదప విద్యా విధాన సంస్కరణమునకు పూనుకొనెను. దివ్యజ్ఞాన సమాజము క.ఆల్కాటు, మేడం బ్లవట్స్కీ గారలు చేసిన స్థిరపునాది పైన జగద్విఖ్యాత విశాల మందిరమును నిర్మించిరి.

# వసంతా ఇన్ స్టిట్యూట్

తాడినాడ వెంకట శివరామకృష్ణారావు, కార్యదర్శి

తెలుగు భాషలో దివ్య జ్ఞాన ప్రబోధవ్యాప్తికి వసంతా ఇన్ స్టిట్యూటు జేసిన కృషి చరిత్రాత్మక మైనది. ఈసంస్థ ది 20 –1– 1908 తేది 1860 సం. రం 21 న ఆకు క్రింద – మద్రాసు రిజిస్ట్రారు ఆఫ్ జాయింట్ స్టాక్ 'కంపెనీస్ వారిచే రిజస్టరు కాబడినది, ఆంగ్ల సంస్కృత దేశీయ భాషలలో తత్వము, విజ్ఞాన శాస్త్రములను ప్రకటించుట, దివ్యజ్ఞాన వాఙ్మయము ప్రజల కందజేయుట. ఈ ఇన్ స్టిట్యూట్ యొక్క ప్రధానోద్దేశము. ఆ ఆ యాదేశముల నిర్వ హించుటకు **"The Vasanta Press"** అను పేరుతో నొక ముద్రాక్షరశాల స్థాపించుట మరియొక ముఖ్యో ద్దేశము. ఈసంస్థస్థాపనలో పేర్కొనతగిన మహనీయులు శ్రీ టి. రామచెందరావు, బి: రంగారెడ్డి, అద్దంకి సీతారామశాస్త్రి, జి. వెంకట సుబ్బయ్యగార్లు. వారు దివ్యజ్ఞాన సేవయే జీవిత పరమావధియించి దివ్యజ్ఞాన సమాజ ముఖ్యస్థానమగు అడయారులోనే నివసించు చుండిరి. మరియు శ్రీ వావిలాల వెంకట శివ అవధానులు, ఎ. నంజుండప్ప, చిట్టమూరు రామయ్య గార్ల: పోత్సాహ ఫలితముగా కూడా ఈ ఇన్స్టిట్యూటు రూపొందెను. ప్రపంచ ముద్రాక్షరశాలలలో నత్యున్నత స్థాన ము సంపాదించిన, ఈ దివ్యజ్ఞాన సమాజమునకు చెందిన **"The Vasanta Press"** ఆదిలో ఈ ఇన్ స్టిట్యూటు వారి వల్ల స్థాపింప బడినదని సగర్వముగా చెప్పుకొన తగినదే. దివ్యజ్ఞాన వాఙ్మయమున ప్రస్తానతీయ మనబడేడు. గ్రంథములలో "మార్గజ్యోతి" అను గ్రంథమునకు ఆనిబి సెంటుసతియు యోగీ లెడ్బీటరు. గార్లు అంతరంగశాఖ సభ్యులకు ప్రబోధించిన వ్యాఖ్యానములు రహస్యముగా ముద్రించి గ్రంథ – రూపమున సభ్యుల కందజేయ వలసినదిగా ఏప్రియల్ 1907 లో శ్రీ అద్దంకి సీతారామయ్య గారిని నియమించిరి. అంతట ఆయన మద్రాసువచ్చి చేతి అచ్చు యంత్రము నొకటి అద్దెకు సంపాదించి యితర సామగ్రిని కోని పది చతురపు టడుగులు గల నొకగది లోనుంచి ఆ ముద్రణ 1–7–1807 తేదిని అడయారులో ప్రారంభించిరి. అంతకు పూర్వపు దినముననే ఆనిబిసెంటు దివ్యజ్ఞాన సమాజ మునకు అధ్యక్షురాలుగా ఎన్నుకోబడినట్లు లండను పట్టణమునుంచి వార్త అందెను. అందరిని పరమా నందభరితులగ జేసెను. ఆ ఉత్సాహముతో పని ప్రారం భింపబడెను. ఆ ప్రెస్సుకు **"E. S. Press"** అని నామమిడిరి. ఆ గ్రంథము పూర్తిచేయుటకు అయిదు మాసములు పట్టెనట. అంతట్లో సోదరులు టి. రామచెందరావుగారి అధ్యక్షత **(Presidentship)** క్రింద వసంతా ఇన్ స్టిట్యూట్ స్థాపించుట తటస్థించెను. ఈ "**E. S. Press**" వసంతా ఇన్ స్టిట్యూట్ వారు యముపొంది దానికి "**The Vasanta Press**' అను నామధేయమునిచ్చి ముద్రణ కార్యక్రమము ప్రారంభించిరి. "వసంత" అను పదము 'బె సెంటు : అను పదమునకు హైందవ రూపముగా యెంచబడు చుండెను. ఆనిబి సెంటు 1908 సంవత్సర ప్రారంభమున అమెరికా దేశ పర్యటన ముగించి అడయారు వచ్చిరి. ''**Vasanta Press**'' సమాజావరణలో నుండుటను జూచి ఆమె ఎంతయో సంతసించి సమాజమునకు ముద్రాక్షరశాల చాల ముఖ్యమని యెంచి వసంతా ఇన్ స్టిట్యూట్ వారివద్ద దానిని కొనిరి. అప్పటి నుంచి నేటివరకు "**The Vasanta Press**" అను పేరు తోనే పరిగణింపబడుచున్నది. అనిబి సెంటు దానిని దివ్య జ్ఞాన సమాజమునకు చెందజేసిరి. ఈ **Press** యొక్క ప్రతిభ విశ్వమంతయు వ్యాపించెను. వారి ముద్రణల సౌష్టవ ఘనత అసమానమని చెప్పనగును. "**Vasanta Press**".తో వసంతా ఇన్స్టిట్యూట్కిగల అనుబంధము చిరస్మరణీయ మగుటచే నేను ఇంతగా వ్రాయ సాహసించితిని. "**Vasanta Press** " అను పేరుతో ముద్రాక్షరశాల స్థాపించుటలో వసంతా ఇన్స్టిట్యూట్ వారి ఆశయము కొనసాగెను. అట్టిసంస్థను పోషించు భాగ్యము దివ్యజ్ఞాన సమాజమునకు లభించుట ప్రశంసనీయము.

"దివ్యజ్ఞాన దీపిక" అను పేరుతో నొకమాస పత్రిక నడుపుటకు ఇన్ స్టిట్యూట్ సభ్యులు 1909 సంవత్సరములో తీర్మానించిరి. అప్పట్లో "హంస" అనే మాస పత్రిక తెలుగులో ప్రకటింపబడుచుండెను. ఆ పత్రికను సంపాదించుటకు తీర్మానించిన పిదప 1910 సంవత్సరములో "దివ్యజ్ఞాన

దీపిక" ఇన్ స్టిట్యూట్ వారి ఆధ్వర్యమున ప్రారంభింపబడెను. ఈ పత్రిక ఆంధ్ర లోకములో వ్యాప్తి నొంది దివ్యజ్ఞాన ప్రబోధములు జేయుచు తద్వారా 'అజ్ఞానాంధకారమును పోగొట్టుటకు చేయుచున్న సేవ అపారము. – 1920 సంవత్సరము వరకు యీ పత్రిక చిత్తూరు నుండి వెలువడు చుండెను. శ్రీ పి. నరశింహయ్య, ఏ. సుబ్రహ్మణ్యయ్య గార్లు సహకార సంపాదకులుగా దానిని నడుపుచుండిరి. తరువాత ఈ పత్రిక అడయారు నుంచి వెలువడు చుండెను. శ్రీ పి. నరసింహయ్య, ఏ. మహదేవశాస్త్రిగార్లు సంపాదకు లుగా నుండి. పత్రికను సక్రమముగా నడుపు చుండిరి. 1927 సంవత్సరములో "తారక సందేశము" అను పత్రిక "దివ్యజ్ఞాన దీపిక" తో మిళితము గావింపబడెను. వసంతా ఇన్‌స్టిట్యూట్ యీ పత్రిక నిర్వహణ ఆంధ్రసర్కారుల ఫెడరేషను వారికి 1984 సంవత్సరములో వప్పగించిరి. అంతట శ్రీ పోపూరి వెంకట కామేశ్వరరావు, వేమూరి శ్రీనివాసరావుగార్లు తమ సంపాదకత్వమున ఏలూరు నుండి ప్రకటించుచుండిరి. కాని యీ పత్రికను తిరిగి వసంతా. ఇన్ స్టిట్యూట్ 1951–53 సంవత్సరములలో ప్రకటించుట తటస్థించెను. తదుపరి "దివ్యజ్ఞాన దీపిక" నిర్వహణ ఆంధ్ర సర్కారుల ఫెడరేషను వారి ఆధ్వర్యముననే వెలువ డుచున్నది. ఫెడరేషను కార్యదర్శి సంపాదకులుగా ఈ కార్యము నిర్వహించుచున్నారు. "**Vasanta Press**" వలెనే "దివ్యజ్ఞాన దీపిక" కూడ వసంతా ఇన్ స్టిట్యూట్ వారివల్ల స్థాపింపబడి రూపొందినది. ఈ పత్రిక ఆంధ్రసర్కారుల రాయలసీమలు సమ్మిళతమై ప్రభవింప నున్న నూతన సంయుక్త తెలుగు ఫెడరేషను 'యొక్క మాసపత్రికగా నత్యున్నత స్థానమాక్రమించి దివ్యజ్ఞాన కాగడా చేతినిబట్టి అజ్ఞానాంధకారము చెదరగొట్టుటకు ఆ పరమగురువుల కృపకలుగు గాక !

వసంతా ఇన్ స్టిట్యూట్ 1912 సంవత్సరము నుంచి తెలుగు భాషలో గ్రంధ ప్రచురణములు ప్రారంభించెను. ఆ ప్రచురణములు ఆంగ్లములోని కొన్ని ఉద్గ్రంధములకు అనువాదములేగాక గ్రంధ "కర్తల మాతృక ములు కూడ అయియున్నవి. 1912 సంవత్సరములో "**At the Feet of the Master**' అను గ్రంధమునకు "షరమ గురుచరణ సన్నిధి" అను అనువాదముతో ప్రచురణలు ప్రారంభమయ్యెను. కొన్ని గ్రంధములు వ్యాసరూపకముగా "దివ్యజ్ఞానదీపిక" లో ప్రచురింపబడుచుండెడివి. ప్రచు రించిన 35 గ్రంధములు పట్టిక యిందులో జతపరచ డమైనది. ఆపుస్తకావళి (**Bibliography**) ని జూచిన ఇన్ స్టిట్యూట్ చేయుచున్న సేవ అమూల్య మని చదువరులు గ్రహింతురుగాక,

ఇన్ స్టిట్యూట్ కార్యనిర్వాహణ యావత్తు 1950 సంవత్సరము వరకు, కొద్ది సంవత్సరములు మినహా, దివ్యజ్ఞానాదర్శజీవులు, త్యాగశీలులు, ఆడయారు వాస్తవ్యులునగు చిట్టమూరు. సోదరులు కార్యదర్శులుగా నుండి, సక్రమముగా జరిపించిరి. ఇన్‌స్టిట్యూట్ స్థాపన అయినది మొదలు 1917 సంవత్సరము వరకు శ్రీ చిట్టమూరు రామయ్యగారు, తదుపరి 1925 వరకు ఎ. మహ దేవశాస్త్రి గారు, పిమ్మట 1930 వరకు చిట్టమూరు రామయ్య గారు, 1935 వరకు చిట్టమూరి సుబ్బారాయుడు గారు, తరువాత 1939 వరకు చిట్టమూరు సుబ్బరామయ్య గారు తిరిగి, 1950 వరకు చిట్టమూరు సుబ్బారాయుడుగారు కార్యదర్శులుగా నుండి అపారమగు సేవ గావించిరి. వారున్ను, తరువాత కార్యదర్శులుగా నుండిన శ్రీ తాడి మేటి కుటుంబశాస్త్రి గారు, సోమంచి లింగయ్య గారు, వేమూరి శ్రీనివాసరావుగారున్ను ఈ సంస్థనుతల్లి. ప్రేమతో కాపాడుకొనుచూ వచ్చిరి. " వారికి మా ఇన్ స్టిట్యూట్ వారందరము కృతజ్ఞులము.

ఈ ఇన్ స్టిట్యూట్ కి మొదటి నుంచి ప్రముఖులు ఆదర్శ పురుషులు అధ్యక్షులుగా నుండి వ్యవహ రించిరి.' ఆదినుండి –1918 వరకు శ్రీవావిలాల వెంకట శివ అవధానులుగారు, తరువాత 1924 వరకు శ్రీ టి. వి. గోపాలస్వామి అయ్యరుగారు, తదుపరి శ్రీ చిట్టమూరు రామయ్యగారు, – జి. సుబ్బయ్య శెట్టి గారు, 1930–37 వరకు శ్రీ బి. రంగా రెడ్డి గారు, తిర్గి –1937–38 సంవత్సరములలో జి. సుబ్బయ్య శెట్టిగారు అటుపిమ్మట 1950 వరకు శ్రీ మంత్రి ప్రగడ నరసింహము పంతులు గారు, తరువాత శ్రీ ఎ. రంగనాధ మొదలియారుగారు శ్రీ సి.ఆర్. పార్థసారధి అయ్యం గార్లు, 1955 నుంచి శ్రీ బోడా వెంకటరత్నంగారు అధ్యక్షులుగా నుండి గ్రంథ ప్రచురణలకు తోడ్పడుచు, కార్యక్రమము సక్రమముగా

నడిపించిరి. శ్రీ బోడా వెంకటరత్నంగారు, ప్రస్తుతం సభ్యులుగా నున్న శ్రీ జూపూడీ సుబ్బన్న గార్లు అవ – సరమైనపుడు గ్రంథ ప్రచురణలకు ద్రవ్య సహాయ మొసంగుచుండిరి.

ఇన్ స్టిట్యూట్, స్థాపన అయినది మొదలు 1942 వరకు' అడయారు కార్యస్థానమై ఉండెను. 1942 సంవత్సరములో ద్వితీయ, ప్రపంచ సంగ్రామ "భీతి చే సంస్థ తాలూకు ప్రచురణములను గుడివాడకు మార్చవలసి వచ్చెను. కార్యనిర్వహణ కుపకరించు టకు కార్యస్థానము కూడా 1955 సంవత్సరములో గుడివాడకు మార్చబడెను. తిరిగి 1956 సంవత్సర ములో కార్యస్థానము రాజమండ్రికి మార్చబడెను. అధ్యక్షులు శ్రీ బోడా వెంకటరత్నం గారు ఇన్ స్టిట్యూట్ కి చిహ్నము' (**Symbol**) లేని కొఱత పూర్తి చేయవలయునని అర్ధ శతాబ్దమునకైనా ఒక చిహ్నము. సంస్థ ధరించలేదనుట శోచనీయ మని తప్పనిసరిగా తయారు చేయించవలెనని నన్ను ప్రోత్సహించిరి. చిత్రకారుడను కాకపోయిన కళాభియుక్తిని అంశతో సంకల్పించి నేను ఒక చిహ్నము తయారు చేసితిని. 'బురదలో నుంచి "తన్ను కొనుచు కలువకాడ నీటి నతిక్రమించి మొగ్గ వేసి సూర్యరశ్మి సహాయమున పుష్పించిన రీతిని సంసారములో నుండి ఇంద్రియములను జయించి జీవుడు సాక్షాత్కారము పొందనగుటకు దివ్యజ్ఞానమే ఆదర్శమనియు, అట్టి జ్ఞానమే సత్యజ్ఞానమనియు, సత్యాన్వేషణమునకు స్వేత పుష్పవికాసము వంటి నిష్కల్మషమగునట్టియు, నిష్కపటమగునట్టియు, సజ్జీవనమే ఆధారమనియు, హంస నీటిలోని పాలను తీసి గ్రహించు రీతిని, సాధన చతుష్టయ కృషి ఫలితముగా మానవుడు దివ్య జీవనము పొందగలుగుచున్నాడనియు నేను ఊహించితిని. ఈ భావము వ్యక్తపరచుటకు ఒక బొమ్మను నేనే చిత్రించితిని. దానిని మనో హరముగా చిత్ర కారునిచే 'మేము 'వేయించితిమి. దీనిని ఇన్ స్టిట్యూట్ చిహ్నముగా నుపయోగించుటను పలువురు స్నేహితులు హృదయ పూర్వకముగానామోదించిరి. "దివ్యజ్ఞానమే సత్యజ్ఞానమ" ను తత్వము ఈ సంస్థ ప్రచురణల ద్వారా పాఠకుల కంద జేయుటయే వసంతా ఇన్ స్టిట్యూట్ వారి యాదర్శము. కృషియు కూడ !!

## వసంతా ఇన్స్టిట్యూట్ ప్రచురణములు

| నెం. | సం॥ర॥ | గ్రంధము | గ్రంధకర్త |
|---|---|---|---|
| 1. | 1912 | పరమగురు చరణ సన్నిధి.<br>**At the feet of the Master**"కి అనువాదము | చిట్టమూరు రామయ్య గారు |
| 2. | 1912 | శ్రీ రామాయణసారము<br>**Besant Lecturers** కి అనువాదము | దిండ్ల చెర్వు గోపాలయ్య<br>టి. రామచందరావు, |
| 3. | 1912 | శ్రీ రామచంద్ర | |
| 4. | 1915 | బ్రహ్మసూత 9 సారము : ఉపన్యాసములు | వావిలాల వెంకటశివ అవధానులు |
| 5. | 1916 | **The Theosophical Tracts (English)** | |
| 6. | 1916 | శ్రీ భాగవతము : ఉపన్యాసములు | వావిలాల వెంకటశివ అవధానులు |
| 7. | 1916 | గీతామృత తరంగణి<br>**The Hierts on the Study of Bhagavat Gita** | వావిలాల వెంకటశివ అవధానులు<br>కు అనువాదము. |
| 8. | 1919 | బ్రహ్మవిద్యా దర్పణము | చిట్టమూరు రామయ్య |
| 9. | 1922 | దివ్యజ్ఞాన సారము | చిట్టమూరు రామయ్య |
| 10. | 1922 | సంధ్యా వందనము | అ. మహ దేవశాస్త్రి |
| 11. | 1922 | వేదో క్త ధర్మ తత్వము | అ. మహ దేవశాస్త్రి |

| | | | |
|---|---|---|---|
| 12. | 1922 | బ్రహ్మ విద్యా సారము | అ. మహ దేవశాస్త్రి |
| 13. | 1828 | మీలోకము మాలోకము | చిట్టమూరు రామయ్య |
| 14. | 1923 | వేదాంత ప్రశ్నోత్తరములు | చిట్టమూరు రామయ్య |
| 15. | 1924 | ఆత్మ విచారము : 1 పూర్వభాగము<br>2 ఉత్తరభాగము | అద్దంకి సీతారామశాస్త్రి |
| 16. | 1925 | మోక్షమార్గ ప్రదీపిక | గంగనపల్లి శంకరరావు |
| 17. | 1927 | నిత్యపూజా విధానము | |
| 18. | 1927 | శ్రీమద్భగవద్గీతా తత్వజ్ఞాన దీపిక | దిగవిల్లి తిమ్మరాజు . |
| 19. | 1928 | విజాన సరోవరము<br>**The pool of wisdom**"కి అనువాదము | చిట్టమూరు రామయ్య |
| 20. | 1928 | ప్రమాణ మెద్ది ?<br>**By what Authority ?**'కి అనువాదము. | గుంటూరు వెంకట సుబ్బారావు |
| 21. | 1929 | బంధ విముక్త జీవితము<br>"**Life in Freedom**"కి అనువాదము | గుంటూరు వెంకట సుబ్బారావు |
| 22. | 1929 | ఆనంద సామాజ్యము<br>**The Kingdom of Happiness**' కి అనువాదము | గుంటూరు వెంకట సుబ్బారావు |
| 23. | 1984 | మహీపీఠము | అద్దంకి సీతారామశాస్త్రి |
| 24. | 1988 | సాధన చతుష్టయ ప్రకరణము | గుంటూరు వెంకట సుబ్బారావు |
| 25. | 1940 | ఉపనయన ప్రయోగం | |
| 26. | 1940 | పరమార్ధ | బలిజేపల్లి శివరామశాస్త్రి |
| 27. | 1946 | అంతరంగ పరిపాలక వర్గము<br>"**The Inner Government of the world**'కి అనువాదము. | గుంటూరు వెంకట సుబ్బారావు |
| 28. | 1952 | శిష్యపథము<br>"**The Path of Discipleship**"కి అనువాదం | కేశవరపు కామరాజు |
| 29. | 1955 | నవయుగ ధర్మప్రతిష్ఠాపకురా<br>(హెచ్. పి. బ్లావట్స్కి జీవితము) – | గుంటూరు వెంకట సుబ్బారావు |
| 30. | 1967 | శరీరము. ఎట్లు వచ్చును ? ఎట్లు పోవును ? | వేమూరి శ్రీనివాసరావు |
| 31. | 1958 | పరమ గురువులు వారిని చేరు మార్గము<br>"**The Masters and the Path**" కి అనువాదము | మద్దాలి వేంకటాచలం |
| 32. | 1959 | అహ్మవిద్యా ప్రాధమిక సూతములు<br>**First Principles of Theosophy**"కి అనువాదము | తోపల్లి కృష్ణబ్రహ్మశాస్త్రి |
| 33 . | 1959 | పరమగురు చరణసన్నిది (గేయం) | పాణ్యం రామనా ధశాస్త్రి |

## తాడేపల్లిగూడెం ఆనంద దివ్యజ్ఞాన సమాజ భవనంలో
## తెలుగు ఫెడరేషన్ 88వ వార్షిక సభలు ఫిబ్రవరి 2008 సం॥లో జరిగిన దృశ్యాలు

MEMBERS OF THE BLAVATSKY THEOSOPHICAL LODGE



CENTENARY CELEBRATIONS HELD ON 22, 23, 24th Jan. 1983.

**Members - Vijayawada Lodge**







**విశాఖపట్నం లాడ్జి సెంటినరి సభలకు ముఖ్య అతిధిలుగా విచ్చేసిన అంతర్జాతీయ దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షురాలు శ్రీమతి రాధాబర్నియర్, తెలుగు ఫెడరేషన్ అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ మూర్తి**

# దివ్య జ్ఞాన దీపిక

**శ్రీ వేమూరి శ్రీనివాసరావు**

ఫెడరేషను చరిత్ర దివ్యజ్ఞానదీపికనుగూర్చి గూడ చెప్పినగాని, పూర్తికాదు. మొదట దివ్యజ్ఞాన దీపిక అడయారునందే వసంతా ఇనిస్టిట్యూటు అను సంస్థచేత ప్రచురణ చేయబడుచు వచ్చెను. అచ్చట సభ్యులుగనుండిన సభ్యులు విద్వాంసులునగు అల్లాడి మహా దేవశాస్త్రి, చిట్టమూరి రామయ్య పంతులు, అద్దంకి సీతారామశాస్త్రి గారలు క్రమముగా సంపాద కులుగనుండి పలిక నడుపుచువచ్చిరి. సీతారామ శాస్త్రిగారు కదువృద్ధులై వసంత. ముద్రణాలయము సూపరింటెండెంటు పనికూడ చాలించుకొనిన తర్వాత ఈ పత్రికను అడయారునుండి నడుపు తెనుగు. సభ్యులు లేక పోయిరి. మరియు బి.సెంటుగారు చని పోయి, అరండేలుగారు సమాజాధ్యక్షు లైన పిదప వసంత ముద్రణాలయములో కొన్ని మార్పులు చేసిరి. తెనుగు ముద్రణము పూర్తిగ తగ్గించిరి. ఆ స్థితిలో వసంతాఇన్ స్టిట్యూటు సర్కార్సు ఫెడరేషనును ఈ పత్రిక ప్రచురణభారము గైకొనమని కోరెను. 1986 లో గుంటూరులో జరిగిన సభలో ఈ పత్రిక సర్కార్సు ఫెడరేషను గైకొనుటకును తీర్మానించి దానిని సక్రమముగ 'నడుపుటకై కొక యుపసంఘము నేర్పాటు గావించెను.

1938 నుండి 'ఈ పత్రికమ ఏలూరులో శ్రీ సోమంచి లింగయ్య గారు, 'శ్రీ పోపూరి కామేశ్వరరావు గారలు సంపాదకులుగనుండి సర్కార్సు ఫెడరేషను తరపున ప్రచురణ ప్రారంభించిరి. వసంతా ఇన్‌స్టిట్యూటు వారు ఈ పత్రిక పోషణమునకై సంవత్సరమున కెనుబది రూపాయలిత్తుమని అట్లు ఇచ్చుచు వచ్చిరి. ఆ కాలములో నే దివ్యజ్ఞాన సమాజసభ్యులు, జమీందారులు అగు శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు గారు తణుకులో నొక ముద్రణాలయమును కొనియుండి అందు ఈ పత్రికను ముద్రించుదామని కోరిరి. ముద్రణ ఖర్చులలో చాలా సదుపాయము కలుగతలచి 1937లో నెల్లూరులో జరిగిన సభలో ఈ వత్రిక ముద్రణము ప్రచురణము తణుకునకు మార్చుటకును, శ్రీ వేమూరి శ్రీనివాసరావు గారు సంపాదకులుగ నుండుటకును తీర్మానించిరి. ఈ పత్రిక, సెంట్రల్ డిస్ట్రిక్కు ఫెడరేషను పక్షమునగూడ ప్రచురణ చేయబడునట్లును దీని కంగీకరించవలసిన దనియు ఆ ఫెడరేషనును కోరిరి. పతిక ముద్రణము .తణుకునకు మారినది. కాని అనుకొనిన సౌక ర్యములు రాలేదు. ముద్రణాలయాధికారులు ధనవంతులు, సభ్యులు పత్రిక నిర్వహణమునందు, అనుభవము గల్గిన శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గారు ఈ పత్రిక ముద్రణము తమ ఆంధ్ర గ్రంథాలయ ముద్రణాలయమున ముద్రించి ప్రకటించు కొనిరి. దానికి ఫెడరేషను సంతోషించి పత్రిక ముద్రణము ప్రచురణలు బెజవాడకు మార్చిరి. 'మార్చిన పిదప స్వల్పకాలము శ్రీనివాసరావుగారే సంపాదకులుగ నుండిరి. గాని బెజవాడలో వెంకటరమణయ్యగారే కదు శ్రద్దతో ఈ పనిచేయుచుండ పత్రిక సంపూర్ణ భారము ఆయన పైననే పెట్టిరి. శ్రీ వెంకట రమణయ్య గారు చూపిన త్యాగమువలన పత్రిక నచ్చు వేయు ఖర్చులతో ఫెడరేషను నకు చాలా సంవత్సరములు నిమిత్తము లేకుండ జరిగెను.

పత్రిక ముద్రణమే కాకుండ వెంకటరమణయ్య గారు శ్రీ గుంటూరు వెంకటసుబ్బారావుగారు వ్రాసిన కొన్ని పుస్తకములను "దివ్యజ్ఞాన చంద్రికలను" శీర్షికతో అనేక చిన్నచిన్న పుస్తకములు వ్రాయించి అచ్చు వేసి పంచి పెట్టిరి. ఆయన గావించిన ఈ సేవకు సంతోషించి. సర్కార్స్ ఫెడరేషను, తత్పూర్వము లేక పోయినను, ప్రచార కార్యదర్శి యను నొక పదవి కలుగజేసి శ్రీ వెంకటరమణయ్య గారిని **Propaganda Secretary** గా చేసిరి.

కొన్ని సంవత్సరములు నడచిన "తరువాత అచ్చటను కష్టమయ్యెను. యుద్ధములో వచ్చిన కరువు చేత కాగితము దొరకక పోయినను చేతితో చేసిన కాగితము సంపాదించి వేంకట రమణయ్యగారు పత్రిక నడిపిరి. కాని ఆ ముద్రణాలయము ఎత్తి వేయు పరిస్థితులు వారికివచ్చెను. సభ్యులు కొని ఇతర చందా దారులు యిదివరకే తగ్గిపోయిరి.

ఆయన మాత్రము ఎంతకాలము ధనవ్యయము భరించగలరు? ఫెడ రేషనునకు దివ్యజ్ఞానదీపిక నడుపుట మిక్కిలి భార మయ్యెను. దానిని నిలిపి వేయ వలయునని తలంచిరి. ఆసమయములో వసంతా ఇన్ స్టిట్యూటునకు శ్రీ తాడి మేటు సూర్యకుటుంబశాస్త్రి గారు కార్యదర్శిగ నుండిరి. ఈపత్రిక ప్రచురణము నిలిపి వేయవలదని తిరిగి వసంత ఇన్ స్టిట్యూటునకు అప్పగించవలసిన దనివారు కోరిరి. సంతోషముతో ఈపత్రికను వారి కప్పగించి, ఫెడరేషనులోని ఇంగ్లీషురాని సభ్యులకు పూర్వమువలె ఈ పత్రికవారు పంపు చుండుటకును, దానికి కొంత ధనము వారికి ఇచ్చుటకును ఏర్పాటు జరిగెను. శ్రీ కుటుంబశాస్త్రి గారు ఈపత్రికను రాజ మహేంద్రవరమునకు తీసికొనివచ్చి యిచ్చట ముద్రణము ప్రచురణము సాగించుచువచ్చిరి. అచ్చట శ్రీ మద్దాలి వెంకటాచలముగారు వారికి చాల తోడుగ నుండిరి. అట్లు కొంత కాలము జరిగిన పిమ్మట అదివర కెన్నడు నిలిచిపోకుండ ప్రకటనయిన చిన్న పత్రిక తటాలున ఆగిపోయెను. శ్రీ కుటుంబశాస్త్రిగారికి శరీరమంత దీర్ఘ కాలము అనారోగ్యముగ నుండెను. ఈ పృతిక ప్రచురణము గూర్చి ఆయన యెవ్వరికి నేమియు చెప్పలేదు. వసంత ఇన్ స్టిట్యూటు అధ్యక్షులుగ నుండిన సి.ఆర్ పార్థసారధి అయ్యంగారికి అది అసంతృప్తి గ నుండుట చే ఆ ఇన్ స్టిట్యూటువారు పత్రిక నడుపరనియు సర్కార్సు ఫెడరేషను: నడుపు కొనదలచిన దానిని తిరిగి తీసుకొనవచ్చుననియు కోరిరి. అపుడు ఫెడరేషనునకు శ్రీ హనుమంతరావు బి. గారు కార్యదర్శి. ఫెడరేషను తరపున తిరిగి దివ్య జ్ఞానదీపిక నడుపుటకు అంగీకరించి గుంటూరున పత్రికా ముద్రణ ప్రచురణము గావించుచు నిది ఫెడరేషను వత్రిక గావున వేరు సంపాదకుడు లేకుండ కార్యదర్శి బాధ్యతతో సర్కార్సు ఫెడరేషను పత్రికగ నడుపు సంప్రదాయ మేర్పాటు చేసిరి. తరువాత కార్యదర్శులు మారినను కార్యదర్శులే నడుపు చున్నను, ముద్రణము, ప్రచురణము గుంటూరు నుండియే జరుగుచున్నది.

# మూడు మహా సత్యములు

☛ సర్వోత్కృష్టమైన సత్యములు మూడు కలవు. వాటికి నాశము లేదు కాని ప్రవచనలోపం కలిగినపుడు నిశ్శబ్దంగా ఉండిపోతాయి.

☛ మానవుని జీవాత్మ శాశ్వతమైనది. దాని భవిష్యత్తు, అభివృద్ధి వైభవములు అపరిమితములు.

☛ ప్రాణమును ప్రసాదించు తత్త్వము మన లోపల వెలుపల వసించుచున్నది. దానికి నాశము లేదు. అది నిత్యమంగళప్రదమైనది. వినబడదు, కనబడదు, ఆఘ్రాణింపబడదు. కాని ప్రత్యక్షానుభూతిని కాంక్షించు వానికి ప్రాప్తిస్తుంది.

☛ ప్రతి మానవుడు తనకు తానే స్వయం శాసకుడు. తన చీకటి వెలుగులకు తనే కారకుడు, తన వరప్రదాత, తన శిక్షాధిపతి, తన జీవిత విధాత.

☛ ఈ సత్యములు ప్రాణశక్తి వలె మహోన్నతములు. సామాన్య మేధావికి కూడ సులభగ్రాహ్యములు, వీటితో జిజ్ఞాసువుల ఆకలి తీర్చుము.

**- శ్వేతపద్మ సౌరభము**

# భారత సమాజము

దివ్యజ్ఞాన సమాజప్రబోధమునందిన కొందరు సభ్యులు సనాతనధర్మతత్వమును దెలిసికొని దాని నందరకు వెల్లడిచేయు కోరికతో ఒక సమాజముగ నేర్పడి దానికి భారత సమాజమని పేరిడిరి. ఈ సమాజము 1920 లో అడయారునందే ఏర్పడియెను. మన హిందు కర్మకాండ విధానము పరిశీలించి నూత్న పరిస్థితుల కనుకూల మగునట్లు వానిని సంస్క రించుటయు. హిందుమతము నుండి అన్యమతముల కేగినవారు మరల నిందు చేరుట, కిష్టపడుచో వారిని మరల చేర్చుకొనుటయు, హిందువులు కానివారలును పరిశుద్ధ జీవనముకలిగి 'హిందు మతావలంబకులు కాగోరుచో వారిని గూడ' ఈ మతములో చేర్చుటయు వారి యుద్దేశము. మరియు సంఘమందు అనర్ధకము లగు ఆచారములు, బాల్య వివాహములు, బలవంత పెట్టి వై ధవ్యముతోనే యుంచుట, 'కన్యావర శు ల్క ములు, లింగకుల భేదములవలన. సంఘాభివ ృద్ధికి ఆటంకములగుచు రివాజుగ వచ్చుచున్న ఆచారము లను సంస్కరించుట, వధూవరుల ఎంచుకొనుటలో అనవసర ఆటంకములను దొలగించి విశాలావకాశము కల్పించుట, అన్నీ మతములందలి వారి మధ్య సామరస్యము కుదుర్చుట ఈ సమాజము యుద్దేశములు.

ఈ సమాజమువారు పండితులచే సంగ్రహముగ, సమగ్రముగనుండులాగున ఋగ్వేద మంత్రములతో సమిష్టి పూజా విధానము కల్పించిరి. ఈ పూజ జరుగునప్పుడే యే ఫలితములు, జరుగు చున్నవో దివ్య దృష్టిగల లెడీటరుగారిని "కోరగ వారు చూచి యా విశేషములను దెల్పుచు యించుక సవరణగూడ చెప్పియుండిరి. . ఈ పూజావిధానమే అడయారున కట్టిన హిందు దేవాలయమందు ప్రతి రోజు ఉదయమున జరుగుచున్నది. ఆ ఆలయము 1925 లోనే పూర్తి అయ్యెను. అందు ఆ పూజను కృష్ణజియే ప్రారంభించెను. ఈ ఆలయమున జరుగు పూజకు ఏ కులమువారైనను, ఏ మతమువారై నను భక్తికలిగెనేని రావచ్చును. ఈ పూజావిధానమే దివ్యజ్ఞాన సమాజ సభలు జరిగినపుడును కొన్ని లాడ్జీలలో వారము వారమును కొందరు సభ్యుల ఇండ్లయందును జరుగుచున్నది.

ఈ పూజా విధానముగాక, వివాహ, ఉపనయన కర్మకాండను వానిమహత్వము తగ్గకుండ క్లుప్తము చేసిరి. అదే శోడశ కర్మలను పరిశీలించి సంస్క రింప దల చిరిగాని ఆ యభిప్రాయములన్ని సమర్ధు లగు పండితులును దివ్యదృష్టిగలిగి వాని ఫలితముల జూచి సవరింపగలుగు సమర్ధులును లేకపోవుటచే అది జరుగలేదు.

కొంతకాలము భారత ధర్మ అను పేరున ఒక నడిపిరిగాని దానికి సరియైన పోషణ లేక పోవుటచే అదియు నిలచిపోయెను. ఈ సమాజపు టభిప్రాయములందు ఇష్టమున్న వారెవరైనను ఇందు సభ్యులుగ చేరవచ్చును. దరఖాస్తుదారు ఇందు చేరుట కర్హుడని ఈ సమాజ సభ్యులు ఇద్దరు సిఫార్సు చేయవలసి యున్నది.

For the roots know the branches, the branches know the petals, the petals are yourself, the beat of your heart, the flowers of The Tree of Love.

\- Joma Sipe

# ఎసోటెరిక్ సెక్షన్ - దివ్యజ్ఞాన సమాజము

## ప్రాథమిక - వివరణ 1888

హెచ్.పి. బ్లావట్స్కీ జీవితమును గూర్చి శ్రద్ధగా అధ్యయనము చేసిన, ఎవరికైనా ఈ విషయం గమనించబడుతుంది. ఆమె చేసిన ముఖ్యమైన పనులలో దివ్యజ్ఞాన సమాజములో "ఎసోటెరిక్ సెక్షన్"ను ఏర్పాటు చేయుట. ఈ పేరు తరువాత మార్చబడెను. అవి "తూర్పు ప్రాంతపు ఆధ్యాత్మిక పాఠశాల **(Eastern School of Thesophy)**" గా చేయబడెను.

ప్రస్తుతము అదే పేరును, "ఎసోటెరిక్ స్కూల్ ఆఫ్ థియోసఫీ'' అని వ్యవహరించుట జరుగుచున్నది. హెచ్.పి.బి. వివరణ కూడా ఇచ్చుట జరిగెను. తాను ఎందుకు, "ఈ ఎస్"ను ఏర్పాటు చేసిందో వివరించెను. దీనికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయములు, సంక్షిప్తముగా, శ్రీ ఎన్. శ్రీరామ్, ఎడిటర్ వారి అనుమతితో పబ్లిష్ చేయుట జరిగెను.

ఎసోటెరిక్ సెక్షన్ను కొత్తగా ఆధ్యాత్మిక విద్యను గూర్చి అభ్యాస పూర్వకంగా నేర్చుకునేవారికి ఉద్దేశించబడినది. దీని ముఖ్య ప్రయోజనం, విద్యార్థిని 'రాజయోగ' సాధనలో అభ్యాసమును పొందుటకు తగిన వానిగా తయారు చేయుట. అందువలన విద్యార్థికి ముఖ్య సాధన మాత్రమే తెలుపుట జరుగును. అంతియే కాని సిద్ధులను ప్రకటించుట తెలుపరు. అదే విధముగ "మాజికల్ పవర్స్" ను కూడా అతనిలో వృద్ధి అగుట నిరోధించెదరు. ఒకవేళ సహజంగా విద్యార్థికి ఉన్నచో అది ప్రదర్శించుట నిషేధము. ఆత్మజ్ఞానమును బాగుగా గ్రహించుట ముఖ్య విషయం.

మానసిక శారీరక సంబంధమైన, కొన్ని వ్యామోహములు తగిన విధముగా, తనలోని "లోయర్ మానసిక శరీరములో ఉంచి నిగ్రహ స్థాయిని పెంచుకునే వరకు శిక్షణ ఇచ్చి, వాటిని అదుపు చేయు నైపుణ్యమును పెంచుకునేటట్లు చేయుట జరుగును అంతియే కాక జీవాత్మను కూడా తగిన నియంత్రణలో ఉంచుకో గలిగేటట్లు శిక్షణ ఇవ్వబడుతుంది.

ఎసోటెరిక్ సెక్షన్ అసలు ప్రధానాధికారి హెచ్.పి.బి. ఎందుకంటె ఒక మాస్టర్ ప్రధానాధికారిగా ఉన్నప్పటికి హెచ్.పి.బి. నిర్ణయించిన విధముగానే కార్యక్రమము లన్నియు నిర్వహించవలెను. ఆ మాస్టరు ఒక మహాత్ముడు (ఎడప్ట్) దివ్యజ్ఞాన సమాజంలో ఈ విధముగా వ్యవహరించెదరు. హెచ్.పి.బి. ద్వారా ప్రతీవ్యక్తి ఈ సెక్షన్లో ఉన్నవారు, ఆ మహాత్ముని ప్రభావము లోనికి వచ్చునట్లు చేయబడును. అదికూడా తగిన అర్హత ఉన్నపుడు మాత్రమే ఆ మాస్టరు లేక మహాత్ముడు ఎవరు అని, విచారించ నక్కర్లేదు. మరియొక అవకాశమును పొందుటకు విచక్షణ లేకుండా వ్యవహరించుట కూడా అవసరం లేదు. తూర్పు దేశములందు అనుసరించబడుచున్న ధర్మబద్ధమైన విధానము ఇది అని చెప్పిన సరిపోవును.

ప్రతీ వ్యక్తి తగినంత సహాయమును పొంది, జ్ఞానమును పొందుట జరుగును. ఆ జ్ఞానము తన అర్హతకు తగినట్లుండును. అంతియే గాని ఎక్కువగా ఉండదు. ఎందుకనగా ఇతని యొక్క నైపుణ్యం ఆధారంగా జ్ఞానము పొందుట జరుగును. మరి ఏవిధమైన ప్రత్యేకతలు గాని, పక్షపాత ధోరణి కాని ఉండదు. ఏ వ్యక్తికి, ఇంకొక వ్యక్తి ఈ శిక్షణకు తగునా లేదా అని నిర్ణయించే అధికారము లేదు. అది వారికే వదిలిపెట్టబడును. ఎవరికైనా అందరికీ తెలిసే విధంగా ఉపకారం చూపబడి, తరువాత పురోభివృద్ధికి సహాయం చేసినట్లైతే, అది అతను చేసిన పని మీద ఆధారపడి ఉంటుంది. విశ్వ సోదర భావనవ్యాప్తికి తోడ్పడుట వలన మరియు జాతిని ఉన్నత స్థాయికి వెళ్ళుటలో సహకరించుటలో వారు చేసిన శక్తివంతమైన పనికి మాత్రమే ఆ విధమైన పురోభివృద్ధి జరుగును. పురుషుడు లేక స్త్రీ వారి శక్తి మేరకు పని చేయాలి.

వ్యక్తి ఈ సెక్షన్ నందలి బోధనలు బాగా అర్థం చేసుకొని, వాటితో మమేకం కావాలి నిస్వార్థంగా ఈ జ్ఞానాన్ని పొంది మానవత్వము కొరకు పనిచేయాలి. అంతేకాని ఏదో ప్రయోజనాన్ని ఆశించి లేదా తన కొరకు

ఏదైనా సాధించాలని కాకూడదు. అందరు సభ్యులు ఈ హెచ్చరికను తగు సమయంలో ముందుగానే తెలుసుకోవాలి. వారి ఉద్దేశ్యములను బాగా రక్షించుకోవాలి. వారు ఈ సెక్షన్‌లో ఎందు కొరకు చేరారో తెలుసుకోవాలి. ఎందుకంటే ఈ సెక్షన్‌లో చేరిన వారందరికి ప్రత్యేకమైన ఫలితాలు పొందుట జరుగును.

దివ్యజ్ఞాన సమాజంలో ఎంపిక చేయబడిన సభ్యులు తగిన విధముగా వ్యవహరించగలగాలి. ధైర్యవంతులు ధృఢ నిశ్చయము గల స్త్రీ, పురుషులను ఎంపిక చేయుట జరుగును. వారికి ఆత్మ జ్ఞానాభివృద్ధికి మరియు దానిని సాధించుటకు వలయు తీవ్రమైన కాంక్ష ఉంటుంది. అందువలన దివ్యజ్ఞాన సమాజం పూర్వవైభవాన్ని తలంపుకు వచ్చేలా పని చేయగలుగుతారు. ఇది ఒక్క "ఎసోటెరిక్ సెక్షన్" ద్వారా మాత్రమే సాధ్యమగును. ఎందుకనగా ఈ సెక్షన్‌లో సభ్యులందరు ఒకొరికొకరికి పరిచయం లేకపోయినప్పటికి, ప్రతి ఒక్కరి గురించి పనిచేస్తారు. అలా అందరి గురించి పనిచేస్తూ, వారి గురించి కూడా పని చేస్తారు. కాబట్టి అందరూ కూడా ఐక్యత, సామరస్యములోనే బలము, శక్తి ఉన్నాయని గుర్తించ గలుగుతారు. ఈ ఎసోటెరిక్ సెక్షన్ యొక్క లక్ష్యము, భవిష్యత్తులో దివ్యజ్ఞాన సమాజము యొక్క అభివృద్ధికి సహాయపడుట అదీకూడా సరియైన దిశలో ఆ అభివృద్ధి జరుగుటకు తోడ్పడుట, అందు కొరకే కొద్దిమంది ఐనప్పటికి, వారితో సోదరభావముతో కూడిన ఐక్యతను అభివృద్ధికి ప్రోత్సహించుట జరుగుచున్నది.

అందుకే ఈ "ఎసోటెరిక్ సెక్షన్"ను ప్రత్యేకంగా మొత్తం దివ్యజ్ఞాన సమాజమును కాపాడుట కొరకు ఏర్పాటు చేయుట జరిగెను. ప్రారంభం నుండి కూడా చాలా కఠినము మరియు కష్టసాధ్యమైన పని ఉండును. కావున ఈ సెక్షన్‌లోని ఈ కష్టాలను అధిగమించిన తరువాత ఫలితం తప్పకుండా ఉంటుంది. ఒక వ్యక్తి తన అంతరంగం గురించి అవగాహనను పొందాలన్నా, మరియు తనపై తనకు పూర్తి పట్టు కావాలన్నా ఈ సెక్షన్ నందలి బోధలు బాగా అర్ధం చేసుకోవాలి. అవి పోల్చుకొనుట ద్వారా తెలియును. ఏ విధంగా పోల్చుకోవాలి? ఈ సెక్షన్‌లో చేరిన తరువాత లభించే ఆత్మజ్ఞానం ద్వారా తన గత జీవితపు అనుభవాలను పోల్చుకోవాలి. హృదయపు లోతులను తెలుసుకోగలగాలి. అపుడు గాని తన ఆత్మ సంబంధమైన రహస్యాలు తెలుసుకోలేడు. ఆత్మ పరిశీలన గురించిన అవగాహన మనకు పూర్తిగా లేదు. కాబట్టి ఏర్పాటు చేయబడిన లేదా ఈ సెక్షన్ నందలి పని విధానమును బాగా తెలుసుకోవాలన్నా కొన్ని సూత్రములు ముందుగానే తెలుపబడినవి. వాటిని అమలు పరచుటలో ఏమరపాటు పనికిరాదు. మనతో మనం సఖ్యతతో ఉండాలి. అందరికి, మంచి చేయాలి. ఉన్నతమైన స్థాయిలలో మనం ఇతరులకు మంచి చేయాలి. అపుడు మాత్రమే మనకు కూడా మంచి జరుగును. తమ ప్రయోజనము కొరకు ఈ సెక్షన్‌లో చేరిన వారికి ఆశాభంగము జరుగును. ఏదో మంత్ర విద్యలు, ఇంద్రజాలము మున్నగునవి నేర్చుకొని వాటి ద్వారా తాము ప్రయోజనం పొందాలనుకునే వారికి ఇది ఆశాభంగం కలిగించును. ఈ సెక్షన్‌లో చేరినవారు ఇతరుల ప్రయోజనములు కాపాడాలి. వారికి సహాయము చేయాలి. ఇచట ప్రయోజనములు స్వార్ధరహితంగా, అందరి క్షేమం కొరకు అయి వుండాలి. అసమజమైనవి, కృత్రమమైనవి మరియు క్షుద్ర దేవతోపాసకులకు లభించెడివి కాకుండా, మానవులందరి మంచికి ఫలితం లభించును. అందరికి కూడా మంచి కావచ్చు లేదా చెడు కావచ్చు. స్వార్ధాన్ని త్యజించాలి నిజాయితీతో కూడిన సర్వజన ప్రయోజనము నిరంతరం వ్యక్తులలో ఉండాలి. అపుడు మాత్రమే శ్వేత సోదరబృందంలో చేరుట జరుగును. ఈ జన్మలో కావచ్చు లేదా భవిష్యత్తులో జరిగే పునఃజన్మలలో జరుగవచ్చు.

ఏ సభ్యుడైనా ఈ ఎసోటెరిక్ సెక్షన్ గురించి తెలిపిన విషయములన్నియు తెలుసుకొని, ఈ సెక్షన్‌లో సభ్యునిగా చేరిన తరువాత ఆ జ్ఞానాన్ని తన స్వార్ధం కొరకు ఉపయోగించాలని ప్రయత్నించిన అతను మంచి శ్వేత సోదర బృందానికి చెందిన గొప్ప మహాత్ముడుగా మారుట జరుగకపోవచ్చు కాని మాంత్రికుడుగా, ఇంద్రజాలం మంత్ర విద్యలను ఉపయోగించగలుగును. ఆ విధంగా ప్రవర్తించిన ఎడల ఆ సభ్యుడుకి విపత్తు సంబవించుట జరుగును. ఈ విషయంలో ఆ సభ్యుడు తెలివిగా తన అసలు ఉద్దేశ్యము తెలియనియ్యకుండా ఉంచినంత మాత్రాన అతడు జరుగబోవు ఆపద నుండి తప్పించుకోలేడు. దాని వలన జరిగే లేదా ఏర్పడే ఆపద నుండి ఎవ్వరూ కాపాడలేరు.

శారీరకంగా బలహీనంగా ఉండి, బోధలను అర్థం చేసుకొనుటలో శక్తి హీనుడయినప్పటికి నిరాటంకంగా, నిజాయితీతో ప్రయత్నం చేసినప్పటికి, ఎవ్వరూ నిందార్హులు కారు. పట్టువదలని ఆకాంక్షతో ప్రయత్నాలు సరియైన ప్రదేశంలో ప్రకటించబడిన, అతని యొక్క యోగ్యతను బట్టి సహాయము చేయుట జరుగును. అది కూడా కనీస స్థాయిలో ఆశించినపుడు జరుగుటకు అవకాశము ఉంది. మహాత్ములకు ఈ సెక్షనుకు సంబంధం గురించి చెప్పాలంటే వారికి ప్రతీది సాధ్యమే మరియు ప్రతీది అసాధ్యమే వారు ఏ సభ్యునితోను ఏదైనా విషయం, ఉత్తర ప్రత్యుత్తరాలు ద్వారా జరుపుటకాని, తెలియజేయుటకాని జరుగదు. ఆ విధంగా మహాత్ముల నుండి "ఆజ్ఞలను" సమాచారం ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని జరుగదు. ఈ విధంగా జరగాలని ఆశించే సభ్యులకు నిరాశమిగులుతుంది. మహాత్ములకు వారు శక్తిని నిరూపించుకోవాలని కాని, పరీక్షలు పెట్టాలని అనే కోరికలేదు. ఒక సభ్యుడు, మహాత్ములు ప్రత్యక్షముగా కలుగజేసుకొనుట, మాట్లాడుట అనునది అంత సరియైన కారణము కాదు" అని అభిప్రాయంతోనుండెను.

ఒక సభ్యుడు మహాత్ముల ఉనికిలో నమ్మకం ఉ ండిన వారి యొక్క సహజలక్షణములు గూర్చియు, వారి శక్తుల గూర్చయు తెలుసుకొనవలెను. హృదయంలో వారి పట్ల గౌరవము కలిగి ఉండాలి. వారికి చేరువ అగుటకు ప్రయత్నం చేయాలి. చైతన్యవంతమైన ఎరుకతో వారిని గూర్చిన అవగాహనను పెంచుకోవాలి. ఎవరిని గురువుగా భావించి, ఈ జీవితం, ఈ సెక్షన్ యొక్క పనికి శ్రద్ధగా సమర్పించుకుంటున్నారో వారిని గూర్చి, అవగాహనను పెంచుకోవాలి. ఇది చెయ్యాలంటే మనం సాధారణ స్థాయి నుండి ఆధ్యాత్మిక స్థాయికి పెరగాలి. ఆ స్థాయిలో మాత్రమే ఇది సాధ్యమగును. అంతేకాని వారిని, మన స్థాయికి వచ్చేటట్లు చేయుట వలన రాదు.

మహాత్ములను దర్శించుకోవాలన్నా, సంభాషించాలన్నా వారిపై మరింత అవగాహన పెంచుకోవాలన్నా, సహజ జ్ఞానము అవసరం. ఈ విషయంలో వాదనలకు దిగరాదు. ఇతరులు చెప్పిన విధంగా లేదు, ఇతరులు వ్రాసిన విధంగా లేదు అని కాని ఈ విషయంలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా లేదని కాని, అందరూ చెప్పే విధంగా కాని తత్త్వం ప్రకారం లేదని గాని భావించుట తగదు.

అనుభవంతో కూడిన "ఎసోటెరిక్ సైన్స్" ప్రత్యేకమైనది. ఈ విషయంలో విద్యార్థి తన మానసిక మరియు ఆత్మ సంబంధమైన శక్తులనుపయోగించి, ఇవ్వబడిన దాని యొక్క నిజమైన అర్థమును తెలుసుకోవలెను. గురువు యొక్క భావమును ఆ విధంగా గ్రహించవలెను. విద్యార్థి ఏ విధంగా ప్రయత్నం చెయ్యాలంటే మొదట తన మనస్సును స్వేచ్ఛగా ఉ ంచుకోవాలి. చదివేటపుడు కాని, గురువు చెప్పిన విషయం అమలు చేయునపుడు కాని, విద్య ద్వారా లభించినవి కాని, పరిసరాల నుండి గ్రహించినవి కాని, ఇతర ఉపాధ్యాయుల నుండి లభించినవి కాని, లేని విధంగా మనస్సును సంపూర్ణ స్వేచ్ఛగా ఉన్నపుడు మాత్రమే అంతరార్థం విదితమగును. అపుడు ఉపదేశములు బాగుగా బోధపడును. అంతియే కాదు ఏ పదాల ద్వారా చెప్పబడినవో ఆ పదములు కూడా తెలియును. అలాకాక పోతే ముందుగా ఊహించిన సంజ్ఞలతో లేదా గుర్తులతో మంచి రచయితలు ఎసోటెరిక్ విషయాలపై వ్రాసినట్లు గుప్త విద్యలోని లేదా ఆత్మ విద్యకు సంబందించినవి ఆధునిక శాస్త్రానికి లోబడినవిగా ఉండును. ఆధ్మాత్మిక సత్యాలకు దూరంగా ఉండును.

విద్యార్థి వీలైనంత ప్రయోజనం పొందాలి. అది అవసరం కూడా. బాహ్యములైనటువంటియు మరియు ఏకాగ్రత కుదర్చని ఆలోచన కలిగించు అలవాట్లను వదలివేయాలి. బోధనమీద ఏకాగ్రతను కలిగి ఉండాలి. మొత్తం బోధనంతను ఏకాగ్రతతో గ్రహించాలి. దానికి సంబంధించిన ప్రతి పనిపై కూడా ఏకాగ్రతను కలిగి ఉ ండాలి. ఈ ప్రయోజనం పొందడానికి విద్యార్థులు జాగ్రత్తతో కూడిన అలవాటును మరియు నిరంతర మానసిక ఏకాగ్రతను అలవాటు చేసుకోవాలి. ప్రతీ విధి మరియు జీవితంలో చేయు ప్రతి చర్చపై అదే విధమైన ఏకాగ్రత చూపాలి అంతే కాని కేవలం బోధనకు సంబంధించిన విషయముల పై మాత్రమే కాదు. విద్యార్థి తనలోని కోరికలన్నీ ఆత్మ జ్ఞానం పొందుటకే ఉపయోగించాలి. అందువలన సహజంగా అతని ఆలోచన ఆ దిశలోనే

పయనించును. అనగా ఆత్మ జ్ఞానాన్ని పొందుటకే ఉపయోగించును. అందువలన విద్యార్థి తన ఖాళీ సమయమును ఈ విషయముల అధ్యయన, సాధనలలో ఉపయోగించవలెను. ప్రత్యేకంగా సమయమును కేటాయించుకొని ప్రయత్నం చేయాలి.

విద్యార్థులు ప్రత్యేక పరీక్షల కొరకు మరియు సహనమును పరీక్షించునట్టి గుర్తుల కొరకు ఎదురు చూడరాదు. ఈ రకమైన పరీక్షలు మన జీవిత వ్యవహారములలో వచ్చును. మనం తోటి వారితో వ్యవహరించునపుడు సంబంధాలలో ప్రత్యేక పరీక్షలుండవు. కాని, విద్యార్థి ఈ బోధనలు నేర్చుకొనునపుడే ఆచరించు విధానమే ఒక పరీక్ష. మహాత్ములు, విద్యార్థులను వారి సామర్థ్యమును కాని లేదా మరేపనైనా కాని చేయుటలో గల శక్తి ద్వారా అంచనావేయరు. విద్యార్థులు యొక్క సహజ ఆత్మాభివృద్ధి మరియు దానిలోని ముందుకు పోవుటలో సాధించిన స్థితిని బట్టి అంచనా వేయుదురు.

ఈ ఎసోటెరిక్ సెక్షన్‌లో ప్రవేశించిన తరువాత సాధకుడు తన సహజత్వమును తనలో చూచుకొనుట ప్రారంభించును. అంటే ఈ సాధనలో ఎదురగు పరిస్థితులు, సంఘటనలు విద్యార్థిపై ప్రభావమును చూపును. దాని వలన ముఖకవళికలలో మార్పు జరుగుచుండును. తన ఆకాంక్షలకు అనుగుణంగా, కష్టాలు కూడా ఎదురగును ఇవి విద్యార్థి యొక్క భౌతిక శరీరంపైనను, మానసికంగాను, నైతికంగాను మరియు ఆత్మ సంబంధమైన విషయములపైనను, లేదా జీవితంలోని పరిస్థితుల పైనను ప్రభావం చూపును. ప్రమాణముపై సంతకము చేసిన తరువాత మొదటి పరాజయము, ప్రమాణములోని విషయములకు కట్టుబడి ఉండుటలో జరిగిన, అవి పరాజయము మొదటి పరీక్షలో ఆ విధమైన పరాజయము ఓటమి కాదు. ఎందుకంటే మరియొక ప్రయత్నం ఏ విధంగా చేయాలో ఇచట తెలుపబడినది.

స్వేచ్ఛానువాదము : కె.వి.బి. శాస్త్రి, 94401 74951

It is only when all outward appearances are gone that there is left that one principle of life which exists independently of all external phenomena. It is the fire that burns in the eternal light, when the fuel is expanded and the flame is extinguished; for that fire is neither in the flame nor in the fuel, nor yet inside either of the two but above beneath and everywhere.

-The Mahatma Letters to A.P.Sinnet

# తాడేపల్లిగూడెం ఆనంద దివ్యజ్ఞాన సమాజ భవనంలో
# తెలుగు ఫెడరేషన్ 88వ వార్షిక సభలు ఫిబ్రవరి 2008 సం॥లో జరిగిన దృశ్యాలు







ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ సి.ఎ.షిండే చిత్రంలో బందురు మోహనారంగరావు, ఎ.సి.దొర, బెహరా వెంకట్రావు గార్లు



# "ఎందరో మహానుభావులు అందరికీ వందనములు"

## అజ్ఞాత దివ్యజ్ఞాని

దివ్యజ్ఞాన సందేశ వ్యాప్తికి, ఆంధ్రదేశంలో అనేక మహనీయులు కృషిచేశారు. కీర్తిశేషులైన వారిలో కొందరు మనకు తెలుసు. కొందరు తెలియరు. తెలిసిన వారికంటె, తెలియనివారు ఎక్కువ మంది ఉండవచ్చు. తెలిసినవారిని స్మరించుకుని తెలియనివారికి వందన సహస్రములు సమర్పించుకుంటున్నాము.

**ఈ మహనీయుల దివ్యజీవిత చరిత్రలను సేకరించిన వారిలో ముఖ్యులు :**

**శ్రీ కాకరపర్తి సత్యనారాయణ గారు**

**శ్రీ పాణ్యం రామనాధశాస్త్రి గారు**

**శ్రీ మన్యం మునుస్వామయ్య గారు**

**శ్రీ ఇమ్మానేని సాంబశివరావు గారు**

# స్వామి శ్రీ తల్లాప్రగడ సుబ్బారావు

**జులై 8, 1858 బి జూన్ 21, 1800**

**( శ్రీ సుబ్బారావుగారు దివంగతులైె నప్పుడు కల్నల్ ఆల్కాట్: వ్రాసిన సందేశము నుండి)**



మహాతత్త్వ వేత్తయగు ఈ భారతీయ యువ కుని మరణవార్త దివ్య జ్ఞాన సమాజమువారిని దుః ఖ సాగరమున ముంచినది. ఈ అద్భుత మేధా సంప న్నుని యశస్సు మన సందేశము పాకిన యెల్లయెడ లను వ్యాపించు టచే ఎల్లరకు తెలిసిన దియే. గడచిన ఏప్రిల్ నెలలో కేంద్ర కార్యాలయ మునకు కడపటి పర్యాయము వారు వచ్చినపుడు యీ చర్మ సంబంధ మైన విచిత్ర వ్యాధి' అప్పుడే కురుపుల రూపమున అంకురించినను మేమెవరము ఇది. అంత అపాయ కరమని తలచి యుండలేదు. జూన్ నెల. ఆరంభ మున ఒకసారి వచ్చి చూచిపొమ్మని జాలికరమగు ఒక లేఖ వ్రాయగా నేను పోయి, బహుదీనావస్థలో ఉండి, హృదయ ఖేదనము కలిగించుచు ఆపాద మస్తకమునుండు పుండ్లచే, మీదనొక కప్పువస్త్ర మైన భరింపలేక, సుఖశయనమునకు, నిద్రకు, వీలు లేని దుస్థితిలో నాతని దర్శించితిని. ధైర్యము చెడి , అతడప్పటికి నిరాశ చేసికొ నియు, మెస్మరిజమువలన ప్రయోజనమేమైన ఉండునేమో చూడమని కోరగా నా యావచ్ఛ క్తిని వినియోగించితిని. అందువలన తాత్కాలిక ఉపశమనము మాత్రమే కలిగెను. జూన్ 24వ తేదీ, మంగళవారం రాత్రి 10 గంటలకు ఆయన దివంగతులైరి. ఆయన మరణముతో వేదాంత గగన పథమునుండి. ఒక. మహానక్షత్రము పతన మైనదనుట అతిశయోక్తిగాదు. నేనును, సుబ్బా రాపును, బ్లావట్స్కీయు, దామోదరుడును ప్రాణ స్నేహితులము. మమ్ములను, 1882వ సంవత్సర మున చెన్నపురికి ఆహ్వానించుట యందును, దివ్య జ్ఞాన సమాజ ప్రధాన కార్యాలయము ఈనగరమున స్థాపించుట కై ప్రోత్సహించుట యందును, ఆయన చాలమట్టుకు కారకుడయ్యెను. దామోదరుని ఉత్తర దేశ ప్రయాణమును గురించిన రహస్యమును మాతో బాటు ఆయనకూడా ఎటిగి యుండుటయే కాక, దామో దరుడు టిబెట్టులో ఉన్నప్పుడు, తననుగురించి తన ఆలోచనలగురించి, తెలియపరచెనని నాతో చిర కాలము. క్రిందటనే 'చెప్పియుండెను. మేమిద్దరము చివర పర్యాయము పరస్పర సందర్శనము చేసి నపుడు చాలా సేపు గూఢతత్వమును గురించి ముచ్చ టించితిమి.

ఈ తత్త్వవేత్త స్మార్త బాహ్మణ, నియోగి, శాఖ యందు 1856 జూలై 6 వ తేదీన, జన్మించి, 34 సంవత్సర ములు మాత్రమే జీవించి యుండెను. తూర్పు తీరమున ఉన్న గోదావరి జిల్లా, ఇతని మాతృభూమి. మాతృభాష ఆంధ్రము. తాత, జిల్లా స్థిర ఆస్తి దారుగాను, మేనమామ పీఠికాపుర సంస్థా నమున దివానుగాను పని చేసియుండిరి. తండ్రి, ఇతని ఆరవ మాసముననే కాలము చేయుటచే మేన మామ, సంరక్షణక్రింద పెరిగెను. ప్రథమమున హైందవ పాఠశాలయందున్నప్పుడు: ఈయన బుద్దీ విశేషపు ఏమాత్రము గుర్తింపబడ లేదు. హిందూ స్కూ లులో, కెన్నీ దొరగారి క్రింద ఉన్నప్పుడే మెట్రిక్యులేషన్ ప్యాసయినాడు. 1872న సంవత్సర మున చెన్నపురి ప్రెసిడెన్సీ కళాశాల యందు చదువు ఆరంభించిరి. 1876వ సంవత్సరమున విశ్వవిద్యా లయ విద్యార్థులందరిలో ప్రథముడుగా పట్టభద్రు డయ్యెను. ఆ సంవత్సరముననే ధీశాలియు, బరోడా సంస్థానపు దివానుయగు సర్.టి. మాధవరావు గారు, హైకోర్టున రిజిస్ట్రారు పదవికి ఆహ్వానించిరి. ఆయన ఒక సంవత్సరము మాత్రమే అచటనుండి. తిరిగి చెన్నపురికి విచ్చేసి 'న్యాయశాస్త్రమున పట్ట భద్రులలో నాల్గవవారుగా ఉ తీర్ణులయినారు. న్యాయ వాద వృత్తిని స్వీకరించి గ్రాంటు, లెయింగ్ దొర గార్ల వద్ద వ్యవహార జ్ఞానము సంపాదించుటకై కొన్ని దినములు శిక్షణ పొందిరి.. 1880వ సంవత్సరమున హైకోర్టు వకీలు వృత్తిని ఆరంభించి దినదినా భివృద్ధి గాంచుచు, విశేష ధనమును .సంపాధించిరి.

సుబ్బారావు, బాల్యమునందు గూఢజ్ఞాన సూచన లేమియు కనపర్చలేదు. బరోడా సంస్థాన మున ఉ ద్యోగములో ఉన్నప్పుడు మాధవరావుగారయి నను కని పెట్టలేక పోయిరి. ముఖ్యముగా, ఈ విష యమై తల్లిని ప్రశ్నింపగా దివ్యజ్ఞాన సమాజ స్థాప 'కులతో సంబంధము "కలిగిన పిమ్మటనే మొదట తత్వశాస్త్రమును గూర్చి ముచ్చటించెనని, ఆమె చెప్పెను. ఈ సంబంధము మొదట ఆయనకును, బ్లావట్స్కి కును, దామోదరునకును. ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా ప్రారంభమై, 1882 లో చెన్న

పట్టనమున మేమందరమును కలిసికొనినపుడు ప్రత్యక్ష పరిచయమయ్యెను. అంతట, చిరకాలమునుండి మరపున నున్న ఒక దివ్యానుభవముహఠాత్తుగా పొడ సూపినట్లయి వెంటనే తన పూర్వజన్మ స్మృతి కలిగెను. ఆయన నిజ గురువును గుర్తించి, అప్పటి నుండి ఆయనతోను, తదితర మహాత్ములతోను మా ప్రధాన కార్యాలయమున ప్రత్యక్షము గాను, ఇతరత్ర ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారాను సహవాసము చేయ దొడగెను. బ్లావట్స్కీ ఒక మహాయోగిని యని, ఆమె సమక్షమున చాల' చిత్రములు చూచితినని తల్లితో చెప్పెను. అతనికి పూర్వార్జిత సంస్కృత వాఙ్మయ విజ్ఞానము – స్మృతికి వచ్చెను. బ్రహ్మ సూత్రములనుండిగాని, గీతనుండిగాని, ఉపనిషత్తుల నుండిగాని, శ్లోకముగాని, వాక్యముగాని చదివినచో అదియే గ్రంథమున యే సందర్భమున చెప్పబడినదో నెడిగెడి సామర్ధ్యముండెడిది..

1886 వ సంత్సరమున జరిగిన అఖిల జాతీయ దివ్యజ్ఞాన సమా వేశమున భగవద్గీత పై నిచ్చిన ఉప న్యాసము విననోచుకొనినవారు. ఆయన పాండిత్య మెంత నిర్దుష్ట మైనదో గ్రహింప గలుగుదురు. ఇంత ప్రజ్ఞా వంతుడయ్యు, ఈ గ్రంథములో నుదహరించిన కొలది సంగతులును, అడయారునందు ఇచ్చిన నాల్గు ఉప న్యాసముల సంగ్రహము తప్ప, ఇతరములైన “వ్రాత లేమియు లేకుండుట చాలవిచారకరము. ఆయన సంభాషణా చాతుర్యము ఎంతయో చక్కగా నుండెడిది. కొంత సేపు ఆయనతో ప్రసంగించుట. ఉత్కృష్ట గ్రంథం ఏదైన పఠించినట్లే మిగుల జ్ఞానాభివృద్ధి కరముగా నుండును. కాని తన జీవితములో ఈ గుప్త భాగమును ఆప్తులకు మాత్రమే కనబరచువాడు. ఐహిక విషయములలో పసిబిడ్డవలె, తల్లికి మిగుల విధేయుడుగా ఉన్నప్పటికీ ఆధ్యాత్మికమున ఇతరు లతో వలెనే తల్లితోగూడ గంభీర ముగా నుండుట “కొందరకు వింతగా తోచక మానదు. గుప్త జ్ఞాన మును గురించి తల్లి ఎంత ప్రార్ధించి నను, గురువుచే బోధింపబడిన రహస్య వచన ములను ఎంత మాత్రము వెల్లడి చేయ సాహసింపనని ఖండితముగా చెప్పుచు తన గుప్త జీవితము ఒంటరిగానే గడిపిరి.

## శ్రీ రావు సాహెబ్ గ్రంధి సుబ్బయ్యచెట్టి



వీరు అడయారు ఈయన ఆ రోజుల్లో మద్రాసు లోని సి కస్టమ్స్‌లో అధికారిగా పనిచేసేవారు. ఇపుడు అంతర్జాతీయ దివ్యజ్ఞాన సమాజ కేంద్రమైన అడయారు ఎస్టేటు (హడల్ స్టోన్ గార్డెన్స్ అని పిలిచేవారు) అమ్మకమునకు వచ్చినపుడు ఆ విషయము ముందుగా ఫౌండర్స్‌కు చెప్పి ఆ ఎస్టేటును 1882సం॥లో వారికి చూపించి, దానిని కొనుగోలు చేయుటకు ఆర్థికంగా కూడా సహాయపడినారు. ఈ సుబ్బయ్యచెట్టి గారి పెద్ద కుమార్తె, కుమారుడే నేడు అందరికి తెలిసిన సివికె మైత్రేయ. మైత్రేయ గారు అడయారు లాడ్జి మెంబరుగా ఉంటూ, ప్రపంచంలో అనేక దేశాలలో దివ్యజ్ఞాన సాహిత్యంపై ఉపన్యాసాలు ఇచ్చారు. కొనుటకు బ్లావెట్స్కీ గారికి సహాయపడిరి. వసంతా ఇన్‌స్టిట్యూటు వ్యవస్థాపక సభ్యులలో వీరు ఒకరు.

## శ్రీ ఆర్. జగన్నాధయ్య



వీరు తెంగల సంఘ మునకు చెందినవారు వశిష్ట గోతులు. తండ్రి తిరు వెంగడా చార్యులు. తల్లి రంగనాయ కమ్మ. వీరు పూరీదగ్గర కటక్ లో జన్మించిరి. అందుచేవీరికి జగన్నాధయ్య అని నామ కరణకూ చేసిరి. మొదట వీరు నాస్తికులు. ఊహ్య జ్ఞాన–సమాజస్థాపకులలో ఒకరైన బ్లావట్స్కి ‘ సతీ మణితో వీరికి వాద ప్రతివాద ములు నాలుగు రోజుల పాటు జరిగిన తరువాత, మీరు దివ్యజ్ఞాన సమాజములో సభ్యులుగా జేరిరి. సంసారమునందు విరక్తి కలిగి వీరు వేలూరు అడివికి వెళ్ళిపోయిరి వెంకట హారదరాజులు నాయుడు అను మిత్రుని వెంట కల్నల్ ఆల్కాటుగారు వీరిని పిలిపించి అడయారునందు ఉంచుకొనిరి. తరువాత వీరి భార్య. జాబు వ్రాయుటచే తిరిగి బళ్లారికి పంపి వేసిరి. 1882 సం. లో కల్నల్ ఆల్కాటును పిలిపించి బళ్లారిలో సన్మార్గ దివ్యజ్ఞాన సమాము ను స్థాపించిరి. 1884 సం. లో సంస్కృత ధర్మ పాఠశాలను స్థాపించిరి. 1890 సం. “సరస్వతి” అను ఆంగ్ల,

తెలుగు మాసపత్రిక స్థాపించిరి. "తరువాత "**Theosophical Thinker** అను వారపత్రికను స్థాపించి ఇతర దేశములకు కూడా పంపి కీర్తి గడించిరి. "సన్మార్గబోధిని" అను వారపతిక ను తెలుగులో ప్రకటించిరి. వీరు సంస్కృతము, ఇంగ్లీషు, తెలుగు, కన్నడము, అరవము, ఉర్దూ భాషలలో ప్రావీణ్యతను సంపాదించి, ఆయా భాషలలో దివ్యజ్ఞాన ప్రచారమును చేసిరి. థార్వాడ్‌లో వీరి ఉపన్యాసమును విని, అప్పటిలో అక్కడగల మద్రాస్ దక్షిణ మహారాష్ట్ర రైలుమార్గ ఆధికారి వీరికి రైలు మీద ప్రయాణము చేయుచూ ప్రచారము చేయుటకు వీలుగా ఉండునట్లు ప్యాస్‌ను గూడా యిచ్చిరి. సంఘములోగల మూఢ విశ్వాసములను పెక్కిం టిని ఎదిర్చి వితంతువులకు వివాహములుచేయించి, ఇతర మతములను స్వీకరించిన అనేక మంది హిందువులను స్వమతము లోనికి మార్పించి జాతరలలో జంతువధను' మాన్పించి మద్యపాన నిషేధము, పాఠశాలలు పునరుద్ధణకు కృషిసల్పి యశస్సును గడించిరి. కష్టపడి సంపాదించిన ఆస్తిలో ఎక్కువభాగము వీరు లోక సేవ కొరకు దానము చేసిరి. వీరు దివ్యజాన సమాజమునకు జీవితాంత మువరకు సేవ చేసి, (వీరితో సమానముగా ఈ ఉద్యమమునకు సేవ చేయు కుమారుడు శ్రీ **R. S.** రావు గారిని ప్రసాదించి ధన్యులైరి.

# శ్రీ బోడి రెడ్డి రంగా రెడ్డి



వీరు. నెల్లూరు వాస్త వ్యులు. రివెన్యూ శాఖలో హుజూరు " కాష్ కీపరు ఉద్యోగము చేసి పింఛను పుచ్చు కొనిరి. వారసత్వమురీత్యా విశేష ధనము ప్రాప్తించినది. ఆ ధనమును పూర్తిగా, దానధర్మ ములకు వినియోగించిరి. పింఛను పుచ్చుకోగానే వీరు అడయారు వెళ్ళిరి. అక్కడ థియాసఫిస్టు ఆఫీసు మేనేజరుగా కొంతకాలము పనిచేసి, తరువాత అడయారు ఎస్టేటులో భవననిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులైరి. అడయారులోని భారతీయ ఫక్కా భవనములు ఆయన అజమాయిషీలోనే నిర్మింప బడినవి. భోజనశాల, సూపరింటెండెంటు. భవనములు వారి స్వంత ధనముతో నిర్మించి దివ్యజ్ఞాన సమాజమునకు దానము చేసిరి. వసంతా ఇనిస్టిట్యూటు వ్యవస్థాపక సభ్యులలో వీరు ఒకరు. అడయారు వార్షిక సమావేశములలో ఉచిత భోజనవసతులు ఏర్పాటు చేయుటకు ధర్మశాల నిధిని ప్రారంభించిరి. నెల్లూరు నగరములో " దివ్యజ్ఞాన సమాజశాఖను స్థాపించి స్థానిక వేణుగోపాలస్వామి ఆలయమునకు ధర్మకర్తగా పనిచేసి కీర్తి సంపాదించిరి. డాక్టరు అనిబిసెంటమ్మగారికి కుడి భుజము గా ఉండి అంతర్జాతీయ కేంద్ర అభివృద్ధికి తోడ్పడిరి. నిరాడంబరజీవి. సత్యసంధుడు.

# శ్రీ అద్దంకి సీతారామ శాస్త్రీ

వీరు సేలం జిల్లా కృష్ణగిరి గ్రామంలో జన్మించిరి. కడపజిల్లాలో రివెన్యూ డిపార్టుమెంటులో గుమాస్తాగా పనిచేయు రోజులలో 1893 సం.లో డా. బిసెంటమ్మగారి ఉపన్యాసమును వినుట తటస్తించెను. అప్పటి నుండి వారు దివ్యజ్ఞాన సమాజ సేవలో నిమగ్ను లైరి. 1901 లగాయతు 1908 వరకు వారు దక్షిణ భారతములోని దివ్యజ్ఞాన సమాజశాఖలను పరియవేక్షించుచు బ్రాంచి ఇన్ స్పెక్టరుగా పని చేసిరి, 1907 లో తొలుత ఒక చిన్న ఇ.యస్. పుస్తకమును అచ్చు వేయుటకు ఒక చిన్న ముద్రణ యంత్రమును అద్దెకు తీసుకువచ్చిరి డాక్టరు అవిబి అనిబిసెంటమ్మగారు దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షురాలుగా ఎన్నుకోబడి డిసెంబరులో అడయారు వచ్చి, సీతారామ శాస్త్రి గారిని ముదాపకులుగా నే ఉండ నియోగించిరి. ఆ మరుసంవత్సరములో "వసంతాస్" ప్రారంభింపబడినది. సీతారామ శాస్త్రి గారికి ముద్రణా విషయములు ఏమియు తెలియక పోయినను వెంటనే వారు. . ఆ విషయములలో ప్రావీణ్యతను సంపాదించిరి. వారి యాజమాన్యమున 500 ఉత్కృష్టగ్రంథములు ముద్రింపబడినవి. 1909 సం. నుండి "థియాసఫిస్టు" ముద్రణగూడా యిక్కడినుండే ఆరంభింప బడినది. ఎన్నో వార పత్రికలను గూడా ప్రకటించిరి. వీరి యాజమాన్యమున, పెక్కుభాషలలో అనేక గ్రంథములు ప్రకటింపబడినవి. ఎంత భారమైనపని వప్పగించినను, ఆయన ఎప్పుడును వెనుకాడ లేదు. వీరి కార్యదక్షతను గురించి శ్రీ జినరాజ దాసాగారు యీ విధముగా వ్రాసిరి :

**By great good fortune she (Dr. Besant) found the right man, for his ideal was to work for her sake and for the Masters Sake. Given that ideal, it little mattered that he was not apprenticed to a**

**printer. He has trained himself to be one of the most efficient of printers in India and one part of the success of the work done from the Theosophical Head quarters at Adyar is due to : A. K. Sitarama Sastri a brother, a loyal disciple and an efficient worker"**

వీరికి సంస్కృతము, తెలుగు భాషలలో పాండిత్యముగలదు. రెండు భాషలలోను చక్కటి ఉపన్యాసముల నిచ్చేడివారు. "మహీపీఠము" "ఆత్మ విచారము'' అను గ్రంథములు వీరి దివ్య జ్ఞాన పాండిత్యమునకు ప్రమాణములు. వసంతా ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులలో వీరు ప్రధానులు .

# శ్రీ తూముచెర్ల రామచంద్రరావు

వీరు నెల్లూరు జిల్లా తూము చెర్ల గ్రామ వాస్థవ్యులు. క్రైస్తవ మిషనరీ పాఠశాలలో విద్యాభ్యాస మొనర్చి పట్ట భద్రులైరి. ఆ కారణముచే వీరికి హిందూ 'మతము పట్ల నిరసన భావముండెడిది. వీరు మొదట జిల్లా మనసబుగను, తర్వాత జడ్జిగనుపనిచేసిరి.

వీరు గుత్తిలో మునసబుగా పనిచేయుచుండగా , కలనల్ ఆల్కాట్ గారు 'అచ్చటకు విచ్చేసి 'దివ్యజ్ఞాన సమాజమును గురించి, హిందూమత ప్రాశస్త్యమును గురించి ఉపన్యసించగా విని వీరు పరివర్తన చెంది ఆల్కాట్ గారి ద్వారా సమాజములో సభ్యులుగా చేరిరి. "

వీరు తమ విద్యుక్త ధర్మమును చాలా శ్రద్ధ . తోను, నిష్పాక్షికముగను, ధైర్యముతోను నెరవేర్చేడి వారు. వీరికి '**Intuition**' ద్వారా యథార్థమును వెంటనే తెలుసుకునే . శక్తి యుండెడిది. వీరికి తమ యెదుట నుంచబడిన కేసులలోని యధార్థము 'వెంటనే గోచరమగు చుండెను. ఈ కారణముచే.. వీరికి కేసులలో తీర్పు చెప్పుట చాలా కష్టమయ్యెడిదట. ఏలయన 'వీరివద్ద దాఖలు కాబడిన దస్తావేజులు, సాక్ష్యములు సత్యదూర మైనవని తెలిసి పోయెడిది. వీరికి కొన్నాళ్ళకు 'బధిరత్వము కూడా ఏర్పడి, దానివలన కోర్టులో పార్టీలు చెప్పుమాటలు సరిగా వినబడక పోవుటవలన వారి కన్యాయము జరుగునన్న జంకు కూడా కలిగెను. ఈ రెండు కారణముల వలన వీరు తమ పెన్షన్ కాలము కాకుండగనే ఉద్యోగ విరమణ చేసి అడయారు చేరిరి.

అనిబిసెంటమ్మ గారి సాంగత్యమువలన వీరు విశేష విజ్ఞానము నార్జించిరి. అసిధారావ్రతముగ వీరు దివ్యజ్ఞానము ననుష్టించిరి. వీరు ఆచరించిన విషయం "నిత్యానుష్టానమ"ను పేరనొక చిన్నపుస్తకము నచ్చు వేయించి ప్రకటించిరి. .

అనిబిసెంటమ్మగారిచే నెలకొల్పబడిన సన్యాసమును వీరు భార్యా భర్తలు స్వీకరించిరి. అనంతరము వీరు దక్షిణ భారతమునకు జాయింట్ జనరల్ సెక్రటరీగను. .అంతరంగ శాఖకు కరస్పాండింగు సెక్రటరీగను పని చేసిరి. నిష్టతో కూడిన వీరి దైనందిన జీవితమును చూచియే చాలామందిలో దివ్యజ్ఞాన నిష్టకలిగినది. ఎల్లప్పుడు మహాత్ములు సన్నిధానములో నున్నట్లుగా వీరు జీవితమును గడిపిరి. పెద్దలలోను, పిన్నలలోను 'వీరిని చూడగనే ఒక విధమగు భయము, మిక్కిలి భక్తి కలుగుచుండెడిది. అంతరంగ శాఖ సభ్యుడెవరైన మారు మూలలో నున్న ఏ కుగ్రామములోనున్ననూ వారి ఒక్కరికొరకు. శ్రమ యనుకొనక ఆ గ్రామమునకు వెళ్ళి తమ సాంగత్య భాగ్యమును ఆ సభ్యులకు కలుగజే సెడివారు.

ఎక్కువగా వీరి కృషి ఫలితము గనే దక్షిణ భారతము ఉత్తర దేశముకన్న ఎక్కువ బలమైన భాగమ య్యెను. వీరి ప్రోత్సాహమువలననే ఎందరో త్యాగము చేసి దక్షిణ దేశమున ప్రచారము గావించిరి. దక్షిణ దేశమున వీరు ఎక్కువగ విరాళములను సేకరించి, ఒక నిధిని ఏర్పాటు చేసి, ప్రచారముచేయు నిమిత్తమై కొంతమందికి వేతనము లిచ్చి కేరళ, కన్నడ, అరవ, తెలుగు ప్రదేశములకు లాడ్జి ఇన్ స్పెక్టర్లను నియమించి పని చేయించిరి. క్రమేణ యీ ప్రదేశములలో సమాజ కార్యక్రమము " అభివృద్ధి చెందగా వీనిని ఫెడరేషనులుగా విభజించిరి. తమ యొద్దనున్న మూలధనమును వీటి కన్నింటికి పంచి పెట్టి, యివి చక్కగా పనిచేయునట్లుగా చేసిరి. అనంతరము వీరు జనరల్ సెక్రటరీగ దేశమంతయు పర్యటన చేసి దివ్యజ్ఞాన ప్రచారము గావించిరి.

వీరిని ఒక పర్యాయము ఆనిబిసెంటమ్మగారు పిలిచి "మీ శరీరము అనారోగ్య స్థితిలో నుండుటచే యీ జన్మలో మీకు మహాత్ముని శిష్యత్వము సిద్ధించుట కవకాశము లేద"ని చెప్పిరట. అది వినిన తోడనే 'నాకు శిష్యత్వ మెందుకు లభింపద'ని పట్టు దల వహించి, శరీరము 'సతిజాగరూకత తో కాపాడుచు, తీవ్రమగు నిష్టతో జీవితమును సాగించిరట. ఇట్లు కొలదికాలము గడిపిన పిదప అమ్మగారు తిరిగి వీరిని పిలిచి, చిరునగవుతో "మీరు శిష్యుడుగా స్వీకరింప

బడితిర"ని చెప్పిరట. " అంతటితో ఆగక వీరు తీవ్రముగ కృషి చేసి జ్ఞానదీక్షను కూడా పొంద గలగిరి. "వీరి నిష్ఠ అటువంటిది. వీరి ''పట్టుదలను దీక్షను చూచి బిసెంటమ్మగారు మరొకచోట 'వీరిని గురించి 'ఈయన వయు సెక్కినకొలది యువకుడగు చున్నాడ'ని వ్రాసియున్నారు. వీరు శ్రీ విండ్ల చెరువు గోపాలయ్య గారితో కలిసి శ్రీ రామాయణ సారమును ఆంధ్రీకరించిరి.

వీరు తమ లైబ్రరీయంతయు, తమ భార్య పేరిట, రాగమ్మ లెండింగు లైబ్రరీ యను పేరుతో నెలకొల్పి, లాడ్జి ఇన్ స్పెక్టర్లు మున్నగువారి ఉపయోగార్థము వినియోగించిరి. అదియే యిప్పుడు ఆంధ్ర సర్కారు ఫెడరేషన్ లై బరిలో ప్రధాన భాగమయినది.

ఆఖరు రోజులలో వీరు కృష్ణమూ ర్తిగారి బోధలను విని, వాటి ననుసరించి సన్యాస ధర్మము పచ్చని బట్టలలో లేదని, వాటిని త్యజించి అప్పటి నుంచి వారి బోధనల ప్రకారము, జీవితమును గడుపదొడంగిరి. ఇందులో కూడా వీరు నిష్టను చూ పెట్టిరి. వీరు దాదాపు 80 సంవత్సరములు జీవించి అడయారులో నే దివంగతులైరి.

## శ్రీ టి. చిదంబరరావు

ఈయన టి. రామచంద్రరావుగారి సోదరుడు. కర్నూలులో న్యాయవాదిగా 'నుండెను. సోదరుని వలె యీయనకును దివ్యజ్ఞానవాతావరణము పట్టుబడెను. దివ్యజ్ఞాన సమాజములో చేరిన తర్వాత సనాతులు యీయనను అనేక విధములుగా నిందించిరి. అయినను ఆ నిందలను, నిరసనలను లెక్క చేయక తమ ధర్మమును నెరవేర్చుచుండెను. ఈయన ఉపనిషత్తులు, శాస్త్రములు బాగా చదువుకున్నవారు ప్రతివారము తన గృహములో నే సభ్యులను చేర్చి దివ్యజ్ఞాన ప్రబోధము చేయుచుండెను. మీటింగులు పెట్టుచు వచ్చినవారికి తనయింటిలోనే ఆతిథ్యము యిచ్చుచుండెను. – కొంతకాలముకు ఆయన పరిస్థితులు కష్టదశలోకి వచ్చినప్పటికి విడువక దివ్య జ్ఞాన సమాజ సేవ చేయుచునే యుండెను. తమవద్ద నున్న దివ్యజ్ఞాన గ్రంధములన్నియు కర్నూలు లాడ్జికి సమర్పించెను, చివర దశలో ఆయన బనగానిపల్లెలో శాంతముగా జీవితము గడిపి పరమపదించెను. .

## చిట్టమూరు సోదరులు



వీరి స్వగ్రామము గూడూరు ప్రాంతములోని చిట్ట మూరు. తల్లిదండ్రులు రామయ్య, మీనాక్షమ్మ గారలు. వీరు శివభక్తులు. వీరి యిల్లు అతిధి అభ్యాగతుల నాద రించుటలో ధర్మసత్రమన్న అతి శయోక్తి లేదు. వారి పురుష సంతానం ఆరుగురు. ఇద్దరు మినహా మిగతా నలుగురు ప్రథమపుతులు రామయ్య రెండవవారు సుబ్బరామయ్య, నాల్గవవారుకృష్ణయ్య, ఆఖరువారు సుబ్బరాయుడు గారలు దివ్యజ్ఞాన సమా జమునకు సంబంధించినవారు. దివ్యజ్ఞాన వ్యాసంగములన్నియు ఆ భవనమునకు మార్చబడినవి. ఆ రోజులలో ఆర్థిక స్తోమత లేని ఎవరి యింటనైన మరణము సంభవించినచో, ఆ శవ వాహనమునకు వీరి ప్రోత్సాహముచే వీరి సోదరు లున్నూ, వీరున్నూ పోయి ఆ కార్యమును నెరవేర్చుచూ వచ్చిరి. వీరు కడపలో నున్నంతవరకు యీ సేవ చేసిరి.

## శ్రీ రామయ్య

వీరు ఉపాధ్యాయవృత్తిలో కొంత కాలము నెల్లూరులో నుండి తదుపరి కడప హైస్కూలులో ప్రధానో పాధ్యాయులుగా పని చేసిరి. ఆ కాలముననే వీరి తమ్ము లందరు వీరి యొద్ద నే యుండి విద్య నభ్య సించిరి. వీరి పోషణలో వుండి విద్యనభ్యసించిన బీద విద్యార్థులు పెక్కండ్రుకలరు. వీరి యింట ప్రతి దినము పురాణపఠనము, దివ్యజ్ఞానమును గురించి ఉపన్యాసములు జరుగుచుండెడివి. దివ్యజ్ఞాన ప్రచారకులు, పెద్దలు, సభ్యులు ఎవరు కడపకు వచ్చినను వీరియంటనే బసచేయుచు వచ్చిరి. వీరి భార్యకు ఎడతెరపిలేని పని యుండెడిది. భార్యకు విశ్రాంతి లేదని గ్రహించి, వీరు ప్రతిదినము తెల్లవారు ఝామునలేచి భార్యకు పనిబెట్టక తామే నిప్పుజేసి నీళ్ళు కాచుకొని స్నానాది అనుష్టానములను నిర్వర్తించుచుండెడివారు. కొంత కాలమునకు శ్రీ నంజుండప్పగారి కృషి ఫలితముగ ఆ పట్టణమున సమాజము నకు ఒక భవనము నిర్మాణ మైనది. అంతటినుంచి తర్వాత వీరు శ్రీమతి బిసెంటమ్మ గారి యను గ్రహమునకు పాత్రులై వారి సూచనను గొని కడప హైస్కూలు ప్రధానోపాధ్యాయత్వమునువదలి మదనపల్లిలో స్థాపింప

బడిన దివ్యజ్ఞానసమాజ హైస్కూల్ ప్రధానోపాధ్యాయ పదవినందుకొని కొంత కాలము పనిచేసి తర్వాత అడయారు చేరిరి. వీరు దక్షిణ దేశమంతనూ సంచారము గావించి దివ్యజ్ఞాన ప్రచారము చేయుచూ అనేక శాఖలను ఏర్పాటు చేసి, అనేక మంది సభ్యులను చేర్పించి సమాజమును వృద్ధి లోనికి దెచ్చిరి. పిమ్మట వీరు అంతరంగశాఖకు కరస్పాండింగు సెక్రటరీగను, దక్షిణ దేశ దివ్యజ్ఞాన సమాజ భాగమునకు జాయింటు జనరల్ సెక్రటరీ గను పని చేసిరి.

వీరి ఆత్మ సమర్పణ సంపూర్ణము. వీరు దిన మంతయు సేవలోనే గడుపుచూ వచ్చిరి. వీరి సోదర ప్రేమను పురస్కరించుకొని ఎందరో సోదర సభ్యులు వీరిచే సొంత పనులు చేయించుకొనుచు వచ్చిరి. విసుగు, విరామము లేకుండా అన్ని పనులు మహాభక్తితో చేయుచు వచ్చిరి. ఒక్కొకప్పుడు శరీరమునకు శ్రమ ఎక్కువయి జ్వరము, యితర బాధలు కల్గినను వాటిని సరకు చేయక పనిచేయుచునే వచ్చిరి.

ఆ కాలములో వీరు చాలా గ్రంథములను రచించి ఆంధ్ర దేశమునకు బిక్ష పెట్టిరి. వీటిలో "బ్రహ్మ విద్యా దర్పణము పెద్ద యుద్గంథము ఇందు హిందూ ధర్మ మేదో పూర్తిగా వివరించి వ్రాయబడినది. దీనిని తమిళ భాషలోనికి తర్జుమా చేసి దక్షిణ దేశమున వ్యాప్తి జేసిరి. "దివ్యజ్ఞాన సారము, పరమ గురుచరణ సన్నిధి. మీలోకము, మాలో కము, యజ్ఞవిచారము" కృష్ణాజీ గ్రంథములను కొన్నింటికి అనువాదము గావించిరి దివ్యజ్ఞాన దీపికకు సంపాదకులుగా పనిచేసిరి.

వీరు మహాత్ముల యనుగ్రహమును చూర కొనిన పుణ్యపురుషులు వీరిని శరీరమునుంచి విముక్తులను చేయుటకు స్వయముగా. వారి గురుదేవులు "మాస్టర్ కె.హెచ్." వచ్చి వారిని వారి యాశ్రమమునకు గొని పోయరని లెడ్బీటరు గారు వచించిరి. వీరి అంత్య క్రియలు మేసన్రీ సంస్కార పద్ధతిని జరిపిరి.

## శ్రీ సుబ్బరామయ్య

వీరు సాల్టు సర్కిల్ ఇన్స్పెక్టరుగ పని చేయుచు, అనారోగ్య కారణమున నియమిత కాల మునకు మునుపే పెన్షను తీసుకొనిరి. వీరు దివ్య జ్ఞానము 'నిత్యజీవితములో అనుష్టించెడివారు. వీరికి అకస్మాత్తుగా ఆగ్రహము వచ్చినపుడు, గదిలోనికి పోయి తలుపు వైచుకొని మనస్సు ప్రశాంత మైన పిమ్మట మాత్రమే బయటకు వచ్చెడివారు. అంత వరకు నిరాహారమే. . ఆ విధంగా వీరు సర్వసంకల్ప ములను స్వాధీనపరచుకొనిరి. దివ్యజ్ఞానసమాజముపట్ల వీరి భక్తిశ్రద్ధలు అపారము. ఉద్యోగములో నున్నప్పుడు కూడా వీరు తమ విధ్యుక్త ధర్మమును తు. చ. తప్పకుండ నిర్వహించుటలో కాలమంతయు సరిపోయినను ఎట్లో కొంత విరామము చేసుకొని సమాజ కార్యకలాపము లలో పాల్గొనెడివారు.

రాజమండ్రిలో పనిచేయునపుడు వీరు ఆది వారము నాటికి క్యాంపునుండి ప్రత్యేకముగా వచ్చి ఏదో ఒక గ్రంథమును బోధించి తిరిగి క్యాంపుకు తరలిపోయెడి వారట. వీరి కృషివలననే ఆంధ్రసర్కారు ఫెడరేషన్ యొక్క ప్రథమ వ్యక్తి కృష్ణయ్య, సుబ్బరాయుడు, సుబ్బరామయ్య, సభలు బెజవాడలో 1917 లో జరిగినవి. వీరు 1919 లో అడయారులో ప్రవేశించి 21 సం.లు గౌరవ యజమాను లుగా భోజనశాలను నడిపించిరి. ఆంధ్ర సర్కారు ఫెడరేషను కేంద్రము ఏర్పడినతోడనే వీరు అడయారు భోజన శాల కార్యములను ఇంకొకరికప్పగించి గుడివాడకు వెళ్ళి అచ్చట ఒక సంవత్సరకాలము నిరంతర కృషి సాగించి అక్కడి వాతావరణమును బాగు పరచుటకు ప్రయత్నించిరి. వీరు ఆంధ్రసర్కారుల ఫెడరేషను అధ్యక్షులుగ కూడా పని చేసిరి.

## శ్రీ కృష్ణయ్య

వీరు మిగుల సాధుస్వభావులు. మిత భాషి. ఋజువర్తనులు. కడపజిల్లాలో రెవిన్యూ డిపార్టుమెంటులో పనిచేయుచూ చివరకు చాలా సంవత్సర ములు తహసిల్ దారుగా పనిచేసి 1985 వ సంవత్స రమున పెన్షన్ తీసికొని అడయారు చేరిరి. వీరు అన్న గారిచే సుశిక్షితులయినవారు. అన్నగారి శిక్షణ పద్ధతినిగురించి వీరిట్లు చెప్పిరి. ఒకనాడు భోజనము చేయునపుడు కూరలో ఉప్పులేదని వీరనిరట. అది రామయ్య గారు విని "వీనికి వారమురోజులపాటు విశేషముగ ఉప్పు వేసియో లేక ఏమియూ ఉప్పు వేయకయో కూరలను వడ్డింపుమనిరట. అన్నగారి ఆజ్ఞను శిర సావహించి వీరు అదే ప్రకారము తినిరి. ఈ విధముగా యింద్రియ నిగ్రహములో శిక్షణ పొందిరి. వీరు పూర్వాచారములను ధైర్యముతో తోసి పుచ్చి, దివ్యజ్ఞాన. ఆదర్శముల ననుసరించి తమ జీవితమును సంస్కరించుకొనిరి. వీరు అడయారులో కొంతకాలము గార్డెను సూపరింటెం డెంటుగను, భోజనశాల యజమాని

గాను. బహు సమర్ధతతో పనిచేసిరి. 1942 వ సంవత్సర ములో వీరు కుటుంబమును గుంటూరుకు మార్చిరి. అది మొదలు అభివృద్ధికి పాటుపడుచు వచ్చిరి. తర్వాత కొంత కాలమునకు వీరు ఆంధ్ర సర్కారుల ఫెడరేషను కార్యదర్శిగ ఎన్నుకొనబడి ఆ పనిని విశేష భక్తి శ్రద్దలతో జీవితాంతము వరకును సాగించిరి.

## శ్రీ సుబ్బారాయుడు

వీరు 1920 సం॥ లో అడయారునందు వసంతా ప్రెస్ మేనేజరుగా పని చేస్తున్న శ్రీ ఎ.కె. సీతారామా శాస్త్రి గారి దగ్గర అసిస్టెంటుగా జేరిరి. తరువాత వసంతా ప్రెస్కు మేనేజరుగా చిరకాలము బహు సమర్ధతతో పనిచేసిరి.

అంతర్జాతీయ కోఫీ మాసనరీ ఉద్యమములో ఉన్నత స్థానమును అలంకరించిరి. వీరికి మహాత్ములు ఆయురారోగ్యముల నొసగెదరుగాక !

## పరమాత్ముని నరసింహయ్య (1885 - 1928 )

పరమాత్ముని నరసింహయ్యగారి జన్మస్థలము ఒంగోలు తాలూకా గడియపూడి గ్రామం. కాని వీరి జీవితమునంతను చిత్తూరు జిల్లాలోనే గడిపిరి. వీరు చిత్తూరులో ప్రభుత్వ పాఠశాలలో మెట్రిక్యులేషన్ పరీక్షలో నుత్తీర్ణులై తిరుపతి మహంతు పాఠశాలలో కొంత కాలము ఉపాధ్యాయులుగ నుండి, తదుపరి చిత్తూరులో న్యాయ వాదవృత్తి నవలంబించిరి. చిత్తూరు జిల్లాలో ప్రప్రథమముగా దివ్యజ్ఞాన సమాజ వ్యాప్తి చేసినవారిలో వీరు ముఖ్యులు. చిత్తూరులో శ్రీ వరదప్పనాయుడు బాలికా పాఠశాల స్థాపనకు వీరు అత్యంత కృషి సల్పిరి.

ఈయన ప్రతి నిత్యము భగవద్గీత పారాయణము చేసెడివారు. భగవద్గీత పామరులకు కూడా తెలియునట్లు గీతాసారము అను గ్రంథమును రచించిరి. ప్రతి ఆదివారము మీటింగు పెట్టి భగవద్గీతోపన్యాసము చేయుచుండెడివారు.

## శ్రీ జంగంకోట శ్రీనివాసరావు

వీరు గుత్తిలో సెకండ్ గ్రేడ్ ప్లీడరు వృత్తి చేయు చుండెడివారు. దివ్యజ్ఞాన ప్రబోధము చేయుటకు ప్లీడరు వృత్తిని విరమించి లాడ్జి ఆర్గనైజరుగా పనిచేసిరి. బిసెంటమ్మగారి ఆదేశానుసారం అడయారు వెళ్ళి జీవితాంతం వరకు భోజనశాల యాజమాన్యము వహించి సేవచేసిరి. వీరు రచించిన ' గ్రంధములు "భక్తి యోగము", "సంచిత ప్రారబ్ద ఆగామికర్మలు", "వివాహని షేక కర్మ ప్రదీపిక".

## శ్రీ ఓ. యల్. శర్మ

వీరు మదనపల్లి వాస్తవ్యులు న్యాయవాదిగా నుండిరి. భారత దేశములో దివ్య జ్ఞాన సమాజము స్థాపింపబడి నప్పటినుండి వీరు సమాజ సభ్యులుగా ఉండి సమాజ సిద్ధాంతములను ఆదర్శవంతముగా అనుష్ఠించు చుండిరి. పెక్కు దివ్యజ్ఞాన గంథములను చక్కగ అధ్యయనము చేసి వాటి పై ఉపన్యసించుచుండిరి. ఈ కృషి ద్వారానే 1891 వ సంవత్సరములో జిజ్ఞాస లాడ్జిని స్థాపించి వీరు జీవితాంతము వరకు (1901) లాడ్జి అధ్యక్షులుగా నుండిరి. వీరు శ్రీరాయచూటి శేషగిరిరావు గారితో కలిసి కీటు థియాసఫీ అను గ్రంథమును తెలుగులో అనువదించి 'సన్మార్గబోధిని' అను పఠికలో పకటించిరి. 1891 లో మదాసులో జరిగిన దివ్యజ్ఞాన సమావేశముల సందర్భమున ఆల్కాటుగారు, వీరు దివ్యజ్ఞాన సమాజమునకు చేయుచున్న సేవను గుర్తించి, విక్టోరియా పబ్లిక్ హాలులో జరిగిన సమావేశములో వీరు ఉపన్యసించుటకు అవకాశమొ సంగిరి.

1892 లో విద్యార్థుల పురోభివృద్ధి నిమిత్తమై **Col. Olcott** గారు ఒక జాతీయసంస్థను ఏర్పాటు చేయు సందర్భములో వీరు అత్యధికముగా కృషి చేసిరి. ఆ సంస్థకు **Col. Olcott** గారు అధ్యక్షులుగను. శర్మగారు ఉపాధ్యక్షులుగను వుండిరి. విద్యార్థుల ఉపయోగార్థము వీరు 'ఆర్య బాలబోధిని' అను పత్రికను నిర్వహించిరి. వీరు అంత్యకాలము వరకు గ్రామగ్రామములకు వెళ్ళి దివ్య జ్ఞానమును ప్రచారముచేసిరి.

## శ్రీ రాయచూటి శేషగిరిరావు (1888-11851)

వీరు మధనపల్లె వాస్తవ్యులు. న్యాయవాది వృత్తి నవలంబించి యుండిరి. దివ్యజ్ఞాన సమాజము స్థాపింపబడి నప్పటినుండియు 'సమాజ కార్యక్రమము లలో అధికమగు శ్రద్ధా భక్తులను చూపించుచు ఆదర్శ మగు దివ్యజ్ఞాన సభ్యులుగా జీవించుచుండిరి. 1891 వ సంవత్సరమున మదనపల్లి లో జిజ్ఞాస థియసాఫికల్ లాడ్డి స్థాపనకు కృషి చేసినవారిలో వీరొకరు. ఈ లాడ్డి భవనము పై మేడను కట్టించిరి. శ్రీ ఓ.యల్. శర్మగారి మరణానంతరము లాడ్జికి జీవిత పర్యంతము అధ్యక్షులుగా నుండిరి.

విద్యారంగములో అధికముగా కృషి జేసిరి. వాయిల్పాడులో వీరు స్థాపించిన పోలేపల్లి వెంకట రామయ్య, హయ్యర్ ఎలిమెంటరీ స్కూ లే నేడు బోర్డు హైస్కూలుగా రూపొందినది. రాత్రిపాఠశాల లను నిర్వహించి వయోజన విద్యావ్యాప్తికై చాలా కృషి చేసిరి. ఋషీ వ్యాలీలో ఏర్పాటు చేయబడిన పాఠశాల స్థాపనకును, మదనపల్లి కాలేజిని ప్రారంభించుటకును వీరు అత్యధికముగ తోడ్పడిరి. "డా. బిసెంటుగారు స్థాపించిన నేషనల్ యూనివర్సిటీ సహాయార్థము అత్యధికముగా కృషి చేసిరి. మదన పల్లె కాలేజిలో గౌరవ న్యాయశాస్త్ర పాఠకులుగా నుండి సేవ జేసిరి.

స్త్రీ జనోద్ధరణకై అధికముగ కృషిసల్పి 1916-17 సంవత్సరములో కజిన్సుసతి అధ్యక్షతను 'అబలా అభివృద్ధినీ సనూజము'ను స్థాపించి కజిన్సుసతికి చేదోడు వాదోడుగా ఈ రంగములో పనిచేసిరి. ఆ స్త్రీ విద్యా వ్యాప్తికై 'వాయిల్పాడులో ప్రత్యేకముగ బాలికలకు ఒక ప్రాథమిక పాఠశాలను స్థాపించిరి. వీరు 'నీతిబోధిని' నాటక సభను స్థాపనచేసి దాని యాజమాన్యమున నాటక ప్రదర్శనములు జరిపించుచు ప్రజలలో నాటక కళపట్ల అభిరుచిని కలిగించుటకై కృషి చేసిరి. షేక్ స్పియరు నాటకములను కొన్నింటిని తెలుగులోనికి అనువదించిరి.

రాజకీయ రంగములో వీరు బిసెంటుగారు నడిపిన "హెూంరూలు" ఉద్యమములో పాల్గొనిరి, వీరు కాంగ్రెసు సభ్యులుగా నుండి కొంతకాలము తాలూకా కాంగ్రెసు అధ్యక్షులుగా పనిచేసిరి. తరువాత తాలూకా జిల్లా బోర్డు సభ్యులుగను, తాలూకా బోర్డు అధ్యక్షులుగను పనిచేసిరి. వీరి జీవిత ధ్యేయము 'కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన'. మదనపల్లెలో అన్ని కార్యరంగ ములందునూ వీరు ప్రధానపాత్ర వహించు చుండెడివారు. డాక్టరు కజిన్సుగారు ఛలో క్తిగా వీరిని **The permanent atom of Madanapalle** అని పిలిచేవారు.

## శ్రీ రాయచూటి గిరిరావు (1885 - 1918)

శ్రీ గిరిరావుగారు బెంగుళూరులో 1865 లో జన్మించిరి. వీరు మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో విద్యాభ్యాస మొనర్చి పట్టభద్రులైరి, వయోవృద్ధు లగు తల్లితండ్రులతో వీరు మదనపల్లెలో కాపురమేర్పరచుకొనిరి.. సోదర మానవ సేవా పరాయణు లగు శ్రీ గిరిరావుగారు. ద్రవ్యార్జనయెడ విముఖులై ఎన్నియో గొప్పగొప్ప ఉద్యోగములను వదలి పెట్టిరి . 1888 లో వీరొక పాఠశాలను స్థాపించిరి. ఆర్థిక ముగ ఎన్ని యిబ్బందులు వచ్చినను వాటిని సరకు గొనక కొందరు స్వార్థత్యాగులైన ఉపాధ్యాయుల సహాయముతో వీరు ఆపాఠశాలను ఆదర్శవంతముగ నిర్వహించిరి. ఆ పాఠశాలలో సనాతన ధర్మము బోధింపబడుచుండెను. శ్రీ జిడ్డు కృష్ణమూర్తిగారు శ్రీ గిరిరావు ఏర్పాటు చేసిన యీ పాఠశాలలోనే ప్రధమ విద్య నభ్యసించిరి. 'పరమగురు చరణ సన్నిధి' వీరికి మార్గదర్శి. "ఆ గ్రంథమును విద్యార్థులకును, ఉపాధ్యాయులకును బహూకరించి అందలి సూక్తులను తమ విద్యాశాలలో అనుష్టించు టకు వీరు కృషి సల్పిరి. కాల క్రమేణ ఈ సంస్థ కై అతికష్టముతో స్థాపించిన నిధి రు. 6000 లు, అర్బల్ నాట్ కంపెనీలో మునిగి పోవుటచే, వీరు భార్య పై నున్న నగలను అమ్మి పాఠశాలను నిర్వహించిరి. విద్యారంగములో వీరు చేసిన సేవను ప్రభుత్వము గుర్తించి వీరికి వైస్రాయిగారు **Certificate of: Merit** ను బహూకరించిరి. దివ్యజ్ఞాన మహాసభ నొకటి జరిపి, డా. బిసెంటుగారిని ఆహ్వానించి మదనపల్లెలో దివ్యజ్ఞాన సమాజ పేరు ప్రతిష్ఠల నినుమడింప జేసిరి. డా. బిసెంటుగారు 'గిరిరావుగారు చేయుచున్న. సేవను హర్షించి పాఠశాల నిర్వహణకు పాటుపడుటకై శ్రీ **Ernest Good** గారిని మదనపల్లెకు పంపిరి తదుపరి 1913 సం.లో యీ పాఠశాలను **Theosophical Educational Trust** వారు స్వాధీనము చేసికొనిరి. ఈ పాఠశాల క్రమక్రమముగా అభివృద్ధి యగుచు 1915 లో కళాశాలగా రూపొందెను రాయలసీమలో యీకళాశాల మొట్ట మొదటిది జీవితాంతమువరకు వీరు కళాశాల **Correspondent** గా పనిచేసిరి. వీరు శ్రీయుతులు ఓ. యల్. శర్మ. రాయచూటి శేషగిరిరావుగారలతో కలిసి 'జిజ్ఞాస లాడ్జి' ని స్థాపించిరి. చాలా కాలము లాడ్జి అధ్యక్షులుగ నుండిరి.

# ఏ. నంజుండప్ప ( 1882 - 1982 )

శ్రీ ఏ. నంజుండప్పగారు కడప వాస్తవ్యులు. పేద నియోగి బాహ్మణ కుటుంబములో జన్మించి యెన్నియో కష్టములకోర్చి మెట్రిక్యులేషన్ పరీక్షలో నుత్తీర్ణులైరి. విద్యార్థులకు ప్రైవేట్ ట్యూషన్లు చెప్పు కొనుచు కష్టముతో 'లా' పరీక్షప్యాసై కడపలో న్యాయవాదిగా చేరిరి. చేరిన నాటినుండియు వృత్తిలోమంచి పేరు . గడించిరి. ధర్మయుక్తముగ ధనము నార్జించుచు, సోదరమానవకోటి ఉద్ధరణకై తమ సాయశక్తుల కృషి సల్పుచుండిరి.

కడపజిల్లా దివ్యజ్ఞాన సమాజస్థాపకులలో వీరు ప్రప్రథములు. దివ్యజ్ఞాన సమాజము వీరి విశాల హృదయమును మరింత విశాలమొనర్చెను. అంటరానితనము అత్యధికముగ పాటింపబడుచున్న ఆ దినములలో వీరు తమ గ్రామములో రాత్రి భోజ నానంతరము హరిజనవాడకు వెళ్ళి. హరిజనులకు ఉచితముగ ఔషధములనిచ్చుచు వారి కష్టములను విచారించి వారికెంతయో సహాయము చేయుచుండిరి బీద విద్యార్థులనిన వీరికెంతయో జాలి. ఎందరెందరో వీరి సహాయముతో విద్యనభ్యసించిరి. తోవలో పోవుచున్నపుడు వీరి కెవరైన నిస్సహాయుడగు రోగి కనపడిన ఆతనిని వెంటనే తమ బండిలో నెక్కించి వైద్యశాలకు చేర్చి రోగి పథ్యమునకు అవసరమగు వస్తువులను కూడా ఇచ్చుచుండెడివారు.

దివ్యజ్ఞానమును వీరు అనుష్టించి ఇతరులకు మార్గదర్శకులుగా నుండిరి. వీరు దాదాపు 20 కర పత్రములు అచ్చు వేయించి ఉచితముగ పంచి పెట్టుచుండిరి. వీరు కోర్టులో పని చేయుచున్నను సరిగా మధ్యాహ్నము 12 గంటలకు రైలువచ్చునప్పటికి స్టేషనుకు వెళ్ళి అచ్చట: రైలుకు వెళ్ళు ప్రయాణికులకు కరపత్రములు పంచి పెట్టుచు, దివ్యజ్ఞానబోధను చేయుచుండిరి. జడ్జీలు కూడా నంజుండప్పగారి యెడ సానుభూతి చూపుచు వీరు రైలు స్టేషనుకు వెళ్ళుటకు అనుమతి నిచ్చుచు వీరు చేయు సేవను హర్షించుచుండిరి. పిల్లలుగల తల్లులతో వీరు సంభాషించుట తట స్థించిన "అమ్మా! మీరు పిల్లలకు పాలిచ్చునపుడు కోపముతో, విసుగుతో యివ్వవద్దు. సంతోషముతో యివ్వండి" అని చెప్పెడివారు. వీరు" . స్వయముగ కడపలో లాడ్జిభవనము నిర్మించిరి. ఆలాడ్జికి లైబ్రెరీ స్థాపించి దివ్యజ్ఞాన గ్రంథములనేకము ఆ లైబ్రెరీకి యిచ్చిరి. అడయారులో కూడ వీరు' రెండు గదులను నిర్మించిరి. కోర్టులో పని పూర్తయిన తర్వాత ప్రతి రోజు సాయంతము లాడ్జిలో దివ్యజ్ఞాన గ్రంథపఠనము జరిపించునో, ఉపన్యాసముల నిచ్చుచునో, యిప్పించుచునో రాతి 8 గంటలవరకు లాడ్జిలో కాలము గడుపుచుండిరి. దివ్యజ్ఞానమును ప్రతీదినము, ప్రతిగంటయు ఆచరించిన కర్మయోగి నంజుండయ్య గారు తమ 70 యవ యేట 1982 లో పరమపదించిరి.

# శ్రీ రావుసాహెబ్ గంగనపల్లి శంకరరావు (1887 - 1983)



వీరు కడప జిల్లా గంగన పల్లె గ్రామములో 1867 వ సం॥లో జన్మించిరి. రెవిన్యూ శాఖలో ప్రప్రథమముగ గుమస్తాగా చేరిరి. వీరి జ్ఞాపకశక్తి అద్వితీయము. సంక్షిప్తముగ అభిప్రాయమును వ్రాయుటలో వీరు సిద్ధహస్తులు. రివెన్యూ బోర్డు స్టాండింగుఆర్డర్లు వీరికి కంఠస్థములు. వీరి ప్రతిభను గుర్తించి వీరిని మద్రాసు రివిన్యూ బోర్డు కార్యదర్శిగా నియమించిరి.

ఉద్యోగములో నున్నప్పుడును విరమణానంతరమును వీరు దివ్యజ్ఞాన సమాజమునకు చేసిన సేవ అపారము. సంస్కృతాంధ్ర, ఆంగ్ల భాషలలో తమకుగల పాండిత్యమును పురస్కరించుకొని వీరు అనేక గ్రంథములను రచించిరి. **Light on the Path** అను గ్రంథమును , మోక్షమార్గ దీపిక ! యను పేరుతో ఆంధ్రీకరించి వీరు ఆంధ్రావనికి అపారమగు సేవ చేసిరి. వీరు రచించిన ఆంధ్ర గ్రంథములలో పేరెన్నిక నొందినది 'భారత సారము' భారతమును దివ్యజ్ఞాన, సమాజదృష్ట్యా విమర్శించిరి. ప్రతిదినము వీరు కడప లాడ్జిలో గీతోపన్యాసముల నొసంగుచు వీటికి ఇంగ్లీషులో నోట్సు వ్రాసిరి ఈ నోట్సును కడపలాడ్జివారు ప్రచురించిరి. నోట్సుగా వాసినదే ఎంతయో అమోఘముగ నున్న పుడు వీరి ఉపన్యాసములు ఎంత ఆకర్షవంతముగ నుండెడివో ఊహించవచ్చును. 1933 వ సంవత్సర మున వీరు. పరమపదించిరి.

## చింతకుంట సుబ్బాశాస్త్రి ( 1885 - 1948 )

బళ్ళారిలో పేరొందిన దివ్యజ్ఞాన సమాజ సేవ కులలో శ్రీ చింతకుంట సుబ్బాశాస్త్రిగారు మరొకరు. వీరు సన్మార్గలాడ్జి స్థాపకులైన కీ. శే. ఆర్ . జగన్నా ధయ్య గారి అడుగుజాడలలో నడచుచు దివ్యజ్ఞాన మునకు అత్యధికమగు సేవ యొనర్చిరి. స్త్రీల అభ్యు న్నతికై వీరు తమ జీవిత సర్వస్వమును అర్పించిరి. స్త్రీలకొరకై వీరు' ప్రత్యేకముగా "మై తేయలాడ్జి" స్థాపితము చేసిరి. వీరి కృషిచే కొందరు స్త్రీలు ఆదర్శవంతులగు దివ్యజ్ఞాన సమాజ సభ్యులైరి. కులబేధము లను అంతరింప జేయుటకై వీరు లాడ్జిలో హరిజన సభ్యులను చేర్చి కొనిరి. వీరు అతి ఉదార హృదయులు. వీరు స్వగృహమును, తమ యావదాస్తిని దివ్యజ్ఞాన సేవ కొరకు మైత్రేయ లాడ్జికి అర్పించిరి.

## ఓ. లక్ష్మణస్వామి రావు ( 8-1-1875 -- 20-8-1954 )



వీరు ప్రధమమున సేలంజిల్లా వాస్తవ్యులు. వీరు అచ్చట పోలీసుశాఖలో పని చేయుచూ 1908 వ సంవత్సర ములో కర్నూలుకు బదిలీ అయి వచ్చిరి. వీరు సుప్రసిద్ధ దివ్యజ్ఞాన సేవకులగు శ్రీ టి. రామ చంద్రరావుగారి కుమార్తెను వివాహమాడిరి. నాటి నుండి యు దివ్య జ్ఞాన సమాజమునకు సేవ చేయుచుండిరి. వీరు పోలీసు శాఖ నుండి రాజీనామా చేసి 1910 వ సంవత్సరములో ఇంగ్లండునకు వెళ్ళి ఎమ్.ఏ. పరీ క్షలో నుత్తీర్ణులై బారిష్టరు పట్టమును పొంది కర్నూలులో న్యాయవాదిగా పనిచేసి అనతికాలములో నే గొప్ప పేరును సంపాదించిరి. ఇంగ్లాండుకు వెళ్లుటచే వీరిని కులస్థులు వెలి వేసిరి. కాని వీరు చలించక ఎల్ల ప్పుడును చిరునగవుతో అందరను ఆదరించుచుండిరి. వీరి గృహము ధర్మసత్యము. ఎందరో భీద విద్యార్థు లకు వీరు. సహాయము చేసిరి. సంఘ సంస్కరణలో ముందడుగు వేసి శాఖాంతర వివాహములకు ప్రధమమున దారి చూపిరి. స్త్రీ విద్య యందు అత్యంత ఉత్సాహమును చూపుచు తమ కుమార్తెల నిద్దరిని కాశీ దివ్యజ్ఞాన పాఠశాలలో విద్య నభ్యసించుటకు పంపిరి. కర్నూలులో వీరు లాడ్జి కార్యక్రమములలో అతి శ్రద్ధతో పాల్గొనుచు భగవద్గీత పై నుపన్యాస ముల నొసంగుచుండిరి, అడయారులోని భారత సమాజ దేవాలయమునకు రు. 500 లు 'విరాళము నొసంగిరి. రాజకీయములలో గూడ పాల్గొని 1937 సం. లో కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా, మద్రాసు శాసన సభకు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

## శ్రీ పత్తి కేశవపిళ్లే

పత్తి కేశవపిళ్ళె గారు ఉత్తర ఆర్కాటు జిల్లా ఆరణిలో జన్మించిరి. ఆయన విద్యాభ్యాసము రాయ వెల్లూరులో జరిగెను. సమీపములో నున్న తిరువణ్ణ మలై కంచి, జంబు కేశ్వరము, కాళహస్తి మొదలైన దేవస్తానములు చిన్నప్పటినుండి ఆయనలో భక్తిని ఉదయింపజేసెను. విద్యాభ్యాసము ముగిసిన తర్వాత 1876లో వచ్చిన క్షామములో తన గ్రామములో నివ సింపజాలక, అప్పుడు కడపలో జిల్లా కలెక్టరు అర్హులైనవారికి న్యాయవాది నగదు 'యిచ్చుచున్నారని తెలిసి, కడపకు వెళ్ళి, అచ్చట నగదును పొంది గుత్తిలో న్యాయవాది వృత్తి నవలం బించెను. దానిలో పేరు ప్రతిష్టలు సంపాదించెను.

ఆయనకు భక్తి, భగవతారాధన సహజస్వభా వములుగా నుండెను. అప్పుడు కల్నల్ " ఆల్కాటు గారు చేయుచున్న దివ్యజ్ఞాన ప్రచారము వీరిని ఆకర్షించెను. వీరు శ్రీ టి. రామచందరావు, శ్రీ జంగంకోట శ్రీని వాసరావు గార్లతో కలిసి ప్రజల ఆక్షేపణలకు, ప్రతి బంధకములకు గురియైనప్పటికీ ధైర్యము వదలక గుత్తిలో ఒక లాడ్జిని స్థాపించి దివ్య జ్ఞాన ప్రబోధమును నిర్విఘ్నముగా సాగించిరి.

1901లో అనిబిసెంటు అమ్మగారు బొంబాయి నుండి మద్రాసు వెళ్లుచుండగా ఆమెకు గుత్తి రైల్వే స్టేషనులో స్వాగతము నొసంగి గౌరవించిరి. బండి కదలునప్పుడు కేశవపిళ్ళె గారు రైలు పెట్టెలో అనిబి సెంటమ్మ గారి పక్కను పరుపుమీద ఒక లావుపాటి కవరును. పడ వేసిరి. అందులో నోట్ల కట్టలగు పించెను. పిళ్ళెగారు చిన్న పిల్లలతో వారము కొక సారి గడుపుచు, వారికీ మిఠాయి పంచి పెట్టుచుండిరి. వారి ' జీవిత కాలమంతయు దివ్య జ్ఞానాభివృద్ధికై పనిచేసిరి. 1885 సం॥ కల్నల్ ఆల్కాటు గారు గుత్తి కి వెళ్ళి నప్పుడు పిళ్ళెగారు, శ్రీనివాసరావు గారు, రామచంద్ర రావుగారు దివ్యజ్ఞాన సమాజమునకు చేసిన పనిని గురించి చాలా కొనియాడిరి.

# శ్రీ శివశంకరంపిళ్లే

ఈయన అనంతపురం జిల్లా ధర్మవరం నివాసి. ఆ జిల్లాలోని పెనుకొండలో న్యాయవాదిగా నుండెను. హట్టిశంకరరావుగారి స్నేహముపొంది యిరువురు కలిసి యొకటిగా పని చేయుచుండిరి. దుర్నీతి పరుడైన యొక పెద్ద యుద్యోగి గావించుచున్న అన్యా యమును ఆక్షేపించి ఆ యుద్యోగి. ఆగ్రహమునకు గురియై కోర్టులో తాను ప్రాసిక్యూషన్ చేయబడు టకుకూడ సిద్దుడయ్యెను. ఈయన సుగుణములను చూచి ప్రజలు ఈయనను గౌరవించు చుండిరి. అనంతపురంజిల్లాలో దివ్యజ్ఞాన అభివృద్ధికి ఎక్కువ పాటుపడిన వారిలో ముఖ్యుడని చెప్పవచ్చును ఆనిబి సెంటమ్మ గారి మాటలు ఈయనకు వేద వాక్య ములు. 1917 సం॥ లో ఆమెను గవర్నమెంటు వారు నిర్భందములో నుంచినపుడు ఈయన తన న్యాయవాది వృత్తినుండి విరమించి గవర్నమెంటుకు తన నిరసనమును సూచించెను. వృద్దాప్యము రాక ముందే చనిపోయెను,

# శ్రీ హట్టి శంకరరావు

ఈయన అనంతపురం జిల్లా ధర్మవరంలో జన్మిం చెను. మద్రాసులో చదువుకొనెను. మొదట ధర్మవరంలోను తర్వాత అనంతపురంలోను న్యాయవాది వృత్తిలో నుండెను. ఆ వృత్తిలో పేరుగాంచెను. ఆయన సుగుణ సంపత్తిని చూచి ఆఫీసర్లు, తోటి న్యాయవాదులు మొదలయిన వారందరు ఆయనను మిక్కిలి గౌరవించుచుండిరి. అనేకులు అయన స్నేహమును గోరుచుండిరి. ఏ పని చేసినను బహు నిపుణతతో చేయగలుగుచుండెను. ప్రతి విషయము : లోను ఆదర్శప్రాయుడుగా నుండెను. కాంగ్రెసు సత్యాగ్రహ ఉద్యమములో చేరి కారాగృహమునకు కూడ నేగెను. జైలులో నుండగా వేదాంత సంబంధమైన సంస్కృత గ్రంథములు, భగవద్గీత వాఖ్యానమును చదివెను. జైలులోనికి దివ్యజ్ఞాన పుస్తకములు రానిచ్చెడివారు కారట. జైలునుంచి వచ్చిన తర్వాత దివ్యజ్ఞాన సమాజ సేవలో నిమగ్నుడై యుం డెను. రాయలసీమ దివ్యజ్ఞాన ఫెడరేషన్ కు నిర్మాణ కార్యదర్శిగా కొన్ని సంవత్సరములు పనిచేసి, లాడ్జీలకు ఉత్సాహము కలుగ జేసెను. ముఖ్యముగా ధర్మవరము, అనంతపురం లాడ్జీలను బాగా వృద్ధి చేసెను. ఆయన జైలునుంచి వచ్చిన తర్వాత ఖద్దరువస్త్రములే ధరించుచుండెను 75.సం. లు జీవించి 1955 సం॥లో భౌతిక దేహము విడచెను.

# కోడూరు బ్రహ్మశాస్త్రి (1873-1950)

శ్రీ కోడూరు బ్రహ్మశాస్త్రిగారు. బళ్లారిలో సంపన్న బాహ్మణ వంశమునందు జన్మించిరి. పండితుల వంశములో జన్మించుటచే సంస్కృత ములో అఖండమగు జ్ఞానము నార్జించిరి. వీరు బళ్లారి **Ward law** కళాశాలలో **F. A** పరీక్షలో ఉత్తీర్ణులై న్యాయవాద వృత్తి నవలంబించిరి. కీ॥ శే॥ టి. రామచంద్ర రావు గారి పై వీరికి గల గురుభావమే వీరికి దివ్యజ్ఞాన సమాజమునందు అధికమగు ప్రీతిని జనింపజేసెను. డా॥ బిసెంటుగారు వీరికి ఆదర్శము.

పండితులగుటచే బ్రహ్మ సూతములు, గీత, ఉప నిషత్తులు వీరికి కరతలామలకములుగ నుండెను. కుల వివక్షత లేకుండ ఆ గ్రంధములలో నుండు దివ్యా మృతములను. సర్వులకు పంచి పెట్టుచుండిరి. కీ॥ శే॥ యుం. సుబ్రహ్మణ్య అయ్యరు (రంగూన్) గారు వీరిని బళ్లారి శంకరాచార్యులు అని పిలుచుచుండిరి.

బళ్లారి జిల్లాలో హిందూ, మహమ్మదీయ సఖ్యత కు వీరు అత్యధికముగ తోడ్పడిరి. హిందు వులు, మహమ్మదీయులు, క్రైస్తవులు వీరిని అధిక ముగ ప్రేమించు చుండిరి. మద్యని షేధ ఉద్యమములో వీరు కీ॥శే॥ రంగనాధ మొదలియారుగారితో పాటు అధికముగ కృషి చేసిరి. బళ్లారిలో నుండెడి ఎన్నియో ధర్మసంస్థలకు వీరు ధర్మకర్తగా నుండిరి.

రాజకీయరంగమున వీరు డా॥ బిసెంటు గారి **Home rule** ఉద్యమములో పాల్గొనిరి. **Minto Morley Reforms** ప్రవేశ పెట్టినపుడు వీరు మద్రాసు శాసన సభ్యులుగ నుండిరి. తాలూకా బోర్డు **District Educational Council** కు అధ్యక్షులుగ చాలా కాలము పనిచేసిరి.

సన్మార్గ లాడ్జికి అధ్యక్షులుగనుండి బళ్ళారిలో దివ్యజ్ఞాన సమాజమునకు 'అత్యధికమగు సేవ యొనర్చిరి. ఆంధ **Central Districts Federation** (రాయలసీమ ఫెడరేషన్ పూర్వనామము) కు కు వీరు చాలా కాలము అధ్యక్షులుగ నుండిరి. వీరు తమ 44వ యేట (1929) న్యాయవాద వృత్తిని విరమించి జీవితాంతము వరకు ఆత్మ విద్యా ప్రచారము చేసిరి.

వీరు '**Brotherhood**', '**Theosophy, white Lotus Day**' అను కరపత్రములను ప్రచు రించి ఉచితముగ పంచి పెట్టుచుండిరి. వీరు శంకర సూత భాష్యముల అధ్యయనములో వ్రాసిన **Notes** యీ నాటికిని ఎంతో ఉపయోగకరముగనున్నది.

## ఎ. రంగనాథ మొదలియారు (1879 - 1950 )

మద్రాసు క్రిష్టియన్ కాలేజీలో విద్యనభ్యసించి, రెవిన్యూశాఖలో గుమాస్తా ఉద్యోగమునుండి కేవలము వారి స్వశక్తితో 1916 వ సంవత్సరములో డిప్యూటీ కలెక్టరు ఉద్యోగమును పొందిరి. చిన్న నాటినుండి బి సెంటమ్మగారి అడుగుజాడలలో నుండి 1915 వ సంవత్సరములో ఉద్యోగమునకు రాజీనామా' నిచ్చి అమ్మగారికి రాజకీయ, సాంఘిక, విద్యా, ఆధ్యాత్మిక రంగములలో చేదోడు వాదోడుగా నుండిరి. మద్రాసులో అమ్మగారి చే స్థాపించ బడిన వై .ఎమ్.ఐ.ఏ. కు వారు చాలాకాలము గౌరవ కార్యదర్శిగ వుండి తదు పరి వారు మరణించువరకు అధ్యక్షులుగ నుండిరి. '**Order of Brotherhood of Service**' లో సభ్యులుగా నుండిరి. ఆ సంస్థ 1923 లో అంతరించినను వారు ఆ సంస్థకు చిహ్నముగానున్న దుస్తులను జీవించి నంతకాలము ధరించుచుండిరి.

1120వ సంవత్సరములో : బళ్ళారినుండి మద్రాసు శాసన సభకు సభ్యుడుగా ఎన్నుకొనబడి 1936 వరకు సభ్యులుగ నుండిరి. 1926 వ సంవత్స రములో డా॥ సుబ్బరాయన్ మంత్రివర్గములో మంత్రిగా నుండి సైమన్ కమిషన్ పట్ల నిరసనగా తన మంత్రి పదవికి రాజీనామా నొసగిరి విద్యారంగములో వారు అత్యధిక కృషి గావించిరి అడయారు, మదనపల్లి, ఋషివ్యాలి. సంస్థల నిర్వహణలో వారు అత్యధిక ముగు శ్రద్ధను చూపు చుండిరి. వారు మరణించు కాలములో మదనపల్లి దివ్యజ్ఞాన కళాశాల, కార్యనిర్వాహక సమితికి అధ్యక్షులుగ నుండిరి.

తిరుపతి దేవస్థానమునకు 1988 నుండి 1939 వరకు కమీషనరుగా వుండి దేవస్థాన అభివృద్ధికి అత్యధికముగ తోడ్పడిరి. అడయారులో రికార్డింగ్ సెక్రటరీగా కొంత కాలము పనిచేసిరి. రాయలసీమ దివ్యజ్ఞాన సమాజమునకు చాలా కాలము అధ్యక్షులుగ పనిచేసిరి.

## సి. ఆర్. పార్థసారథి అయ్యంగారు

శ్రీ సి. ఆర్ . పార్థసారథి అయ్యంగారు ఉత్త రార్కాటు జిల్లా ఆర్కాటు గ్రామములో జన్మించిరి మదరాసు క్రిస్టియన్ కళాశాలలోను, లాకాలేజిలోను విద్యాభ్యాసముచేసి చిత్తూరులో 1898 లో న్యాయవాదిగా చేరిరి. ధర్మ మార్గమున న్యాయవాది వృత్తిని నిర్వహించుచు చిత్తూరు జిల్లాలో సుప్రసిద్ధి జెందిరి. అనిబిసెంటుగారు వీరికి ఆదర్శమూర్తి.

వీరు రాజకీయరంగమున ఆదర్శ వ్యక్తిగా పేరొందిరి. 1926 నుండి 1946 వరకు మద్రాసు శాసన సభ్యులుగ నుండిరి. 1938 నుండి. 1989 వరకు తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులుగ నుండిరి.

శ్రీ ఎ. రంగనాధ ముదలియార్ గారికి పరమ మిత్రులుగ నుండి రాయలసీమలో నిరంతరము పర్య టన చేయుచుండెడివారు, దివ్యజ్ఞాన సమాజాభివృద్ధికి వీరు ఎంతో పాటుపడిరి. చిత్తూరులో దివ్యజ్ఞాన సమాజమునకు ఒక దివ్య భవనమును వారి స్వంత ద్రవ్యముతో నిర్మించి అందులోనొక లైబ్రరీని స్థాపించుటయేగాక లాడ్జి నిర్వహణకుగాను. ఒక శాశ్వత నిధిని ఏర్పాటు చేసి యున్నారు.

1948 లో వీరు న్యాయవాద వృత్తినుండి విర ఆ మించి జీవిత పర్యంతము దివ్యజ్ఞాన సమాజమునకు అద్వితీయమగు సేవ నొనర్చిరి. వీరు రాయలసీమ 1 ఫెడరేషనుకు అధ్యక్షులుగకూడా నుండిరి. వీరు ఆ రాయలసీమలోనే గాక మొత్తము ఆంధ్ర, ద్రవిడ, కర్ణాటక దేశములందంతటా పర్యటించి అఖండమగు సేవ యొనర్చిరి 1954 లో స్వర్గస్థులైరి.

## శ్రీ సి. యస్. త్రిలోకికర్ (7.1.1877 -- 5.5.1956 )

రాయలసీమలో దివ్యజ్ఞాన సమాజములో, సేవ చేసిన వారిలో శ్రీ సి. యస్. తిలోకికర్ గారు సుప్రసిద్ధులు. వీరి జన్మస్థానము బొంబాయి.. బొం బాయి **Eliphinstone college** లో విద్యాభ్యాసమొనర్చి **M. A.** పట్టము నొందిరి. డా॥ ఆనిబి సెంటుగారు స్థాపించిన **Central Hindu College** లో. 1909 నుంచి 1913 వరకు **Professor** గా పనిచేసి, బి సెంటు గారి ఆ దేశము మేరకు 1918లో మదనపల్లెకు విచ్చేసి శ్రీ ఆర్. గిరిరావుగారు నిర్వహించు

చున్న **National School** కు **Principal** గా పని చేసి తదుపరి **National School** నుకళాశాలగా పెంపొందించుటకు అత్యధికముగా కృషి చేసిరి. వీరు చాలా కాలము మదనపల్లె కాలేజి **Principal** గా పనిచేసి 1942 లో పదవి విరమణ చేసిరి. ఆ తదుపరి అడయారులో **National University Se Teachers Training College** కి అధిపతిగా నుండిరి. వీరి విద్యాబోధనా పద్ధతి ప్రేమ పై ఆధారపడి యుండెను. వీరు 79 వ ఏట అడయారులో – డా॥ బి సెంటుగారి ' ఫోటోను కన్నుల యెదుట – నుంచుకొని దివంగతులైరి. వీరి స్మారకముగ పతి. జనవరి 7 వ తేదీన వీరి జన్న దినోత్సవము యీ నాటికిని మదనపల్లె కాలేజిలో జరుపబడుచున్నది.

## శ్రీ మన్యం వెంకట రామయ్య

వీరి పూర్వికుల నివాసము కంచి. వీరి తండ్రి నంద్యాలలో న్యాయవాది. వెంకట రామయ్య గారు కూడా బి.ఎ.,బి. ఎల్. చదివి 1906వ సంవత్సరంలో కర్నూలులో న్యాయవాదవృత్తిలో ప్రవేశించిరి. శ్రీయుతులు చిదంబర రావు, చిట్టమూరు రామయ్య గౌరల సాంగత్యము వలన వీరికి దివ్యజ్ఞాన ప్రబోధము పై అభిరుచి కలిగెను.

సమాజములో. చేరినప్పటినుండి వీరు సమాజాభివృద్ధికి కృషి సల్పిరి. జిల్లా మునసబుగను, సబ్ జడ్జిగను, జిల్లా జడ్జిగను పనిచేసిన ప్రతిచోట దివ్య జ్ఞాన ప్రబోధము చేసి సభ్యులను చేర్పించుటయేగాక లాడ్జిలను కూడా నెలకొల్పిరి. ఉద్యోగవిరమణానంత్సరము రాయలసీమ ఫెడరేషనుకు అధ్యక్షులుగా పనిచేసిరి. 1950 సంవత్సరములో మహానందిలో అధ్యయన సప్తాహము ఏర్పాటు చేసి దివ్యజ్ఞాన ప్రబోధము గావించిరి, "దివ్యజ్ఞానము" అను పతికకు సంపాదకులుగా నుండిరి. వీరు 1858లో స్వర్గస్తులైరి. ప్రస్తుతము రాయలసీమ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ మన్యం మునుస్వామి అయ్యగారు వీరి సోదరులే.

## శ్రీ టి. భుజంగరావు

ఈయన కడప వాస్తవ్యుడు, యౌవనములోనే యీయనకు . నంజుండప్ప, టీ. రామచందరావు – గారల సాంగత్యము లభించెను. వీరు జిల్లా మునసబు గను, సబ్ జడ్జిగను, జిల్లా జడ్జిగను " అనేకచోట్ల పని చేసిరి. కడపలో నుండగనే దివ్యజ్ఞాన సమాజ సభ్యులైరి. ఎచ్చటకు వెళ్లినను దివ్యజ్ఞాన ప్రచారము చేయుచుండెడి వారు. తెలుగు, కన్నడ, ఇంగ్లీషు భాషలలో మంచి పాండిత్యము గలవారు. ఈయన దివ్యజ్ఞాన సమాజాభివృద్ధికై పాటుపడు వారికి ధారాళముగా విరాళము లిచ్చు చుండెడివారు. వీరు 1957 సం॥లో స్వర్గస్తులైరి. శ్రీ పబ్బతి శేషయ్య శెట్టి వీరు బళ్ళారి వాస్తవ్యులు. 1908 సం॥ లో దివ్యజ్ఞాన సమాజములో చేరిరి. 'సమాజము యొక్క ఆదర్శ సేవకుడని పేరుపొందిరి. వీరు తమ స్వంత డబ్బురూ 2000 లు ఖర్చు చేసి బళ్ళారి సన్మార్గలాడ్జి భవనమును చాలా వృద్ధి చేసిరి. మరియు యీ లాడ్జి యొక్క లైబ్రరిని కూడా వృద్ధి చేసిరి. వీరు లాడ్జి భవనసంరక్షణా రము సాలుకు షుమారు రూ 400 ల రాబడి వచ్చు 6 ఎకరముల భూమిని దానము చేసిరి.

## కోలాచలం వెంకట రావు

వీరు బళ్ళారిలో ఖ్యాతి వహించిన న్యాయ వాదులలో నొకరు. సన్మార్గలాడ్జిచే నిర్వహించబడు చున్న సంస్కృత పాఠశాలకు వీరు అధికముగ తోడ్పడిరి.

## శ్రీ న్యాపతి సుబ్బారావు పంతులు



సుబ్బారావు పంతులు గారు జగద్విఖ్యాత రాజ కీయ వేత్త . వీరు రాజమండ్రి శాఖకు చెందిన యావజ్జీవపు సభ్యులు. దివ్యజ్ఞాన సమాజమునందు వీరికి విశేషాభిమాన ముండెడిది. శ్రీమతి అనిబి సెంటు గారితో కలిసి రాజకీయ రంగములో విశేషముగ కృషి సల్పిరి. వీరు కాంగ్రెసు జనరల్ సెక్రటరీగా కూడా పనిచేసిరి. హిందూ మత పునరుద్ధరణకు హిందూ సమాజమను పేరుతో ఒక సంస్థను స్థాపించి అచ్చట గీతాప్రచారమునకు సహాయ పడిరి. వీరు. రాజకీయరంగములో 'ఆంధ్ర భీష్మ'లని పేరు పొందిరి. వీరు రాజమండ్రి మున్సిపల్ ఛైర్మన్ కూడా ఎన్నికైనారు. న్యాపతి

సుబ్బారావుగారు, స్వామి వివేకానంద గారిని చికాగో నుండి మద్రాసు వచ్చినపుడు మద్రాసు ఓడరేవులో వారికి స్వాగతం పలికినారు. "ది హిందూ" అనే ఆంధ్ర పత్రిక స్థాపించిన ఆరుగురిలో న్యాపతి సుబ్బారావు గారు ఒకరు.

## శ్రీవావిలాల వేంకటశివావధానులు



వీరు 31.12.1860 లో రేపల్లె తాలూకా కారుమూరు గ్రామములో జన్మించిరి. తండ్రి అప్పయ్య శాస్త్రి, తల్లి శ్రీమహాలక్ష్మమ్మ. వీరు ప్రవేశ పరీక్ష మొదటి తరగతిలో ఉత్తీర్ణులై, ప్రభుత్వమునుండి ఉచిత విద్యార్థి వేతన మును బడసిరి. రాజమహేంద్రవరము కళాశాలలో పట్టభద్రులై మద్రాసు న్యాయశాస్త్ర పట్టమును పుచ్చు కొనిరి. పచ్చయప్ప కాలేజీలో కొంత కాలము ఉపాధ్యాయులుగా పనిచేసిరి. తర్వాత వీరు జిల్లా మునసబుగను, సబ్ జడ్జిగను పలుచోట్ల పనిచేసిరి.

వీరు మద్రాసులో విద్యార్థిగా నున్నపుడే మరొక మిత్రునితో కలసి 'హిందూదేశాభిమాని' యను నొక వారపతికను కొంత కాలము నిర్వహించిరి. వీరు సదా ఆధ్యాత్మిక చింతన గలవారు. ఆధ్యాత్మిక గ్రంథములను పెక్కింటిని చదివి జ్ఞానమార్జించినవారు. బ్లవట్స్కీ గారి '**Secret Doctrine**' గ్రంథమును మొదట విమర్శనా దృష్టితో చదివి, సంతృప్తు లైన పిమ్మట 1882 సం.లో సమాజ సభ్యులుగా చేరి జీవితాంతము వరకు సమాజ సేవ చేసిరి.

వీరు ఉద్యో గిగా పనిచేసిన ప్రతిచోట దివ్యజ్ఞాన ప్రచారమును సాగించిరి. వీరు "శ్రీ విద్యారణ్యులవారి జీవితము", 'హంపీదర్శిని', 'బ్రహ్మ సూత్ర సారము', 'భాగవత సారము', 'శ్రీ విశిష్టా ద్వైత సారము , ' 'ద్వైత సంగ్రహము, ' 'భగవద్గీతా 'సంగ్రహము,' 'వర్ణాశ్రమ ధర్మములు' మున్నగు పెక్కు గ్రంథములను రచించిరి. . ఆకాలములో దేశములో జరుగు మత సభలలో పాల్గొని గంభీర వేదాంతోపన్యాసము లిచ్చెడివారు. వీరి ఋజువర్తనమును గురించి ఒక దృష్టాం' తము చెప్పుకొందురు. వీరు బందరు కోర్టులో నొక 'కక్షిదారు తరఫున న్యాయవాదిగా వాదనచేయు చుండగా, యూరోపియన్ జడ్జిగారు వీరిని ఆ కేసు యందు న్యాయమూర్తి దృష్టితో తీర్పు ఏవిధముగా " చెప్పగలరని నడుగగా వీరు వెంటనే ఎదుటి కక్షి దారుని పక్షమే న్యాయమని" చెప్పి అందరిమన్ననల బడసిరి.

వీరు బందరులోని సమాజ భవన నిర్మాణము నకు విరివిగా విరాళమొసగి భవన నిర్మాణానంతరము 1946 లో సమాజ ఉపాధ్యక్షులు శ్రీ సిడ్నీ ఏ. కుక్ గారిచే భవనమునకు ప్రారంభోత్సవము జరిపించిరి. వీరికి బ్లావట్స్కీ, ఆల్కాటుగారలతో పరిచయ ముండెడిది. వీరిని గురించి శ్రీ జినరాజదాసగారు **He gave strength to Theosophy**' అనిచెప్పిరి. వీరు 20-2.1948 సం॥రమున దివంగతులైరి.

## శ్రీ కలబరిగె వెంకట్రావు పంతులు

వీరు 1914 సం.లో దివ్యజ్ఞాన సమాజములో చేరిన నాటినుండియు యావజ్జీవము మహాభ క్తితో సమాజ సేవ చేసిరి. వీరు సబ్ రిజిస్ట్రారు ఉద్యోగమును న్యాయముగా నిర్వహించిరి. వీరు సరళ హృదయులు. పిన్నల, పెద్దలందరి మన్ననలను పొందిన వారు. విశాఖపట్టణము శాఖకు, ఛత్రపురము శాఖకు అధ్యక్షులుగను, ఒక సంవత్సరము సర్కారు మండలమున కధ్యక్షులు గను సేవ చేసిరి.

## శ్రీ మండా వెంకట అప్పారావు

వీరిది గంజాంజిల్లాలోని బరంపురము. 1918 ప్రాంతములో సమాజ సభ్యులుగా చేరిరి. బరంపురము దివ్య జ్ఞానసమాజమును సజీవముగ నుండుటకు వీరు కృషి సల్పిరి. సమాజమునకు లై బ్రరీని సంపాదించిరి. రెండు పర్యాయములు ఇచ్చట ఫెడరేషను మహా సభలు జరిపించిరి. వీరు సహకార సంఘమున డిప్యూటీ రిజిష్టారుగా పనిచేసి పింఛనుపుచ్చుకొనిరి. వీరు రెడ్ క్రాస్, జంతుహింసా నివారణ, కుష్టురోగ నివారణ మున్నగు సేవాకార్యక్రమము లెన్నింటి లోనో పాల్గొను చుండెడివారు. వీరు చేయుచున్న సేవకు మెచ్చి గవర్నమెంటు వారు "రావుసాహెబ్" బిరుదునిచ్చిరి. ఉచిత వైద్య చికిత్స చేసెడివారు. ఆరోగ్యము, పొగాకు నిషేధము, సహకారము మొదలగువాటి పై చిన్న పుస్తకములను రచించిరి. వీరికి సంస్కృత భాషలో కవిత్వముచెప్పు సామర్థ్య ముండెడిది. 'దివ్యజ్ఞానసభలకు సందేశములు సంస్కృత శ్లోకములలో వ్రాసి పంపు చుండెడివారు.

## శ్రీ తిరుమలరాజు నరసింహరాజు



వీరు విజయనగర వాస్తవ్యులు. క్షత్రియ వంశములో జన్మించిరి. సత్వభావము, వైరాగ్యభావము. భగవత్ చింతన, పుట్టుకతోనే వచ్చినవని చెప్పవచ్చును. మెట్రిక్యులేషన్ ప్యాసయి కోర్టులో నాజరు ఉద్యోగములో నుండి ధర్మప్రవర్తనుడై తనవిధి నిర్వహించి అధికారులు, తాబేదారులు, : న్యాయవాదులు, కక్షదారులు, అందరి యొక్క గౌరవమును పొందిరి.

1921 సం. లో మహాత్మాగాంధీ సహకార నిరాకరణ ఉద్యమము ఆరంభించినప్పటి నుండి యీ యన హరిజనోద్ధరణలో శ్రద్ధ వహించిరి. చోడవరంలో నాజరుగా ఉన్న రోజులలో కాపురముండు గృహము బాహ్మణ వీధిలో నుండెడిది. ఈయన హరిజనాదరణ జూచి 'ఆవీధివారు అనేక ఆక్షేపణలు ఆటంకములు కలిగించినను పట్టుదలతో హరిజనులను చేరదీసి వారికి సహాయము చేయుచు వారి స్థితి బాగు పరచయత్నించిరి.

ఈయన దివ్యజ్ఞాన సమాజములో చేరి దివ్య జ్ఞానము చక్కగా తెలుసుకుని జీవితములో ఆ లక్ష ణములు అనుసరించెడివారు. స్నేహితుల యిండ్లకు పోయి వారికి వారి కుటుంబములకు దివ్యజ్ఞాన లక్షణ ములు చెప్పుచూ చదువుటకు పుస్తకములు యిచ్చు. చుండెడివారు. ఈయన యే యూరిలో సున్నను ప్రతి ఆదివారము తప్పక బీదలకు అన్నదానము చేయుచుండిరి. తన జీతము చాలా భాగము యితరుల కొరకు ఖర్చుచేయు చుండెడివారు. రిటైరు అయిన తర్వాత తన పింఛను యావత్తు దానధర్మములకు వినియో గించుచు యెల్లప్పుడు నిరు పేదగా నుండెడివారు. నిష్కపటము, అమాయకత్వము, సరళత యాయ నలో ప్రతిబింబించు చుండేవి. రిటైరు అయిన తర్వాత విజయనగరములో నుండి తన జీవిత మంతయు దివ్యజ్ఞాన సమాజ సేవ లోనే గడ పెను. అచ్చట లాడ్జీ భవనము లేనప్పుడు గోపాలపట్నం రాజాగారి కొత్త అగ్రహారం కోవిల 'సమాజము కొరకు ఉపయోగించుటకు వారి అనుమతి పొంది అక్కడ సభలు జరిపించుచుండిరి.

శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్యగారు విజయనగర సంస్థానదివానుగా నుండి నప్పుడు వీరు యిర్వురు కలిసి దివ్యజ్ఞాన సమాజాభివృద్ధికి చాలా, పనిచేసిరి. తరువాత ఆ ఊరిలో లాడ్జి భవనము ముఖ్యముగా యీయనపూనిన పట్టుదలవల్లనే సాధ్యమైనదని చెప్పవచ్చును. లాడ్జిభవనము కట్టిన తర్వాత దివారాతములు లాడ్జిని కని పెట్టుకొని యుండిరి. తన వద్దనున్న దివ్యజ్ఞాన గ్రంథము లన్నియు బీరువాలతో సహా లాడ్జికి యిచ్చి వేసిరి. లాడ్జియే తాను, తానే లా అనే భావముతోనుండి లాడ్జిలో జరుగవలసిన ప్రతి కార్యము తప్పక జరిగించుచుండేవారు.

ఆయన యేకైక పుత్రిక బుద్ధరాజు సత్య నారాయణమ్మ గారు కూడా దివ్యజ్ఞాన సభ్యురాలు. ఆమె తండ్రికి అన్ని విధముల సహాయము చేయుచు ఆయన - పోషణ చూచుకొనుచుండెవారు, నరసింహరాజుగారు 1851 అక్టోబరులో తన 75 వ సంవత్సరములో స్వర్గస్థులైరి.

## శ్రీ ఎ. వి. నారాయణస్వామి అయ్యర్



వీరు 16-6-1888 సం.లో అగ్రహార పుత్తూరు లో జన్మించిరి. 1912 సంఎలో యం.ఏ. పట్టమును బొంది కాకినాడలోని పిఠాపురం మహారాజా వారి కళా శాలలో అధ్యాపకులుగా చేరి 1945 సం॥లో రిటై రగు వరకు పని చేసిరి. వీరికి చిన్నప్పటినుండి దివ్యజ్ఞాన గ్రంథములతో పరిచయముండెది. ఉద్యోగములో చేరిన తర్వాత వీరు 1918 సం॥లో సమాజ సభ్యులుగ చేరి 1945 లో కాకినాడను వదలువరకు గౌతమీలాడి కార్యదర్శిగా పనిచేసిరి. శ్రీ యనమండ, వెంక దే శ్వరరావుగారితో కలసి వీరు 'లాడ్జి కార్యక్రమములను భక్తి శ్రద్ధలతో జరుపు చుండెడివారు. లాడ్జి గ్రంథా లయమును మంచి స్థితికి తెచ్చి దానిని యెక్కువ ఉప యుక్త మొనర్చిరి. 10-15 సం॥లో కాకినాడ వదలి సికిందాబాదులో నివసిస్తూ అచ్చట బన్సిలాల్ పేట సమాజమునకు .1952 వరకు కార్యదర్శిగా వుండి అధ్యయన తరగతులను నడిపించిరి. వీరి కుటుం బములోనివా రంతా దివ్యజ్ఞాన సమాజ సభ్యులుగా ఉండుటే, వీరి దివ్యజ్ఞాన జీవిత విధానమునకు నిదర్శనము.

వీరు సమాజ కార్యక్రమములలో నే గాక స్కౌట్, కో మోసానిక్ సంస్థల కార్యక్రమములలో గూడ మిక్కిలి " ఆసక్తితో పని చేసిరి. సహనము, ఓర్పు, ఇతరులకు

సహాయము చేయు మనో భావము, వీరి జీవితములో సహజగుణములు, దివ్యజ్ఞానసమాజ సభ్యత్వమే వారి జీవితములో ప్రధానమైనదిగా పరిగణించుచు, సికింద్రాబాదు నగరములో 1952 సం॥ అక్టోబరు 4 వ తేదీన వీరు స్వర్గస్థులైరి.

## శ్రీ ఎనమండ్ర వెంకటేశ్వర్లు

వీరు కాకినాడలోని గౌతమీ లాడ్జి' కార్యదర్శు లలో నొకరు. కోరమాండలు కంపెనీలో నొక ఉద్యోగి అయిన ప్పటికి వారు . ఉద్యోగమునకు అవసరమైన 'కాలముతప్ప మిగిలినకాలము యావత్తు లాడ్జి యొక్క కార్యనిర్వహణ లోనే గడిపేవారు. నారాయణ స్వామి అయ్యరుగార్కి, షోర్యుదొర గార్కి కుడి భుజముగా వుంది. ప్రతిపని మిక్కి శ్రద్ధాభక్తులతో నిర్వహించేవారు.

## శ్రీ పెద్దిబోట్ల సుబ్బారాయుడు

అనేక సంవత్సరములు కాకినాడ లాడ్జికి అధ్యక్షు లుగ పనిచేసి లా పోషణ నిమిత్తం నెలసరి రాబడి వచ్చే ఒక గృహాన్ని నిర్మించి ఉచితంగా ఇచ్చినారు. వారి యొక్క ఈ భూరి విరాళం కారణంగా, దాని పై వచ్చే అద్దెతో లాడ్జి, 'పోషణ జరుగుచున్నది. వారు. కాకినాడ పట్టణములోని సుప్రసిద్ధ న్యాయవాదులు. ఆంగ్లములో బహుగంభీరముగా వుపన్యసించగల్గి యుండిరి. దివ్యజ్ఞాన సమాజ సారస్వతమును లెస్సగ ఆకళింపు చేసుకొని జీర్ణించుకొన్న వారు. 1940సం॥ ప్రారంభంలో పరమ పదించిరి.

## శ్రీ సమయమంత్రి అచ్చన్న పంతులు

హోదాలకు పదవులకు విముఖులై లాడ్జి అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకొని న్యాయవాది వృత్తిలో తీరిక లేని పనివున్న స్పటికి లాడ్జి మరియు దివ్యజ్ఞానమునందు గల ఆ పార మైనభ క్తిని, శ్రద్ధను పురస్కరించుకొని ప్రతిదినము లాడ్జి కార్యక్రమములో పాల్గొనెడివారు. వీరు సమాజ సభ్యు లకు ఉత్సాహము, ఉత్తేజముకలుగ జేస్తూ ఉండేవారు. పిన్నవయస్సులోనే వీరు కాలధర్మం నొందిరి.

## శ్రీ కురిచేటి రామబ్రహ్మము

వీరు రాజమహేంద్రవరము వాస్తవ్యులు. ప్లీడరువృత్తి. వీరికి దివ్యజ్ఞాన సమాజముపట్లనూ, పరమగురువులయెడను విశేషమైన భక్తి. మహాత్ములు తమ యింటనుండినట్లే భావించి ఒక ప్రత్యేక స్థానము నుంచెడివారు. వీరు లాడ్జి సభలకు ఎవరును రాక పోయి ననూ క్రమము తప్పక వెళ్ళేవారు. వారి తపఃఫలమే తర్వాత రాజమహేంద్రవరము శాఖ యుక్క మహోన్నతికి కారణము.

## శ్రీ ముదిగంటి పార్వతీశం

వీరు తమ ఆఖరు రోజులలో రాజమండ్రిలో నుండెడివారు. ట్రెయినింగు స్కూలు హెడ్మాష్టరు గను, స్కూళ్ళ అసి స్టెంటు ఇన్ స్పెక్టరుగను పని చేసి పింఛనుపుచ్చుకొనిరి. ధివ్యజ్ఞాన సూత్రములను తు. చ. తప్పకుండ ఆచరింప ప్రయత్నించిన మహావ్యక్తి వీరి అవసాన సమయమందు కూడా దివ్య జ్ఞానసభకు వెళ్ళలేక పోతినే అని స్మరించి వెంటనే క్షమాపణ చెప్పుటకు మనుష్యుని పంపిరి. అంతటి మెలకువలో నుండెడివారు.

## శ్రీ పెస్టోంజీ దోసాభాయి

వీరు హైదరాబాదు దివ్యజ్ఞానసమాజ స్థాపక సభ్యులలో ప్రముఖులు. నైజాము ప్రభుత్వములో కస్టమ్స్ "కమీషనరుగా పనిచేసిరి. 'దివ్యజ్ఞాన సమాజ నిమిత్తమై వీరు హైదరాబాదులో ఒక స్థలమును ఖరీదు చేసి, అందులో ఒక సుందరమైన భవనమును 1905 సం.న నిర్మించిరి. ఈ భవనములో అతిధిగదులు, లైబ్రరీగదులు, దాదాపు 300 మంది కూర్చుండుటకు వీలగునట్లు కుర్చీలు, బల్లలతో సహా ఏర్పాటు చేయించిరి. 1906 సం.1న మహా వైభవముగ ఈ భవనము నకు ఆనిబిసెంటు అమ్మగారిచే ప్రారంభోత్సవము చేయించి, భవనమును దివ్యజ్ఞాన

సమాజమున కర్పించిరి. ఉద్యోగమునుండి విరమించు వరకు, భక్తిశ్రద్ధలతో లాడ్జి కార్యక్రమములను నిర్వహించిరి. వీరి కుమారుడు, కుమార్తె సమాజ. సభ్యులుగా ఉన్నారు. వీరు 1914 సం.లో లండను నగరమందు స్వర్గస్థులైరి.

## శ్రీ జహంగీరు సోరబ్జి తారపోరా వాలా

వీరు హైదరాబాదు దివ్యజ్ఞానసమాజ ప్రముఖ సభ్యులలో ఒకరు. నైజాము ప్రభుత్వములో **Chief Treasurer** గా నుండి దివ్యజ్ఞాన సమాజము యొక్క యిండియన్ సెక్షన్ కార్యదర్శిగా నుండుటకు ఆహ్వానించగా తమ ఉద్యోగమునకు రాజీనామా యిచ్చి వెంటనే బనారస్ కు వెళ్ళిరి. కాని అచ్చటికి వెళ్ళిన వెంటనే ఆరోగ్యము చెడుటవలన వీరు అచ్చటినుండి బొంబాయి వెళ్ళవలసి వచ్చినది. అచ్చట ఈయన బ్లవట్స్కీ లాడ్జిలో చేరి, ఆ లాడ్జికి అధ్యక్షులుగా చాలకాలము పని చేసిరి.

## శ్రీ అసుండి భీమారావు

శ్రీ అసుండి భీమారావుగారు ' హొసపేట (బళ్లారి జిల్లా) వాస్తవ్యులు. వీరు న్యాయవాది వృత్తి నవలం బించియుండిరి. బళ్ళారి జిల్లాలో ముఖ్యముగా హొసపేటలో. వీరు దివ్యజ్ఞాన సమాజమునకు అత్య ధిక మగు 'సేవనొనర్చిరి. ప్రస్తుతము హొసపేటలో నున్నట్టి లాడ్జిభవనము. వీరి కృషివలననే నిర్మించబడినది. వీరు డా. అనిబిసెంటుగారి అనుయాయుల్లో ప్రముఖులు. శ్రీ సండూరు సర్వజ్ఞా చారిగారితో పాటు వీరు సాంఘిక, ఆధ్యాత్మిక రంగములల్లో అత్యధికమగు కృషిసల్పిరి.

## శ్రీ సండూరు సర్వజ్ఞాచార్య

19 వ శతాబ్దములో బళ్ళారి జిల్లా దివ్యజ్ఞాన సేవ చేసిన ప్రముఖ వ్యక్తులలో శ్రీ సండూరు సర్వజ్ఞాచార్యులు ఒకరు. జననము 1.7.1870 వీరు డా॥ బీసెంటు అడుగుజాడలలో నడుచుచూ ఆదర్శ మగు దివ్యజ్ఞానియని పేరొందిరి.

వీరు హొసపేటలో న్యాయవాది వృత్తి నవ లంబించి యుండిరి. 19 వ శతాబ్దపు ఆఖరు రోజుల లోనే వీరు హరిజనోద్దరణ కై అత్యధికముగ కృషి సల్పిరి. వీరు తమ పుత్రికయగు శ్రీమతి కమలా బాయిగారిని ప్రఖ్యాత దివ్య జ్ఞాన సేవకుడగు ఆచార్య సి. యస్. తిలోకీకర్ గారికిచ్చి వివాహముచేసి గొప్ప సంఘ సంస్కర్త యని పేరొందిరి. వీరు అసుండి భీమారావుగారితోపాటు అన్నిరంగముల లోను నిస్వార్ధమగు సేవ నొనర్చి ఆదర్శ దివ్యజ్ఞాన సభ్యుడని పేరొందిరి. మరణము 15.3.1988.

## శ్రీ వింజమూరి భావనాచార్యులు (1858-1942)

జననం గుంటూరు జిల్లా, ఆలూరు గ్రామం. తండ్రి శ్రీనివాసాచార్యులుగారు తల్లి శ్రీమతి నాంచారమ్మ. వీరికి " ఇంగ్లీషు సంస్కృత భాషలలో పాండిత్యము గలదు. గుంటూరులో న్యాయవాద వృత్తిలో ఉండి పురపాలక సంఘాధ్యక్షులుగా పనిచేసిరి. రాజకీయ రంగంలో డా. అనిబి సెంటమ్మ గారితో పనిచేసి, ఆంధ్ర హొంరూలు లీగుకు అధ్యక్షులుగా నుండిరి. దివ్యజ్ఞాన సమాజములో వీరు సభ్యులుగా చేరి ప్రస్తుతము గుంటూరులో దివ్య జ్ఞాన సమాజముగల స్థలమును దానము చేసిరి.

## శ్రీ బలిజపల్లి శివరామశాస్త్రి

ఈయన యొక కర్మయోగి. సన్యాసధర్మ మవలంబించిరి. వీరి పూర్వచరిత్ర చాలా దూకుడుగా నుండెడిది. దివ్యజ్ఞాన సమాజములో చేరిన తర్వాత వారి జీవితములో 'గొప్ప మార్పు కలిగినది. దివ్యజ్ఞానగ్రంథములు చదివి యోగసాధన చేసేవారు. ఈయన రాజమండ్రి లాడ్జి. కార్యదర్శిగా వుండి శిధిలావస్థలో నున్న దానిని పునరుద్దరించి, దానికొక వసతిని ఏర్పాటు చేయుటకు కృషి చేసి యిప్పటి మందిర నిర్మాణమునకు వారు కారకులైరి.

# శ్రీ మండవల్లి అప్పల నరసయ్య నాయుడు

వీరు విశాఖ పట్టణము లాడ్జికి చెందిన పురాతన సభ్యులు. వీరా లాడ్జి మూలస్థంభముగ నుండెడి వారు. శ్రీమతి బిసెంటమ్మగారికి వారియందెక్కువ ప్రీతియుండెడిది. వారు ఎప్పుడు విశాఖపట్టణ మొచ్చిననూ వారియొద్దనే బసచేయు చుండెడివారు, వీరు బహుసాధువర్తనులు. డాక్టరుపని చేసెడివారు. వీరి సతీమణి కూడా వీరి అడుగుజాడలో నడిచి పని చేసినది.

# శ్రీ పిశుపాటి. వెంకట సుబ్బయ్య

వీరు జీవితారంభములో బహు నిరు పేద స్థితిలో నున్ననూ క్రమేణ పరీక్షలు.. ప్యాస్ అయి పి.డబ్యు. డిపార్టుమెంటులో అసిస్టెంట్ ఇంజనీరు పని చేసి పింఛనుగొనిరి. ఉద్యోగమున అగ్ని హెూత్రమువలె నుండికివారు. 'అనేకమందికి " ఉపకారము చేసిరి. వీరిది నెల్లూరు జిల్లా ఉదయగిరిలో, వ్యవసాయ సౌకర్యములుగాని, ప్రయాణ సౌకర్యములుగాని, మరియే యితర సౌకర్యముగాని లేని బీద తాలూకా.. గవర్నమెంటులో గడించిన ప్రతీ పనిని పురస్కరించుకొని తాలూకాను అన్ని విధములుగా అభివృద్ధికి తెచ్చుటకు కృషి సల్పిరి. సమాజమునందు వీరికి అపారమైన భక్తి యుండెడిది. ఎక్కడ పని చేసిననూ అక్కడ : సమాజశాఖకు తోడ్పడు చుండెడివారు. అడయారులో కూడా కొంత కాలముండి ఇంజనీరు పనిని కొనసాగించిరి.

# శ్రీ తుమ్మలపల్లి గోపాల కృష్ణమూర్తి



వీరొక కర్మయోగి. బహు సాధువర్తనులు. 50 సంవత్సరములు సమాజ సభ్యులుగ నున్న వారు . గొప్ప చదువరి. ఈయన గుడివాడలో సర్కారు ఫెడరేషనుకు కార్యస్థాన మిప్పించిన మహావ్యక్తి పెద్ద స్థలము, అందులో అప్పటిలో రు. 20,000 ల వరకు ఖర్చుచేసి కట్టించిన పెద్ద భవనము, నాయకులకొరకు నిర్మించిన ప్రత్యేక వసతి గృహము, పెద్ద లైబ్రరీ బల్లలు, కుర్చీలు వగైరా సామానులు సమాజ సేవ కర్పించిరి. దీనిని పోషించుటకు కొంత వసతినికూడా కల్పించిరి. అక్కడ పురాణేతిహాసములు, ఉపనిషత్తులు వగైరా భోదించుటకు ప్రత్యే కాదాయమును కూడా కల్పించి.. నాటినుండియు అక్కడ కార్యములు అవ్యాహతముగా సాగుచు వచ్చినవి.

# శ్రీదంగేటి జగ్గారావు శెట్టి

వీరొక గొప్ప కర్మయోగి. " విశాఖపట్టణం లాడ్జికి విశేష సేవ యొనర్చిరి. అతి ఓపికతో మహాత్ముల యందలి భక్తితో పట్టణమంతయు తిరిగి తిరిగి అణా దగ్గర నుండి కూడ విరాళముల పోగుచేసి ఆ శాఖకు భవనమును కట్టించిరి. వీరు ఫెడరేషను హెడ్ ఆఫీసులలో కొంత కాలముంది. అక్కడ లైబ్రరీని చక్కబరచిరి.

# శ్రీ కే. శ్రీనివాస అయ్యంగారు

ఆంధ్రా ఫెడరేషనుకు సేవ చేసిన ముఖ్య సభ్యులలో వీరొకరు. వీరు 50 సంవత్సరములకు మించిన సభ్యత్వముగలవారు. మహాసాధుస్వభావులు. స్థిరభక్తి, నమత, సేవాపరత్వము వీరి సొమ్ము. నిరాడంబరజీవి. పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో ఎగ్జిక్యూటివు ఇంజనీయరుగా పని చేయుచుండెడివారు. వారి జీవిత మనేకమంది కాదర్శమై వెలిగినది. వారి జీవితములో దివ్యజ్ఞానమునకే ప్రధానస్థాన మిచ్చిరి. వీరు పింఛను తీసికొన్న తరువాత మదరాసులో స్థిరపడి, చాలకాలము అడయారు కేంద్రములో ఏదోవిధముగ సేవచేయుచుండెడివారు.

# శ్రీ వఠ్యం భోగప్పయ్య శాస్త్రి

వీరు డిప్యూటీ కలెక్టరుగా పనిచేసిరి రాజుమండ్రి లాడ్జికి చాల సహాయము చేయుటేగాక, ఫెడరేషనులో సంచారము చేయుచు కొన్ని నూతన శాఖల స్థాపించి, అనేకమంది సభ్యులను చేర్చిరి. ఫెడరేషను సెక్రటరీలలో వీరొకరు.

## శ్రీ సోమంచి సీతారామయ్య



వీరు 11.11.1877 వ తేదీని జన్మించిరి. పట్టభద్రులై 1901 వ సంవత్సరంలో రాజమహేంద్ర వరములో న్యాయవాది వృత్తి చేకొని 1905 వ సంవత్సరము అక్టోబరు నెలలో ఏలూరు వచ్చిరి. వీరు బాల్యావస్థ నుండియు, హిందూ మతమునందు అంతగా ఆదర భావములేని నాసికవాదుల సాంగత్యములో ఉండిరి. వీరు 1987 వ సంవత్సరములో వ్రాసినవారి "స్వీయచరిత్ర శకలము"లో ఉదహరించిన విషయములను బట్టి 1898వ సంవత్సరము డిశంబరు నెలలో మాతృశ్రీ అనిబిసెంటుగారు రాజమహేంద్రవరములో దివ్య జ్ఞానమును గురించి ఇచ్చిన గంభీరోపన్యాసములు ప్రభావము వీరి పై బడుటయు, పిమ్మట అనగా ఏలూరులో , ప్రవేశించిన తరువాత చదివిన, దివ్యజ్ఞాన గ్రంథముల వలనను ఈయన 1905 వ సంవత్సరములో సమాజములో సభ్యులుగా చేరిరి. పిమ్మట వీరు ఏలూరులో దివ్యజ్ఞాన సమాజ మునుగురించి తీవ్రముగా కృషి చేసి అనేకమంది సభ్యులకు ప్రబోధము చేయుటయేగాక సమాజము నకు ఒక భవనమును కూడ 1941 సంవత్సరములో వారి స్వంత ద్రవ్యముతో కొని, సమాజమునకు సమర్పించిరి. దివ్యజ్ఞాన గ్రంథములలో అప్పటికి ప్రచురమైన పుస్తకములు ఈ మహానుభావుడు కొనుటయేగాక శ్రద్ధాభక్తులతో వానిని బహు విమర్శనగా చదువుచు అందరకు బోధనము చేయుచుండిరి. వీరు సర్కారు జిల్లాలలోని దివ్యజ్ఞాన ఫెడరేషను కు సుమారు ఆరు సంవత్సరములు కార్యదర్శిగా ఉండిరి.

## శ్రీ సోమంచి లింగయ్య



ఆంధ్ర దేశములో "దివ్యజ్ఞాన ప్రబోధమునకు ఇటీవల కృషి చేసిన మహనీయులలో లింగయ్య గారు అగ్రగణ్యులు. జననము 26-1-1906. తండ్రి శ్రీ సోమంచి సీతారామయ్య గారు. ఏలూరులో దివ్యజ్ఞాన విద్యా సమితిని స్థాపించి కార్యదర్శిగా పనిచేసి ఒక ఉన్నత పాఠశాలను నడుపుచుండిరి. నేటికిని ఆ పాఠశాల వెయ్యిమంది విద్యార్థులతో నలరారు చున్నది. వీరు మహావక్త. ఇంగ్లీషులోను తెలుగు లోను 'మనోహరమైన గంభీర ఉపన్యాసముల నిచ్చెడి వారు. వీరి ఉపన్యాస చాతుర్యమునకు ముగ్ధుడుగాని ఆంధ్రుడులేడు. రాజకీయ రంగ ములో, సామ్యవాదిగా బాలభట సంఘములో రాష్ట్ర అసిస్టెంటు కమీషనరుగా హరిజనోద్య మములో హరిజనబాలికల వసతిగృహము నకు కార్యదర్శిగా సేవ చేసిన ధన్యజీవి. యోగవాశిష్ట మనిన వీరికి మిక్కిలి ప్రీతి. ఆంధ్రాసర్కార్సు ఫెడరేషనుకు కార్యదర్శిగాను అధ్యక్షులుగా పనిచేసిరి. నడిమి వయస్సులోనే 3-12-64వ తేదీని పరమ పదించిరి. వీరి భౌతిక దేహమును పూలదండలతో ఊరేగించి, 11 సంస్థల ప్రతినిధులు. సానుభూతినీ ప్రకటించుచు, సంస్కారము చేసిరి."

## శ్రీ డి. యల్. నారాయణరావు

హైదరాబాదులో దివ్యజ్ఞాన సమాజ సేవచేసిన ముఖ్యులలో వీరొకరు. వీరు దివ్యజ్ఞాన బోదములను కార్యరూపములో పెట్టి సంఘ సంస్కరణ చేసిరి. ఆ రోజులలో హరిజనులను యింటిలో పెట్టుకొనిరి. వితంతు వివాహములను ప్రోత్సహించిరి. డా॥ అని బి సెంటమ్మగారి ఆదేశానుసారం ఆడయారు వెళ్లి అక్కడ జాతీయ కళాశాలలో వ్యవసాయశాఖ అధ్యా పకులుగా కొంతకాలము పనిచేసిరి.

## శ్రీవల్లూరి సూర్యనారాయణరావు

జననము 16-6-1899 తండ్రి శ్రీ కామే "శ్వరరావుగారు. హైదాబాద్ నైజాము హైకోర్టులో న్యాయమూర్తి పదవిలోనుండిరి. హైదరాబాద్ దివ్య జ్ఞాన లాడ్జికి కార్యదర్శిగావుండి, లాడ్జి వజ్రోత్సవమును వైభవో పేతంగా జరిపిరి. వీరు 21-6-1952 న స్వర్గస్థులైరి. హైదరాబాద్‌లో, వీరు దివ్యజ్ఞాన సమాజమునకు చేసిన సేవ ప్రశంసనీయము.

# శ్రీ తుమ్మలపల్లి వేంకటరమణయ్య పంతులు



సుప్రసిద్ధ న్యాయవాదులు, పూర్వాచార పరాయణులు. కలనల్ ఆల్కాటు విజయవాడ వచ్చినపుడు అక్కడ దివ్యజ్ఞాన సమాజ శాఖను స్థాపించుటకు సహాయపడిరి.



# శ్రీ శింగరాజు లింగయ్య పంతులు

వీరు బెజవాడలో న్యాయవాదులలో ప్రసిద్దులు 'పూర్వాచార పరాయణులైనను ఆరోజులలో కల్‌నల్ ఆల్కాటుగారు. బెజవాడలో దివ్యజ్ఞాన సమాజ శాఖను స్థాపించుటకు తోడ్పడిరి.



# శ్రీ తాడిమేటి సూర్య కుటుంబ శాస్త్రి

వీరు తెలుగు దివ్యజ్ఞాన సమాఖ్యకు ఎంతో శ్రద్ధతో సేవ చేసిన వారిలో ఒకరు. ఈయన తెలుగు దివ్యజ్ఞాన సమాఖ్యకు కొంతకాలం కార్యదర్శిగా పనిచేసారు. అలాగే దివ్యజ్ఞాన మాస పత్రికైన "దీపక" కు ఎడిటర్‌గా కూడా పనిచేశారు. వీరు సొంతవూరు పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు పట్టణములో రామచంద్ర దివ్యజ్ఞాన సమాజ లాడ్జిని ప్రారంభించారు.

# డా. ఎన్.సి. రామానుజాచార్యులు



ఈయన విజయవాడ దివ్యజ్ఞాన సమాజ లాడ్జి సభ్యులు. గత నాలుగు శతాబ్దాల పైగ అంతర్జాతీయ దివ్యజ్ఞాన సమాజ కేంద్రం అడయారులోనే నివసిస్తున్నారు. ఈయన కంపేరిటివ్ రిలిజన్ మీద పరిశోదన చేసి డాక్టరేట్ పట్టాను పొందారు. ఆంగ్లలో ఉన్న కొంత దివ్యజ్ఞాన సాహిత్యాన్ని మరియు జిడ్డు కృష్ణమూర్తి తత్వాన్ని తెలుగులో అనువాదించారు. ఇండియన్ సెక్షన్ జాయింట్ జనరల్ సెక్రటరీగా, అధ్యాపకులుగా కూడా పనిచేసారు. ఇండియన్ సెక్షన్‌లో ఉన్న అనేక ఫెడరేషన్‌లలో ఈయన డైరెక్టర్‌గా ఉండి నేషనల్ సెమినార్‌లు ఏర్పాటు చేసారు. తెలుగు ఫెడరేషన్‌లో గల వివిధ లాడ్జిలు సందర్శించి దివ్యజ్ఞాన తత్వంపై ఉపన్యాసాలు చేసారు.



# శ్రీ బోడా వెంకటరత్నం గారు

ఆయన తాపేశ్వరం దివ్యజ్ఞాన సమాజం సభ్యులు. దివ్యజ్ఞాన సమాజం కు జీవితం అంకితం చేసినవారిలో ఈయన ఒకరు. తెలుగు ఫెడరేషన్ కు అధ్యక్షులు, కార్యదర్శిగా పనిచేశారు

# డా. రాజేంద్ర ప్రసాద్ ప్రథమ భారత రాష్ట్రపతి దివ్యజ్ఞాన సమాజానికి ప్రశంస



ఢిల్లీ థియోసాఫికల్ ఫెడరేషన్ హాల్‌కు సంబంధించిన నిర్మాణము యొక్క శంఖుస్థాపన చేయుట కొరకు, ఈ రోజు నన్ను ఆహ్వానించినందుకు, ఈ సంస్థ సభ్యులందరికీ కృతజ్ఞున్ని.

నాకు తెలుసున్నంతవరకు దివ్య జ్ఞానసమాజం, భారతదేశం వైపు ఆకర్షింపబడిన ప్రథమ అంతర్జాతీయ సంస్థ. ఈ భారతదేశంలోనే ప్రధాన కార్యాలయమును స్థాపించుట జరిగెను. ఇది 1879లో జరిగెను. సొసైటీ ప్రారంభం 1875లోనే అమెరికాలో ప్రారంభించబడెను. గత 77 సంవత్సరములలో ఈ సొసైటీ యొక్క కార్యక్రమములకు భారతదేశం ప్రధాన కేంద్రంగా ఉండెను. ఆ సమయములో అమెరికన్ ప్రజలు కాని, ఇతర దేశములలోని ప్రజలకు గాని ఈ దేశము గూర్చి అంతగా తెలియదు. అందువలన, చాలా మంది భారతదేవంలో ఈ సమాజ అంతర్జాతీయ కేంద్రమును ఏర్పాటు చేయుటలో, వారు ఆశ్చర్యపడుట జరిగెను. దీనికి ప్రధాన కారణం బారతీయ సాంప్రదాయక ఆలోచనా విధానము మరియు భారతీయతత్వం. అంతియే కాక భారతదేశమందలి యోగులు, ఋషులు బ్రహ్మజ్ఞానమును గూర్చి తెలుసుకొనుటలో చేసిన ప్రయత్నములు, ధ్యానవిధానములు సమాజ వ్యవస్థాపకులను ప్రభావితం చేయుట జరిగెను. భారతదేపు గత సాంప్రదాయములో మరియు తత్వశాస్త్ర ప్రభావిత వాతావరణం వలన, సమాజ సభ్యులు ప్రభావితులయిరి అనుటలో సందేహం లేదు. భారత దేశంలో సమాజ అంతర్జాతీయ ప్రధాన కార్యాలయము ఏర్పాటు ప్రముఖంగా భారతీయ ప్రాచీన సంస్కృతిక ప్రధాన పాత్రను పోషించుట జరిగెను. థియోసాఫికల్ సొసైటీ భారతదేశంలోనికి వచ్చుట వలన సాంఘిక, మత సంబంధిత మరియు సంస్కృతిక పరమైన విషయములలో గొప్ప అలజడి కలుగుట జరిగెను.

ఇదే సమయములో బ్రహ్మ సమాజము, ఆర్య సమాజముల కార్యక్రమములు ప్రారంభమగుట జరిగెను. దివ్యజ్ఞాన సమాజ కార్యక్రమములు ఈ రెండు సంస్థల కార్యక్రమములకు మద్ధతునిచ్చెను. థియోసాఫికల్ సొసైటి నందలి బాగా విద్యావంతులైన సభ్యులు కలరు. విదేశీయులు కూడా సభ్యులుగా నుండిరి వీరి యొక్క ప్రయత్నముల కారణంగా 1885 భారత జాతీయ కాంగ్రెస్‌ను ఏ.ఓ. హ్యూమ్, ఆంగ్లేయుడు, దివ్యజ్ఞాన సమాజ సభ్యుడు, స్థాపించుట జరిగెను. థియోసోఫికల్ సొసైటి వ్యవస్థాపకులు మరియు సంస్థను నిర్వహించు సభ్యులు భారత దేశము నందు సాంఘిక పరమైన, సాంస్కృతిక పరమైన అభివృద్ధికి తోడ్పాటు నందించిరి. ఇది ఐరవయ్యో శతాబ్ధపు రెండవ అర్థభాగంలో జరిగెను. విద్యా విషయంలో ఈ సమాజం బాగా చురుకుగా పనిచేసెను. భారత దేశములలో బాలురకు మరియు బాలికలకు పాఠశాలలు ఏర్పాటు చేయుట జరిగెను. అనిబిసెంట్ గారిచే ప్రారంభించబడిన సెంట్రల్ హిందూస్కూల్ కాలక్రమంలో బనారస్ హిందూ యూనివర్సిటీగా అభివృద్ధి చెందుట జరిగెను. ఈ పాఠశాలలోని, పాఠ్యాంశములు మరియు వాతావరణం, సాధారణ పాఠశాలలోని వాతావరణం, పాఠ్యాంశములు కంటె భిన్నముగా ఉండును. దీనికి కారణం థియోసాఫికల్ సొసైటీ యొక్క స్వేచ్ఛాయుత, జాతీయ విద్యావిధానము

ఈ విధమైన విద్య భారతీయులకు చాలా విషయములలో అభివృద్ధిపథంవైపు నడిపించును. అరవై సంవత్సరముల క్రితం ఇది జరిగింది. అంటే అప్పటి విద్యా విధానము కంటే ఇప్పటి విద్యా విధానము మెరుగయ్యెను. ఈ విధంగా దివ్యజ్ఞాన సమాజం ఆధ్యాత్మిక పరంగా సమస్యలను పరిష్కరించుట జరిగెను. ఈ విషయములో కుల వివక్షతలు, ధనిక, బీద అనే బేధములు లేవు.

హరిజనుల కొరకు మొదటి పాఠశాలను ప్రారంభించిన కీర్తి కూడా ఈ దివ్యజ్ఞాన సమాజంనకు దక్కినది. విదేశి పాలనలోనున్న భారతదేశము నందు జాతీయ విద్య కొరకు మరియు దేశ భక్తిని ప్రేరేపించు విద్య కొరకు అభ్యర్థించుట చాలా కష్టమైన పని ఎందువలన అనగా పూర్తిగా భారతదేశం విదేశీ పాలనలో ఉన్నది విద్యావంతులు భారతీయ విద్యా విధానమునకు వ్యతిరేకంగా నుండుట జరిగెను. వారు పాశ్చాత్యదేశ ఆలోచన విధానము వలన ప్రభావితులైరి. మార్గ దర్శకముగా వారి విధానముననే సమర్థించిరి. అటువంటి పరిస్థితులలో వీరు జాతీయ విద్య కొరకు అభ్యర్థించుట సాధారణమైనది కాదు. ఇపుడు మనకు స్వాతంత్ర్యము వచ్చింది మనకు స్వేచ్ఛ కలదు. మన భవిష్యత్తును మనం నిర్మించుకోగలం కాని దివ్యజ్ఞాన సమాజం చేసిన గొప్ప పనిని మనం మరచిపోలేం. గత 70 సంవత్సరాలుగా దివ్యజ్ఞాన సమాజం నిర్మాణాత్మకమైన కార్యక్రమములు నిర్వహించుచున్నది. జాతీయ ప్రాధాన్యం గల విద్యా విషయంలో వీరితో చేసింది. దివ్య జ్ఞాన సమాజ సభ్యులు విధి నిర్వహణలో చాలా ప్రేరణతో పని చేసిరి. ప్రచారం కొరకు వారిపని చేయలేదు. వివిధ మతాలకు చెందినవారు, వివిధ సంప్రదాయాలకు చెందిన వారు కల సంస్థ. వారితో ఏవిధమైన భేద, భావాలు లేకుండా ఉంటారు.

దివ్యజ్ఞాన సమాజ ఆదర్శములు చాలా ఆదర్శవంతమైనవి మరియు ఉన్నతమైనవి అన్ని వయస్సుల వారు అభినందించుతారు. ఆత్మ జ్ఞానముల దైవం గురించిన జ్ఞానం, నిజాయితీ మరియు మానవ సేవ ముఖ్యమైన ఆదర్శములు. ఇటువంటి ఆదర్శములు గల ఈ దివ్యజ్ఞాన సమాజాన్ని ఎపుడూ కూడా చాలా విలువైనదిగా భావించుతారు.

ఈ దివ్యజ్ఞాన సమాజమునకు విజయం చేకూరాలని కోరుతున్నాను. ఈ సమాజం మానవజాతిని ఆధ్యాత్మిక పథంలో నడుపుటలో మార్గదర్శకత్వం నిర్వహించునని ఆశిస్తున్నాను. ఈ ఉపన్యాసము 05-04-1956న న్యూఢిల్లీ దివ్యజ్ఞాన సమాఖ్య, న్యూఢిల్లీ వారి కాగల్ మెమోరియల్ హాల్ యొక్క పునాది వేయు సందర్భమున ఇవ్వబడెను.

స్వేఛ్ఛానువాదం : కె.వి.బి. శాస్త్రి, 94401 74951

# గుంటూరు వేంకట సుబ్బారావు జీవిత చరిత్ర



- పి.వి.యస్.నారాయణ, జోనల్ కార్యదర్శి

ఎందరో మహానుభావులు, అందరికీ వందన ములు అంటాడు త్యాగరాజు, అట్టి మహానుభావుల కోవకు చెందిన వారు గుంటూరు వేంకట సుబ్బారావు గారు. వృత్తిరీత్యా వకీలు (ప్లీడరు). ప్రవృత్తిరీత్యా పరమగురువుల సేవకులు, వీరు మానవ మాత్రులుగా కన్పించే మహర్షి, నిజమైన రాజయోగి. సంసార యాత్ర సాగిస్తూ ఏ విధమైన అనుబంధము లేక తామరాకుపై నీటి బిందువు వలె ఉండేవారు. వారు దారేషన, ధనేషన, పుత్రేషన అనే ఈషనత్రయాన్ని విడిచి పెట్టేరు. తోటి మానవులకు లింగ, కుల విచక్షణ చూపక వసుధైక కుటుంబకం తరగతికి చెందిన ఉదారచరితులు. వీరి జీవితమే ఒక మహోపన్యాసము. వీరి నిరంతర దివ్యజ్ఞాన ప్రచారము వలన ఆంధ్రదేశములో లాడ్జిలను పునర్జీవింపజేసిరి. వీరి శిష్య, ప్రశిష్యులు వేన వేలుగలరు. బహు నిరాడంబరజీవులు. వీరి ముఖమున బ్రహ్మ తేజస్సు వ్యక్తమగుచుండెడిది. ఎట్టి క్లిష్ట పరిస్థితుల నైననూ చక్కచేయుటలో నిష్ణాతులు.

కర్మ సిద్ధాంతము పూర్తిగ అవగాహన చేసికొని ఆచరణలోనికి తెచ్చిన మహాపురుషులు. వీరి కార్యకలాప ములకు 24 గంటలు చాలెడివి కావు. స్వతంత్ర దివ్యజ్ఞాన గ్రంధములను రచించుటమే గాక అనేక ఆంగ్ల గ్రంధములను తెనుగున అనువదించిరి. వీరు రచించిన చిన్ని పుస్తకము "పరమార్ధ సాధనము" వేన వేలు ప్రతులు ముద్రింప బడుటయే గాక ఇతర భాషలలోనికి కూడ అనవదింప బడినది. దివ్యజ్ఞాన అంతరంగశాఖ(**E.S**) కు కరస్పాండింగ్ కార్యదర్శిగా అనేక సంవత్సరములు పనిచేసిరి. చిన్న పిల్లలలో దివ్యజ్ఞాన బీజములను నాటుటకు ఆంధ్రదేశములో రౌండ్ టేబిల్ (**Round Table**) శాఖలను వ్యాప్తిచేసిరి. వీరి జ్ఞాపకశక్తి అసాధారణము. జీవిత యుద్ధ రంగములో అసహాయ శూరులు. ముందుకు చొరుచుకొని వెళ్ళుటమే గాని వెనుకంజ వేయుట నెరుగరు. వీరి వంశవ ృక్షం తెలుసుకుందాం. తండ్రిగారు లక్ష్మణశాస్త్రిగారు. ఐదుగురు సోదరులు. సీతారామదీక్షితులు, కామేశ్వరరావు, సత్యనారాయణమూర్తి, శ్రీహరి, లక్ష్మీకాంతం. అందరికంటే పెద్ద. శ్రీహరి ప్రముఖ న్యాయవాది. లక్ష్మీకాంతం "నాయన" అను పేరున కావ్యకంఠ గణపతిముని జీవిత చరిత్రను రచించి ఖ్యాతిగాంచిరి సత్యనారాయణమూర్తి జ్యోతిషంలో దిట్ట. సీతారామదీక్షితులు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిరి. సుబ్బారావుగారి సంతానము ముగ్గురు కుమార్తెలు ఆరుగురు కుమారులు. పెద్ద కుమారుడు లక్ష్మణ సోమయాజులు ఆస్మాతో బాధ పడి 1958లో మరణించెను. పెద్దకుమార్తె అన్నపూర్ణ 1960లో చనిపోయెను. ద్వితీయ కుమారుడు 13వ ఏటనే చనిపోయెను. 5వ కుమారుడు కడు మేధావి. వివాహ అనంతరం మరణించెను. 3వ కుమార్తె కూడ మరణించెను. మరియొక కుమారుడు తన 18వ ఏట మరణించెను. ఆఖరి కుమారుని సోదరుని సోదరుడు శ్రీహరిగారు అభిమాన పుత్రునిగా తీసికొనిరి. నేటికిని ఏడ్వకేటుగా ప్రాక్టీస్ చేయుచున్నారు. సుబ్బారావుగారి సతీమణి విశాలాక్షి కడు స్థూలకాయ, భర్తకు కడు చేదోడు వాదోడుగా ఉండెడిది. అనేక చలోక్తులు వేసెడివారు. భర్తకంటే ముందుగనే స్వర్గస్థులైరి. కుమారులు, కుమార్తెలు, భార్య మరణించినా సుబ్బారావు గారు స్థితప్రజ్ఞులై ఏమాత్రము చలించలేదు.

శ్రీ సుబ్బారావు గారు ప్రముఖ అనువాదకులే గాక ఆనేక గ్రంధములను గూడ రచించిరి. డా. ఆనీబెసెంట్, బ్లవట్స్కీల జీవిత చరిత్రలే గాక "సాధన చతుష్టయము, కో–ఫ్రీమేసనరీ, లెడ్ బీటరు చరిత్ర" మొదలగునవి రచించిరి. వీరి చిన్న గ్రంధము "పరమార్ధ సాధనము" లక్షల ప్రతులు వితరణ జరుగుటకు పద్మశ్రీ అత్యుంకి వెంకట" రమణయ్య గారే కారకులు. వీరు చేసిన అనేక ఘన కార్యములలో యలమంచిలిలో ఏ విధమైన బ్యాంకు సదుపాయములేని కాలంలో కోపరేటివ్ అర్బన్ బ్యాంకును స్థాపించిరి. గవర్నమెంట్ ఉద్యోగుల వలె 55సం.లు నిండిన వెంటనే ప్లీడరీ వ ృత్తినుండి విరమించిరి. అది ఆనాటి

జడ్జీలను ఆశ్చర్య చకితులను చేసెను. యలమంచిలిలో ఉన్న బాలుర హాస్టలుకు అనేక సంవత్సరములు మార్గదర్శకులు. తెలుగు ఫెడరేషనుకు వివిధ పదవులలో ఎనలేని సేవచేసిరి. నీలకంఠ శ్రీరామ్ గారి వలె మాటలను తూచి తూచి వాడే వారు. గాంధీ గారి వలె తనకు వచ్చిన పోస్టు కవర్లను చింపి రెండో ప్రక్క ఉపయోగించేవారు. ఇ.యస్. తెలుగు డివిజన్‌నుకు అనేక సంవత్సరము కరస్పాండింగ్ కార్యదర్శిగా పనిచేసిరి. అనేక ఇ.యస్. పత్రములను తెనుగున అనువదించిరి. అనకాపల్లి శ్రీ అగస్త్య దివ్యజ్ఞాన సమాజమునకు వారి పవిత్ర హస్తములతో 12–10–59 న శంఖుస్థాపన చేసిరి. దివ్యజ్ఞానదీపికకు అనేక సంవత్సరములు ఎడిటర్ గా పనిచేసిరి. వీరి సమ కాలీనులలో ప్రముఖులు బోడా వెంకటరత్నం, టి.వి.యస్. రామకృష్ణారావు, తోపల్లె కృష్ణ బ్రహ్మశాస్త్రి, కేశవరావు కామరాజు, అయ్యంకి వెంకట రమణయ్య, కాకరపర్తి సత్యనారాయణ, మరింగంటి కృష్ణమాచార్యులు, మద్దాళి వెంకటచలం (నచికేత), ఎ సి. సుశీలాదేవి. వీరు ఫెడరేషను అన్ని ప్రాంతములు సందర్శించి దివ్యజ్ఞాన వ్యాప్తికి – తోడ్పడిరి. వీరి పూర్వీకులు యలమంచిలికి దగ్గరలో నున్న రాయవరం గ్రామంలో మునసబు కోర్టు పెట్టినప్పుడు వచ్చి ఆ తరువాత కోర్టును యలమంచిలికి మార్చినప్పుడు ఆ యలమంచిలికి వచ్చి అచ్చటనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరు 19–11–1963 భూలోక యాత్రను పూర్తి చేసుకుని భువర్లోక యాత్రకు ప్రయాణము సాగించిన ధన్యజీవులు, అమరులు, వారి ఆత్మకు శాంతి కలుగును గాక

# కాకరపర్తి సత్యనారాయణ గారు



నేను తెలుగు సమాఖ్య దివ్యజ్ఞాన సమాజము శత వార్షిక సభలు రాజమహేంద్రవరంలో జరుపుటకు నిశ్చయించి ఆ విషయం తెలుగు సమాఖ్య 99వ వార్షిక సభలు 2019వ సంవత్సరం మార్చి నెలలో మచిలీపట్నంలో జరిగిన ముగింపు సమావేశంలో ప్రకటించడం జరిగినది. శత వార్షిక సభలు దగ్గర పడుతున్నందువలన తెలుగు ఫెడరేషన్‌లో చరిత్రకు సంబందించిన కొంత సమాచారాన్ని సేకరించి పరిశీలిస్తూ వస్తున్నాను. నా పరిశీలనలో ఎక్కువుగా ఫెడరేషన్‌కు అంకిత భావంతో పనిచేసిన వారిలో చిట్టమూరు సోదరులు, తూముచెర్ల రామచంద్రరావు, సోమంచి సీతారామయ్య, తుమ్మలపల్లి గోపాల కృష్ణమూర్తి, గుంటూరు వెంకట సుబ్బారావు, తాడిమేటి సూర్య కుటంబ శాస్త్రి, సోమంచి లింగయ్య, కాకరపర్తి సత్యనారాయణ, కేశవరపు కామరాజుగారు మరియు అయ్యంకి వెంకటరామణయ్యగారు మొదలగు వారు కలరు.

కాకరపర్తి సత్యనారాయణ గారు ఒక కారణం వలన దొరల పాలనలో తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తన జీవితాన్ని తెలుగు దివ్యజ్ఞాన సమాఖ్యకు అంకితం చేసిన అతికొద్ది మందిలో సత్యనారాయణగారు ఒకరు. ఈయన గురించి సమాచారం సేకరించుటకు నేను గత జనవరిలో ఆయన స్థిరపడిన పశ్చిమ గోదావరి జిల్లాలో గల తణుకు పట్నంకు వెళ్ళి ప్రయత్నం చేసాను. కాని ఆయన గురించి సమాచారం అక్కడ లభించలేదు. అప్పుడు నేను తణుకు నుండి ఆయన పుట్టిన తీపర్రు గ్రామం ప్రక్కన ఉన్న కాకరపర్రు గ్రామం వెళ్ళటం జరిగినది. ఆ గ్రామం తణుకు పట్టణమునకు దగ్గరలోనే ఉన్నది. కాకరపర్రు ఊరు పేరుమీదనే ఆయన ఇంటిపేరు అయ్యింది. ఈ కాకరపర్రు గ్రామంకు సుమారు 1000 సంవత్సరములు పైనే చరిత్ర ఉన్నది. ఇక్కడ అనేక మంది మహాపండితులు జన్మించారు. ఈ కాకరపర్రు గ్రామంలో నా కారు ఆపి ఒకరు గురించి సమాచారం కొరకు వచ్చినాను. ఎవరైన ఈ ఊరిలో పెద్ద వయసున్న పండితుడు ఉంటే తెలియజేయమని అడుగగా అప్పుడు అక్కడ ఉన్న వ్యక్తి నేను కారు ఆపిన ప్రదేశంకు ఎదురుగా ఉన్న సందులోని ఒక ఇంటికి తీసుకెళ్ళి ఆయనను పరిచయం చేసాడు. ఆయన పేరు "వేదుల వెంకటరావు" ఆయనతో నేను దివ్యజ్ఞాన సమాజం తరుపున వచ్చాను అని చెప్పగానే "మా కాకరపర్తి సత్యనారాయణ గారు అని అన్నారు వెంటనే. నాకు చాలా సంతోషం అయింది. వెంకటరావు గారి ద్వారా కాకరపర్తి సత్యనారాయణ గారి మనవరాలు "అనురాధ"

గారి ఫోను నంబరు తెలుసుకోగలిగాను. ఆ తరువాత అనురాధా గారితో మాట్లాడగా ఆమె కాకినాడలో ఉండునట్లు చెప్పు, నేను చేస్తున్న ప్రయత్నంకు ఎంతో ఆనందపడి వాళ్ళ తాతగారికి సంబందించిన సమాచారం నా మెయిలుకు పంపించారు. అందులో సత్యనారాయణగారికి హైదరాబాదు లాడ్జిలో ఆయన సమాజానికి అందించిన సేవలను గుర్తించి 1959 సంవత్సరంలో సన్మానము చేసారు. ఆ సందర్భముగా వెలువడిన అభినందన సంచికలో సత్యనారాయణ గారి సేవలు ప్రసంసిస్తూ దివ్య జ్ఞానులైన గుంటూరు సుబ్బారావు గారు, పుణ్యమూర్తుల తమ్మిరాజుగారు, ఆచంట సూర్యనారాయణ మూర్తిగారు, పోవూరి వెంకట కామేశ్వరరావు గారు, బోడా వెంకట రత్నం గారు, కాకరపర్తి సత్యనారాయణ గారి కుమార్తె కె. సుబ్బలక్ష్మి గారు అభినందన సంచికలో వ్రాయటం జరిగినది.

సత్యనారాయణగారు తెలుగు ఫెడరేషన్‌కు అందించిన సేవలు, ఆయన పడిన కష్టాలు తెలుసుకొని ఒక విధమైన ఉద్వేగానికి గురియై ఈ శత వార్షికసభలు సందర్భముగా విడుదల కానున్న "శత వార్షిక అభినందన సంచిక"ను కాకరపర్తి సత్యనారాయణ గారికి అంకితం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. ఇదే విషయంను రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 16న జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో నేను ప్రకటించినప్పుడు అందరూ సంతోషంతో అంగీకరించారు. 1959 సంవత్సరంలో హైదరాబాదు లాడ్జి యందు జరిగిన ఫెడరేషన్ వార్షిక సభలలో విడుదల అయిన అభివందన సంచికను గుంటూరు వేంకట సుబ్బారావు గారికి అంకితం ఇవ్వటం జరిగినది. అలాగే మరలా 60 సంవత్సరములకు మరో గొప్ప దివ్యజ్ఞాని అయిన కాకరపర్తి సత్యనారాయణ గారికి ఈ ఫెడరేషన్ శత వార్షిక అభినందన సంచికను అంకితం ఇవ్వడం అనేది ముదావాహం.

కె.ఎస్. రామచంద్రరావు

తెలుగు ఫెడరేషన్ అధ్యక్షుడు

# ధన్య జీవి

– శ్రీ గుంటూరు వెంకట సుబ్బారావు

సోదరులు శ్రీ కాకరపర్తి సత్యనారాయణ గారికి తెలుగు ఫెడరేషను వారు సన్మానము చేయబోవు చున్నారం టే ఆశ్చర్య మేమి లేదు. ఆంధ్రకోస్తా జిల్లాలోని దివ్యజ్ఞాన సమాజ సభ్యులందరు ఆయనకు కృతజ్ఞులై యున్నారు. ఆ కృతజ్ఞకు ఈసన్మానము ఒక చిహ్నము. . రమారమి. నలభై సంవత్సరములనుండి ఈ జిల్లా ఆ లలో ఎడతెగని శ్రమకోర్చి దివ్యజ్ఞాన ప్రచారము చేసి, కొన్ని వందలమంది స్త్రీ, పురుషులకు త్రోవ చూపి వారి కృతజ్ఞతకు పాత్రులైన ధన్యజీవి శ్రీ సత్యనారాయణగారు.

దివ్యజ్ఞాన సమాజమును, అనగా ఆ సమాజ స్థాపకులైన మహర్షులను సేవించుటకై ఆయన చేసిన త్యాగ మనల్పము. ఆయన పోలీసు శాఖలో ఉద్యోగి గా ప్రవేశించి పనిచేయుచుండగా సమాజ సేవకు రమ్మని పిలుపువచ్చినది. ఆ ఉద్యోగములో నే కొసవరకు ఉండిన యెడల నెలకు నూరు రూపాయిల చొప్పున పెన్షను పై న రిటైరై పది సంవత్సరముల నుంచి హాయిగా కాలము గడుపుచుండ వలసినవారు. కాని అటువంటి ప్రయోజనము ఆశింపక పిలుపు వచ్చిన వెంటనే ఉద్యోగమునకు స్వస్తిచెప్పి సేవా రంగములో , ప్రవేశించిరి. ఇది ఆయన మొదటి త్యాగము. శ్రీ సత్యనారాయణ గారు తమ కుమార్తెలకు బాల్యమున వివాహము చేయక ఉన్నత విద్యలకై బడిలో ప్రవేశ బెట్టుటచేత ఆయనబంధువులు ఆయన కుటుంబమును వెలి వేసి వారి ఇంటికి పోవుట మానిరి అయినను వానిని ఆయన లక్ష్య పెట్టక సమాజ సేవ కొనసాగించిరి. ఇది ఆయన రెండవ త్యాగము.

మంచము మీదనుంచి లేవలేని స్థితి వచ్చినప్పుడు తప్ప తన శరీరము అస్వస్తతగా నున్నను లక్ష్యపెట్టక సంచారముచేసి సమాజోద్యమ ప్రచారమే "ముఖ్య కర్తవ్యముగా భావించి శ్రీ సత్యనారాయణ గారు పని చేసిరి. ఇది ఆయన మూడవత్యాగము.

శ్రీ సత్యనారాయణగారు చేసిన సంచారములలో దివ్యజ్ఞాన గ్రంథములనమ్ముచుందురు. కొంతమంది ఆపుస్తకములను అరువుగా తీసుకొని వెల ఇయ్యక " పోవుట చేత ధననష్టముకూడ ఆయన భరించవలసి వచ్చుచుండును.

ఆరంభదినములలో ఆయనకు ఆయన భార్య విస్తా రముగా ప్రోత్సాహము నిచ్చి సహాయపడుచుండెను,

ఒకనాడు చంటిపిల్ల చావుబతుకుల మధ్యనున్న సమయమున ఫలా నచోట సభ జరుగనున్నది. వెంటనే వెళ్ళమని ఫెడరేషను కార్యదర్శివద్దనుంచి టెలిగ్రాము వచ్చెను. ఇంట్లో ఎవరును ఈడు వచ్చిన వారు లేరు. తాను లేకున్న పిల్ల పోయినచో తల్లికి సహాయపడువారు ఉండరు. అట్టి స్థితిలో వారిని విడిచి వెళ్లుట ఎట్లని సందేహించుచున్న భర్తను చూచి "మీరు సందేహించ నక్కర లేదు. పిల్లకు ప్రాణమున్నచో లోపలికి తీసుకు పోయెదను. లేనిచో

ఇరుగుపొరుగు వారెవరిచేతనె నా పైకి పంపి వేసెదన నాకు భయములేదు" అని చెప్పి ఆయనను ప్రయాణముచేసి పంపిన ఇల్లాలు. ఆ తరువాత మరి కొంత కాలమునకు ఈడువచ్చిన బిడ్డలు చనిపోవుట చేత మనసు విరిగి ఆయనను ప్రోత్సహించక పోవు టయే గాక ఆయన నింటనుంచి కదలనీయని స్థితికి వచ్చెను. ఆరోజులలో కూడ శ్రీ సత్యనారాయణ గారు ఆమెనెట్లో సమ్మతింప చేసి తన సంచారమును విడువ కుండ చేయుచుండిరి. శ్రీ సత్యనారాయణ గారి ఉపన్యాస సమర్థత' అం దరికి తెలిసిన విషయమే గనుక దానిని గురించి వాయన క్కరలేదు. కాని ఆయన ప్రచారములో ఉపన్యాసము లిచ్చుటతో మాత్రము ఊరుకొనలేదు. సభ్యులతో సన్నిహిత సంబంధ మేర్పరచుకొని వారియిండ్లకు బోయి వారి కష్టసుఖములను తెలిసికొన్ని అవసరమైన సలహాలు కూడా నిచ్చుచుందురు. వారి సలహాలను అనుసరించి స్థిమిత పడిన కుటుంబములు కొన్నిగలవు. ఒక్కొక్కప్పుడు ఆసలహా చెప్పినప్పుడు సూటియైన మాటలతో చీవాట్లు పెట్టినట్లు చెప్పుకుందురు అట్లు చెప్పినప్పుడు మనసున బాధపడినవారు కొందరున్నను పెక్కు మంది ఆమాటలను భక్తితో ననుసరించి బాగుపడిరి. పరమ పురుష సేవానిరతులైన శ్రీ సత్యనారాయణగారితో నెయ్యము చేకూరిన వారందరును ధన్య జీవులు. ఆయన ఆదర్శ ములను అనుసరించి మన జీవితములను దిద్దుకొనినచో, ఆయనను నిజముగా సన్మానించినవార మగుదుము. శ్రీ సత్యనారాయణ గారు ఆయురారోగ్యములుగలిగి ఇతోధికముగ తెలుగు ఫెడరేషను అభివృద్ధికి పాటువడునట్లు పరమ పురుషులు. ఆశీర్వ దింతురు గాక.

# మానాన్నగారు

శ్రీమతి కె. సుబ్బలక్ష్మి శర్మ

మా నాన్న గారైన శ్రీ కాకరపర్తి సత్యనారా యణ గారు వారి జీవితమును చిన్నతనమునుండియు రాజమ హేంద్రవరములోనే గడిపియుండిరి. వారిని గురించి వారి కుమారైనైన నేను వ్రాయు టెక్కువ సమంజసముగ నుండదేమో అయినప్పటికీవి' వారిని గూర్చిన నగ్న సత్యములు నాకంటే అధిక ముగ తెలిసిన వారుండరుగదా?

నాకు జ్ఞానము వచ్చునప్పటికే వారు దివ్యజ్ఞాను లైరి. ప్రభుత్వ సేవ (పోలీసు శాఖలో) కు రాజీ నామా నొసంగి అప్పటి కెంత కాలమైనదో నాకే తెలియదు. 1920లో ప్రభుత్వోద్యోగమునకు రాజీ నామా నిచ్చిరట. తదుపరి తమ మిత్రులచే నేర్పాటు చేయబడిన ఒక మిల్లునందు కొంత కాలము . పనిచేసి యుండిరి. విరామ సమయములందు కారా గారమందలి ఖైదీలకు నీతిబోధను చేయుచుండిరి. దివ్య జ్ఞానమును పిన్న వయస్కులమైన మాకు గ్రంధ సహాయముచేయుటయేగాక ప్రత్యక్షముగ ప్రయోగాత్మకముగ పరిస్థితిని దైనందిన కార్యక్రమములో నిత్యపూజ మొదలగు కార్యక్రమములుండేవి కొంత కాలమునకు వారు మిల్లులోని విధులను కారాగార మందలి ధర్మములను విరమించుకొని 1925 నుండియు పూర్తిగ సమాజ సేవయందే నిమ గ్నులైరి. జీతదిబత్తెముల మాట యటుంచి యహోరాత్ర ములా విధులయందే విమగ్నులై యుండెడి వారు. తత్కార్యావసరములపై గ్రామాంతరము లకు గూడ నేగుచుండెడివారు. అప్పటికి నేనును నా సోదరుడును బహు పిన్న వయస్కులము. గ్రామాంతర మేగి ఒక్కొక్క పర్యాయము సుమారు పదిపదునైదు దినముల వరకును తిరిగి నిల్లుచేరరైతిరి. నాకు మిక్కిలి జ్ఞాపకము, చిన్న తనమునుండియు మా మాతాపితరులు దక్క మా కితర సన్నిహిత బంధువు లెవరును లేక పోవుటచే నాకు శైశవమునుండియును. మా నాన్నగారివద్దనే పరుండు నలవాటుం డెడిది. వారు రానప్పు డట్లే తలచి తలచి పనుండి నిదురబోయెడి దానననె జ్ఞాప కము. సమాజ కార్యక్రమ సమ నిర్వహణ యందు లీనమై వారు "సిరికిం జెప్పుడు" అనునట్లు మమ్ములను వదలివెడలి పోయెడివారు నేనిట్లనుట నతిశయోక్తి కాజాలదని తలంచెను. ఏది ఎట్లు న్నను వారికి

కుటుంబ వ్యవహారములందు కంటే సమాజ కార్య క్రమ నిర్వహణయం దెక్కుడు శ్రద్ధ యనుట నిర్వివాదాంశము.

" నా బాల్యమందలి ఒక హృదయ విదారకమైన సంఘటనను సభ్యసోదరులకు, తెలుపుకొనియెద గాక ఒక పర్యాయము మా తల్లిని మమ్ములను ఒక రుగ్మతలో నున్న చిన్న తమ్ముని విడచి వెడలి పోయి పదునై దు దినముల వరకును తిరిగిరారైరి. కొంత కాలమున కదృష్టవశాత్తు నా బాలుడు మా నాన్నగారు ఉన్న సమయముననే గతించుట సంభవించినది. ఒక పర్యాయము మా నాన్న గారు సాంవత్సరిక సభలకై ఏప్రియల్ మాసములో మదరాసున కేగియుండిరి. తత్సమయమున నాకు సుమారు 3 వత్సరము లుండవచ్చును. అప్పుడు మా యన్న గారును తల్లిగారును మశూచి సోకి మిక్కిలి బాధపడిరి. వారేమౌదురోయని భయపడు నంతటి జ్ఞానముకూడ నాకు లేదు. అట్టి సమయ మున సాహోదృగవత్స్వరూపులు సమాజ సభ్యులు నైన శ్రీ కామత్ గారు రాజమహేంద్రవర ప్రభుత్వ వైద్యశాలయందు పనిచేయుచుండిరి. వారా సమయ మున కాకి కబురందుకొని వచ్చి వైద్యసహాయ్య మొసంగి నా సోదరు నిచ్చి నా తల్లిని మృత్యుముఖము నుండి రక్షించిరి. కుటుంబ జీవనములో నెన్ని ఇక్కట్లు సంభవించినను వారు మిక్కిలి ధైర్య ముతో నన్నిటిని ఎదుర్కొనుచు ద్విగుణీకృతో త్సాహముతో మిక్కిలి మొండి పట్టుదలతో సమాజ కార్యక్రమములను నిర్వహించుచుండిరి. ఇట్టే కొన్ని చిక్కులతో నేనును నా సోదరుడును . విద్యా భ్యాసమును ముగించితిమి. తరచు మా నాన్నగారు లేకపోవుట సంభవించు చుండుటచే మా అన్న గారు బహు స్వల్ప వయస్సు నుండియు గృహ నిర్వణ భారమును వహించవలసి వచ్చెను క్రమేణ పెరిగి పెద్దవార మైతిమి. కొంత వరకు సుఖముగ జీవనము సాగించుట కుద్యమించునంతలో మరల మా కుటుంబము మేఘావృత మయ్యెను. 1944లో మా అన్న గారు చిన్న వయస్సులోనే మశూచిచే బాధపడి స్వర్గస్తుడయ్యెను. మా నాన్న గారికి ది యొక వజా ఘాతమన జెల్లును. అప్పుడు పట్ట భదురాలనైన నేను ప్రభుత్వ సేవ యందు బహు స్వల్ప వేత నము పై ప్రవేశించి విధి వశమున దినదినాభివృద్ధి నందితిని. ఇంతలో నా చెల్లెలు కూడా బి.ఎ. ను పూర్తిజేసి మమ్ముల నానంద సముద్రమున ముంచెను. అంతలోనే మమ్ములను జూచి మాయదైవమునకు కన్ను కుట్టెనో ! దైవము నకు ధర్మమో ! మరి మా కర్మమో ! పట్టభద్రురాలైన మా చెల్లెలు హఠాత్తుగ దివంగతు రాలయ్యెను. తిరిగి ఇది మా తలిదండుల కొక సమ్మెట వేటు. కాలప్రవాహము జరిగి పోవుచున్నది. కాల మెవ్వర కొరకును ఆగదుగదా ? వారు " గాన ఆపదలందుగూడ దివ్యజ్ఞానులుగనే యున్నారు. ఈ భౌతికముగ వృద్ధులయ్యును మానసికముగ వృద్దులు : కాలేదు. 1933వ సంవత్సరములో వారికి 60 సం. వత్సరములు నిండుటచే సభ్యసోదరు లెల్లరును వారికి షష్ఠిపూర్త్యుత్సవమును గావించి వారియందు తమకుగల తాత్పర్యమును వెల్లకించిరి. సభ్యుల యాచకమునకు ఔదార్యమునకు నేను మిక్కిలి కృతజ్ఞురాలను. భగవంతు డెల్లరకును సర్వదా ఆయు రారోగ్యైశ్వర్యము లిచ్చి రక్షించుగాత:

# మాతా మహులు

శ్రీకాకరపర్తి సత్యనారాయణ గారు జననం : విజయ నామ సంవత్సరం చైత్ర శుద్ధ షష్ఠి 23.03.1893, తీపర్రు గ్రామం, పశ్చిమ గోదావరి మరణం : ప్రమాదీచ నామ సంవత్సర మార్గ శుద్ధ విదియ 26.11.1973, తణుకు తండ్రిగారు: వ్యాసులు గారు తల్లిగారు: మంగమ్మ గారు విద్యాభ్యాసం: మెట్రిక్యులేషన్, రాజమహేంద్రవరం భార్య : లక్ష్మమ్మ సంతానం: ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు తాతగారిగురించినాకు తెలిసినదినాలుగు మాటలలో కాకరపర్తి సత్యనారాయణ గారి పెద్దకుమార్తె శ్రీమతి భళ్ళమూడి సుబ్బలక్ష్మి గారు మా అమ్మగారు. ఆమె ఉద్యోగరీత్యా బదిలీలు ఉండుటవల్ల నేను, మా అన్నయ్య తణుకులోని మాతాతగారి వద్ద పెరిగాము. అందువల్లనేను తాతగారిని నాన్న" అనిపిలిచేదానిని. నాన్న మాకు ఎన్నో శ్లోకాలు, స్తోత్రాలు నేర్పించారు. ఆయన ఇష్టదైవం శ్రీకృష్ణుడు. భాగవతంలోని దశమస్కంధం చెప్పేవారు. పండగలలో మాతో ఎంతో సరదాగా గడిపేవారు. ఆయన తోటివారి పట్ల, జంతువుల పట్ల చాలా దయతో ఉండేవారు. బహు శాంతమూర్తి. మా ఇంట్లో సుమారు నెలకోసారి జరిగే భారత సమాజ పూజలో మేమూ ఉత్సాహంగా పాల్గొనే వాళ్ళం. ఆయన దివ్యజ్ఞానసమాజంలో చేరి మనఃపూర్వకంగా చిత్తశుద్ధితో చేసిన సేవ చూసిన మాకుఆయన గొప్పతనం సరళస్వభావం తెలిసి వచ్చింది.

తాను వ్యక్తిగతంగా జీవితంలో ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా వాటినన్నిటిని స్థిరచిత్తంతో ఎదుర్కొన్న స్థితప్రజ్ఞులు. ఆయన జీవితంలో ఎక్కువ కాలం దివ్యజ్ఞాన సమాజం కోసం అంకితం చేసారు. చివరికి ఆయన మరణించడానికి నాలుగు రోజులు ముందుకూడా అనకాపల్లి దివ్యజ్ఞాన సమాజంలో ఉపన్యాసాలు ఇచ్చారు. తరువాత స్వల్ప అనారోగ్యంతో కాలం చేసారు. నాకుఊహ తెలిసినప్పటినుండి 17 సంవత్సరముల వయస్సు వచ్చేవరకు నాన్న (తాతగారు) జీవించివున్నారు. నాకు వయసు వచ్చే కొద్ది ఆయన గొప్పతనం, మృదు భాషిత్వం, సరళస్వభావం తెలిసి వచ్చాయి. అటువంటి వ్యక్తిత్వం కలవారి చేతుల్లో పెరగడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

కె.వి. అనురాధ

# అభివందనములు

ఆధునిక యుగం ప్రచారానికి పెట్టింది పేరు. వస్తువులను చలామణి చెయ్యడానికి ప్రకటనలు, మానవుల పలుకుబడి పెంపొందించడానికి ప్రచారం. వినియోగింప బడుతున్నాయి. వార్తా సంస్థలమూ లాన్ని వీటికి ప్రోద్బలం కలిగింది. ప్రతిరోజూ వార్తా పత్రికలలో . ఏదోవిషయం ప్రకటింపబడుతూ ఉండాలి. జన బాహుళ్యంలో కాలక్షేపానికి వార్తలు విశేషాలు అత్యవసరం. అందుక నే యీ యుగాన్ని ప్రచారయుగం అని అన్నారు. ప్రచారయుగంలో సన్మానాలు సత్కారాలు గౌరవాలు పరిపాటిగా జరుగుతూ ఉంటాయి.

శ్రీ కాకరపర్తి సత్యనా రాయణగారి సన్మానం, కాలానుగుణంగా జరుగుతున్నది కాదు. తెనుగు దేశంలో శ్రీ సత్యనారాయణ గారి దివ్యజ్ఞానసమాజ సేవ, సన్మానాని కే గౌరవాన్ని కలిగించే స్థాయిని అందు తున్నది. తెలుగు ఫెడరేషన్ కార్య నిర్వాహకులు సౌజన్యులైన తదితర సభ్యులు ఉచితమైన కార్యం చేసిన గౌరవాన్ని దక్కించుకుందామనే భావంతో శ్రీ సత్యనారాయణగారి సన్మానాన్ని తల పెట్టారు.

సాధారణంగా ఒక ఉద్యమంలో అతి ఉత్సాహంతో ప్రధమంలో పాల్గొనడం ఆ ఉత్సాహం సన్నగిల్లి. పేరుకి మాత్రం ఉద్యమంతో సంబంధం కలిగి ఉండడం మానవుల మధ్య చూసన్తా ఉంటాం. దివ్యజ్ఞానసమాజానికి తెలుగుదేశంలో సేవ చేసినవారు చేస్తూన్నవారు ఎందరో మహనీయులు ఉన్నారు. కొందరు వరదరోజుల్లో ఉప్పొంగి పొంగినగోదావరిలా ఉవ్వెత్తుగా కొంతకాలం సేవ చేసి, వేసంగి గోదావరిలా సన్నగిల్లినవారున్నారు. పూర్తిగా విరమించుకున్న వారున్నారు. మరికొందరు పదవులు, హోదాలు వైదొలగడంతో , తప్పుకున్న వాళ్ళున్నారు. దివ్యజ్ఞాన సమాజ సేవే జీవిత లక్ష్యంగా లావిస్తూ, విర్విరామం గా జీవనది ప్రవహించేట్టు సేవ చేస్తూ సాగి పోతూన్నవాళ్ళు బహుతక్కువ. వారిలో గణనీయులు శ్రీ కాకరపర్తి సత్యనారాయణగారు.

శ్రీ శ్రీ సత్యనారాయణ గారు దివ్య జ్ఞానసమాజ సభ్యులుగా 18.12.1914 తేదీన చేరారు. దివ్య జ్ఞాన సమాజ సేవ 1919 సం॥లో ప్రారంభం చేసారు. అప్పటినుండి యిప్పటివరకు, తెలుగుదేశంలో ముఖ్యంగా సర్కారు జిల్లాలలో వారు దర్శించని దివ్యజ్ఞానసమాజ లాడ్జి లేదు : వారి ఉపన్యాసం వినని సభ్యుడు లేడు. శ్రీ సత్యనారాయణగారు ఫెడరేషన్ నుండి స్వల్ప వేతనాన్ని స్వీకరిసన్తా వచ్చినమాట నిజం. దివ్యజ్ఞానసమాజ అంతర్జాతీయ కేంద్రంలోను, భారతీయ ప్రధాన కార్యాలయంలోను అంతకంటే ఎక్కువ వేతనాలు తీసుకొని పనిచేస్తున్న సమాజ సేవకులు చాలామంది ఉన్నారు. శ్రీ సత్యనారాయణగారు వేతనాన్ని, ఒక ఉద్యోగస్తుడు - జీతాన్ని తీసుకునే రీతిగా ఎన్నడూ తీసుకోలేదు. ఫెడరేషన్ కార్యంమీద వారు పర్యటించినప్పుడు వారు చేసిన చేస్తున్న- ఖర్చు అతిస్వల్పం ౹ పర్యటనలో రైలు ఖర్చులను స్వీక రించారుగాని, భోజన వసతి ఖర్చులను ఎప్పుడూ తీసుకోలేదు. ఈ ఫెడరేషన్ సొమ్ము ఖర్చు విషయంలో వారు చూపే పొదుపు జమా ఖర్చు వ్రాయడంలో వారు చూపే నికారుపు ఆదర్శప్రాయమైనవి. వారు ఫెడరేషన్ నుండి స్వీకరించిన దానికందే, సేవారూపంలో పెడరేషన్ కు వారు సమర్పించినది వేయి రెట్లు అధికం అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. శ్రీ సత్యనారాయణగారితో కలసి దివ్యజ్ఞాన సమాజ సేవ చేసే భాగ్యం మనలో చాలామందికి కలిగింది. వారి సహచర్యం ఒక మహత్తర భాగ్యంగా భావించేవారు. ఆ మనలో చాలామంది ఉన్నారు. వారితో కలిగిన ఆత్మసంబంధం, కాలాన్ని మించి వర్ధిల్లాలని

వాంఛించే వారున్నారు. ఈ స్వల్ప సత్కారం వల్ల, వారియందు మనకుగల ప్రేమాతిశయాలను వ్యక్తం చేసుకో గల మేకాని, వారి ఋణం తీర్చుకోలేం ఈ పన్మానం సందర్భంలో చంద్రునికి నూలుపోగులా, సన్మానసమితివారు శ్రీ సత్యనారాయణ గారికి రు. 1600/- రూపాయలు. - పారితోషికాన్ని - సమర్పించుకొన్నారు. - శ్రీ సత్యనారాయణ గారి సన్మానోత్సవాల్లో పాల్గొనే సదవకాశాన్ని భాగ్యం గా భావిస్తూ, తెలుగు ఫెడరేషన్ తరఫున, సన్మానసమితి తరఫున, ఈ అభినందన సంచికను, వారికి సమర్పిస్తున్నాను.

7 మే. 1960, మదనపల్లి

- ఆచంట సూర్యనారాయణమూర్తి

# దివ్యజ్ఞాన సమాజ విశిష్టత

దివ్యజ్ఞాన సమాజం కేవలం మానవ మాత్రులచే స్థాపించబడింది కాదు. దీని స్థాపనకు ప్రోత్సాహించిన వారు జీవన్ముక్తులైన మహర్షులు. ఈ సమాజానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సోదరత్వం అనేవి మూలస్తంభాలు. ఈ మహూన్నతమైన ఆదర్శాల పై నిర్మింపబడింది కాబట్టి ఈనాటికి చెక్కుచెదరక ప్రపంచ ప్రజల మన్ననల పొంద గల్గుతూంది. ఈ సమాజము సభ్యులకిచ్చే భావస్వాతంత్ర్యము, స్వేచ్ఛ ప్రపంచంలో ఏ వ్యవస్థ, తమ సభ్యులకిచ్చి యుండదు. దాదాపు 82 సం! క్రిందట ఈ సమాజం యొక్క జనరల్ కౌన్సిల్, సమాజ సభ్యుల స్వేచ్ఛను గురించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తీర్మానము సభ్యుల స్వతంత్రాన్ని గురించి హెచ్చరిక చేస్తూ వుంటుంది.

"అన్ని మతాల వారు వారి వారి మతాల నమ్మకాలను, సాంప్రదాయాలను విడవకుండగనే, ఈ సమాజంలో సభ్యులుగా వుంటున్నారు. ఏ నమ్మకమైనా, ఏ అభిప్రాయాన్నైనా ఎవరు చెప్పినప్పటికీ, సభ్యులు అంగీకరించ వచ్చు, లేదా తిరస్కరించవచ్చు. అంతేగాని సభ్యులు నమ్మేతీరాలని నిర్బంధమేమి లేదు. ఈ సంస్థ యొక్క మూడు లక్ష్యాలను సమాజ సభ్యులు అంగీకరించిన చాలును. అధ్యక్షులుగాని, మరి ఎవరికిగాని, తమ అభిప్రాయాలను సభ్యులు నమ్మవలెనని గాని, పాటించవలెననిగాని, నిర్బంధించుటకు అధికారము లేదు. ప్రతి సభ్యుడు తన అభిప్రాయాలను నిర్భయముగ, సభ్యత, గౌరవ మర్యాదలకు భంగము కాకుండ ప్రకటించ వచ్చును."

ఇంతటి స్వేచ్ఛను, స్వాతంత్రాన్ని, ఏ సమాజము, ఏ మతము, ఏ సంస్థ ఇవ్వదు. ఇచ్చి యుండలేదు. వీటన్నిటిలో కొన్ని తప్పనిసరిగా ప్రతి సభ్యుడు పాటించవలసిన సిద్ధాంతాలు, విశ్వాసాలు, నిబంధనలు ఉంటాయి. వాటిని పాటించని వారిని, ఉల్లంఘించిన వారిని సంస్థా విద్వేషులుగా భావించి ఆ సంస్థనుండి వెలివేస్తారు. అట్లాగే కొన్ని ఆధ్యాత్మిక సంస్థలు, ఆశ్రమాలు, సంస్థాధిపతులైన గురువులకు తమ సర్వస్వాన్ని అర్పించి వారి అడుగుజాడల్లో ప్రవర్తించవలసి వుంటుంది. ఈ దశాబ్దంలోనే ఒక గురువును వ్యతిరేకించారనే నెపం పైన పారిపోతూవుండే శిష్యులను పట్టి బంధించి చంపివేశారు. ఇట్లాంటి చండశాసనులగు గురువులు కాని, శాసనాలుగాని, దివ్యజ్ఞాన సమాజములో మచ్చుకైనా కానరావు. అధ్యక్ష పదవిని అలంకరించిన ప్రముఖులందరు ప్రేమ పూర్ణులు, తమ్ము విమర్శించిన వారిని కాని, తమ్ము వ్యతిరేకించిన వారినిగాని, ద్వేషించరు. దివ్యజ్ఞాన సమాజ అధ్యక్షులుగా నుండిన శ్రీ జనరాజదాసగారు తాము రచించిన **First Principles of Theosophy** లోని ఉపోద్ఘాతంలో తమ రచనలను గురించి ఇట్లా ప్రస్తావించిరి. "దివ్యజ్ఞాన సిద్ధాంతములు అపౌరుషేయములు. అయినను ఏ వ్యక్తియైనను తనకంగీకారము లేనిచో వాటిని ప్రమాణాలుగా స్వీకరించ పనిలేదు." కనుక దివ్యజ్ఞాన సమాజ సభ్యుడు దివ్య జ్ఞానాన్ని అందించే గ్రంథాలను సిద్ధాంతాలను గుడ్డిగా ఆమోదించ పనిలేదు. "ప్రతి వ్యక్తి తన హృదయమునకు మనసుకు నచ్చిన ఉత్తమ మార్గాల ద్వారా అభ్యుదయము చెందుటకు గాని, పతితుడగుటకు గాని సంసిద్ధుడై యుండవలసినందున, అట్టి ఉ త్తమాధారములు దివ్యజ్ఞాన గ్రంథములందు కలవు" అని జినరాజదాసగారు ఉద్ఘాటించిరి. జీవేశ్వరుల విషయములో అద్వైత, ద్వైత, విశిష్టాద్వైతములకు ఎన్నో భేదభావాలున్నాయి. ఆ భావాలతో ఏకీభవించిన వారికే ఆ వ్యవస్థలో స్థానము ఉండెడిది. లేకుంటే బహిష్కారము తప్పేది కాదు. క్రైస్తవ మత గురువులు

తమ మూఢ విశ్వాసాలను వ్యతిరేకించిన శాస్త్రజ్ఞులను, విపరీతమగు హింసకు గురికావించిరి. బ్రూనో అంతటి మేధావిని, శాస్త్రజ్ఞుని, అమానుషంగా హింసించి, దైవ ద్వేషి, మతద్వేషి యని సజీవంగా దహించిరి.

ఇటువంటి కరడుగట్టిన విశ్వాసాలు గాని, సిద్ధాంతాలు గాని దివ్యజ్ఞాన సమాజంలో లేనేలేవు. అత్యున్నతమైన అధ్యక్ష పదవినలంకరించిన వారికి కూడ పాదపూజలు, పూలహారాలు, స్తుతి పాఠాలు చేయబడవు. అంతర్జాతీయ సభల్లోగూడ, అధ్యక్షులకు గాని, ప్రముఖులకు గాని పూలహారాలతో గౌరవించే పద్ధతి లేదు. వారిని 'సోదరా' అని మాత్రమే పిలుతురు. ఈ భావ స్వాతంత్ర్యమే దివ్యజ్ఞాన సమాజ విశిష్ఠతకు గీటురాయి.

ఇక సోదరభావమనేది ఈ సమాజము యొక్క మరొక విశిష్టత. 'సర్వం ఖల్విదంబ్రహ్మ' అనే సత్యాన్ని ఆధారం చేసుకొని దివ్యజ్ఞాన సమాజము యొక్క ముఖ్యాంశయమైన "సర్వమానవ సోదరభావము"నకు అంకురార్పణ గావించుట' అనేది రూపొందించబడింది. జాతి, మత, కుల, లింగ భేదాలు ఉపాధికి సంబంధించినవి మాత్రమే. ఉపాధిస్థితమైన ఆత్మ వీటన్నిటికి విలక్షణమైనది. అన్ని ఉపాధుల్లో వుండే ఆత్మ ఒకటే అయినపుడు, అందరూ సోదరులే. కాని అజ్ఞానముచే దేహాత్మ భావముతో నేను వేరు, నీవు వేరు అని అంటున్నాము. ఈ అజ్ఞానాన్ని తొలగించి, సర్వాత్మానాభావాన్ని పెంపొందింప జేసి, విశ్వమాన సోదరత్వాన్ని నెలకొల్పడమే ఈ ఆశయము యొక్క లక్ష్యము. ఈ ఆశయము ఆచరణలో పెట్టినపుడే, సామరస్యత, సౌఖ్యము లభిస్తుంది. ఈ సోదరత్వ భావాన్ని మానవులకే గాక ఇతర ప్రాణివర్గములకు గూడ పొందజేయాలి. ఈ సోదరత్వ సిద్ధాంతము నిత్యజీవితంలో ఆచరణకు తేగల్గిన, కుటుంబాల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో, దేశాల్లో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి.

భేదభావాలు తొలగి ప్రశాంత వాతావరణములో తానెవరు, ఎక్కడ నుండి ఎక్కడికి ఈ జీవుల ప్రయాణం అనే జిజ్ఞాసకు సంబంధించినది మూడవ లక్ష్యము. తాను ఆత్మ, పరమాత్మ యొక్క అంశ. పరమాత్మకు గల శక్తులన్నియు తనలో వున్నాయి. కనుక ఈ గుప్తమైన శక్తులను పరిశోధించాలి. అంతర్ముఖులమై ఆత్మ సంయమనము గావించి ఆ మహాశక్తులను పొందాలి. ప్రకృతి కూడా పరమాత్మ స్వరూపమే. అందులో ఎన్నో శక్తులు అంతర్గతంగా ఉన్నాయి. వాటిని పరిశోధించి, ఆ శక్తులను పొంది, లోకకల్యాణానికి కృషి సలుపాలి ఇందుకు తీవ్రమైన శిక్షణ, ఆత్మనిష్ఠ, నియమము అవసరం. యమ నియమాలను అభ్యసించి, మనసును స్వాధీనపరుచుకొని, మనసు పరిధిని అతిగమించి బుద్ధి వికాసం చెంది, "సోహం" భావం అంటే ఏమో తెలిసికోవాలి. ప్రతిమానవుడు స్థితప్రజ్ఞుడు కావాలి. ఇట్టి స్థిత ప్రజ్ఞులైన సాధకులే భవిష్యత్తులో నూతన మానవజాతి ప్రగతికి తోడ్పడేవారుగా రూపొందుతారు. ఎట్టి నిర్బంధము లేకుండా స్వేచ్ఛగా ఇట్టి సాధన చేసేందుకు దివ్యజ్ఞాన సమాజం సభ్యులకు ఎంతో తోడ్పడుతుంది. ఇందుకు శిక్షణ ఇచ్చే పెద్దలు, నిరాడంబరంగా సభ్యులకు మార్గదర్శకులై వారి ప్రగతికి తోడ్పడుతున్నారు. ఇది సమాజము యొక్క మరొక్క విశిష్ఠత.

దివ్యజ్ఞాన సమాజీయులంటే కేవలం ఉపన్యాసాలతో, అధ్యయనంతో తృప్తి పొందే శుష్క వేదాంతులు **(Arm-chair Philosophers)** అని ఒక అపవాదు వుంది. ఇది నిజం కాదు. ధ్యానము, అధ్యయనమునకు ఎంత ప్రోత్సాహమున్నదో, సేవకుకూడ అంత దోహదమిస్తుంది. ఈ సమాజము **Theosophical Order of Service** అనే విభాగం ద్వారా బాధితులైన ప్రజలకు తోడ్పడుతుంది. **"Round Table, Masonry"** అనే సంస్కారములను ప్రోత్సహించి పిన్నలను, పెద్దలను చక్కటి సంస్కారవంతులను గావిస్తుంది. **(New Life for India)** భారత ఉజ్జీవన ఉద్యమం ద్వారా అందరిలో నైతిక విలువలను అభివృద్ధి గావిస్తోంది. ఎన్నో విద్యా సంస్థలను, వైద్య సంస్థలను ఈ సమాజ సభ్యులు నిర్వహిస్తున్నారు.

థియసాఫికల్ సొసైటి ఇతర సంస్థలతో సహకరించినప్పటికి తన లక్ష్యసిద్ధికై వారిని మానవ సేవకై పురికొల్పుచున్నది. సభ్యులు తమ్ముతాము ఉద్ధరించుకొని లోకోద్ధరణ గావించుటకు, తగిన ప్రోత్సాహమును, శక్తిని బలమును ఇస్తుంది. మానవుడు "స్వతంత్ర వాతావరణంలో ప్రగతిని సాధించాలి" అనే లక్ష్యంతో సభ్యులకు సర్వ స్వతంత్ర్యాన్ని భావ స్వేచ్ఛను ఇచ్చి మానవుని పరిపూర్ణునిగా చేసేందుకు కృషి గావిస్తుంది.

ఇట్టి మహోత్కృష్టమైన సమాజము దాదాపు ప్రపంచములోని ప్రగతి చెందుతూండే 70 దేశాలలో శాఖలు కలిగివుంటూ, దినదినాభివృద్ధిని పొందుతూ, విశ్వమానవ సోదరభావాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ చెక్కుచెదరక రాణిస్తూ

వుంది. ఈ నూట నలభై ఒక్క సంవత్సరములలో ఎన్నో సమాజాలు, సంస్థలు కోకొల్లలుగా జన్మించాయి. అంతమొందాయి. కాని దివ్య జ్ఞాన సమాజము మాత్రము నెమ్మది నెమ్మదిగా తన లక్ష్యసిద్ధికై కృషి చేస్తుంది. ఇంతటి సమాజంలో సభ్యుల సంఖ్య ఇంతేనా అని కొందరు ప్రశ్నిస్తారు. అధిక సంఖ్య దేహమునకు వాపు వంటిది. మనకు కావలసినది 'బలుపు' కాని 'వాపు' కాదు. సభ్యులు కొందరైనా లక్ష్య శుద్ధితో ఏకాగ్రతతో ఆశయసిద్ధి కొరకు ప్రయత్నించే వారుంటే చాలు.

ఇన్ని విశిష్టతలతో గూడిన సమాజము యొక్క సభ్యులు త్రికరణ శుద్ధితో సమాజ ఆశయములను పెంపొందించుటకు కృషి కొనసాగిస్తూ వుంటారు.

**పాణ్యం రామనాధశాస్త్రి,**

**కోయిలకుంట్ల, కర్నూలు జిల్లా**

**దివ్యజ్ఞాన దీపిక పూర్వ సంపాదకులు**

# మేడమ్ బ్లావటి స్కీ (1831 - 1891)

దివ్యజ్ఞాన సమాజ స్థాపకుల్లో ఒకరైన హెలెనా పెట్రోవనా బ్లావట్ స్కీ గారు 1831 సం।। ఆగస్టు 13వ తేదీన రష్యా దేశంలో జన్మించారు. వీరి తండ్రి పీటర్ హావ్ హన్. వీరు సైన్యాధిపతిగా వుండేవారు. తల్లి రోల్స్కోకి రాకుమార్తె. తల్లి చిన్నతనంలో మరణించడం వల్ల ఆవిడ తాతగారి యింట్లో పెరిగింది. చిన్నతనం నుంచి ఈవిడకు దివ్యశక్తులు వుండేవి. 1848 జులై 1వ తేదీన జనరల్ నిసోఫోబ్లావట్ స్కీ గారిని పెళ్లాడడంతో ఈవిడ పేరు అలా రూపొందింది. **H.P.Blavatsky** 1848, 1849 సంవత్సరాల్లో ఈజిప్టు సందర్శించి దివ్య శక్తులను పొందగల్గారు. 1851 సంవత్సరంలో ఒకసారి తండ్రిగారితో వెళ్లుతూండగా లండన్ నగరంలో, ఆజానుబాహుడైన ఒక రాజపుత్ర వీరుణ్ణి బ్లావట్ స్కీ గారు చూచి వారే చిన్ననాటి నుండి తనకు నిద్రలో కనబడుతూవుండే తన సంరక్షకుడైన గురువర్యుడని గుర్తించింది. ఆ గురువర్యుడే ఆమె భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాన్ని గురించి, బ్లావట్ స్కీతో ముచ్చటించారు. 1852, 1854 సంవత్సరాలలో టిబెటు వెళ్ళలని ప్రయత్నించి విఫలులయ్యారు. 1858 లో పారిస్ నగరంలో డేనియల్ హూం అను నాతనిద్వారా కొన్ని శక్తులు సంపాదింపగల్గారు. 1867 నుండి 1870 వరకు బ్లావట్ స్కీ గారు టిబెట్లో తమ గురువుల ఆశ్రమంలో నివసిస్తూ సుశిక్షణ పొందగల్గారు. 1870లో ఒక పడవ ప్రమాదం నుండి రక్షింపబడ్డారు. ఆనాటినుండి ఆమె భవిష్యత్తులో ఒక మహత్తర కార్యాన్ని సాధించాలనే లక్ష్యంతో కృషి చేస్తూవుండేవారు. 1871లో ఈజిప్ట్ లో ఒక ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించాలని యత్నించారు. కాని సాధ్యం కాలేదు. అంతకు పూర్వమే ఆవిడ 'మేడమ్ లారా' అనే మారు పేరుతో ఇటలీ, రష్యా దేశాల్లో పర్యటించారు. 1873 సంవత్సరంలో పారిలోని తన సోదరుని ఇంట్లో నివసిస్తూ వుండగా న్యూయార్కుకు వెళ్ళవలసిందని పరమ గురువులు ఆదేశించగా 1873 జులై 7వ తేదీన న్యూయార్కు చేరుకున్నారు. ఆమె న్యూయార్కుకు ప్రయాణమయ్యే సమయంలో ఒకటవ తరగతి టిక్కెట్టు మినహా ఆమె చేతిలో డబ్బేమియు లేదు. ఓడ ఎక్కే సమయంలో దగాచేయబడ్డ ఒక అనాధ స్త్రీ ఏడుస్తూ వుండడం చూచింది. ఆవిడ న్యూయార్కుకు వెళ్ళవలసి వుంది. ఆవిడను చూచి, జాలి కలిగి, తన టిక్కెట్టును తక్కువ తరగతికి మార్చి, ఆ అనాధ స్త్రీ న్యూయార్కు వెళ్లేందుకు సాయపడింది. ఆమె ఉదార హృదయానికి ఇది ఒక గొప్ప తార్కాణము.

1874 లో కల్నల్ ఆల్కాటును కలుసు కోవలసినదిగా పరమ గురువుల ఆదేశం రాగా వారిని కలుసుకొని, 1875లో వారితో కలిసి న్యూయార్కు నగరంలో 'ది థియాసఫికల్ సొసైటీ' స్థాపనకు దోహదించారు.

బ్లావట్ స్కీ గారికి ఎన్నో దివ్యములైన ఆధ్యాత్మిక శక్తులున్నప్పటికి వానిని స్వప్రయోజనం కొరకు ఎప్పుడూ ఆవిడ ఉపయోగించలేదు. 1875 నుండి 1881 వరకు థియోసాఫికల్ సొసైటీ కరస్పాండింగ్ సెక్రటరీగా పనిచేశారు. 1877లో "ఐసిస్ అన్వయిలు" అనే తమ మొట్టమొదటి గ్రంధాన్ని రచించారు. ఆనాడు ప్రపంచంలో పెరుగుతూన్న అనాత్మవాదానికి, మత మౌఢ్యానికి ఆ గ్రంధము ఒక గొప్ప సవాలు. అనతి కాలంలో ఆ గ్రంధం అత్యంత జనాదరణ పొందింది. ఆ గ్రంధ ప్రచురణ ద్వారా లభించిన ధనం రష్యాలోని రెడ్ క్రాస్ సంస్థకు విరాళంగా యివ్వబడింది. 1878లో ఆవిడకు అమెరికా పౌరసత్వం లభించింది. పరమ గురువుల ఆజ్ఞానుసారంగా బ్లావట్ స్కీ,

కర్నల్ ఆల్కాట్ వుభయులు 1879లో ఇండియాకు వచ్చిచేరారు. ఆ సంవత్సరమే "థియాసఫిస్ట్" మానపత్రిక ప్రారంభింపబడింది. 1879 నుండి 84 వరకు వారిద్దరు ఇండియాలో అనేక ప్రాంతాలు సందర్శించారు. 1880లో వీరు సింహళదేశం సందర్శించి బౌద్ధమతాన్ని స్వీకరించారు.

1882లో సమాజ అంతర్జాతీయ కేంద్రం బొంబాయి నుండి అడయారుకు మార్పు అయింది. 1884వ సంవత్సరములో సంస్థాపకులు భారతదేశంలో లేని సమయంలో 'కులూం' దంపతులు బ్లావట్ స్కీ గారి పై విపరీతమైన దుష్ప్రచారం కావించారు. కాని ఆ దుష్ప్రచారం ఫలించలేదు. 1884లో ఆమె అడయారు చేరుకున్నారు. కాని అనారోగ్య కారణంగా 1885 లో తిరిగి యూరప్ కు వెళ్ళవలసి వచ్చింది. అనేక పర్యాయాలు పరమ గురువులు ఆవిడను మృత్యుముఖం నుండి తప్పించారు. ఈ పర్యాయం కూడ వ్యాధి నివారణ కాగా 'ది సీక్రెట్ డాక్ట్రిన్' అనే ఉద్గ్రంధ్ధాన్ని రచించడం ప్రారంభించారు. 1888లో రెండు సంపుటాలూ ప్రచురించబడ్డాయి. ఈ గ్రంథ రచన చేసేటప్పుడు నిద్రాహారాలు కూడా మాని ఎక్కువగా శ్రమించారు. గ్రంధ రచనలో పరమగురువులు వీరికి ఎక్కువగా తోడ్పడ్డారు. 1887లో ఆమెకు చాలా తీవ్రమయిన జబ్బు చేసింది. బ్రతుకుమీద ఆశ వదిలింది. కాని ఆమె కోరికపై పరమగురువులు ఆవిడ ఆయుర్దాయాన్ని పొడిగించారు. ఒక మహొజ్వల తారగా ప్రకాశించి అజ్ఞానాంధకారిన్ని మత మౌఢ్యాన్ని అంతరింపజేసి 1891వ సంవత్సరం మే నెల 8వ తేదీన దివంగతులయ్యారు.

బ్లావట్ స్కీ మరణానంతరం సీక్రెట్ డాక్ట్రిన్ మూడు/ఆరు సంపుటాలలో ప్రచురించబడింది. వీరు ఎన్నో గ్రంథాలు రచించారు. వాటిలో ముఖ్యమైనవి **The Key to Theosophy; The Voice of the Silence** ఆమె మరణించిన దినాన్ని 'శ్వేత పద్మ దినము' (**White Lotus Day**) అని సమాజీయులు పరిగణిస్తారు. ఆనాడు సమాజీయులు ఆమెకు నివాళులు అర్పించుకుంటారు.

# హెన్రీ స్టీల్ ఆల్ కాట్ (1832-1907)

'దివ్యజ్ఞాన సమాజం' స్థాపనలో ప్రముఖ పాత్ర పోషించిన హెచ్.ఎస్.ఆల్ కాట్ ఆ సంస్థకు మొదటి అధ్యక్షునిగా 1875 నుండి 1907 వరకూ బాధ్యతలు చేపట్టి ఆ సంస్థ పురోగతికి ఎంతగానో తోడ్పాటునందించారు. వీరు1832వ సంవత్సరం ఆగష్టు 2 వ తేదీన అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో జన్మించారు. వీరికి శాస్త్రీయ వ్యవసాయం పై మంచి ఆసక్తి ఉండేది. ఈ విషయం మీద వీరు చాలా పుస్తకాలు రాసి ఎంతో ప్రాచుర్యం పొందారు. దేశ విదేశాల నుంచి ఎన్నో ఆహ్వానాలు అందుకున్నారు.

1861లో ప్రజలు ప్రభుత్వం పై యుద్ధం ప్రకటించారు. అప్పుడు ఆల్ కాట్ సైన్యంలో ఉత్తర విభాగంలో పనిచేస్తుండేవాడు. అప్పట్లో సైనికుల, నావికుల సంక్షేమాన్ని విస్మరించి కొంతమంది మోసపూరిత నేరాలకు పాల్పడేవారు. వీళ్ళ గుట్టురట్టు చేసే బాధ్యతను ఆల్కాటకు అప్పగించారు. వీరు ఎంతో ధైర్యంతో తనకు అప్పగించిన పనిని జయప్రదంగా పూర్తిచేసి, సైన్యం నావికా విభాగాల్లోని పరిస్థితులను చక్కదిద్దారు. వీరి సేవలకు మెచ్చి ప్రభుత్వం వీరిని కల్నల్ గా ఉద్యోగ హోదా పెంచి సత్కరించింది.

కల్నల్ ఆల్కాటకు వివాహమయింది. నలుగురు పిల్లలు. హెచ్.పి.బి.తో సమావేశం అనంతరం, అతని ఆలోచనా ధోరణి ఆధ్యాత్మికత వైపు మళ్ళింది. ఇది ఆయన భార్యకు నచ్చలేదు. ఆమె విడాకులు తీసుకొని, వేరే వ్యక్తిని పెళ్ళి చేసుకుంది.

1865లో సైన్యం నుంచి బైటకు వచ్చిన ఆల్కాట్ న్యాయవాదిగా కస్టమ్స్, రెవెన్యూ, ఇన్సూరెన్స్ కేసులు చూస్తూ, ఆ రంగంలో నిపుణుడుగా పేరు తెచ్చుకున్నాడు. ఆ వృత్తిలో వీరు మొదటి వరుసలో ఉండేవారు. ఇతని ప్రతిభను గుర్తించి నేషనల్ ఇన్సూరెన్స్ కన్వెన్షను కార్యదర్శి మరియు నిర్దేశకుడిగా నియమించడం జరిగింది. క్లిష్టంగా ఉండే ఇన్సూరెన్స్ చట్టాలను సులభతరం చేసే పనిని ఇతనికి అప్పగించారు. ఇతని సూచనలు, సలహాలు రాష్ట్ర శాసనసభలు ఆమోదించాయి. అప్పటి అమెరికా అధ్యక్షునకు వ్యతిరేకంగా వ్యవహరించకపోయి ఉంటే, ట్రెజరర్ గా నియమించబడేవాడు.

కల్నల్ ఆల్కాటకు చిన్నప్పటి నుంచి ఇంద్రజాలం, సమ్మోహన విద్యల మీద ఆసక్తి ఉండేది. ఈ శక్తులు తనలో అంతర్లీనంగా ఉన్నాయని భావించేవారు. తదనంతర కాలంలో వీటిని ఉపయోగించి మంచి ఫలితాలు రాబట్టేవారు. 1874లో ఎడ్డి బ్రదర్స్ అతీంద్రియ శక్తుల గురించి పెద్దగా సాగించిన ప్రచారం ఆల్కాట్ దృష్టికి

వచ్చింది. ఇవే నిజమైతే వీటికి చాలా ప్రాధాన్యత ఉంటుందని ఆల్ కాట్ భావించారు. న్యూయార్క్ డైలీ గ్రాఫిక్ పత్రిక ప్రతినిధిగా ఆయన ఎడ్డి బ్రదర్స్ ఉన్న ప్రదేశానికి వెళ్ళి అక్కడి విషయాలను కూలంకషంగా పరిశీలించి వ్యాసాలు రాసి ముద్రించాడు. ఈ వ్యాసాలు ప్రపంచంలోని అన్ని పత్రికలు ముద్రించాయి. సరిగా ఇక్కడే ఎడ్డి సూమి స్టేడ్, చిట్టెన్డెన్, వెర్మాంట్ – హెచ్.పి.బ్లావట్స్కి, కల్నల్ ఆల్ కాట్ ను కలుసుకున్నారు. మరో ప్రపంచానికి సంబంధించిన కొన్ని వాస్తవాలను ఆయనతో చర్చించి, ఒప్పించి ఆయన నాయకత్వంలో ఒక సంస్థను ఏర్పాటు చేయాలనేది ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

వారి మధ్య స్నేహం పెరిగే కొద్దీ హెచ్.పి.బ్లావట్స్కి. ఆయనకు సృష్టిలో సమాధానాలు దొరకని ఎన్నో విషయాలను చర్చిస్తూ, ఈ విషయాలలో మరింత లోతుగా అధ్యయనం చేసిన మాస్టర్ల ఆలోచనలను విశ్లేషించే అవకాశం కల్పించారు. చివరకు మాస్టర్ మౌర్యకు శిష్యునిగా, విద్యార్థిగా ఆల్ కాట్ మారిపోయాడు. దివ్యజ్ఞాన సమాజం ఏర్పడటానికి దాని అభివృద్ధికి పాటుపడటానికి ఆల్ కాట్ కు ఇద్దరు గురువులు (మాస్టర్స్) ఉత్ప్రేరకంగా ఉన్నారు. 1878 నాటికి ఆల్కాట్ సంపాందించిన సంపద హరించుకుపోయింది. హోదాలు పోయాయి. 'మానవత్వం' అనే మహదాశయం కోసం తనకు వచ్చిన విలువైన బహుమతులను కూడా ఇచ్చేశారు. ఆయన త్యాగనిరతి ఆయన జీవితం చివరి వరకూ అలాగే కొనసాగింది. దివ్యజ్ఞాన సమాజంలో ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థ ఈనాటికి చెక్కుచెదరకుండా అలాగే ఉంది. 1982లో ఆల్కాట్ హెచ్.పి.బ్లావట్స్కి.లు మద్రాస్ డిస్ట్రిక్ట్ లో అడయార్ ఎస్టేట్ ను 'సమాజం' యొక్క ముఖ్య కార్యాలయంగా ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచే 'సమాజం' శాఖోపశాఖలుగా ప్రపంచమంతా విస్తరించింది. సభ్యులు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సమూహాలుగా, సమూహాలు స్వయం ప్రతిపత్తి కలిగిన సంఘాలుగా ఏర్పాటు చేయబడి సమాజం యొక్క కీలక రూల్స్ కు అనుగుణంగా పనిచేయడం ప్రారంభించారు. ఆల్కాట్ 1885 లో అడయార్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఎన్నో విలువైన ప్రాచీన తాళపత్ర గ్రంథాలు, మతపరమైన విలువైన పుస్తకాలు ఉన్నాయి. ప్రపంచం లోని అత్యుత్తమ గ్రంథాలయాలలో ఇది ఒకటి.

క్షణం తీరిక లేకుండా 'సమాజం' యొక్క బాధ్యతలు నిర్వర్తిస్తూ, దేశ విదేశాలు తిరిగి ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. భారతదేశంలో సంస్కృత భాష పునరుద్ధరణకు తీవ్రంగా కృషి చేశారు. హిందూ పాఠశాలలు ఏర్పాటు చేశారు. గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. కళలకు ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. మహిళల అభ్యున్నతికి కృషి చేశారు. బీద పిల్లల కోసం హరిజనుల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశాడు. ఆల్కాట్ స్థాపించిన పాఠశాలలు కాలక్రమంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడుపుతున్నది. కాని ఆయన అడయార్ లో స్థాపించిన పాఠశాల ఈ రోజుకూ దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యంలో నడుస్తూ, వారిని సదా గుర్తుచేసుకుంటున్నది.

శ్రీలంకలో బౌద్ధమతం దానికి సంబంధించిన విద్యావ్యాప్తికి ఆల్ కాట్ చేసిన కృషి చిరస్మరణీయం. శ్రీలంక, బర్మా, జపాన్ తదితర దేశాలలో ఉన్న బౌద్ధులను ఒక త్రాటి పైకి తెచ్చారు. బౌద్ధ మత తత్వానికి సంబంధించి ఈయన రచించిన పుస్తకం అంతర్జాతీయ పాఠ్యపుస్తకంగా ప్రాచుర్యం పొంది ఇప్పటికీ ఉపయోగించబడుతున్నది. ఈ పుస్తకం 50 సార్లు పునర్ముద్రితమైంది. ఇరవై భాషల్లో అనువాదం చేయబడింది.

కల్నల్ ఆల్కాట్ చాలా దేశాల్లో గౌరవనీయ వ్యక్తిగా సత్కరింపబడినాడు. ఈ మహనీయుడు 17–2–1907న అడయార్ లో కీర్తిశేషులయినారు.

# అనీబిసెంట్ - 1847-1933

అనిబిసెంట్ అక్టోబరు 1వ తేది 1847 వ సంవత్సరములో ఇంగ్లాండ్ లో జన్మించారు. తొలినాళ్ళలో ఆమె చదువుకు సంబంధించి సాంస్కృతిక విషయాలలో ప్రత్యేక ఆసక్తి కనబరిచేవారు. ఆమెకు 1867లో ఫ్రాంక్ బిసెంట్ తో వివాహమయింది. అతనితో జీవితం సంతృప్తికరంగా సాగలేదు. ఆమె క్రమశిక్షణ కలిగిన క్రిస్టియన్. కొన్ని క్రిస్టియన్ సిద్ధాంతాల విషయంలో ఈమెకు నమ్మకం కుదిరేది కాదు. దీని మూలంగా వాళ్ళ కుటుంబంలో కష్టాలు ఎక్కువయ్యాయి. చివరకు సత్యాన్వేషణకు తన దారిలో తాను నడవాలని నిర్ణయించుకున్నది.

1874వ సంవత్సరంలో అనీబిసెంట్ జాతీయ సెక్యులర్ సొసైటీలో చేరి స్వేచ్ఛా ఆలోచనలకు, వినూత్న ఉద్యమాలకు శక్తివంచన లేకుండా శ్రమించినది. ఆమెలో అంతర్లీనంగా ఉన్న ఉపన్యాస లక్షణాలు ఆమెను ఒక గొప్ప ఉపన్యాసకురాలిగా మార్చేశాయి. దేశీయంగా, అంతర్జాతీయంగా ఎన్నో సమస్యలపై ఆమె గట్టిగా పోరాడింది. ఫలితంగా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది.

ఇంతకాలంగా తాను అనుసరిస్తూ వస్తున్న ఈ భౌతిక జ్ఞానాన్వేషణ, అనిబిసెంట్ కు పూర్తిగా తృప్తినివ్వలేక పోయింది. కాని బ్లావెట్స్కీ రాసిన 'ది సీక్రెట్ డాక్ట్రిన్' పుస్తకం తన చేతుల్లోకి వచ్చిన తర్వాత తను దేని కోసం వెదుకుతున్నదో అది దొరికినట్లయింది. జీవన సమస్యలకు పరిష్కారంగా ఒక ఆధారం దొరికినట్లుగా ఆమె భావించింది. అప్పటి నుంచి ఆమె బ్లావట్స్కీకి శిష్యురాలిగా మారిపోయింది. ఫలితంగా ఆమె 1889లో దివ్యజ్ఞాన సమాజంలో చేరి తన జీవితాంతం వరకూ విశిష్ఠ కృషి చేశారు. దివ్య జ్ఞానానికి సంబంధించి ఆమె అత్యుత్తమ రచనలు చేశారు. వాటిలో కొన్ని చాలా అమూల్యమైనవి. 1891లో బ్లావెట్స్కీ వారసురాలిగా అనీబి సెంట్ మరింత బాధ్యత కలిగిన ఔటర్ హెడ్ షిప్ పదవిని చేపట్టారు. 1893లో సమాజ ప్రతినిధిగా బీ సెంట్ ప్రపంచ మత సమ్మేళనం' కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం అమెరికాలోని చికాగోలో జరిగింది. ఆ తర్వాత ఆమె ఇండియాకు వచ్చింది. తన భవిష్యత్ప్రణాళికలన్నీ అమలు పరచవలసిన దేశం ఇండియానే అని ఒక నిర్ణయానికి వచ్చారు. 1893లో జరిగిన సాంవత్సరిక సమ్మేళనంలో ఆమె చేసిన ఉపన్యాసం పుస్తకరూపంలో ప్రచురితమైంది.

దివ్యజ్ఞానం మీద, హిందూ వేదాంతం మీద ఆమె అభిప్రాయాలు భారతీయ సమాజాన్ని ఆకర్షించాయి. మతం, సాంఘిక, రాజకీయ, విద్య తదితర రంగాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టే దిశగా బీసెంట్ చేసిన ప్రయత్నాలకు దేశ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శ్రీమతి బీసెంట్ అమెరికా ఆ తర్వాత చాలా దేశాలు పర్యటించి కొత్తగా సభ్యులను ఆకర్షించి సంస్థ బలోపేతానికి కృషి చేశారు. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తర్వాత ఆమె అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అడయార్‌ను ఆమె నివాస స్థానంగా మార్చుకొని అప్పటికే 28 ఎకరాలుగా ఉన్న సంస్థ భూములకు అదనంగా మరిన్ని ఆస్తులు సమకూర్చారు. బ్లావట్స్కీ గార్డెన్స్, ఆల్ కాట్ గార్డెన్స్, బీసెంట్ తోట, దామోదర్ తోట ఇవన్నీ ఆమె హయాంలో సంపాదించినవే. పశ్చిమ మరియు తూర్పు దేశాల సభ్యుల సౌలభ్యం కోసం వారికి అనువుగా ఉండే శైలిలో ఎన్నో భవంతుల నిర్మాణం ఆమె ఆధ్వర్యంలోనే జరిగింది. 1908లో శ్రీమతి బీసెంట్ థియోసాఫికల్ ఆర్డర్ ఆఫ్ సర్వీస్ ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. దీని స్థాపన ప్రధాన ఉద్దేశం ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయడం. ఇందుకోసం సభ్యులు సమూహాలుగా ఏర్పడి తమకు తాము దివ్యజ్ఞానానికి సంబంధించిన సేవలు చేయాలి.

1910లో జె.కృష్ణమూర్తి, ఆయన సోదరుని సంరక్షణను ఆమె స్వీకరించారు. ఈ ప్రయత్నంలో ఆమె చాలా ఇబ్బందులు ఎదురుకొన్నప్పటికీ వారి కార్యక్రమాలు సజావుగా కొనసాగడానికి తోడ్పాటు నందించారు.

ఆ తర్వాత సంవత్సరాలలో ఆమె విస్తృతంగా ప్రపంచం అంతా పర్యటించి కొత్తగా సంస్థలు ఏర్పాటుకు ప్రయత్నించారు. 1921లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరించింది. 1925లో అడయార్ లో సంస్థ గోల్డెన్ జూబిలీ ఉత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంలో ఆమె మూడు ప్రపంచ ఉద్యమాలను ప్రకటించి, సంస్థ సభ్యులు వాటి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అవి 1. ప్రపంచ మతం యొక్క ప్రాథమిక సత్యాలు 2. ప్రపంచమే ఒక విద్యాలయం 3. అంతుచిక్కని రహస్యాల పునరుద్ధరణ.

1928లో డాక్టర్ బిసెంట్ బాగా జబ్బుపడ్డారు. కోలుకున్న తర్వాత ఇంగ్లాండ్, ఇండియాలో తన బాధ్యతలను చురుకుగా నెరవేర్చేవారు. ఆమె ఆరోగ్యం మరింతగా క్షీణించడంతో తన బాధ్యతలలో కొన్నింటిని తగ్గించుకున్నారు. 1933 సెప్టెంబరులో కన్నుమూశారు. ఆమె దివ్యజ్ఞాన సమాజానికి 26 సంవత్సరాలు అంకితభావంతో సేవ చేశారు. మానవ జాతికి ఆమె చేసిన సేవ శ్లాఘనీయం.

1913 నుంచీ డాక్టర్ బీ సెంట్ భారతీయ రాజకీయ రంగంలో చేసిన కృషి ఆమెకు చాలా గుర్తింపును తీసుకువచ్చింది. ఎన్నో అంతర్జాతీయ సంస్థల ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ఆ సంస్థలలో ఉన్నత పదవులు అధిష్టించి సమాజ సేవకు విశిష్ట కృషి చేశారు. భారత దేశంలో బోయ్ స్కౌట్ ఉద్యమం ప్రారంభించి ప్రతిష్టాత్మకమైన 'సిల్వర్ ఉల్ఫ్' అవార్డుకు బీసెంట్ ఎంపిక చేయబడినారు.

# జార్జ్ సిడ్నీ అరండేల్ - (1878-1945)

జార్జ్ ఎస్.అరున్డేల్ 1878 డిసెంబర్ ఒకటవ తేదీన జన్మించారు. ఈయన జన్మించిన తర్వాత తల్లి మరణించడంతో మేనత్త, మిస్ ఫ్రాన్సిస్కో అరుండేల్ ఈయనను దత్తత తీసుకుంది. ఈమె 'సమాజం'లో 1881 లో సభ్యురాలిగా చేరారు. హెచ్.పి. బ్లావట్స్కి ని ఈమె తన అతిథిగా ఇంటికి ఆహ్వానిస్తూ ఉండేవారు. ఆ విధంగా చిన్న జార్జ్ కు బ్లావట్స్కీ గురించి తెలుసు. ఆయన చదువు జర్మనీ, ఇంగ్లాండు దేశాల్లో కొంతవరకూ సాగింది. 1900 సంవత్సరంలో కేంబ్రిడ్జ్ లోని సెయింట్ జాన్స్ కళాశాల ద్వారా పట్టభద్రుడయ్యాడు. రెండు సంవత్సరాలు తర్వాత డాక్టర్ బీసెంట్ ఆహ్వానం మేరకు ఆయన తన అత్తతో ఇండియాకు వెళ్ళి, అక్కడ బెనారస్ లోని కేంద్రీయ హిందూ కళాశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఆ తర్వాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమించబడినారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల మధ్య ఆయన చాలా ప్రాచుర్యం పొందారు. యువతరం గురించి ఆయనకు మంచి అవగాహన ఉంది. వాళ్ళసంక్షేమం గురించి జీవితాంతం ఆరాట పడేవారు.

1910లో అరుండేల్ మొదటిసారిగా సాంవత్సరిక సమ్మేళనంలో ఉపన్యాసాలిచ్చారు. ఆ తర్వాత తరుచుగా జీవితాంతం వరకూ సమ్మేళనాల్లో ఉపన్యాసాలిస్తుండేవారు. అంతవరకూ అంతర్గతంగా నిర్వహిస్తూ వస్తున్న దళాన్ని ఈ సంవత్సరంలోనే బహిర్గతం చేయడం జరిగింది. ఈ దళం ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం జిడ్డు కృష్ణమూర్తి గారి భవిష్యత్కార్యక్రమాలకు సహాయపడటం. అయితే ఈ దళం ఏర్పాటులో భాగస్వాములుగా కేంద్రీయ హిందూ కళాశాల విద్యార్థులు ఉండటంతో కాలేజీ యాజమాన్యానికి ఆగ్రహం తెప్పించింది. పర్యవసానంగా అరండేల్, ఆయనకు అండగా నిలబడిన ఉపాధ్యాయులు రాజీనామా చేయవలసి వచ్చింది.

ఆ తర్వాత కొంతకాలం ఇంగ్లాండ్ లో దివ్యజ్ఞాన సమాజానికి సెక్రటరీ జనరల్ గా పనిచేసినప్పటికీ, అరండేల్ భారతదేశానికి తిరిగివచ్చి, ముఖ్యమైన రాజకీయ కార్యక్రమాల్లో డాక్టర్ బీ సెంటుకు సహాయకారిగా ఉండేవారు. దివ్యజ్ఞాన మూలాల ఆధారంగా మద్రాసులో జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు.

ఈ సంస్థకు కులపతి రవీంద్రనాథ్ ఠాగూర్. అరుండేల్ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలకు ప్రిన్సిపల్ గా నియమించబడినారు. బోధన అనేది ఒక పవిత్రమైన వృత్తి అని ఆ వృత్తిలో ఉండేవారు నిబద్ధతతో పనిచేయాలని ఉపాధ్యాయులను అరండేల్ ఉత్సాహపరిచేవారు. ఆ తర్వాత విద్యామంత్రిగా ఇండోర్ వెళ్ళారు. జాతీయ విశ్వవిద్యాలయం అరండేల్ సేవలను గుర్తించి డాక్టరేట్ బిరుదుతో సత్కరించింది.

1920లో సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శ్రీమతి రుక్మిణి దేవిని అరండేల్ వివాహం చేసుకున్నారు. ఆమె గొప్ప కళాకారిణి. మేధోసంపన్నురాలు. ఆమె అరండేల్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆయన చేసే ప్రయాణాలన్నింటిలోనూ తనుకూడా వెళుతుండేది. 1926లో ఆస్ట్రేలియాలోని దివ్యజ్ఞాన సమాజ విభాగానికి జనరల్ సెక్రటరీగా నియమించబడినారు. దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలకు తోడు అదనంగా మానవీయ, రాజకీయ కార్యక్రమాల్లోనూ పాల్గొనేవారు. ఆకాశవాణిని ఏర్పాటు చేయడంలో సహకరించి ఆ సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. బిషప్ లేడ్ బేటర్ కు భవిష్యత్ ప్రణాళికా రచనల్లో అరుండేల్ సహాయ సహకారాలం దించేవారు.

1928లో డాక్టర్ అరుండేల్ దివ్యజ్ఞాన సమాజం యొక్క ఇండియా విభాగానికి జనరల్ సెక్రటరీగా నియమించబడినారు. డాక్టర్ అనిబిసెంట్ కు రాజకీయ, ఇతర రంగాలలో సహాయపడేందుకు గాను, ఆయన జనరల్ సెక్రటరీ మరోసారి తనను ఎన్నుకోవాలని కోరలేదు.

1934లో డాక్టర్ అరుండేల్ సంస్థ అధ్యక్షునిగా ఎన్నుకోబడినారు. అడయార్ అభివృద్ధికి, సంస్థను నూతన ఉత్తేజం తీసుకురావడానికి ఏడు సంవత్సరాల ప్రణాళికను రచించారు. మరుసటి సంవత్సరం సంస్థ యొక్క అరవయ్యో సమ్మేళనానికి విస్తృత ప్రచారం కల్పించారు. 1936లో ప్రపంచ కాంగ్రెస్ సమావేశం జెనీవాలో జరిగింది. దానికి ఆయన అధ్యక్షత వహించారు. 1938 వరకూ సంస్థను మరింత ముందుకు తీసుకు వెళ్ళేందుకు గాను వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. కాని 1939లో ప్రపంచ యుద్ధం మూలంగా అనుకున్నంత పురోగతి సాధించ లేకపోయారు.

యుద్ధం ముగిసిన తర్వాత 1940లో డాక్టర్ అరుండేల్ శాంతి, పునర్నిర్మాణ విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రపంచశాంతికి తన వంతు ప్రయత్నం చేశారు. దివ్యజ్ఞానంలో అంతర్లీనంగా ఉన్న గొప్ప సత్యాలను జనబాహుళ్యానికి తెలియచెప్పాలని ఆయన నొక్కి వక్కాణించేవారు. ఆరోగ్యం సహకరించకపోయినా, శ్రీమతి రుక్మిణిదేవి స్థాపించిన సంస్థలు, వాటి కార్యక్రమాలను వ్యక్తిగతంగా ఎంతో ఆసక్తితో సమర్ధించేవారు. ఇందుకోసం ఆయన దేశమంతా తిరిగేవారు. 1945లో డాక్టర్ అరుండేల్ మృతి చెందారు.

యువతకు సంబంధించిన కార్యక్రమాల్లో డాక్టర్ అరుండేల్ ప్రత్యేక ఆసక్తి కనబరచేవారు. 1935లో ప్రపంచ యువ దివ్యజ్ఞానుల సమాఖ్య ఏర్పాటులో ఆయన చాలా కృషి చేశారు. ఆ సమాఖ్యకు శ్రీమతి రుక్మిణిదేవి అధ్యక్షులుగా వీరు గౌరవ అధ్యక్షులుగా ఉన్నారు. డాక్టర్ అనీబి సెంట్ కు యువతపై చాలా ప్రేమ ఉండేది. వారి కోసం ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆమె అభిలషించేవారు. ఆమె కోరికను తీర్చే విధంగా 1934లో డాక్టర్ అరుండేల్ బీసెంట్ మెమోరియల్ స్కూలును బీసెంట్ గార్డెన్స్ లో ఏర్పాటు చేశారు. ఆ పాఠశాల దినదినాభివృద్ధి చెందింది. అంతర్జాతీయత, భారత రాజకీయాలు, భారత స్కౌట్

ఉద్యమంలో ఆయన చాలా ఆసక్తి కనబరిచేవారు. మద్రాసు సంస్థానానికి సంబంధించి హిందుస్తాన్ స్కౌట్ ఉద్యమానికి ఆయన కమిషనర్ గా ఉండేవారు.

డాక్టర్ అరుండేల్ చాలా పుస్తకాలు రాశారు. అందులో ముఖ్యంగా యు.మౌంట్ఎవరెస్ట్, నిర్వాణ, కుండలిని, లోటస్ ఫైర్లు ముఖ్యమైనవి.

# సి. జినరాజదాస (1875 - 1953)

శ్రీ సి.జినరాజదాసగారు దివ్యజ్ఞాన సమాజపు నాల్గవ అధ్యక్షులు. వీరు సిలోన్ (శ్రీలంక)లో ఒక సుప్రసిద్ధ బౌద్ధ కుటుంబంలో 16-12-1875 సంవత్సరంలో జన్మించారు. 1886లో యోగి లెడ్ బీటరు గారు సిలోన్ కు వెళ్లినపుడు జినరాజదాసను ఎన్నిక చేసి తమతో తీసుకు వచ్చారు. ఆనాటి నుండి వారిద్దరు అతి సన్నిహితులుగా వుంటుండే వారు. జినరాజదాసాను ఇంగ్లండులో విద్యభ్యాసం చేయించాలని లెడ్ బీటరు తలంచారు. కాని వారి తల్లితండ్రులు అనుమతించలేదు. రహస్యంగా అతన్ని ఇంగ్లండుకు వెళ్లే స్టీమరులో చేర్పించారు. తల్లిదండ్రులు

లెడ్ బీటరును చంపుతామని బెదిరించారు. కాని ప్రయోజనము లేకపోయింది. తుట్టతుదకు వారి అనుమతితోనే జినరాజదాస గారు ఇంగ్లాండు వెళ్ళారు. అక్కడ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి సంస్కృతము, ఫిలాసఫీ లలో పట్టభద్రుడయ్యారు. జినరాజదాసగార్కి సంస్కృతమే గాక ఇటాలియన్, ఫ్రెంచి, స్పానిష్, పోర్చుగీసు భాషల్లో కూడ చక్కటి జ్ఞానం వుండేది. కనుక వారు ప్రపంచములో అన్ని దేశాలలో అతి సులభంగా ప్రయాణంచేసి దివ్యజ్ఞాన సమాజ సందేశాన్ని అందించ గలిగేవారు. 1901-02 సంవత్సరంలో సిలోన్ ఆనంద కాలేజీలో వైస్ ప్రిన్సిపాల్ గా పనిచేశారు. 1902-03 లో ఇటలీ పావియ విశ్వవిద్యాలయంలో పరిశోధకులుగా పనిచేశారు.

మొట్టమొదటి సారిగా 1901 డిసెంబరులో దివ్యజ్ఞాన సమాజ అంతర్జాతీయ సభల్లో పాల్గొన్నారు. వారి జీవితం దివ్యజ్ఞాన సమాజానికి అంకితం అయిపోయింది. 1904లో వారు అంతర్జాతీయ ఉపన్యాసకులుగా నియమితులయ్యారు. ప్రపంచ దేశాల్లో ఉపన్యాసాలిచ్చి దివ్యజ్ఞాన సందేశాన్ని ప్రజానీకానికి అందజేసారు. బహుభాషా ప్రజ్ఞచే వారు దేశవిదేశ ప్రజలకు అత్యంత సన్నిహితులు కాగల్గారు.

వారు అనేక గ్రంథాలు వ్రాసారు. వారు కళాత్మక హృదయులు. కవితా హృదయులు. సౌందర్యోపాసకులు. వారు తమ మరణానంతర జీవితంలో స్వర్గలోకంలో ఎట్లా నివసించ భావించారో ఒక చిత్రం ద్వారా తెలియజేసారు.

సూక్ష్మలోక జ్ఞానం కల్గివుండేవారు. **How to study past lives** అనే గ్రంథములో ఎట్లా పూర్వజన్మ జ్ఞానం పొందవచ్చునో వివరించారు. ఆధ్యాత్మిక పరిశోధనలెన్నో తెలియజేసారు. ఈ లోకంకంటే సూక్ష్మలోక జీవితం ఎంతో సత్యంగా ఆనందంగా వుంటుందని గ్రంధాల్లో వ్రాసారు. వారికి ఆధ్యాత్మిక శక్తులుండేవి. కాని వాటిని తన స్వార్థానికి ఎన్నడు ఉపయోగించేవారు కారు. వారు ఎప్పుడు చనిపోతారో వారికి బాగా తెలుసు. 1952 డిసెంబరులో వారు అంతర్జాతీయ ఉపన్యాసం అనంతరం రోహిత్ మెహతా గారితో "రోహిత్, ఇది అంతర్జాతీయ సభలో కడపటి

ఉపన్యాసం" అని అన్నారట. ఆరు మాసాల్లోనే వారు పరమపదించారు. ఆదర్శ శిష్యులెట్లా వుండాలో వారు జీవించి చూపించారు. "కర్మలలో కుశలతయే యోగము" అనేది వారి జీవితంలో ఆచరించి చూపారు. "తత్ కర్మ తదస్మి" అనేది వారి ఆదర్శం **Motto**. ఎంతటి చిన్న ఉపన్యాసం చేయవలసినా ముందుగా నోట్సు (**Lecture Notes**) వ్రాసేవారు. వారి లెక్చర్ నోట్సు పుస్తక రూపకంగా ప్రచురించబడ్డాయి. వారికి ఈ జీవితంలో సుఖంపాలు కంటే దు:ఖం పాలే ఎక్కువ. ఆదర్శమగు విరాగివలె బాధ శరీరానికే గాని ఆత్మకు కాదనే భావంతో ఆ బాధను ఓర్పుతో సహించేవారు.

తొందరపాటు, పొరపాటు అనేవి రాకుండా ప్రవర్తించేవారు. ప్రయాణం చేయవలసి వచ్చినపుడు రైల్వే స్టేషనుకు గాని ఏర్పాటు (**Air Port**) కు గాని చాలా ముందుగా వెళ్ళేవారు. వారి జ్ఞాపకశక్తి అమోఘము. రాత్రిపూట చీకట్లో ఏదైనా పుస్తకం కావలసివస్తే ఆ పుస్తకాన్ని లైబ్రరీలో నుండి దీపము సహాయం లేకుండగనే తెచ్చుకోగల శక్తి గలవారు. ఏ పుస్తకం ఎక్కడ వుండాలో అక్కడ పెట్టబడి యుండిన వెదకుట అనే సమస్యే వుండదనేవారు.

రాజాగారు ప్రేమ స్వరూపులు. ఎంత ప్రేమ స్వరూపులంటే వారి గురువు అతని భుజాల పై చేయివేసి దగ్గరకు తీసుకొనే వారని లెడ్ బీటరు గారు అనేవారు. మనుష్యులనే గాక జంతువులను చెట్లు చేమలను అంతగా ప్రేమించేవారు. ప్రేమిస్తే అవి సత్వరంగా వికాసాన్ని పొంది మానవత్వాన్ని పొందుతాయని వారు దృఢంగా విశ్వసించేవారు. ఒకతూరి ఇద్దరు చిన్నపిల్లలు కొబ్బరి చెట్టు ఎక్కి టెంకాయలు దొంగిలిస్తూ పట్టుబడి, రాజాగారి దగ్గరకు తేబడ్డారు. వారి వయస్సు 10 సంవత్సరములకు లోపలే వుంటుంది. వారిని చెట్టు దగ్గరకు తీసుకొని ఎట్లా ఎక్కగల్గారో చూపమన్నారట. వారు చెక చెక చెట్టెక్కడం చూచి ఆశ్చర్యపడ్డారు. వారిని శిక్షించుటకు బదులు బహుమతులిచ్చి పంపారట. యుద్ధ సమయంలో వారు పర్యటన సాగిస్తూండే సమయంలో ఏ దేశానికి వెళ్ళినా పిల్లలకు పెద్దలకు బహుమతులు తీసుకొని వెళ్ళేవారట. అంతటి ప్రేమ హృదయులు కాబట్టి వారిని "రాజా" అని పిలిచేవారు. ఎందరో వారికి వ్యక్తిగత సమస్యలతో జాబులు వ్రాస్తుండేవారు. వాటన్నిటికి స్వయంగా జవాబు యిచ్చేవారు. వారి వ్రాత ముత్యాల ముగ్గులాగుండేది. అక్షరాలు అచ్చుతీర్చినట్లుండేవి. వారి వ్రాత వారి పరిశుద్ధ హృదయానికి ప్రతీక.

1921-28 వరకు వారు సమాజ ఉపాధ్యక్షులుగ బెసెంటమ్మ గారికి తోడ్పడుతూ అమ్మవారి అంత్యకాలంలో కన్నకొడుకు వలె ఆమెకు సేవ చేశారు. తరువాత 1946-53 వరకు అధ్యక్ష పదవిని అమోఘంగా నిర్వర్తించారు. మరొక్క పర్యాయం అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు సమ్మతించలేదు. 1953 ఫిబ్రవరి నెలలో అధ్యక్ష పదవిని శ్రీరాంగారికి అప్పగించి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు పర్యటించి అమెరికా చేరారు. అక్కడ 1953 జూన్ నెలలో దేహత్యాగం గావించి తాను నిర్మించుకున్న స్వర్గనివాసానికి వెళ్ళారు.



# శ్రీమతి రుక్మిణీ దేవి అరండేల్

మధురలో బ్రాహ్మణ దంపతులకు రుక్మిణీదేవి జన్మించెను. తారీఖు : ఫిబ్రవరి 29,1904. థియోసాఫికల్ సొసైటీ మరియు దానిలోని ప్రముఖ వ్యక్తులతో రుక్మిణీదేవికి పరిచయమయ్యెను. 1918వ సంవత్సరములో ఆమె డా॥ అరండేల్‌ను ఒక తేనీటి విందులో కలుసుకొనుట జరిగెను. అరండేల్ యొక్క ఆంటీ, ఆ తేనీటి విందు నిచ్చెను. రుక్మిణీ దేవి కుటుంబ సభ్యులు, అరండేలుతో సన్నిహితంగా ఉండుటయే కాక, మంచి స్నేహితులు. ఆమె ఏప్రిల్, 1920లో అరండేల్‌ను వివాహం చేసుకొనెను.

డా.బీసెంట్‌ను, రుక్మిణీదేవి వయస్సు 16సం॥లు ఉండగా కలుసుకొనుట జరిగెను. అనిబిసెంట్ అంటే ఆమెకు చాలా గౌరవభావం కలదు. చాలా అభిమానంతో ఉండేది. అనిబిసెంటును కలిసిన తరువాత ఆమె అనిబిసెంట్‌కు అత్యంత ఆదరణ చూపే అభిమానిగా మారెను. ఆమెకు సహాయం చేయుటలో తోడ్పడేది. రుక్మిణీదేవి చిన్నపిల్లగా ఉన్నపుడు, బిషప్ సి.డబ్ల్యూ లెడ్ బీటరును కలుసుకొనుట జరిగెను. 1925వ సంవత్సరము

నుండి లెడ్‌బీటరుతో పరిచయము పెరుగట జరిగెను. రుక్మిణీదేవి, లెడ్‌బీటరు యొక్క సన్నిహిత మిత్రులలో ఒకరు. 1924 సంవత్సరములో శ్రీమతి రుక్మిణీదేవి అరండేల్ మరియు డా. అరండేల్ యూరప్ పర్యటన కొరకు భారత దేశమును వదలిపెట్టి ప్రయాణము చేసెను. ఈ ప్రయాణం, ఆమెకు మొదటి ప్రయాణం. పరిస్థితులకు అనుగుణముగా, ఆమె సర్దుబాటు చేసుకొనుటలో చాలా చక్కటి ప్రతిభకనపరచుట జరిగెను. ప్రపంచంలోని దేశములలో పర్యటనలు చేయునపుడు, సర్దుబాటు చేసుకొనుటలో, బాగా వ్యవహరించుట జరిగెను. ఇప్పటి నుండి ఆమె థియోసాఫికల్ సొసైటి పని నిమిత్తం తిరుగుట సంభవించెను. దివ్యజ్ఞానమును గూర్చి మరియు దివ్యజ్ఞాన సమాజంను గూర్చి, ప్రపంచంలోని కొన్ని దేశములలో ఉపన్యసించుట జరిగెను. ఈమెకు "ఆర్డర్ ఆఫ్ ది రౌండ్ టేబుల్" ఉద్యమంతో అనుబంధముండెడిది. ఆమె "సీనియర్ నైట్" అనే హెూదాను పొందెను.

ఈమెకు దివ్యజ్ఞాన ఉద్యమమే కాక, దివ్యజ్ఞాన విద్య, కళలతో మరియు సంస్కృతితో ''థియొసఫిని అనుసందానము చేయుట జరిగెను. 1936 సంవత్సరములో కళాక్షేత్రమును స్థాపించెను. అంతర్జాతీయ కళా కేంద్రం ద్వారా తమ జీవితంలో కళలకు స్థానం కల్పించెను. కళాక్షేత్రం, సమకాలిన కళలపై మరియు సంస్కృతిపై చాలా ప్రభావమును చూపెను. రుక్మిణీ దేవికి జంతువులపై ప్రేమ ఎక్కువగా ఉండెడిది. మానవత్వం కొరకు పనిచేయు ఉద్యమములతో సంబంధం కలిగి ఉండెడిది. సౌత్ ఇండియన్ హ్యూమనిటేరియన్ లీగ్‌కు రుక్మిణీ దేవి వైస్ ప్రెసిడెంట్ కళలకు, సాంస్కృతిక విషయములకు మరియు విద్యా విషయంలో ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా భారత రాష్ట్రపతి, ఆమె పేరును కౌన్సిల్ ఆఫ్ స్టేట్ ఇండియన్ పార్లమెంటుకు ప్రతిపాదించెను.

1956లో రిపబ్లిక్ దినోత్సవం నాడు భారత రాష్ట్రపతి, శ్రీమతి రుక్మిణీ దేవి చేసిన సేవలకు గుర్తింపుగా భారతీయ సాంస్కృతిక విషయలందు, భారత నాట్యంను ప్రాచుర్యంలోనికి తెచ్చినందుకు మరియు ఇంకా కొన్ని సాంస్కృతిక సంబంధమైన విషయములలో చేసిన సేవకు గుర్తింపుగా పద్మభూషణ్ అవార్డును, ఆమెకు ప్రధానము చేసెను.

పార్లమెంటు సభ్యురాలిగా ఏప్రిల్ 1954 సంవత్సరములో పార్లమెంటునందు, "ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాలటి టు ఏనిమల్స్ బిల్, 1953న ప్రవేశపెట్టుట జరిగెను. ఈ బిల్లు ప్రవేవపెట్టుటలో ఉద్దేశ్యము జంతువల పట్ల క్రూరత్వంను నిరోధించుట. ఈ విధంగా శ్రీమతి రుక్మిణీదేవి అరండేలు తన జీవితంను దివ్యజ్ఞాన సమాజంలో గడిపి, మంచి విషయములను, కళలను ప్రోత్సహించెను.

స్వేఛ్ఛానువాదం : కె.వి.బి. శాస్త్రి, 94401 74951

Life is as precious to us as it is for an animal. An animal is as loving, caring, and kind to her children as we are. She might not be able to tell us but she can express it through her eyes and expressions. She feels joy and happiness. She is helpless in our cruel hands and vulnerable to our vicious greed. Let us be kind to animals. Let us learn to feel their pain.

Dr Debashish Mridha, hysician

Michigan Advanced Neurology Centre, USA.



# అతడే జిడ్డు కృష్ణమూర్తి

ఏకాకి కాదతడు ఏకాంతుడు
చీకట్లలోకాన వెలుగాతడు
పసిపిల్లల మనసతడిది
పలుముద్రలు పడనీయదు
ఇసుక రేణువూ కోరడు
ఇసుమంతయు అహమెరుగడు
పోటీపడి పెరుగలేదు
పోల్చిచేసి బ్రతుకలేదు
తానే తన మార్గమై
తానే తన ధ్యేయమై
ఆలోచన చాలించిన
ఈలోకపు చైతన్యం
గతమును హతమొనరించిన
సతత నూత్న సంజీవి!

ఎప్పటి కప్పుడు గ్రహించి
ఉన్నది ఉన్నట్లు చూసి
క్షణ క్షణం జాగృతి గల
అను రాగపుటంబోనిధి
కులమత గురు దైవాలను
కుటిల జాతి భేదాలను
జటిల మనో బంధాలను
పుటమార్చిన బడబాగ్ని!
జీవన దర్శన స్ఫూర్తి
వసుధైక కుటుంబవర్తి
తాత్త్విక యుగ చక్రవర్తి
అతడే జిడ్డు కృష్ణమూర్తి

**జె.రఘుపతిలరావు బి.ఇ., ఎమ్.ఎ., ఎమ్.ఎ.**
**కృష్ణమూర్తి అధ్యయన కేంద్రం, తిరుపతి**

# నేనూ - కృష్ణమూర్తి గారూ
# అబ్బూరి ఛాయాదేవి

### ప్రముఖ రచయిత్రి ఆంగ్లములో గల కృష్ణమూర్తి పుస్తకములను కొన్ని తెలుగులో అనువాదం చేసినారు.

వేదాలనూ, పురాణాలను అధ్యయనం చేసిన ఆధ్యాత్మిక గురువులు భక్తి గురించీ, పాప పుణ్యాల గురించీ, జన్మరాహిత్యం గురించీ, మోక్షసాధన గురించి బోధించడం చిన్నప్పటి నుంచీ అప్పుడప్పుడు వింటూ వచ్చాను. దివ్యజ్ఞాన సమాజ సభ్యునిగా ఉంటూ, జిడ్డు కృష్ణమూర్తి గారి అభిమాని అయిన మా నాన్నగారి ప్రోత్సాహంతో 1955 ప్రాంతాల్లో కృష్ణమూర్తిగారి 'ఫస్ట్ అండ్ లాస్ట్ ఫ్రీడమ్' అనే పుస్తకాన్ని చదివాను. తరవాత, కామెంటరీస్ ఆన్ లివింగ్' సంపుటాలను చదివాను. ఆ తరవాత కృష్ణమూర్తిగారి ప్రసంగాలను ఢిల్లీలో చాలాసార్లు విన్నాను. .

కృష్ణమూర్తిగారు తమ ప్రసంగాల ద్వారా చేసి బోధన అంతవరకూ నేను విన్న ఆధ్యాత్మిక బోధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తోచింది. అది నా నిత్య జీవితానికి అత్యంత సన్నిహితంగా ఉన్నట్లూ, కృష్ణమూర్తిగారు నా జీవితాన్ని గురించే మాట్లాడుతున్నట్లు అనిపించింది. ఆ విధంగా ఆయన ప్రసంగాలూ, రచనలూ నన్ను ఆకట్టుకొన్నాయి. అంతవరకూ నేను చూడని నా మనస్సు లోతుల్ని తరచి చూసుకునేలా చేశాయి ఆయన ప్రసంగాలు. నా భయాలనూ, నాలో మెదిలే కోపం, అసూయలనూ, నాలో విసుగునీ మొత్తం నా స్వభావాన్నీ, నా లకణాల్నీ, నా ప్రవర్తననీ శ్రద్ధగా గమనించేలా పురిగొల్పాయి ఆయన ప్రసంగాలు.

నాజీవితం అంటే నా ఒక్కర్తికి సంబంధించినది కాదనీ, నా జీవితం నేను పుట్టినప్పటినుంచి నా చుట్టూ ఉన్న పరిసరాలతో, ప్రకృతితో, వ్యక్తులతో, ఇతర ప్రాణులతో నాకు గల సంబంధమేననీ నేను గ్రహించగలిగాను. ఈ సంబంధంలో కష్టసుఖాలు రెండూ ఇమిడి ఉన్నాయి. శాంతి, అశాంతి రెండూ ఉన్నాయి. నాకు కావల్సినది సుఖశాంతులు మాత్రమే. కానీ, ఎంత ప్రయత్నించినా అవి నాకు ఎందుకు అందడం లేదు. నేను సుఖంగా ఎందుకు లేను? నాకు మనశ్శాంతి ఎందుకు లభించడం లేదు? ఆర్థిక అవసరాలూ, ఇతర అవసరాలు తీరుతూ, కావల్సిన సౌకర్యాలు అమరుతున్నప్పటికీ నాకు సుఖశాంతులు లేనట్లు నేనెందుకు బాధపడుతున్నాను? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను.

నాకు సుఖశాంతులు లేకపోవడానికి గల కారణాలను ఇదివరకు బాహ్యపరిస్థితుల్లోనో, ఇతరులలోనో వెతకడానికి ప్రయత్నించే దాన్ని. కృష్ణమూర్తిగారి ప్రసంగాలు విన్నాక నన్ను అంటే నా ఆలోచనలనూ, నా స్పందనలనూ, నా ప్రతిస్పందనలనూ, నా ప్రవర్తననీ శ్రద్ధగా పరిశీలించడం అవసరమని గుర్తించాను.

రకరకాల భయం, ఒంటరితనం, విసుగు, కోపం, అసూయ, ఆశ, దురాశ, జాలి, కక్ష, శాంతి, అశాంతి, మొదలైన భావాలన్నీ నా మనస్సులో పుడుతున్నవేననీ, మనస్సు జ్ఞాపకాలతో కూడినది మాత్రమేననీ, ఆ జ్ఞాపకాల నుంచే ఆలోచనలు ఉత్పన్నమవుతున్నాయనీ, ఆలోచనలు వాస్తవాలు కావనీ ఒక మౌలిక అవగాహన కలిగింది. నాలో అంతకు ముందులేని వివేకం ఏదో ఉదయించినట్లయింది.

కృష్ణమూర్తి గారి ప్రసంగాల సారాంశాన్ని అవగాహన చేసుకోక పూర్వం, నాకు స్వేచ్ఛలేనట్లూ, ఇతరులు నన్ను శాసిస్తున్నట్లూ, పరిస్థితులు నన్ను నిర్బంధిస్తున్నట్లు బాధ కలుగుతూ ఉండేది. కొంత అవగాహన ఏర్పడిన తరవాత, ఈ స్వేచ్ఛ అనేది బాహ్య పరిస్థితులకు సంబంధించినది మాత్రమే కాదనీ, అది ముఖ్యంగా నా అంతరంగానికి సంబంధించినదనీ – ఒక కొత్త సత్యం బోధపడింది. నాకు ఇబ్బంది కలిగిస్తున్న భయం, ఒంటరితనం, విసుగు, కోపం, అసంతృప్తి, నిస్పృహ మొదలైన భావాల బంధంలో ఇరుక్కుని ఉంటున్నాననీ, అవే నాకు మానసికంగా స్వేచ్ఛ లేకుండా చేస్తున్నాయనీ గ్రహించగలిగాను.

నాకు ఇబ్బంది కలిగించే ఆలోచనలు నాలో ఉత్పన్నం కాకుండా ఉన్నప్పుడే, వాటి నుంచి నాకు స్వేచ్ఛ

లభిస్తుందనీ, ఆ ఆలోచనల బరువు లేనప్పుడే నా మనస్సు తేలికగా ఉంటుందనీ, ఆ తేలిగ్గా ఉండటమే సుఖశాంతుల్ని కలిగిస్తుందని గ్రహించగలిగాను.

నా సమస్యలు చాలావరకు నా మనస్సు సృష్టించినవేనని నాకు స్పష్టమయింది. ఆలోచనలు ఎప్పుడు ఏ విధంగా మనస్సులో ఉత్పన్నమవుతున్నాయో శ్రద్ధగా అనునిత్యం గమనిస్తున్నప్పుడు అవి ఉత్పన్నం కాకుండా చేసుకోవడం మనలోనే ఉంటుందని అర్థమైంది. ఆ విధంగా ఎప్పటికప్పుడు ఉత్పన్నమయే ఆలోచనలనూ, వాటిలో కొన్నిటిని మనం ఆచరణలోకి తీసుకురావడాన్ని శ్రద్ధగా గమనిస్తూ ఉండటమే అసలైన ధ్యానం అని కృష్ణమూర్తిగారు బోధించారు. ఆవిధంగా ధ్యానం చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు నాలో మార్పు వస్తున్నట్లు గమనిస్తున్నాను.

నాలో మార్పు వచ్చినప్పుడు నా చుట్టూ ఉన్న పరిసరాల్లోనూ, వ్యక్తుల్లోనూ, సామాజిక పరిస్థితుల్లోనూ కూడా మార్పు వస్తున్నట్లు గమనిస్తున్నాను. నాకూ సమాజానికీ, నాకూ ప్రకృతికీ మధ్య ఉన్న అవినాభావ సంబంధం వల్ల నాలో మార్పు వస్తే నా చుట్టూ మార్పు వస్తుందనీ, మార్పు రావల్సింది ముందుగా నాలోనేననీ కృష్ణమూర్తిగారి బోధనలవల్లే గ్రహించాను. 'నేనే ప్రపంచం' అని కృష్ణమూర్తిగారు అన్నది నాకూ అనుభవంలో కొస్తోంది.

నేనెలా ఉంటే నాచుట్టూ ఉన్న ప్రపంచం అలాగే ఉంటుందని తెలుసుకుంటున్నాను.

# అయినా నడవవలసింది మనం కదా

1948 జనవరి 30 సంజెవేళ ఢిల్లీలోని బిర్లా భవన్ ప్రాంగణంలో ఒక పిస్తోలు పేలింది. ఈ శతాబ్దపు ప్రేమమూర్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ నెత్తుటితో ఆ నేల తడిసింది. సత్యాన్వేషణలో జీవితకాలం వెచ్చించిన తత్త్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి ఆ విషయాన్ని గురించి మాట్లాడుతూ బొంబాయిలో ఆనాటి ప్రసంగ సమావేశంలో " ఈ హత్యకు కారకులెవ్వరు" అని ప్రశ్నించారు.

అందరూ చెవులు రిక్కించి వింటున్నారు, కృష్ణమూరి ఏమి చెబుతారోనని. ఒక్క నిమిషం తర్వాత ఆయన సమాధానం చెప్పారు. ''మీరు'' ఆయన వివరించారు. మీలో మతతత్వం జీర్ణించుకుపోయి ఉంది గనుక, ఆస్తి పేరిట, కులం పేరిట, సిద్ధాంతం పేరిట మీరు మనిషికి మనిషికి మధ్య అగాధం సృష్టించారు అకాల మరణానికి అసలు కారణం మీలోనే ఉంది".

ఏదో కష్టమో, సుఖమో పడుతూ, ఎవరి బ్రతుకు వారు బ్రతుకుతున్నాం కదా మనమీ హత్యలకు బాధ్యులు అనడం ఎంత అన్యాయం అన్పిస్తుంది నిజమే. కానీ తన నిందారోపణకు కృష్ణమూర్తి ఇచ్చిన సాక్ష్యాధారాలు విందాము.

"దేవుడు కానివ్వండి, మతం కానివ్వండి,

జాతీయతా భావం కానివ్వండి దాని పట్ల మీ నమ్మకం గనుక, ప్రేమకన్న, మానవతా భావం కన్న గట్టిదయినప్పుడు మీరు వినాశానికి చేయూత నివ్వడానికి సిద్ధపడినట్లే!

సంపద, విశ్వాసం ఈ రెండు ఘర్షణకు దారి తీస్తాయి. ధ్యేయం ఎంత మంచిదయినప్పటికీ దానిని చేరే దారి చెడుకారాదు. కానీ మనం చెడు మార్గం ద్వారా మంచిని చేరగలము అని నమ్మి ఆ ప్రకారం ప్రవర్తిస్తున్నాము. అయ్యా మీ భవిష్యత్తును బంగారు మయం చేస్తాం. కాస్త ఆలోగా మీ కుత్తకలు కత్తిరించకుండానికి అనుమతి నివ్వండి. రేపటి కోసం మీరీవేళ బలిపీఠం ఎక్కండి! అని చెప్పేవాళ్లు చెపుతుంటే వినేవాళ్లు వింటున్నారు కదా? ఈ మొత్తం నాటకంలో ముఖ్యమైనది, విలువైనది మీరు కానేకాదు. ఒకానొక అభిప్రాయం, ఊహ, సిద్ధాంతం అన్నది గమనించండి.

మనిషికి మనిషికి మధ్య ప్రేమ, నిండైన స్వార్ధ రహితమైన ప్రేమ లుప్తమైనప్పుడు, 'బుద్ధి' మాత్రమే వికసించి హృదయ సరోవరం ఎండిపోయినప్పుడు మిగిలేది శూన్యమే!

ఆ శూన్యాన్ని కప్పిపుచ్చడానికి రకరకాల మాటలు, అందమైన మాటలు – బుద్ధి మగ్గం మీద నేసిన దేవతా వస్త్రాల్లాంటి మాటలను అల్లుతారు, చల్లుతారు. యుద్ధం పేరిట వేలాదిమందిని చంపుతుంటే తలలూపే మీకు ఒక వ్యక్తిని ఇంకొకరు హత్యచేస్తే ఆశ్చర్యం, బాధ! ఎందుకీ ద్వంద్వ ప్రమాణాలు.

ఆలోచించండి. ఈ మాటల మయసభను వదలి, సిద్ధాంతాల విశ్వాసాల బంగారు పంజరాలను బద్దలు

కొట్టుకొని బయటకు రండి. మీరు సమూలంగా మారండి.

అట్లా మారకపోతే, ఈ ఒక్క హత్యకే కాదు గతంలోని హత్యలన్నింటికీ, భవిష్యత్తులో జరుగనున్న హత్యలన్నింటికీ మీరే కారకులు.

అని ఇంకా స్పష్టంగా, శక్తివంతంగా, నిస్సంకోచంగా నిజాన్ని చెప్పిన కృష్ణమూర్తిగారి మాటల అవసరం నేడు మున్నెన్నడూ లేనంతగా ఉన్నది.

వసంత విహార్' సౌధం ఆ యుగపురుషుడు నివసించిన చోటు. మద్రాసులో అడయారులో గ్రీన్ వేస్ రోడ్డులో ఉన్న ఈ ఆవరణలోకి వెళ్లండి. అక్కడి పక్షులను అడగండి. అక్కడి సగం ఎండిన చిన్న కొలనులో బద్ధకంగా కనురెప్పలు విప్పే కలువలను అడగండి. ముసలితనపు ముడతల బెరడులున్న ఎత్తైన చెట్లనడగండి. ఆ గుడికాని గుడిలో గోడలనడగండి.

అక్కడ కళ్లుండాలే కాని మన నేటి స్థితికి కారణాలు కనబడతాయి. అచట ఒకే శాంతి కాంతిపుంజం వెలుగుతూంటుంది. అచట నవజీవన బృందావనికి దారిపటం ఉంది. 'దారి' వుంది. 'దారి చూపే వెలుగుంది'. అయినా నడవ్వలసింది మనం కదా!

**వాకాటి పాండురంగారావు**

డిసెంబరు, 1995

# కృష్ణమూర్తి అర్థమవడం లేదు

**- శ్రీ ఆచంట సూర్యనారాయణమూర్తి, (అ) పూర్వ సంపాదకులు.**

కృష్ణమూర్తి ప్రబోధం అర్థమవడం లేదని కొందరు లేఖలు వ్రాస్తున్న మరికొందరు స్వయంగా చెబుతున్నారు. కాబట్టి కృష్ణమూర్తి ప్రబోధం అర్థం కాకపోవడానికి గల కారణాలను పరికించాలి. ఆధునిక ఆధ్యాత్మిక వినువీధిలో తారలా ప్రకాశించిన తత్త్వవేత్త కృష్ణమూర్తి. మానవాళి కనీవినీ ఎరుగని వినూత్న దృక్పథాన్ని ప్రసాదించిన మహానుభావుడు. మత గ్రంథాలను చదవకుండా, మతం సూచించిన మార్గాన పయనించకుండా, స్వయంగా, లోతుగా, దీర్ఘంగా పరిశీలించి అందుకున్న సత్యాన్ని ప్రపంచం నలుమూలలా పర్యటించి మానవాళికి అందించాడు. తాను చెప్పానని దేనినీ స్వీకరించవద్దన్నాడు. అద్దంలో ప్రతిబింబంలా ప్రతి మానవునికి చూపించడం తన కర్తవ్యంగా పెట్టుకున్నాడు. ప్రతి మానవుడికి సంపూర్ణ స్వాతంత్ర్యం, లౌకిక స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా, మానసిక స్వాతంత్ర్యాన్ని సమకూర్చడమే తన కర్తవ్యమని స్పష్టంగా చెప్పాడు.

కృష్ణమూర్తి ప్రబోధాన్ని అర్థం చేసుకోడానికి నిశితమైన మనస్సు కావాలి. ఆ మనస్సును మూసిన ద్వారాలన్నీ తెరుచుకోవాలి. మన నమ్మకాలు, సంప్రదాయాలు, ఆచారాలు, పురాణాలు, మతగ్రంథ ప్రభావాలు, వీటితో నిండిన మనస్సుతో నూతన బోధలను అందుకోలేము. ఆ భావాలతో అధ్యయనం చేస్తే కృష్ణమూర్తి బోధనలు, మన భావాలతో ఏకీభవించడం లేదనే అభిప్రాయం కలుగుతుంది. ఆ అభిప్రాయం అడ్డుపడి కృష్ణమూర్తి బోధలలోని నవ్యతను గ్రహించనివ్వదు. పైపెచ్చు యీ బోధనలు ఆచరణ యోగ్యములు కావని, అర్థ రహితములనే అభిప్రాయం కలుగుతుంది. అప్పుడు ఆయన రచనలు అర్థం కాకపోవడంలో ఆశ్చర్యం లేదు. మనకు సంప్రదాయ సిద్ధంగా ఉన్న భావాలను అంటి మూతపడని నిష్పక్షపాత మనస్సుతో కృష్ణమూర్తి బోధనలను అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. అప్పుడు ఆ బోధలలో గల నవ్యత యదార్థత స్ఫురిస్తుంది. ఈ సందర్భంలో కొన్ని దశాబ్దాల క్రితం అనీబిసెంటు అచ్యుత్ పట్వరన్ వలకు యిచ్చిన సలహాను గుర్తుంచుకోవాలి. ఈ సలహా యీనాటికీ వర్తిస్తుంది.

“మీ అభిప్రాయాలతో ఏకీభవించలేదని కృష్ణమూర్తి బోధనలను ఎన్నడూ తిరస్కరించకండి. అతను మనలో ఎవ్వరూ అందుకోని మహోన్నత చైతన్యపథం నుండి మాట్లాడతాడు. ఆ ప్రబోధం మనం ఉన్న స్థాయిలో అర్థం కాకపోవచ్చు. అందుచేత నిరసించక ఏకీభవించక, తటస్థంగా ఊరుకోవాలి. అర్థం కాలేదని నిరసిస్తే ఎంత దోషమో అర్థం కాకపోయినా కృష్ణమూర్తి ముఖతా వెలువడినదని గుడ్డిగా నమ్మడం కూడా అంత దోషమే. తటస్థంగా ఉండి ఆలోచిస్తూ ఉంటే కొన్నాళ్ళకు అది

అర్థమవవచ్చును. మన చైతన్య స్థాయి కూడా పెరగవచ్చు." దివ్యజ్ఞాన సమాజ నాల్గవ అంతర్జాతీయ అధ్యక్షులు, ప్రఖ్యాత దివ్యజ్ఞాన తత్త్వవేత్త అయిన సి. జినరాజదాసాగారు, కృష్ణమూర్తి బోధనల అధ్యయన విధానాన్ని గురించి ఉపయోగకరమైన సలహాను యిచ్చారు.

"కృష్ణమూర్తి గ్రంధాలను సమిష్టిగా అధ్యయనం చేసేసటప్పుడు, సభ్యులు ఎవరి సంస్కారాన్ని బట్టి వారు అర్థం చేసుకుంటూ ఉంటారు. ఒక్కొక్క సమయంలో చర్చ జరిగినప్పుడు ఒకరి అభిప్రాయాన్ని మరొకరు గౌరవ పూర్వకంగా విని అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. అంతేగాని నా అభిప్రాయం సరి అయినది నీ అభిప్రాయం సరికాదు. అనే భావంతో తర్కంలోకి దిగకూడదు. ఈ తర్కం వల్ల వారికి అర్థమైన భావాలను గురించి తర్కించుకోవడం జరుగుతుంది గాని కృష్ణమూర్తిని అర్థం చేసుకోడం జరుగదు. వాదోపవాదాల వల్ల మనస్పర్థలు కలిగే అవకాశం కూడా ఉంది. కాబట్టి ఒకరి అభిప్రాయాన్ని మరొకరు ఖండించ కూడదు. గౌరవపూర్వకంగా యితరుల అభిప్రాయాలను వినాలి. వినడం అంగీకరించడం కాదు". (వారు ఆ సమావేశాలలో సామాన్యులు వేసే ప్రశ్నలు తదేకంగా విని సమాధానం ఇచ్చి, వారి ఉపన్యాసాలు, టేపు చేయించి, వారికి కృష్ణమూర్తి అనేక చర్చా సమావేశాలను జరిపారు) పేరుగన్న పండితులు, సామాన్య జనులు పాల్గొనేవారూ. సామాన్యులు ఒక్కొక్కప్పుడు పేలవంగా ఉన్నా కృష్ణమూర్తి గౌరవ పూర్వకంగా విని చెప్పేవారు.

కృష్ణమూర్తిగారి స్వంత రచనల మాట అటుంచి, వారి చర్చలు, సంభాషణలు అన్నిటిని రికార్డు చేసి తరువాత టైపు చేసి చూపించి, వారి అనుమతిని పొందిన తరువాతనే ప్రింటు చేసారు. అందుకే కృష్ణమూర్తిగారి రచనలు చేర్పులు, మార్పులు లేకుండా యధాతథంగా ప్రాప్తించాయి. కృష్ణమూర్తి ఒక మతాన్ని గాని పంథాను గాని, విధానాన్ని గాని నెలకొల్పలేదు, వారికి శిష్యవర్గం అసలేలేదు. తన బోధనలను ప్రచారం చేయడానికి గాని, వ్యాఖ్యానించడానికి గాని, వివరించడానికి గాని ఎవరికీ అధికారం ఇవ్వాలో వారి బోధనల సౌరభం అందరికి అందుబాటులో ఉండాలని వారి ధ్యేయం. ప్రతి వ్యక్తి వారి రచనలు చదివి అర్థం చేసుకుని, పరివర్తన పొందడమే ఆయన ఆశించినది.

కృష్ణమూర్తి బోధ అంతా ఇంగ్లీషు భాషలో ఉంది. ఇంగ్లీషు భాష వచ్చినవారు అర్థం చేసుకోడానికి అవకాశాలు మెండు. ఇంగ్లీషు రాని వారికి, వారి రచనలు వివిధ భాషలలోకి తర్జుమా చేయబడ్డాయి. తెలుగులో కూడా చాలా గ్రంధాలు వచ్చాయి. చాలామంది తెలుగులోకి అనువాదాలు, అనుకరణలు చేస్తున్నారు. అందులో కొన్ని అర్థం కావడం లేదనే విమర్శ కూడా ఉంది.

భావానికి భాషకు అవినాభావ సంబంధం ఉన్నదన్న విషయం ప్రాజ్ఞులకు తెలిసినదే. ప్రబోధం ఇంగ్లీషులో ఉంది కాబట్టి దాన్ని చదివిన వారు సాధారణంగా ఇంగ్లీషులో భావిస్తారు. ఇంగ్లీషులో ఆలోచించి తెలుగులో తర్జుమా గాని అనుకరణ గాని చేస్తే భావానికి భాషకు పొత్తు కుదరదు. ఇంగ్లీషులో చదివిన తరువాత సావకాశంగా తెలుగులో భావించి తెలుగులో వ్రాసినప్పుడు బాగా అర్థం అవుతుందేమో రచయితలు ఆలోచించాలి.

# గురువు కాని గురువు

అది 1948 సంవత్సరం. జిడ్డు కృష్ణమూర్తి పదేళ్ళ విరామం తర్వాత ఇండియా వచ్చారు. మద్రాసులో నుంగంబాకంలోని ఒక మిత్రుని గృహంలో విడిది చేశారు. ఆవరణలో పెద్దపందిరి నిండా అభిమానులు, ఎదురుగా ఎత్తయిన వేదిక

మీద సిల్కు లాల్చీ, తెల్లని పైజమా ధరించి కృష్ణమూర్తి కూర్చుని వున్నారు. అప్పటికి ఆయన వయస్సు 52–53 సంవత్సరాలు, వయస్సు ముదిరిన లక్షణాలు గోచరిస్తున్నా వర్చస్సు తగ్గని ఆకర్షణీయమైన ముఖం, తేజస్సు తగ్గని విశాల విస్ఫారిత నేత్రాలు, స్ఫుటంగా, స్వచ్ఛంగా వినబడే మంద్ర గంభీర కంఠం.

ఆయన తాను చెప్పవలసిన విషయాలు ముందుగా ప్రసంగరూపంలో చెబుతారు. తర్వాత శ్రోతల నుంచి ప్రశ్నలను ఆహ్వానిస్తారు. కొందరు లేచి నిలబడి అడిగితే, కొందరు చీటీల పై వ్రాసి ప్రశ్నలు పంపిస్తారు. అన్నిటికీ ఓపికగా సమాధానాలిస్తారు. సందేహాలు ఒక స్థాయిలో వుంటే ఆయన సమాధానాలు మరొకస్థాయిలో వుంటాయి. ఆయన సమాధానాలు ఒక్కొక్కసారి తేలికగా అర్థం కావు. సంతృప్తి పరచవు. మళ్ళీ మళ్ళీ వాటిని మననం చేయాలి. అందుకే అడిగిన ప్రశ్నలే అడుగుతున్నట్టు, చెప్పిన

సమాధానాలే వేరే మాటలలో తిరిగి చెబుతున్నట్లు అనిపిస్తుంది. పృచ్ఛకుడు తన ప్రశ్నకు సమాధానాన్ని తానే కనుగొనేటట్లు చేయడానికి కృష్ణమూర్తి ప్రయత్నిస్తున్నట్టు వుంటుంది. ఏథెన్సు నగర వీధులలో " ఏది సత్యం, ఏదసత్యం, ఏది నిత్యం, ఏదనిత్యం, ఏది సౌందర్యం, ఏది కాదు.. ముందు నీ నిర్వచనం చెప్పు.." అంటూ వారిని వీరిని నిలదీసి, సదసత్సంశయాలను రేకెత్తిస్తూ సమకాలిక సమాజ రుగ్మతలను కడిగేస్తూ తిరిగిన సోక్రటీస్ జ్ఞాపకం వస్తాడు. మద్రాసులో ఆయన వున్నన్ని నాళ్ళు ప్రతిరోజూ అదే దృశ్యం, అదే సన్నివేశం.

ఆ తర్వాత జిడ్డు కృష్ణమూర్తి ఎన్నోసార్లు ఇండియా వచ్చారు. ఎప్పుడు వచ్చినా మద్రాసు రాకుండా, మదనపల్లి వద్ద రిషివ్యాలీ వెళ్ళకుండా వుండరు. స్థలం మారవచ్చు. కాలం మారవచ్చు. శ్రోతలు మారవచ్చు. కాని, అవే సమావేశాలు, ప్రసంగాలు, అవే ప్రశ్నలు, సమాధానాలు, సోక్రాటిక్ డయలెక్టికల్ పద్ధతిలో అవే వాగ్వాదాలు. కడచిన నలభై ఏళ్ళుగా ఆస్ట్రేలియా వెళ్ళినా, యూరోపియన్ దేశాలు వెళ్లినా, అమెరికాలో వున్నా, ఇండియా వచ్చినా కుముం దినచర్యలో ఈ విధమైన సమావేశాలు, సన్నివేశాలు ప్రధానమైన భాగం. ఆయన ప్రశ్నోత్తరాలు వందలకు పైగా పుస్తకాల రూపంలో వెలువడ్డాయి. అంత దీర్ఘకాలం, అంత నిర్విరామంగా ప్రపంచ పర్యటన చేస్తూ దేశ దేశాలలో తన సందేశం వినిపించిన తత్వవేత్త మరొకరు లేరనడం అతిశయోక్తి కాదు.

ఇకపై ఆయన సందేశం ప్రత్యక్షంగా వినే అదృష్టం శ్రోతలకు కలగదు. ఆయన రూపం ప్రత్యక్షంగా దర్శించే అవకాశం కలగదు. ఆయన కంఠం శాశ్వతంగా మూగవోయింది. తొంభై ఏళ్ళుగా లోకాన్ని, లోకం వెనుక దాగిన సత్యాన్ని నిరంతరం అన్వేషించిన ఆయన విశాల నేత్రాలు శాశ్వతంగా మూతపడ్డాయి. ఏ హేలీ తోకచుక్కనో అధిరోహించి ఎన్నటికి తిరిగి రాని ఏ అజ్ఞాత, సుదూర లోకాలకో ఆయన శాశ్వతంగా పయనమై వెళ్ళిపోయాడేమో ననిపిస్తుంది. ఆయన ఎన్ని దేశాలలో, ఎన్ని వేలసార్లు ఎన్నివేల ప్రసంగాలు చేశారో, ఎన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పారో లెక్కలేదు. ఆయన ప్రసంగాలలో తరుచుగా వినవచ్చే ఒక మాట "అవేర్ నెస్" ఎరుక, "బాహ్యంగాను, ఆంతరికంగాను అన్నిటిని జాగ్రత్తగా, నిశితంగా కని పెట్టి వుండు. ఏ ఒక్క చర్యను ఆలోచనను, భావాన్ని, అనుభవాన్ని వదిలి పెట్టకు. అన్నిటిని పరిశీలించు, వాటి వెనుక, నీ మనస్సు వెనుక, అన్నిటికి వెనుక ఏమున్నదో అన్వేషించు. నిన్ను నీవు తెలుసుకోవడమే సత్యాన్ని తెలుసుకోవడం. ఒకనాడు డెల్ఫీ ఆలయంలోని దేవత సోక్రటీసు చెప్పింది అదే నిన్ను నీవు తెలుసుకో. కాని అలా తెలుసుకోవడానికి ఒకరు ఒకరికి సహాయం చేయలేరు. ఒకరి దృక్కోణం మరొకరిది కాజాలదు. అందువల్లనే ఒకరి సమస్యను ఒకరు పరిష్కరించలేరు. ఒకరు మరొకరికి మార్గం చూపలేరు. అన్ని మార్గాలను తరచి చూసి, మన మార్గాన్ని మనం ఎంచుకోవాలి. మరొకరి మార్గాన్ని అనుసరించడం వల్ల ప్రయోజనం లేదు. ఎవరి సత్యాన్ని వారు స్వయంగా సందర్శించవలసిందే. ఒక చిక్కు సమస్య ఎదురైనప్పుడు ఎవరి నిర్ణయం వారు చేయవలసిందే.

ఆయన భావాలు చాలా సందర్భాలలో సులభంగా కొరుకుడు పడవు. అయినా, వాటిలో ఏదో ఆకర్షణ వుంది. "ఏదియొ అపూర్వ మధుర రక్తి స్ఫురియించుగాని, అర్థమ్ముకాని భావగీతమ్ములవి..." అన్నట్టుగా ఆయన భావాలు మనల్ని వింతగా ఆకర్షించి వశపరచుకుంటాయి.

ముఖ్యంగా – ప్రపంచంలోని ప్రతి విషయం పట్ల ఎరుక పెంపొందించుకుని నీ నిర్ణయం నీవు చేసుకో. ఎవరినీ గుడ్డిగా అనుసరించకు, ఆరాధించకు – అని జిడ్డు కృష్ణమూర్తి చేసిన ప్రబోధం వ్యక్తి స్వాతంత్రానికి ఎత్తిన నీరాజనం వంటిది.

ఆయన ఈ శతాబ్దపు భారతీయ మహాపురుషులలో ఒకరు. ఆయన తాను గురువును కాను అంటూనే గురువుగా, దేశికుడను కాను అంటూనే దేశికుడుగా 90 ఏళ్ళ పరిపూర్ణజీవితం జీవించారు. తమను తాము భగవాన్లుగా, జగద్గురువులుగా, అవతారపురుషులుగా వర్ణించుకునేవారు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్న ఈ రోజులలో నేను గురువును కాదు, సామాన్యుడిని, నా మాటలు మీరు విశ్వసించనక్కరలేదు, మీకు మీరు ఆలోచించి, మీ నిర్ణయాలు మీరు చేయండి, మీ మార్గం మీరు అనుసరించండి అని వెన్ను తట్టి ధైర్యం చెప్పే మహామనిషి జిడ్డు కృష్ణమూర్తి స్మృతికి జోహార్లు.

**నండూరి రామమోహనరావు**

# వైశాఖ పూర్ణిమ

గౌతమబుద్ధుని కడపటి యవతారములో ఆయన జననము, బుద్ధత్వమునొందుట, నిర్యాణము మూడు ముఖ్య సంఘటనలు కూడ వైశాఖశుద్ధ పౌర్ణమి రోజున సంభవించి యుండుటచేత ఆ దినమే (సాధారణముగ మే నెలలో) ఈ అద్భుత ఆశీర్వాద ప్రసారము జరుగుటకు నిర్ణయమైనది. గౌతమబుద్ధులీ పౌర్ణమి రోజున మన ప్రపంచమును సందర్శించు సందర్భమున భూలోకములో ఒక ఉత్సవము జరుపబడును. ఆ ఉత్సవమును బుద్ధుని ఛాయాదర్శనము లేక ప్రతిబింబ దర్శనమని చెప్పుచుందురు. ఆ యుత్సవ మునకు మధ్య ఆసియా నుండి, అనేక ప్రాంతముల నుండి యాత్రికులు అచ్చటకుకేగుదురు.

ఈ యుత్సవమొక మైదానమువలెనున్న పీఠ భూమి పై జరుగును. ఆ ప్రదేశము హిమగిరి కుత్తర దీశాను, నేపాలుదేశ పొలిమేరకు ఆనతిదూరమునను నున్నది. అది లాస్సా నగరమునకు పడమరగా 400 మైళ్ళ దూరమున నుండవచ్చును. ఆ చిన్న పదేశ మాకారములో దీర్ఘ చతుర స్రమమువలెను ఉండును. ఆ పీఠభూమిలో కొంత వరకు పడమరవై వున ఒక యేరు ప్రవహించి వాయవ్యమూలను దాటి ఉత్తర హద్దునకు మధ్యగా బయటకుపోయి దేవదారు వృక్షముల లోయ గుండా పోయి దూరముననున్న సరస్సులో కలియును. మైదానములో దక్షిణ భాగమున మధ్యను బూడిద రంగుతో కూడి కొంచము తెలుపురంగుగల పెద్దరాయి యొకటి గలదు. దాని పైన ఏదో మెఱయు పదార్ధముతో చారలు గీయబడినట్లు కనబడును. పన్నెండు అడుగుల పొడవు, ఆరడుగుల వెడల్పు, మూడు అడుగుల ఎత్తు గలిగి ఆ రాయి ఒక వేదికవలె నుండును. పౌర్ణమి ఘడియలకు కొన్ని గంటల ముందు యా తీకులందరు మైదానము మీద పల్ల ముగనున్న ఉత్తరభాగమున వేదికకు చాల దూరముగ బారులు తీర్చి. నిశ్శబ్దముగ కూర్చునియుందురు. ఉత్సవమునకు సాధా రణముగ టిబెటులోని లామాలు కూడ వచ్చెదరు. ముహూర్తమునకొక గంటముందు భువర్లోక ఆగంతువులు దయచేయుదురు. వారిలో దివ్యసోదర బృందములోని సభ్యులు కూడ నుందురు. వారిలో కొందరు సూల దేహములతో ప్రత్యక్షమగుదురు. వారిని జూచి యాతీ కులు సాష్టాంగపడి నమస్కరింతురు. మన పరమ గురువులు వారికంటే నెక్కువవారుకూడ ఈ సందర్భముగ వారి శిష్యులతోడను అక్కడ సమావేశమైన కొందరితోను స్నేహపూర్వకముగ సంభాషింతురు. ఈ లోపుగ నియమితు లైన కొందరు పురుషులా శిలావేదికను శుభపరచి, మనోహరములగు పుష్పములతో దానిని కప్పి, నాలుగు మూలల, పవిత్ర పంకజముల హారముల నుంచెదరు. ఆ వేదిక మధ్య అత్యద్భుతముగ నగిషీ చెక్కబడిన బంగరు కలశమును నీటితో నింపి యుంచెదరు. దానికి ముందు కొంత సలమును విడచి పెట్టెదరు.

ఉత్సవము పౌర్ణమి ముహూర్తమున కరగంట ముందు మహా చోహానువారు సౌంజ్ఞ చేయగా సోదర బృందము యొక్క సభ్యులందరు మైదానమునకు మధ్య భాగమున వేదికకు తరడిశను చేరి మూడు వరుసలలో నుండి వృతాకారముగ నిలబడుదురు. అందరను వలయ కేంద్రమువైపు చూచుచుందురు. వారిలో నూతన సభ్యు లందరు వెలుపలి వృతములోను పెద్ద అధికారులు లోపలి వృత్తములలో ముఖ్యమగు స్థానములయందు. వుందురు. వారు బౌద్ధమత గ్రంథములలోని కొన్ని శ్లోకములను పాలీ భాషలో చదివి ముగిసిన తరువాత నిశ్శబ్దముగ నుందురు. ఆపుడు వై తేయ ప్రభువు వృత్త కేంద్రమందు ప్రత్యక్షమగును. అధికారమునకు, FOIS చిహ్నామగు రాజదండమును ఆయన తమ కరములయందు ధరించి యుందురు.

అద్భుతమగు ఈ చిహ్నా మొకవిధముగ గ్రహ మండలేశ్వరుడు ప్రసరింపజేయు శక్తులకు భౌతిక కేంద్రముగ నున్నది ఆయన మన గోళచక్రముగుండా అనేక కోట్ల సంవత్సరముల క్రిందట మొదటిసారి జీవతరంగమును ప్రసరింపజేసినపుడు ఈ దండమును మంత్రించి చాలా శక్తివంతము జేసెను. ఈ దండమేశ్వ రుని శ్రద్ధ ఏకా గ్రమైనట్లు పార్థివ చిహ్నా మనియు, ఈశ్వ రుని దృష్టి యొక గ్రహము నుండి మరియొక గ్రహము నకు మారునపుడు, ఈ దండము కూడ దాని ననుస రించుననియు, అది యే గహమునందుండిన ఆ గ్రహము అప్పటి పరిణామమునకు ప్రధానరంగమై యుండు ననియు, మన గోళమును విడచి తరువాతి గోళమునకు అది పోయిన మన భూమి ఇప్పటివలెనుండక జడమై పోవునని మేము వింటిమి. ఈ దండ మెల్ల పుడు శంబళ ద్వీపమందు లోక ప్రభువువద్ద భద్రపరుపబడి యుండును. వైశాఖోత్సవమునకు మాత్రమే

అది బయటకు కద లును. అది “ఆరికేల్కమ్” అను లోహముతో చేయబడి దాదాపు రెండు అడుగుల పొడవు, రెండంగుళముల వ్యాసము గలిగి రూళ్ళకర్రవలె ను–డును. రెండు అగ్రములయందు ఒక్కొక్క పెద్ద వజ్రము బంతివలె చెక్కబడి యుండును. ఈ వజ్రపు బంతులకు సూత్రాకారము గల రెండు శిఖరములుండును. అగ్నిచే నావృత మైక దాని తేజోమండలము మిక్కిలి ప్రకాశవంతమై స్వచ్ఛమగు జ్యోతివలె చిత్రముగ నుండును. ఈ సంస్కారము నందు మైత్రేయ ప్రభువు దక్క మరియెవరును దానిని తాకరు. సిద్ధపురుషుల వలయ కేంద్రమందు మైత్రేయ ప్రభువు ప్రత్యక్ష మైనపుడు, ఆ సిద్ధపురుషులు, దీక్షితులు అందరును ఆయనకు సవినయముగ నమస్క రిని మరియొక శ్లోకమును చదివెదరు. ఆ తరువాత శ్లోకములనింకనూ చదువుచూ లోపలి రెండు వలయముల వారు ఎనిమిది భాగములుగా విడిపోయి, వెలుపలి వలయములో నొక శిలువవలె ఏర్పడుదురు. మె తేయుల వారు కేంద్రమందే యుందురు. ఆ తరువాత శిలువవలె నున్న వారందరు త్రిభుజాకారముగ నిలబడుదురు. మై తేయ ప్రభు గా ‘త్రిభుజా! గమందుందురు. ఆయన ఇపుడు వేదికి కు దగ్గరగా నుందురు. బంగరు కలశము నకు ముందున్న ఖాళీ స్థలమునందు ఆయన భక్తి పూర్వకముగ మంత్ర దండము నుంచును. ఆయన వెనుక వెలుపలి వలయములో నుండువారందరు వేదికాది ముఖులై నిలబడెదరు. ఆ తరువాత వీరందరు తలక్రిందులుగనున్న త్రిభుజమువలె ఏర్పడుదురు. ఈ యాకృితి చుట్టూ వుండెడు సర్పము మాత్రము లేకుండ మన దివ్యజ్ఞాన సమాజము యొక్క చిహ్నముకు పోలి యుండును. అటుపిమ్మట ఈ వ్యూహ మంతయు పంచ రోహణ తారాకారముగ ఏర్పడును. మైత్రేయులవారు వేదికకు చేరువగనున్న దక్షిణా గ్రమందే యుందురు, తక్కిన యున్నతాధికారులు లేక మహా చోహానులు, అయిదుచోట్ల అనగా రేఖలు ఒకదానినొకటి కలియు స్థలములయందు నిలబడుదురు.

ఆఖరు ఏడవ రూపమేర్పడినపుడు శ్లోక పఠన మాగిపోయి నిశ్శబ్దముగ నుందురు. తరువాత మై తేయ ప్రభువు తిరిగి దండమును చేతుల ధరించి దానిని తన శిరము పై కె. పాలీ భాషలో గంభీర స్వరముతో “అంతయు సిద్ధముగా నున్నది ప్రభూ దయచేయుడు” అని ఆహ్వానము చేయును. తరువాత దండమును యథా స్థానమున నుంచుదురు. సరిగా పౌర్ణమి సుముహూర్తమునకు భగవానుడు దక్షిణముగనున్న కొండలపై పరిభాగమున తేలుచు బ్రహ్మాండరూపమున గనిపింతురు. దివ్యసోదర బృందము లోని సభ్యులు కరములు జోడించి నమస్క రింతురు. వారి వెనుకనున్న యాత్రీకులందరు సాష్టాంగ మొనరించి యట్లేయుందురు. తక్కినవారు బుద్ధుడు తన భూలోక జీవితములో బడిపిల్ల వాడగు ఛాతునకు స్వయముగ నేర్పిన మూడు శ్లోకములను పఠింతురు. అపుడు జను లందరు లేచి ఆ ప్రభువును దర్శించుచుండగా వారి శ్రేయస్సు కొరకై సోదర బృందము మహామంగళ సూక్తములోని దివ్యవాక్యములను గానము చేయుదురు కొండల పై తేలుచు కనిపించెడు రూపము మిక్కిలి పెద్దదిగా యుండును. కాని ఆ ప్రభువు భూలోకమున ధరించిన శరీరాకృతినే పూర్తిగా బోలియుండును.

ఆయన పద్మా సీనుడై చేతులు జోడించి, బౌద్ధ సన్యాసులు ధరించెడురీతిని కాషాయాంబరములను ధరించి యుండును. దక్షిణహ సము మా తము కప్పబడక పైకి కనుపించు చుండును మానవ మనస్సు లూహింపగలిగిన దివ్య లక్షణములన్నింటితో కూడి శాంతము, శక్తి జ్ఞానము, ప్రేమ అన్నింటిని మేళ వించు వర్చస్సు గలిగియున్న ఆ దివ్యవదనము వర్ణింప సాధ్యముకాదు. ఆయన శరీరచ్ఛాయ స్వచ్ఛమగు పసుపు గలిసిన తెలుపని చెప్పవచ్చును. తీర్చిదిద్దిన ముఖము, విశాలము గంభీరము అయిన నుదురు, అరవింద దళములవలె విశాలములై ప్రకాశవంతములై ముదురు రంగుగల కలని నీలములవలె మెరయుచున్న కన్నులు, గరుడ సిక్కు వలె కొనతేరిన నాసిక, అరుణవరము గలిగిన పెదవులు గలిగిన ఆ దివ్య సౌందర్యమును కొంతవరకు మాత్రమే తెలుపగలము కాని ఆ సమ ఉజ్జీవము నెంత మాతము వర్ణింపలేము ఆయన జుట్టు భుజముల పైకి క తిరింపబడి మధ్యపాపటదీసి వెనుకకు దువ్వబడియుండును ఆయన నావరించియున్న దివ్యతేజోమండలమీ దృశ్యమంతటిలోను మిక్కిలి సుందరము, ముఖ్యమగు లక్షణము. బాగుగా పరిణామము నొందిన మనుజులందరి తేజోమండలములవలెనే అది కూడ ఒకే కేంద్రము గల ‘పెక్కు గోళముల వలెనుండును. ‘Man visible and invisible’ దృశ్యాదృశ్య మానవుడు అను గ్రంథములో ఇరువదియారవ పటంలో కనబరచిన ఆరత యొక్క తేజోమండలమువలె దీని యాకారము కూడ

నుండును. కాని రంగుల ఏర్పాటు విశిష్టమై యున్నది. ఆయన విగ్రహ మంతయు వెలుగుచే నావృతమై యున్నది. ఆ వెలుగు కండ్లు చీకట్లు క్రమ్ము "నంతటి ప్రకాశవంతముగ నున్నను స్ఫటిక మువలె స్వచ్ఛముగ నుండును. ఆ వెలుగుపై నొక్కక్షణమైనను దృష్టి నిలుపుటకు సాధ్యముకాదు. అయినను దానిలో నుండి ఆయన వదనమును వస్త్రముల వర్ణ నమును స్పష్టముగ జూడగలము. ఆ వెలుగునకు వెలుపల దివ్య మగు నీలవర్ణ ముగల వలయముండును. దాని తరు వాత వరుసగా కరగిన బంగారువర్ణం పసుపు పచ్చ, మనోహరమగు ఊదా, స్వచ్ఛమగు రజిత మువంటి తెలుపూ, కెంపువంటి ఎరుపు రంగులుగల గోళములు వ్యాపించి యుండును. ఆకాశమున జూచినపుడు బద్దెలవలె కనుపించు ఇవన్నియు నిజముగ గోళములే. ఈ గోళములకు బయట చెప్పిన రంగుల కిరణములన్నియు కలిసిపోయి మధ్యమధ్య ఆకుపచ్చ, ఊదారంగులు మెఱయుచుండ శరములవలె చొచ్చుకొనిపోవుచుండును.

అయినను అనంతమయిన ఆ తేజోరాశికి సమగ్ర మయిన వర్ణ ననీయలేము. మేము చేయగలిగినది పాఠ కుల కొకింత సూచనచేసి మిగిలినది వారి ఊహలు విడ చుటయే. ఉన్నత లోకమునకు సంబంధించిన సత్యము లను భూలోకములో, గ్రాహ్యమగునట్లు చెప్పుటకు ప్రయ త్నించుట కేవలము వ్యర్థము. మహా మంగళ సూక్త పఠనము పూర్తియైన తరు వాత మైత్రేయ ప్రభువు బంగరుకలశమును దీసికొని తన శిరసుపై కెత్తి కొన్ని నిముషములట్లుంచును. యాత్రికులందరు కూడ తమ పాత్రలనట్లే ఎత్తుదురు. ఆ ప్రభువు తిరిగి కలశమును వేదిక పై నుంచినతరువాత మరియొక శ్లోకము చదువబడును.

"ఆ ప్రభువు, జ్ఞానపూర్ణుడు, అష్టవిధ జ్ఞానంబు ను బొందినవాడు, పదునైదుపవి) తాభ్యాసములలోను కృతార్థుడైనవాడు, బుద్ధపదవిని చేరు యాత్రను విజయ ముగ సాధించినవాడు, త్రిలోక వేది, అసమానుడు, దేవత లకు మానవులకుకూడ గురువు ఆ పరమపూజ్యుడు, అతడే బుద్ధభగవానుడు."

ఈ శ్లోకము పూర్తియగుచుండ భగవానుడు ఆశీ ర్వాదపూర్వకముగ దక్షిణహస్తమును పై కెత్తును. అపుడనిర్వచనీయమగు ప్రేమహాసము ఆయన ముఖార విందమును ప్రకాశింపజేయును. పైనుండి దేవతలు పుష్పవర్షము కురిపింతురు. దివ్యసోదరబృందంవారు తిరిగి వంగి నమస్కరింతురు. యాత్రికులు సాష్టాంగ పడుదురు. ఆ ప్రభువు రూపము నెమ్మదిగా కాంతిలో కనపడక మాయమగును. యాతిక సమూహమంతయు ఆనందముతో స్తోత్ర పాఠములను చేయుదురు. సోదరబృందంలోని సభ్యులందరు వారి ప్రవేశ క్రమానుసరణముగ మైత్రేయ ప్రభువు యొద్దకు పోయి కలశంలోని తీర్థమును స్వీకరింతురు. యాత్రికులందరు వారి వారి పాత్రలలోని యుదకమును కొద్దిగా త్రాగి మిగిలిన తీర్థమును వారి చిత్రమగు తోలుబుడ్లలో నిండ్లకు తీసుకొనిపోవుదురు ఆ పవిత్రతీరమును గృహమునుండి దుష్టగణములను పారద్రోలుటకును, వ్యాధులను నివారణ చేయుటకును వినియోగింతురు. మహాసమూహము విడిపోయి యొకరి నొకరు అభినందించు కొనుచుందురు. వారు పాల్గొనిన అద్భుతమగు ఉత్సవం యొక్క మరపురాని స్మృతిని వారితో గూడ, దూరమున నున్న తమ గృహములకు గొనిపోయెదరు.

పరమ గురువులు – వారిని చేరు మార్గము అను గ్రంథంనుండి

# దివ్యజ్ఞాన సమాజ ఆదర్శములు



శ్రీ యం. కృష్ణమాచార్యులు

భగవంతుడు సర్వవ్యాప్తి. "సర్వం విష్ణు మయం జగత్". ఇందు గలడందు లేడని సందేహము వలదు. చక్రిసర్వోపగతుండెందెందు వెదకి చూచిన నందందే గలడు. "ఈశావాస్య మిదం సర్వం" ఇట్టి వాక్యము లెన్నియో ఉపనిషత్తులలో భగవద్గీతలో పురాణములలో చూతుము.

భూలోకపు పరమాణువులో నేగాక సూక్ష్మ లోకముల పరమాణువులన్ని టిలో శక్తి స్వరూపుడైన దేవుడు తన శక్తిని గూఢముగ ప్రవేశ పెట్టియున్నాడు. కావున చరాచర ప్రపంచమంతయు ఆయన యే, ఆయన రూపమే. విశ్వరూపమన నేమి ? విశ్వరూప

మెవరిది ? ఈ ప్రశ్నలకు సమాధానము తెలిసిన వాడే జ్ఞాని. "ఏకో దేవస్సర్వ భూతేషుగూఢః సర్వ వ్యాపీ సర్వభూతాంతరాత్మా" ఈ మాటలలోని ఆంతర్యము ను గ్రహించని వాడు బ్రహ్మనిష్ఠ లేని వాడు.

ఆత్మ యొక్క ఏకత్వమును తెలిసికొనజాలడు.

"బాహ్య ప్రపంచ మే సత్యము ఈ దేహమే నేను" అనుకొనుట అజ్ఞానము. కనపడు స్థూల ప్రపంచము కన్పించని సూక్ష్మ ప్రపంచపు బాహ్య రూపము. అటుల నే మానవుని స్థూలదేహము నిజమగు మానవుని బాహ్యరూపము. ఈ విషయము మనకు ఋజువగు టెట్లు?

కన్పించు ప్రతివస్తువు కొంత కాలమునకు శిథిలమై పోవుచున్నది. జీవ రాసుల శరీరము లన్నియు గతించు చున్నవి. వాని శరీరములలోని జీవము ఆ శరీరములను విడువగా, శరీరములు నాశనమగు చున్న వి. కొత్త శరీరములు పుటుచున్నవి. వానిలో మరల జీవము కన్పించుచున్నది. సృష్టి, స్థితి, లయము తిరిగి సృష్టి, స్థితి, లయము ఇట్టి చక్రము అసంఖ్యాకమగు మృత్ప్రా ణ ములు, తరుల తాగుల్మములు, జంతువులు, పక్షులు, మానవులు మున్నగు జీవజాలములలో సాగిపోవుచున్నది. శరీరము నకు చైతన్యము కల్గించుచున్న జీవము, శరీరములకి న్నా సూక్ష్మము. శరీరము లకు ఆధారమగు సది అని తోచుచున్నది.

మానవుడు తనను తాను పరిశీలించుకొనుటనలన కొన్ని సత్యములు పొడగనును. మనలో పైకి ఈ కండ్లకు కన్పించు శరీరము కాక, కోరికలు, ఆలోచనలు ఉన్న విగదా. మన కార్యమయ ప్రపంచముకన్న ఊహామయ ప్రపంచ మే విశాల మైనదని తోచుచున్నది. సూల ప్రపంచ కార్య కలాపములకు పునాది ఆలోచనా ప్రపంచములో నే ఉన్నదనుట స్పష్టము.' ఏ చిన్న పని చేయ వలసియున్నను దానిని గూర్చిన వివరములు ఆలోచించక వీలులేదు. ఇందులకు ఉదాహరణ మే అవసరము లేదు. ఎవరై నను ఈ సత్వమును తేలిక గా గమనించగలరు.

పైన చెప్పిన కోరికలు, ఆలోచనలు మున్నగునవి మానవుని సూక్ష్మశరీరములతో చవదలి సూక్ష్మలోకములతో పని చేయుట అని తోచుచున్నది. ఈ విషయములను వివరములు దివ్యజ్ఞాన సమాజ వాఙ్మయములో చూడవచ్చును. సూల సూక్ష్మ ప్రపంచమ ల లో జరుగు కార్యకలాపములన్నియు జీవరూపముల వలన నే సాధ్యమగుచున్నవి. రోజాపుష్పమను తలచుకొని మనము ఆ పుష్పమును పూకు లోకములో సృష్టింతుము. ఆ సూక్ష్మ రూపమునకు ప్రాణమున్నది. ప్రతి మానవుడును ఎన్నెన్ని యో రూపములను నిర్మించుచున్నాడు. జీవము రూపము ఒక దానిని విడిచి మరియొకటి ఉండుట లేదు.

అన్ని లోకములలోని జీవమంతయు పురుషుడు. రూపములన్నియు ప్రకృతి. ప్రకృతి పురుషుల కలయిక యే సూల సూక్ష్మలోకముల ఉనికి. అన్ని లోకము లలోని ప్రకృతి, పదార్థము సంకేతమనియు అన్ని క్షేత్రములను తెలిసికొను వాడు పురుషుడనియు తెలిసికొనవచ్చును.

పై చర్చవలన విశ్వమందలి ప్రతి అణువు నందును, ప్రతి రూపము నందును, అన్ని జీవ రాసు లందును దేవుడు న్నట్లు తేల చున్నది. జ్ఞానము యొక్క స్వరూపము ఏ విధముగ సున్నను, మానవుడు అజ్ఞానము చే నావరింపబడుటవలన అ త్యమ ను గమనించ లే: న్నాడు. "తాను వేరు, ఇతరులు వేరు అని తన సుఖమున కై ఇతరుల సుఖమునకు భంగము కలిగించుచున్నాడు. తనలోను మిగిలిన చరాచర ప్రపంచమందలి జీవ రాసులలోను ఉ న్న తత్వ మొక చేయని గ్రహింప లేకున్నాడు. స్థూల ప్రపంచములో ఏకత్వమును గ్రహింప లేదన్నాడు. నానాత్వ మే గోచరించు చున్నది. ఏది దారి ?

తాను వేరు, ఇతర మానవులు వేరు. కాని తన కష్టము వంటి దే ఇతుల కష్టము. తన సుఖము వంటి దే ఇతరుల సుఖము. అందరు సుఖముగనున్నప్పుడే నిజముగ తనకు సుఖము కలుగుట. ప్రపంచచరిత్రలో ఎన్ని పోరాటములు జరిగినవి? ఎన్ని కల్లోలములు, ఎన్ని తిరుగు బాటులో? ఇవియన్ని యు మానవులలో ఆయా వర్గములలోని సుఖదుఃఖములను వశపరచుకొనుటకు గాను చేసిన ప్రయత్నము లే. అందరము దేవుని సృష్టిలోని వారమే. అతడే జగత్తునకు తండ్రి కావున మానవులందరు సోదగులు. ఒకే తండ్రి పురుషుడు ఒకే తల్లి ప్రకృతి. సోదర భావము, అన్యోన్యము సానుభూతి. దీనిని అలవరచుకొనుటకు ప్రయత్నించిన యెడల మొదటి మెట్టు ఎక్కినట్లు.

సర్వవ్యాపియగు దేవుని అన్ని టిలోను చూచి, ఏకత్వాన భూతి పొందుటకు ఏకైక మార్గము పరమ ప్రేమ యే. అదియే సోదర భావము. సోదర భావమ' నుగూర్చి వ్యాఖ్యానము కొన్న యెడల విశ్వమునంతటిని పాలించు చున్న పరమధర్మము బోధపడును. జ్ఞానము కలుగును.

జీవజాలమంతటిలో నుజ్ఞాన సాధనమగు మనస్సు మానవునికే గలదు. జ్ఞానులు సృష్ట్యాది నుండి మానవులు మార్గమును సూచించు నే యున్నారు. మతములన్నియు మానవునికి వారి చూపుట కేర్పడిన వే. పూర్వ కల్పములలో తరించి జ్ఞానులైన వారు ఇతరులకు తరుణోపాయమును చెప్పుచున్నారు.

కొందరు బాహ్య ప్రపంచమును గమనించి ప్రకృతిలోని తత్వములను పరిశోధించి సూక్ష్మములను గ్రహించుచున్నారు. శాస్త్రీయ పరిశోధన **(Scientific Research)** వలన ఎన్ని యో నూత నాంశములు ముఖ్యముగ 18, 19, 20 శతాబములలో మేథావులు కనుగొబిరి. ఏ మాత్రము పరిమాణము (**Rest Mass**) గూడ లేని, ప్రకాశమానమగు శక్తి (**Radiant energy**) గల ఫోటాన్ (**Photon**) అనబడు సూక్ష్మకణములు (**Particle**) మనము పరమా ణువు అని చెప్పుకొను దానిలో కొన్ని కోట సంఖ్యలు గా నున్న వని కనుగొనబడినది ఇట్లు శాస్త్ర చర్చ సాగిపోగా ముందుముందు రుక్మలోక వ్యవహారమునకు శాస్త్రీయమగు ఋజువులు దొరకగలవనుటలో సందేహము లేదు. తెలియని విషయములు అనతములుగ నున్నవి. స్థూలము లో ప్రాణము లేక జీవము సూక్ష్మమగుచున్నది. పై సూక్ష్మజీవము అనునదియు స్థూలమే అంతకంటే సూక్ష్మముగ దాని జీవమున్నది. ఇట్లు సూక్ష్మాతి సూక్ష్మముగ పోవుచునే యుండవచ్చును. భూ రాది సప్తలోకముల అర్థమిదియే. మానవులు వారి వారి అభిరుచులనుబట్టి శాస్త్రప శోధన చేసి, సత్యమును కనుగొన ప్రయత్నింతురు. పూర్వము ఋషులు యోగ సాధనచే ప్రజ్ఞను సూక్ష్మలోకములలో వ్యవహరింపజేసి అనేక రహస్యములను గ్రహించిరి. తపస్సు వలన సత్యమును గ్రహించిరి.

శాస్త్రములను, తత్త్వములను, మతములను పరిశోధించి సత్యాన్వేషణ చేయవలసి యున్నది. మానవుడు తనకుగల సర్వశక్తులను ధారబోసిన గాని జ్ఞానసంపద దొరదు. ఇంద్రియ శిక్షణ చే శాస్త్రమును, మానసిక కృషి చే తత్త్వము **(Philosophy)**ను, ఆత్మశక్తి చే భగవర్సా త్కారమనదగు, సర్వమతముల గమ్యమైన ఏక త్యానుభూతిని పొందవలసియున్నది. కావున జ్ఞానసాధన తప్పదు. ఇది యే జ్ఞానసంపద. పరమార్థము.

మానవుడు ఎల్లప్పుడును ఏదో పని చేయచు నేయుండును. రెప్పపాటుక్షణముగూడ పని చేయక ఉండడు. పనిని దక్షతతో చేయవలెను. ఇది సూలలోకముల పని మాత్రమే కాదు. కావున లోకములు, లోకములలో పనిచేయుటకు తనకు గల శరీరములు. వీనిని గూర్చి ప్రత్యక్ష మగు అనుభవ పూర్వకమైన జ్ఞానము మానవునికి అవసరము. ఈ కృషి చేసి చెప్పదగినంత ఫలితము పొందనిది మానవుడు తన పనిని పూర్తిగా సాధించ లేడు.

పై చర్చనుబట్టి –

1. మానవులలో భ్రాతృభావము నంకురింప జేయుట.

2. ధర్మ మార్గములను, తత్త్వదర్శనములను, శాస్త్రములను పోల్చి వాటి సత్యములను గ్రహించుట.

3. గూఢముగనున్న ప్రకృతి తత్వములను, మనుజునిలో లీనమైయుండు శక్తి విశేష ములను గని పెట్టుట అను దివ్యజ్ఞాన సమాజ అదర్శములు మానవ కల్యాణమునకును, సత్యాన్వేషణమునకును, పరమ పురుషములను సాధించుటకును ప్రపంచము నకు ఎంతయో అవసరము.

మానవులు మేల్కొని అన్యోన్యముతో మెలుగుదురు గాక ! భక్తి జ్ఞాన వైరా గ్యములను సాధించి మెలుగుదురుగాక! వీనికి దివ్యజ్ఞాన సమాజాదర్శములు అంధకారములో వెలుగు చూపు దివ్య జ్యోతులు.

> Life has a message to give and this message can be received only within ourselves.
>
> \- N. Sri Ram

# దివ్యజ్ఞాన సమాజ సభ్యులు, దివ్య జ్ఞానులు
# MEMBERS OF THEOSOPHICAL SOCIETY AND THEOSOPHISTS



**K.V.L. Kantha Rao, Hyd.**
**Former Fedn. Secretary,**
**Rayalaseema Theo. Fedn.**

సభ్యులు

దివ్యజ్ఞాన సమాజంలో సభ్యునిగా చేరడానికి మన వివరాలతో దరఖాస్తును నింపుతున్నప్పుడు సమాజ స్థాపన యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను ఈ విధంగా గమనించి ఉంటాము:

జాతి, మత, లింగ, కుల, వర్ణ వివక్షత లేని విశ్వమానవ సౌభ్రాత్ర అణుకేంద్ర నిర్మాణము.
సర్వమత సామరస్య, తత్వ, విజ్ఞానశాస్త్ర పఠనమును ప్రోత్సహించుట.
అవ్యక్తములగు ప్రకృతి ధర్మములను, అంతర్గతములగు మానవశక్తులను పరిశోధించుట.

సమాజ స్థాపన యొక్క తొలి రోజులలో ఈ ఉద్దేశ్యాలను ఒకటికి నాలుగు సార్లు చదివి, భావాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని, అన్ని విధాలా ఆలోచించి, ఎవరి బలవంతము లేకుండా, పూర్తి స్వేచ్ఛతో, ఇష్టంగా ఉంటేనే సంతకం చేసేవారట. ఒకసారి సంతకం చేసిన తరువాత 'ఈ ఉద్దేశ్యాలను తమ జీవితంలో ఎక్కడ ఆచరించ లేకపోతేమో' అనే భయంతో ఆ సమయంలో చేయి వణికేదట. ఆ రోజులలో ప్రతిజ్ఞకు ఉండే విలువ అది. సభ్యునిగా చేరిన తరువాత ఉత్తర ప్రత్యుత్తరాలలో తమ పేరు చివర **FTS** అని వ్రాసుకునే వారట (ఈ రోజులలో వాడుతున్న **Degree / P.G./ Ph.D** మాదిరిగా). దీనిని పూర్తిగా చదివితే **Fellow of Theosophical Society** అన్నమాట. దీని భావము 'దివ్యజ్ఞాన సమాజ గౌరవ సభ్యుడు'. అటువంటి గౌరవానికి భంగం రాకుండా చేసే ప్రతిజ్ఞ ఇది. ఈ ప్రతిజ్ఞ ఒక ఆధ్యాత్మిక బంధం.

హిందూ సాంప్రదాయంలో వివాహ సమయంలో అధ్వర్యుడు కన్యాదాత చేత "ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ ... నాతి చరితవ్య "[ఈరోజు వరకు నా కూతురిగా వున్న ఈమె నేటినుండి నీకు అర్ధాంగి కాబోతోంది. ఈ రోజు నుండి ధర్మకార్యాలు ఆచరించటం లోను, ధన సంబంధిత విషయాలలోనూ, కోరికలు తీర్చుకొనుటలోను మీరిరువురు అన్యోన్యంగా వుండాలి] అని వరుడికి చెప్పించినప్పుడు, "ధర్మేచ, అర్థేచ, కామేచ ... నాతిచరామి [ధర్మమునందు గాని, సంపదల విషయములందు గాని, శారీరక సుఖ విషయములందు గాని ఆమెను విడిచి నడువను] అని వరుని చేత ప్రమాణం చేయిస్తాడు (ఇది వధువుకు కూడా వర్తిస్తుంది). ఇదేవిధంగా ఇతర మత సాంప్రదాయాలలో కూడా సంబంధించిన ప్రతిజ్ఞలు ఉంటాయి. ఈ ప్రతిజ్ఞ ఒక వైవాహిక బంధం.

ఇదే విధంగా ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో కూడా ప్రతిజ్ఞలు (**contracts on terms and conditions**) చేయవలసిన సందర్భాలు ఉండవచ్చు. ఆ ప్రతిజ్ఞలకు కూడా భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత మనదే. ఈ ప్రతిజ్ఞలతో కూడుకున్నవి ఉద్యోగ బంధం, వ్యాపార బంధం, వ్యవహార బంధం మొదలైనవి. ఈ చిన్నపాటి ప్రతిజ్ఞలను పాటించకపోతే వాటి కర్మ ఫలితాలు తక్కువ స్థాయిలో ఉండవచ్చు. ఆధ్యాత్మిక జీవనానికి (జీవితమంతా అధ్యాత్మికమే) సంబంధించిన ప్రతిజ్ఞలను పాటించనప్పుడు జన్మ జన్మలకు కర్మ ఫలితాలను చాలా ఎక్కువ స్థాయిలో అనుభవించాలి కదా!

ఈ సందర్భంలో ప్రతి సభ్యుడు తనకు తానుగా ప్రశ్నించు కొనవలసిన వాటిలో కొన్నింటిని చూద్దాం:

- సభ్యత్వం స్వీకరించిన సమయంలో దివ్యజ్ఞాన సమాజ ఉద్దేశ్యాలను తెలుసుకున్న తరవాతనే, స్వేచ్ఛగా చేరేనా, లేక ఇతరుల బలవంతం లేదా ప్రభావం ఉందా ?
- అలా కాకుంటే, సమాజములో చేరిన తర్వాతైనా ఆ ఉద్దేశ్యాలను పూర్తిగా అర్థం చేసుకున్నానా ? లేదా ఇంకా ఆ ప్రయత్నం లోనే ఉన్నానా ?
- ఆ ఉద్దేశ్యాలను అర్థం చేసుకుంటే వాటిని త్రికరణ శుద్ధిగా ఆచరిస్తున్నానా? లేదా అర్థం చేసుకున్నట్లు భావిస్తున్నానా?

- దివ్యజ్ఞాన సమాజ సభ్యుడిగా కొనసాగడానికి ఈ సమాజ సూత్రాలపై ఉన్న ఇష్టమా, లేదా కొంతవరకైనా ఇతర ప్రాపంచిక అవసరాల కోసమా, లాభాపేక్ష కోసమా?
- సభ్యునిగా ప్రతి సమావేశానికి హాజరవుతున్నానా ?, ఆరోగ్య రీత్యా, ఉద్యోగరీత్యా, ఆర్థిక స్తోమత మొదలైన కారణాలు తప్ప అంతగా ప్రాముఖ్యత లేని ఇతర కారణాల సాకుతో దూరంగా ఉంటున్నానా?
- ఈ సంస్థలో చేరినప్పటి కంటే నా ఉత్సాహం, ఇష్టం తగ్గుముఖం పడుతున్నాయా ? అదే నిజమైతే కారణాలేమిటి ?
- ఇతర ఆధ్యాత్మిక సంస్థలపై ద ృష్టి మళ్ళిందా ?
- సభ్యునిగా ఉంటూ, సభ్యత్వ రుసుమును ప్రతి సంవత్సరము నాకు నేనుగా చెల్లిస్తున్నానా ?
- నేను సభ్యుడుగా ఉన్న శాఖలో (**Lodge**), సమాఖ్యలో (**Federation**), జాతీయ (**National Section**), అంతర్జాతీయ (**International H.Q**) సమావేశాలలో చురుకుగా పాల్గొంటున్నానా?
- దివ్యజ్ఞాన సమాజానికి, బాహ్య సమాజానికి నా వంతు సేవ, సహాయం చేయగలుగుతున్నానా ?
- ఈ సంస్థలో కార్యకలాపాలు సాగించే అధికారులకు నా వంతు సహాయ, సహకారాలను త్రికరణశుద్ధిగా అందించ గలుగు తున్నానా? మొదలైనవి ...

## దివ్య జ్ఞానులు

పై ప్రశ్నలకు జవాబులు ఏవిధంగా ఉండాలో సభ్యులందరికీ తెలుసు.

దివ్య జ్ఞాన సమాజంలో సభ్యులుగా కొనసాగుతూ, దివ్య జ్ఞానులుగా జీవిస్తున్న వారు చాలామంది ఉంటారు. ఈ సమాజంలో సభ్యులు కాకపోయినా, మరే ఇతర సమాజాలలో కానీ, సంస్థలలో కానీ ఉన్నవారు, లేదా ఏ సంస్థకి చెందని వారు కూడా దివ్యజ్ఞానులుగా జీవిస్తున్న వారు చాలామంది ఉండవచ్చు. దివ్యజ్ఞాన సమాజంలో సభ్యులుగా ఉంటూ, దివ్యజ్ఞానులు గా జీవించదలచినవారు సాధారణంగా వారి జీవితాలను ఈ విధంగా చక్కదిద్దు కుంటారు:

- దివ్యజ్ఞాన ప్రాథమిక సూత్రాలను అధ్యయనం చేస్తారు.
- అధ్యయనం, ధ్యానం, సేవలను ఒక నిర్దిష్ట పద్ధతిలో అమలు చేస్తారు.
- ఈ సంస్థ అందించిన వాంగ్మయాన్ని జీవితంలో ఒక భాగంగా పఠనం చేస్తారుబీ దానిలో భాగంగానే మూడు రత్నాలుగా **At The Feet of Master - J.K** పరమ గురువుల చరణ సన్నిధి, **The Voice of The Silence - HPB =** మౌన వాణి, **Light on The Path - Mabel Collins =** మోక్షమార్గ ప్రదీపిక).
- వారు అధ్యయనం చేసిన విషయాలను నూతన సభ్యులకు శక్తి వంచన లేకుండా వారి స్థాయికి తగినట్లుగా వివరిస్తారు.
- దివ్య జ్ఞానం అంటే ఒక తత్వం కాదు, అది ఒక జీవన విధానం' అని పూర్తిగా విశ్వసిస్తారు (**Theosophy is not a philosophy, it is a way of life**) ఆ విశ్వాసంతో జీవిత విలువలను సంపూర్ణంగా ఆచరించడానికి ప్రయత్నిస్తూ, ఎదురవుతున్న సమస్యలను, కష్ట, నష్టాలను చిరునవ్వుతో స్వీకరిస్తారు.
- అమిత ఆనందం కలిగినా, అమిత దుఃఖం కలిగినా రెండింటిని సమతుల్యతతో స్థితప్రజ్ఞులు వలె జీవించడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తారు.

- విశ్వము యొక్క సృష్టి (**Cosmogenesis**), మానవజాతి ఆవిర్భావము (**Anthropogenesis**) ఒక దివ్యమైన పరిణామ ప్రకారం జరుగుతున్నాయనీ, ఆ క్రమంలో మానవుడిగా తన పాత్ర కూడా చాలా ముఖ్యమైనదనీ, సప్త చైతన్య (సప్తపర్ణి = **Septenary**) స్థాయిలలో వికాసము పొందుతున్నదనీ, తమ ప్రవర్తన ద్వారా ప్రపంచానికి ధైర్యంగా తెలియజేస్తుంటారు.
- కర్మ, పునర్జన్మ గురించి సరైన అవగాహనతో, వాటిని మంచి స్నేహితుల వలె ఉపకరణాలుగా భావించి తమ జీవితాలను చక్కదిద్దుకుంటూ, ఇతరులకు సహాయకారులుగా ఉంటారు. (అవగాహనా రాహిత్యం వలన కొందరు కర్మను మెడపై వ్రేలాడే కత్తితో పోల్చుతూ, కర్మలను ఆచరించడానికి జంకుతూ ఉంటారు. కర్మ ఫలితాన్ని ఎవరూ తప్పించ లేకపోయినా, కర్మ పనిచేసే విధానం తెలిసినవారికి కర్మ ఫలితం తీవ్రత తక్కువగానూ, ఆనందదాయకం గానూ, సందర్భోచితంగా హాస్యాస్పదంగాను అనిపిస్తుంది. ఉ. కృష్ణ భగవానుని పై శమంతకమణిని అపహరించిన ఆరోపణ, యేసు క్రీస్తుకు శిలువ, **Giordano Bruno** సజీవ దేహాన్ని అగ్నికి ఆహుతి చేసి విధించిన మరణశిక్ష,
- ఇంకా ఎన్నెన్నో (**Secret Doctrine, Isis Unveiled** వంటి ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలను అందించిన మహా జ్ఞాని **HPB** తనకు జరగబోయేది ముందుగా ఊహించినప్పటికీ రెండవసారి వివాహము, విడాకులు తప్పించుకొనలేక పోయే దృష్టాంతాన్ని ఈ సందర్భంగా ఉదహరించవచ్చు. **– Old Diary Leaves, Vol. I - HSO)].**
- తన జీవితమంతా 'ఆత్మ స్తుతికి కాకుండా, మానవాళి పరిపూర్ణత కోసమే' (**not for self-glorification but for perfection of humanity**) అనే ముఖ్య ఉద్దేశ్యంతో జీవిస్తారు.
- రాబోయే మూల జాతికి వారందరూ మార్గదర్శకులుగా తమను తాము మలచు కొని వసుదైక కుటుంబ సభ్యులుగా ఉండే ప్రయత్నం సర్వదా చేస్తుంటారు.

## తక్షణ కర్తవ్యం

- మహాత్ములు వారి లేఖల ద్వారా మనకు తెలియచేసిన సూచనలను, ఆదేశాలను, మార్గదర్శకాలను అనుసరిద్దాం.
- దివ్యజ్ఞాన సమాజం ముద్రించిన పుస్తకాలను సభ్యులుగా అధ్యయనం చేద్దాం, సమాచారాన్ని సేకరిద్దాం. అంతే కాకుండా వాటిని ఆచరించడానికి కూడా ప్రయత్నిద్దాం.
- సమాజ సాహిత్యాన్ని అర్థం చేసుకుని, ఇతరులకు వివరించే సామర్థ్యం మనలో ఉంటే, ఆ సామర్థ్యం లేని వారి కంటే మన ప్రవర్తన వ్యక్తిగత స్థాయిలోను, శాఖా స్థాయిలోను ఎక్కువ మెరుగుగా ఉండేటట్లు ప్రయత్నిద్దాం. కానీ, ఈ సామర్థ్యం లేని వారి ప్రవర్తనలో లోపం ఉందని దీని భావం కాదు.
- మన ఉపన్యాసం మౌఖికంగా మరింత ప్రభావవంతంగా ఉండవచ్చు, ప్రశంశలకు అర్హమైనదిగా ఉండవచ్చు, కానీ ఉపన్యాసకులైన మనమే ఆచరణలో పెట్టకపోతే పరివర్తన కోసం ప్రయత్నిస్తున్న సభ్యులకు దానివలన ఉపయోగం ఉండదు. ఈ విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుందాం.
- రూపం కంటే ఆత్మ తత్వమే ముఖ్యమని ఈ సంస్థ బోధిస్తున్నప్పటికీ, సమాజంలో అనాది కాలంగా ఏర్పడిన ఆచారాల ఒత్తిడి కారణంగా సభ్యులుగా ఉన్న మనలో చాలా మంది మతపరమైన పద్ధతులను పూర్తిగా వదిలివేయడం చాలా కష్టమని భావిస్తున్నారు. రూపం ద్వారా కూడా ఆత్మ తత్వం తెలిసికొనే ప్రయత్నం చేయడం ముఖ్యమని భావిద్దాం. రూపం అవసరం లేదనే స్థాయిని చేరుకున్నప్పుడు జీవన విధానం మరోలా ఉండవచ్చని గ్రహిద్దాం.

- సభ్యులు ఏ తెగకు, రాజకీయ, సాంస్కృతిక, మరే ఇతర పరిగణనలతో సంబంధం లేకుండా పరిశుద్ధమైన మనస్సుతో సర్వమత సామరస్యాన్ని పెంపొందించుకోవాలి. ఈ కారణం చేతనే దివ్య జ్ఞానులుగా జీవించాలనుకునే వారికి నిజమైన పరీక్షలు ఎదురవుతుంటాయి. పరమపద సత్యం నుండి గుబాళించే నిజమైన సువాసనను ఆఘ్రాణించడానికి అవరోధంగా మనలో ఉన్న భయాన్ని ఈ ఆదర్శాల ద్వారా గమనిద్దాం.

- బాహ్య సమాజం సభ్యులని ఎక్కడ నాస్తికులుగా ముద్ర వేస్తుందో అనే భయం వెంటాడుతూ ఉంటుంది. అలా భయపడవలసిన అవసరం మనకు ఏమాత్రం లేదు. **HPB** గారు రహస్య గ్రంథములో వివరించినట్లు మానవులలోనే కాకుండా జంతు, వృక్ష, ఖనిజాలలో సైతం చైతన్యము ఉంటుందని సంపూర్ణంగా విశ్వసించే మన సభ్యులు ఎప్పటికీ నాస్తికులు కారు, అటువంటి భయం హాస్యాస్పదం (నాస్తికులు అయినంత మాత్రాన సంఘ వ్యతిరేకులని భావం కాదు, అది వారి జీవన విధానం కావచ్చు. విగ్రహారాధన చేయని వారిని నాస్తికులుగా నిర్వచిస్తే దివ్యజ్ఞాన సమాజ సభ్యులందరూ నాస్తికులే అని **HPB** గారు వివరించారు).

- పునర్జన్మల సంఖ్యను తగ్గించడానికి, మానవ జన్మలనుండి విముక్తి చెంది, మానవాతీత స్థాయిని చేరుకోవడానికి ప్రస్తుత పరిణామ ప్రక్రియకు విజ్ఞానముతో కూడిన సహకారాన్ని (**intelligent cooperation**) అందిస్తూ జీవించడానికి కొద్దిపాటి ప్రమాద భరితమైన ధైర్యం అవసరం. లేకుంటే సాధారణ జీవన గమనంలో ఆధ్యాత్మిక శిఖరాగ్రం చేరుకోవడానికి ఎన్నో జన్మలు ఓపికగా వేచి ఉండవలసి వస్తుంది. ఈ సందర్భంలో ధైర్యం, ప్రమాదం అంటే **Jesus Christ, Giordano Bruno** వంటి మహాశయులు అనుభవించిన బాధలకు కారణమైనవిగా పరిగణింప బడినవి కావు (ఏది ఏమైనా కారణజన్ముల జీవితాలు విశిష్టంగా ఉంటాయి). ప్రస్తుత యుగంలో మనకు మధ్యే మార్గమే (**Middle Path**) శరణ్యము. అనగా తామరాకుపై నీటి బొట్టు మాదిరిగా జీవిస్తూ దివ్య జ్ఞానులుగా కొనసాగుదాం.

- అనేక మత విశ్వాసాలలో చాలా గ్రుడ్డి నమ్మకాలు ఉన్నాయి. అదే సమయంలో ఈ మతాలు ప్రతిపాదించిన చాలా ఆధ్యాత్మిక సత్యాలు కూడా ఉన్నాయి. ఒక నిర్దిష్ట మైన జాతికో, మతానికో కాకుండా, మొత్తం మానవాళికి ఉపయోగపడే వాటిని సంకలనం చేసి, ఉపయోగపడని వాటిని విస్మరించడం మేలు. దివ్య జ్ఞాన సమాజం తన 'భావనా స్వేచ్ఛ' ద్వారా ఇటువంటి కార్యకలాపాలకు తగిన వేదికను అందిస్తోంది. దీనిని సమర్థవంతంగా ఉపయోగించడం మన బాధ్యత.

- మనలోని నిజమైన 'నేను' (స్వార్థ చింతనతో కూడిన ప్రవర్తన) అనేక కార్యకలాపాలలో వెల్లడవుతుంటుంది, ముఖ్యంగా మనం సామాజిక కార్యక్రమాల సందర్భంగా విందులలో, దివ్యజ్ఞాన సమాజం యొక్క అన్ని స్థాయిలలో జరిగే ఎన్నికలలో పాల్గొనేటప్పుడు బహిర్గతం అవుతుంది. ఇటువంటి సందర్భాలు మన ఆత్మ పరిశీలనకు, అభ్యున్నతికి ఉపయోగపడే పరీక్షలుగా ఉంటాయి. వాటిలో ఉత్తీర్ణులు అవుదామా !

- దివ్యజ్ఞాన సమాజం ఏ స్థాయిలలో సమావేశాలు నిర్వహించినా మత, ప్రాంత, కుల, లింగ, వర్ణ, భాషలకు అతీతంగాఅనేక మంది సభ్యులతో కలిసి ఉండటం ఎంత బాగుంటుంది! ఎంత ఆహ్లాదంగా ఉంటుంది! సర్వమత ప్రార్థన సమయంలో తనువు పులకించని సభ్యుడు ఉంటాడా! అతడే కదా దివ్యజ్ఞాని. దివ్యజ్ఞాన సమాజంలో సభ్యుడిగాను, దివ్యజ్ఞాని గాను కూడా ఉండడం మన అదృష్టం, కర్మ ఫలం, పూర్వ జన్మ సుకృతం కూడా.

❋ ❋ ❋ ❋ శాంతి – శాంతి– శాంతి ❋ ❋ ❋ ❋

# సౌభ్రాతృత్వ అనుభూతి



భగవంతుడు (ఏకమ్) అద్వితియమ్ "బహుశ్యాం" అంతటా వ్యాపించిన పరమాత్మ చైతన్య రూపుడై ఇచ్ఛ జ్ఞాన, క్రియాలుగా ఈవిశ్వం ఆవిర్భవించి అనేకస్థాయిలలో విస్తరించి ఉన్నాడు. మన స్థాయిలో సత్‌సంకల్పాలు, కలిగి, అవికార్యరూపం దాల్చితే కార్య క్రమం జరుగుతుంది. మన చుట్టు ఉన్నపరిసరాలు, మనకు ఇతరులతో కలిగేసంబంధాలు, మన పుర్వజన్మ సుకృతం వలన మంచివ్యక్తులతో మంచి వాతవరణంలో జన్మిస్థాయని కర్మసిద్ధాంతం చెపుతోంది. అలాగే మన దివ్యజాన సమాజం, దివ్యజాన సభ్యులతో సంపర్కం కూడా పూర్వజన్మ సుకృతమే నేను 1983 సం॥లో సభ్యురలిగా చేరాను.దాదాపు 40॥సం॥వత్సరములఅనుబంధం ఈ గడిచిన కాలంలో సమాజ సభ్యులతో, సమాజంలో అనేక అనుభవాలు పొందాను.

మానాన్నగారు. క్రీ॥శే॥ ఇంగువశీతాపతి గారు దివ్యజాన సమాజమనకు అనేక సేవలు చేసిన పుణ్యమూర్తి వారిని అడయారుకు రాదాబర్నియరుగారు పిలిపించారు. అడయరులో 5॥సం॥లు అనేక రంగాలలో పని చేసారు. తరువాత నాన్న గారిని 'వైజాగ్' వెళ్ళి అక్కడ దివ్యజాన సమాజమువారిస్కూలులో కరస్పాడెంట్‌గా చెయ్యమని పంపారు. నాన్నగారు రాయలసీమ సభ్యులైనప్పటికీ తెలుగు ఫెడరేషన్‌కి ఎక్కువ సేవ చేశారు. నాన్నగారు నిజాయితీకి నిదర్శనం. చివరివరకూ 'వైజాగ్' మెసానిక్' టెంపుల్ గురించి పరితపించారు. సీతాపతిగారి మేనల్లుడు అల్లుడైన జె. ఆదినారాయణ మూర్తి గార్ని, నన్ను సభ్యులుగా చేర్చారు. సికింద్రాబాదు లాడ్జికి క్రమంతప్పకుండా వెళ్ళేవాళ్లము. పెద్దవారి ఆశీర్వచనం ఉంటుందనడాని ఒక నిదర్శనం ఒక సారి నేను మూర్తి గారు అడయారు వెళ్ళము. వెళ్ళినప్పుడు సికింద్రాబాదు లాడ్జిలో కొత్త 'బాడీ' ని ఎన్నుకున్నారు. మేము అక్కడ లేనెలేము. అడయరు నుంచి ఇంటికి వచ్చేసరికి, నాకు కబురు చేశారు. మీరు లాడ్జి ప్రేసుడేంటుగా ఎన్నుకోబడ్డరు. నాకు అంత కొత్త ఏమి తెలియదు. ఇదంత ఏమిటి నేను ఏమి చెయ్యలేను అన్నాను. వీరేశలింగంగారు సీనియర్ సభ్యులు, నాన్నగారి మీద భక్తిశ్రద్ధలు తెలిపి నన్ను లాడ్జి ప్రెసిడెంటుగా ఎన్నుకున్నారు. తరువాత సెక్రటరీ, లైబ్రరీయన్ అన్నీ చేశాను. మూర్తిగారు చాలా శ్రద్ధగా లాడ్జి కార్యక్రమాలు చేసేవారు.

తరువాత లాడ్జి నుండి ఫెడరేషన్‌కి ఎన్నుకున్నారు. మూర్తి గారు రాయలసీమ ఫెడరేషనఎ సెక్రటరీ 4 1/2 సం॥లు చేశారు. ఇలా జరుగుతున్న సమయంలో, పాణ్యం రామానాధ శాస్త్రి గారు అధ్యయన శిబిరం 4 రోజులు, పాణ్యంలో నిర్వహించారు. ఆచంట సూర్యనారాయణమూర్తి గారు, ఎన్.సి. రామానుజాచారిగారు, భోపాళం సుబ్బారావుగారు మహామహులు ఉపన్యాసాలు ఇచ్చారు. పాణ్యం వెళ్ళేముందు నా ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలతో వెళ్ళిన అక్కడ మంచి వాతావరణంలో ప్రభావితుల మైనాము. తిరిగివచ్చేటప్పుడు ఆనందంగా, ఆరోగ్యంగా తిరిగి వచ్చాము. ఇది నా వ్యక్తిగత అనుభవం కుటుంబ బాధ్యతలు అన్నీ ముగించుకుని, ఎక్కువ సమయం సమాజ కార్యక్రమాలలోనే గడిపేవారం. క్రమంగా ఇంటి వ్యామోహం తగ్గి, లాడ్జి కార్యక్రమాలకి ఎక్కడికైనా వెళ్తామని అనుకునే పరిస్థితిలో, భగవంతుడు, మాస్టర్సు వారణాసి అవకాశం వచ్చింది.

వారణాసిని, భారతసమాజపూజ, ఇ.ఎస్.కి అధ్యయనం వంటి సేవలు చాలా వాటిల్లో పాల్గొనే వాళ్ళం ఇదంతా సమాజ సభ్యులు మధ్యలో చాలా నేర్చుకున్నాము. ముందు సికింద్రాబాదు లాడ్జి తల్లిలాగా ఎన్నో నేర్పింది. రెండవది హైదరాబాదు లాడ్జిలో సహృదయులు, పెద్ద పెద్ద వారి సంపర్కంతో మేము ఎన్నో విషయాలు నేర్చుకున్నాము. వారణాసిలో తెలుగు ఫెడరేషన్ వారు జరిపిన స్టడీ క్యాంపుకి ఇతోధికసహాయం చేశాము. భవాలి క్యాంపులో రామ చంద్రరావు గారు, సుబ్రమ్మణ్యంగారు మా యెడల చూపిన అభిమానం, జీవితాంతం మరువలేని సౌభ్రాతృత్వం, ఒక కుటుంబ సభ్యులుగా అందరూ కలిసిమెలిసి ఎంతో ఆనందానుభూతి పంచుకున్నాం సౌభ్రాతృత్వం ఒక అనుభూతి, అమరమైనది.

జె. సత్యవతి

# దివ్యజ్ఞాన సమాజంలో నా ప్రస్థానము

(బండారు భాగ్యలక్ష్మి, నర్సాపురం ) 9963893525

జ్ఞాన మార్గంలో నడిపించటానికి నాకు ఒక గురుజీ కావాలని చాలా అన్వేషణ చేసాను కానీ నా మనస్సుకి నచ్చిన గురువు భౌతికంగా ఎక్కడా కనుపించలేదు ఎంతో మంది బాబాలను సందర్శించినా మనస్సు వారిని గురువుగా అంగీకరించలేకపోయింది .

2003, డిశంబరులో అడయారులో జరిగే అంతర్జాతీయ సమావేశములకు సోదరులు శ్రీ ఎస్. రామ చంద్రరావు గారు (తెలుగు దివ్యజ్ఞాన సమాఖ్య అధ్యక్షులు) మమల్ని రమ్మని ప్రోత్సహించినారు

అప్పుడు మాకు ఎన్నో ఇబ్బందికర పరిస్తితులు ఎదురైనాయి, కానీ మేము ఆ పరిస్తితులను ధైర్యంగా ఎదుర్కొని అడయారు ప్రయాణమై మొదటి సారిగా అడయార్ లో అడుగు పెట్టినపుడు ఆ పరి సరాలు నన్ను ఎంతో ఉత్తేజ పరిచినాయి ప్రాంతమంతా ఎప్పుడో తిరిగినట్టు అనుభూతికి లోనైనాను. అక్కడ ఉన్నన్ని రోజులు ఎంతో ఆనందంగా గడిపాము. అడయార్ యొక్క ప్రాశస్త్యము గురించి సోదరులు కె.ఎస్. రామచంద్రరావు గారు ఎంతో వివరంగా తెలియ పరిచినారు దివ్యజ్ఞాన పుస్తకములను నాచే కొనిపించి పరిచయం చేసారు సో. రామచంద్ర రావు గారి ప్రోద్భలంతో ఆ ప్రస్తకాలను కొన్నిటిని అధ్యయనం చేసాను. మరలా ఒక గృహిణిగా భాద్యతల అడయారుకి వెళ్ళలేక పోయాను నా మనస్సు మటుకు అడయారుకు ప్రతీ సంవత్సరము వెళ్ళాలనే సంకల్పము అట్లాగే ఉండిపోయింది

పరమ గురువుల కృపతో నా సంకల్పము నెరవేరింది. 2011 లో అంతర్జాతీయ సమావేశములకు మరల అడయార్ లో అడుగు పెట్టాము ఎన్నో రోజులకు తల్లి-బిడ్డలు ఆనందానుభూతి పొందాను అప్పటి నుండి క్రమం తప్పకుండా 2018 వరకు వెళ్తూనే ఉన్నాము అడయార్‌లో బుద్ధుని గుడి వద్ద, మర్రి వృక్షము క్రింద, జి. కృష్ణ మూర్తి గారి ధ్యానం చేసి కొను బెంచి, భారత సమాజ పూజ చేసుకొను గుడి ధ్యానం చేసుకొనుటకు ఎంతో అనువైన స్థలాలు. 2013 మార్చినెల కాశీ అధ్యయన శిబిరం ఇండియన్ సెక్షన్ హెడ్ క్వార్టర్స్ నందు 5 రోజులు జరిగినాయి ఆ పుణ్యక్షేత్రంలో ఆ స్టడి కేంపులో మేము పాల్గొనినందుకు ఎంతో ఆనందాను భూతికి లో నయ్యాము కాశీలో మొదటిసారిగా బుద్దుడు భోదించిన సలంలో అడుపెట్టి ధన్యులమైనాము సో. రామ చంద్రరావు గారు మాకు అన్నీ ఎంతో ఓపికగా చూపించి వివరించి చెప్తూ ఉన్నారు ఆయన మనస్సులో ప్రతీ విషయం గురించి చాలా అవగాహన ఉంది విషయం గురించి అడిగినా తడుము కోకుండా టక్కున సమాధానం చెప్తారు ఆ సోదరుని యొక్క జ్ఞాపక శక్తికి పరిశీలనా శక్తికి జోహార్లు అర్పించాలి .

భవాలీ కేంపు 2017 యీ నెలాఖరున 5 రోజులు జరిగినాయి సోదరులు కె. ఎస్. రామచంద్రరావు గారు వారి సతీమణి సో, ఇందిర గారితో కలిసి మేము కూడా భవాలీ స్టడీ కేంపులో పాల్గొన్నాము, తపస్సులు సిద్దులు, పరమగురువులు, దేవతలు నడయాడుచున్న పవిత్రమైన హిమాలయాలకు వెళ్ళిన మాజన్మధన్యమైనది భవాలీ కేంపు ఎప్పటికీ మర్చిపోలేము.

మాజన్మస్థలమైన నర్సాపురంలో (పశ్చిమ గోదావరి జిల్లా వశిష్టా లాడ్జ్ 13 సంవత్సరములు నుండి మూతపడినది. సోదరులు కె.ఎస్. రామచంద్రరావు గారు మమ్ములను ప్రోత్సహించి పునః ప్రారంభింపజేసినారు 2014వ సంవత్సరములలో వశిష్ట దివ్యజ్ఞాన సమాజము నర్సాపురం శాఖ 1904 లో స్థాపించబడినది, 1962 వ సంవత్సరము నుండి సోదరులు పుణ్య మూర్తుల తమ్మిరాజు గారు తగు ఉద్యోగ విరమణ అనంతరం నర్సాపురంలో నివాసమేర్పరుచుకుని వారి జీవితమంతా సంస్థ అభివృద్ధికి చాలా కృషి చేసినారు. సో. తమ్మిరాజు గార్ని ఈ సొసైటీకి A.S. రాజు గోపాల్ అయ్యంగారి ద్వారా ప్రవేశపెట్టించడ మైనది .

1975వ సంవత్సరానికి సోదరులు తమ్మిరాజు గారు దివ్య జ్ఞాన సమాజం చేరి 50 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంలో నర్సాపురం దివ్యజ్ఞాన సమాజం.

విశిష్టా లాడ్జ్ తరపున "ఆరిజన్ అండ్ బిగినింగ్స్ ఆఫ్ ది దియోసాఫికల్ సొసైటీ" అనే పుస్తకమును ప్రచురించినారు.

ఈ లాడ్జ్ సజావుగా నడుచుటకు లాడ్జ్ సెక్రటరీ శ్రీ చక్రావధనుల సుబ్రమణ్యం గారు **LIC** ఎంతో విశేష కృషి సల్పినారు. ఈ సమాజం తరపున ఫెడరేషన్ ఉపన్యాసకులుగా సో, **S.V.** శాస్త్రి గారు అనేక సొసైటీల ఉపన్యాసములు ఇచ్చినారు. సో, సభ్యులు **A.S.** ఇట్టి గారు సమాజ కార్య కలాపములు జరుపుకోనుటకు తను సంఘ భవనమును ఇచ్చేవారు. సో కటిపల్లి శ్రీనివాసరాగారు ఈ సమాజానికి నిరంతర కృషి చేసి సేవలందించి యున్నారు.

సోదరులు పుణ్యమూర్తుల తమ్మిరాజుగారి మను మడైన సోదరులు తాటి మేటి వెంకట రమణ గారు ఇప్పటికి సమాజ గ్రంధముల గైకొని వారి స్వగృహముందు నడుపు చున్నారు. సో. రమణ గారు సెక్రటీగా సేవలు అందిస్తున్నారు మరియు సోదరులు షేక సిలార్ సాహెబ్ గారు, తోలేటి పార్ధసారథి గారు ఉపన్యాసకులుగా, అందే రంగారావు ప్రెసిడెంటుగా 2014 సంవత్సరము నుండి సజావుగా వశిష్టా లాడ్జిని నడుపుచున్నారు. 10 రోజులకు ఒకసారి సోదరులు బండారు నాయుడుగారి స్వగృహమునందు సమావేశములు జరుపబడుచున్నవి.

తెలుగు దివ్య జ్ఞాన సమాఖ్యలో 98వ వార్షికోత్సవములు 18-3-2018లో 16/17/18 వశిష్టా దివ్య జ్ఞాన సమాజ ఆధ్వర్యములో నర్సాపురం జరుప బడినవి. మాస్వస్తలం అయిన సర్సాపురంలో వార్షికోత్సవ మహొత్సవం జరిగి నందులకు మేము ఎప్పటికీ మరువలేము.

ఈ దివ్య జ్ఞాన సమాజు సభ్యురాలిగా చేరక ముందు నేను చాలా పిరికి తనంగా ప్రతీ విషయానికి భయపడుతూ ఉండే దానిని దివ్యజ్ఞాన గ్రంథాలను చదువుతూ వివేక వైరాగ్యములు వచ్చుట ద్వారా ధైర్యముగా ఉండగల్గుచున్నాను. దివ్య జ్ఞాన స్పూర్తితో భగవద్గీతను (గీతామకరందము) తో ఇకరించి సంకి పంగా 380 పై 1000 ప్రతులను ఎంత ధైర్యంగా ప్రచురింప జేసాను కేవలం 7వ తరగతి ఆడుతూ పాడుతూ చదివిన నేను ఇంత మహత్ గ్రంధాన్ని వ్రాయగలిగానంటే దివ్యజ్ఞాన ప్రభోదలవలననే దివ్యజ్ఞాన సమాజం ఒకమతం కాదు, అన్ని మతాలకు ఒక నిలయం ఒక కులం లేదు, వర్గం కాదు, ఒక గోత్రం కాదు అన్నిటినీ సమన్వయ సరిచి తన ఒడిలోకి చేర్చుకుంటుంది "దివ్యజ్ఞాన సమాజము అన్ని మతాల సారం నాల్గు వేదాల సారం ఈ దివ్యజ్ఞానం మనకి అంది స్తుంది ప్రపంచ మంతా ఒక్కటే వసుదైక కుటుంబం, ప్రేమైక వంశం అని అందరికి మమతను పంచుతుందీ దివ్యజ్ఞాన సమాజం వివేక వైరాగ్యములతో తత్వవిచారణ చేసుకుంటే ఎవరికి వారే గురువు అంటుందీ దివ్యజ్ఞాన సమాజము, ఈ దివ్య జ్నాన సమాజంలోని వారు తమలో దాగి ఉన్న నిగూఢమైన జీవశక్తిని పొందుతారు

సర్వభూత దయను సర్వమత సామరస్యమును తత్వ జ్ఞాన విచారణను మనం పొందాలంటే దివ్యజ్ఞాన సమాజం" అర్హతను పొందే అదృష్టం ఆపరమ గురువులు మనకు కలుగ జేయాలి మనలను జ్ఞాన మార్గంలో బూరం వైపునకు నడిపించేదీ దివ్య జన సనూజమే!

ఈ వ్యాసరచనలో పూర్వపు సర్సాపురం వశిష్ఠ లాడ్జ్ దివ్య జ్ఞాన సమాజం వారి సోదరుల యొక్క వివరములు సంక్షిప్తంగా అందించి నాకు సహకరించిన సోదరులు తాడిమేటి వెంకట రమణ గారికి కృతజ్ఞతలు మనసారా తెలుపుకుంటున్నాను.

You are the Universe and Light, It is within you and all around you, You will never be alone
If you trust your inner guide.

# ఏకం రూపమ్ నామమనేకమ్

సో. కేసిరాజు కృష్ణఫణి

మన ఎఱుకకు భిన్నంగా జరిగే సంఘటనలు మనకు ఆశ్చర్యంగాను, అద్భుతంగాను, కనిపిస్తుంటవి. ఒకతను ఒకరికి సుబ్బారావుగను, మరియొకరికి వెంకట్ గాను పరిచయమయినప్పుడు వారిరువురు ఒకరి గురించే యిద్దరుగా మాట్లాడు కోవడం జరుగుతుంది. చివరకు యిద్దరూ ఒకరి గురించే మాట్లాడుచున్నామని తెలిసినపుడు కొద్దిగా నవ్వు, ఆశ్చర్యం కలుగుతుంది.

ఇటువంటి ఒక సంఘటన మన దివ్యజ్ఞాన సమాజ స్థాపకులైన హెచ్. ఎస్.ఆల్కాటు గారి విషయంలో జరిగినది. దివ్యజ్ఞాన సమాజ సభ్యులందరికీ వారు ఆల్కాటు గానే తెలుసు. ఒక కార్యార్థము కల్పించుకున్న ఉపాధి (ఆకారం), పేరు అసలు పేరుకాదు. ఉపాధి కాదు. స్వార్థం జీవనాన్ని వదలి పరుల కొరకే తమ జీవితము అని నిర్ణయించు – కొన్న గొప్ప జీవుల కూటమినే శ్వేత ఋషి మండలము అంటాము. వారిలో కొందరు వారికన్న పెద్దలైన వారి అనుజ్ఞచే భూమండలములో కొన్ని కార్యములు నిర్వహించు నిమిత్తం అవతరిస్తారు.

మనకు తెలిసిన ఆల్కాటు గారిని వారికూటమిలో భద్రకుడని పిలుస్తారని మనకు తెలియదు. తెలిసినపుడు ఆశ్చర్యముతో బాటు యితర ఆలోచనలు, నిర్ణయాలు కలుగుతాయి. హిందూపురాణాలలో, వేదాలలో చెప్పబడే ఋషులు మనవారు ఊహించుకొనే పరమగురువులు (మైత్రేయి, కుతూమి, జ్వాలాకుల్ మొదలగువారు) ఒకరే అయివుండే అవకాశమునకు పై సంఘటన ఆధార మవుతుంది.

" భగవాన్ రమణ మహర్షి" (తమిళనాడులోని తిరువణ్ణాలై అరుణాచలేశ్వరుని పాద సన్నిధిలో తన శేషజీవితాన్ని గడిపిన బ్రాహ్మణుని అక్కడివారు బ్రాహ్మణ స్వామి అనిపిలిచేవారు)అని తొలుతగా సంబోధించిన శ్రీకావ్యకంఠ గణపతిముని శ్రీకాకుళ ప్రాంతమునకు చెందిన తపస్వి, అతనికి చిన్నతనము నుండియే ఎక్కువ కాలము తపస్సు చేయ మనస్సుకోరేది. ఒకనాడు ఇంటి వద్ద ధ్యానములో నుండగా, తనకు తెల్లని శరీరము, వ్రేలాడే పెద్ద గడ్డము కల్గిన ఒక మహాపురుషుడు కనబడి "ఓయీ! నేను నీ జన్మాంతర బంధువును, తపస్సఖుడును నీవు గణకుడవని భావించి తపమాచరించమనెను.

తనను భద్రకునిగా చెప్పుకొనెను. ఈ సంఘటనపై చర్చించుకొను సమయముననే, వారి బంధువునుండి ఒకజాబు వచ్చినది. దాని సారాంశమమేమన "బంధువుని స్వప్నములో ఒక తెల్ల ఏనుగు శ్వేతవర్ణ పురుషునితోబాటు గణపతిని కూడా ఎచ్చటికో కొని పోవుచుండెను

ఆ తర్వాత తండ్రి అనుమతితో గణపతి ముని వారణాశి వెళ్లి అక్కడ తపము ప్రారంభించెను. ఒకనాడు ఒకముదుసలి, అతని గదికి వచ్చి, తనను వెదకుకొనుచు వచ్చినాననియు చెప్పెను. గణపతి మునికి అతనెవరో గుర్తుకురాక, ఆయన పరిచయము కోరెను. అప్పుడాయన "సరి ! సరి ! అంతయు మర్చిపోయినావు. భద్రకుని వలె గుర్తు చేయవలెనా ఏమి?" అనగా, "భద్రకుని మీరెరు గుదురా?" అని గణపతి ముని ప్రశ్నింప, ఆవృద్ధుడు " నేను సోమయాజుల సూర్యనారాయణను. ఇక్కడ నన్ను దుర్గా మందిర యోగి అందురు. మనమందరము ఒకే కూటమికి చెందిన వారము. నా పేరు సుకేతుడు. నేను, భద్రకుడు, నీవు మొత్తం 16 మంది లోక కార్యార్థమై వివిధ నామములలో వ్యవహరించుచున్నాము. " అని చెప్పెను.

కొన్ని దినములకు మరియొక వృద్ధుడు స్వప్నమున కనిపించి "ఓయీ! గణపతి! ఇచట కాలయాపన చేయక 'నాసిక' కు వెళ్లి, అచట తపము చేయుము. శుభము కల్గును. సుకేతునికి, నీకు జరిగిన సంభాషణ మంతయు నాకు తెలిసినది." అని చెప్పి అంతర్థాన మయ్యెను. అలా కొన్ని సంవత్సరముల తర్వాత గణపతి ముని ఒకరోజు రాత్రి (17-2-1907) ఇంటి బయట పడుకొని ఉండగా, స్వప్నములో భద్రకుడు అగపడి "ఓయీ! గణపతి! నేను వచ్చిన పని అయినది. ఈ దేహమును వదలి వెళ్లుచున్నాను. నీవు తపమాచరించుము. దాని ప్రభావమున సంఘము కూడ తీవ్రముగా చలించును. స్వయముగా జాగరూకుడ వైయుండు" మనెను.

మరునాడు ఉదయముననే గణపతి ముని శిష్యుడు వార్తా పత్రికలో ప్రచురింపబడిన ఆల్కాటు గారి చిత్రమును వారి మరణ వార్తను చూపెను. గణపతి ముని

ఆశ్చర్యమునకు అంతులేదు. "ఏమిటి! భద్రకుడే ఆల్కాటు దొరనా! అయ్యో! నాకు తెలియకపోయెనే. చెన్నపురమునకు ఎన్ని మారులు పోయి అక్కడ ఉండలేదు! తెలిసి ఉండిన, అడయారు వెళ్లి భద్రకుని కలిసి చాల విషయములు చర్చించి ఉందును కదా! "అని బాధపడి, తన ఆత్మ బంధువైన ఆల్కాటు దొరకు (భద్రకునికి) తర్పణము వదల సంకల్పించెను.

ఈ విషయమంతయు 'నాయన' అను శ్రీ కావ్యకంఠ గణపతి ముని జీవిత దివ్యజ్ఞానుల జీవనం - దీపిక ప్రచురణ బాధ్యతలు చరిత్రలో (శ్రీరమణ కేంద్రము లలో లభ్యము) పొందుపరచియున్నది.

ఇటువంటి కథనమే మరియొకటి, 14 సంవత్సరముల ప్రాయమున శ్రీ జిడ్డు దివ్యజ్ఞాన దీపిక శత వార్షికోత్సవం సందర్భంగా దివ్యజ్ఞాన సమాజ సభ్యుల కృష్ణమూర్తిని లెడ్ బీటరు పరమగురువు వద్దకు సూక్ష్మరూపమున కొనిపోయి జీవనం గురించి, దీపిక నిరంతర ప్రచురణకు మనం చేపట్టవలసిన బాధ్యతల గురించి ఉపదేశమిప్పించెనని మనము చదివితిమి. నమ్మితిమి. ఇటువంటి సంఘటన శ్రీ ఆదిశంకరాచార్య జీవితములో కూడా జరిగినట్లు తెలియుచున్నది.

ఆదిశంకరాచార్యులను వారి గురువైన గోవింద పాదులు, తన గురువైన గౌడ పాదుల వద్దకు కొనిపోగా, శంకరాచార్యుల ముఖవర్చస్సు, ప్రతిభను చూసి, తన వార్తికలకు భాష్యములు వ్రాయమనిరి. అటులనే వ్రాయగా ఆ భాష్యమును వారు తమగురువైన బాదరాయణ, శుకాచార్యులకు గౌడపాదులు చూపిరి. వారు సంతృప్తినొందిరి, బాదరాయణులు శంకరాచార్యులను అద్వైత సిద్ధాంతమును స్థాపింపగోరిరి. వారి ఆజ్ఞమేరకు శంకరాచార్యులు 15 సంవత్సరములు దేశమంతయు తిరిగి, ఇతర సిద్ధాంతము లలో లోపములను జూపి, అద్వైత సిద్ధాంతమును ప్రచారము చేసిరి. ఈ సంఘటన, మన సమాజ సాహిత్యములో చెప్పుకొనునట్టి గురువుల ఆదేశముతో మేడమ్ బ్లావట్స్కీ, మన సమాజ స్థాపనకు, **Secret Doctrine** వ్రాయుటకు తోడ్పడినది.

అనేక గ్రంథముల పఠనము, మనకు తెలియని, ఆశ్చర్యపరచు విషయములను దర్శనము చేయించును. మనకు తెలిసినది పూర్ణము కాదనియు, మనకు తెలియనిది అనేక రెట్లు ఎక్కువగా ఉండునేమోనన్న భావము కల్గును.

పాఠకులు మన సమాజ పుస్తకములనే గాక, ఇతర పుస్తకములను కూడ చదివి, ఇటువంటి సామ్యము కలిగిన సంఘటనలను మన సభ్యులకు తెలియపరుతురు గాక!

# గుప్త విద్యా దివ్యజ్ఞానసమాజము - ఏలూరు



ఎస్.వి. రాఘవాచార్యులు, సెల్ : 95531-21685

గోదావరి నదికి పడమరగా నుండుటచే ఏలూరు పట్టణమునకు, పరిసర ప్రాంతములకు పశ్చిమ గోదావరి జిల్లాగా పేరువచ్చినది. దీనికి ఉత్తరాన ఖమ్మం జిల్లా, దక్షిణాన కృష్ణా జిల్లా, తూర్పున తూర్పుగోదావరి జిల్లాలు గలవు. గోదావరికి పడమర నుంటచేతను వేంగి దేశములో భాగము అయినందునను,దీనిని మౌర్యులు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, శాలంకాయనులు, విష్ణుకుండెనులు, చాణుక్యులు, కాకతీయులు, కొండవీటి రాజులు, గోల్కొండ నవాబులు పాలించిరి.

1859లో దీనిని తూర్పుగోదావరిజిల్లాగాను, 1904న కృష్ణా జిల్లా గాను, 1925లో ఆ జిల్లా నుంచి వేరుచేసి పశ్చిమగోదావరి జిల్లాగా ఏర్పాటు చేసి ఈ హేలాపురిని "ఏలూరు"గా మార్పు జరిగినది. దరిమిలా ఇది జిల్లా కేంద్రమై విద్యాపరంగాను, పారిశ్రామీక పరంగాను, ఆధ్యాత్మిక పరంగాను, పుణ్యక్షేత్రాలు, పరిశ్రమలు, పాడిపంటలతో అభివృద్ధి గలిగి న్యూయార్కు నగరమున స్థాపించిన దివ్య జ్ఞాన సమాజ సమాజము శాఖను ఆ సంస్థ స్థాపకులైన "కల్నల్ ఆల్కాట్, బ్లావట్స్కీ గారు నెలకొల్పిరి.

అంతగా ప్రయాణ సౌకర్యములో లేని ఆరోజులలో ఇండియాకు వచ్చి 1884 మే నెలలో ఈ సమాజమును అడయారు నందు నెలకొల్పిరి. మద్రాసునందుగల అడయారులో స్థాపించుటకు మన జిల్లా వారైన తల్లాప్రగడ సుబ్బారావు గారు ముఖ్యులు. ఇండియాలో దీని ప్రథమ వార్షికోత్సవము 1896న వారణాసి నందు జరిపిరి. దీని

ముఖ్యోద్దేశములు ----

1. జాతి, మత లింగ, వర్ణ వివక్షత లేని విశ్వమానవ సౌభ్రాతృత్వ అణుకేంద్ర నిర్మాణము.

2. సర్వమత సామరస్య, తత్వవిజ్ఞాన శాస్త్ర పఠనము ప్రోత్సహించుట,

3. అవ్యక్తములగు ప్రకృతి ధర్మములను, అంతర్గతములగు మానవ శక్తులను పరిశోధించుట.

ఇట్టి ఉద్దేశ్యములతో నడచు ఈ సంస్థలో 26-9-1887న ఏలూరు నందు ఒక శాఖను ఏర్పరచిరి. దానికి వి.జి. నారాయణ అయ్యార్, ఉదయగిరి గోపాలరత్నం మొదలగు సభ్యులతో ఇండియాలో 13వ శాఖగా నెలకొల్పిరి. కార్యక్రమములు సక్రమముగా నగచుటకు భవనము అందు గల ఖాళీ స్థలముతో సహకెనాల్ రోడ్డున గల దానిని " సోమంచి సీతారామయ్య గారు ఏర్పాటు చేసి దానిని సంస్థకు సంక్రమించులాగున 1940 సం॥లో దానపట్టా వ్రాసి రిజిష్టరు చేయించి ఇచ్చిరి. సంస్థకు పత్రిక వున్న బాగుండు నని తలచి 1910లో "దివ్యజ్ఞానదీపిక" అను మాస పత్రిక ఏలూరు నందు పోవూరి కామేశ్వరావు గారు అడ్వకేటు వేమూరి శ్రీనివాసరావు గార్లు సంపాద కత్వమున నడిపిరి.

ఏలూరు శాఖనందు 1945లో సోమంచి సీతారామయ్యగారి కుమార్డు సోమంచి లింగయ్య ప్లీడరుగారు మిడల్ స్కూలు నెలకొల్పిరి. దరిమిలా 1951న అశోక నగరమున కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారు స్థలము ఇచ్చుట చేతను, కొండ పార్వతి దేవిగారు, ప్రముఖ పారిశ్రామిక వేత్త శివగోపాల్ లూనాని గార్ల డొనేషన్లు వలన అశోకనగరమున హైస్కూలు స్థాపించి దరిమిలా అచ్చటనే కాలేజి ఏర్పరచి అవిచ్ఛిన్నముగ నిర్వహించబడుచున్నవి. అచ్చట "అశోక దివ్య జ్ఞాన సమాజ శాఖను" ప్రారంభించిరి.

వారణాసి యందుగల ఇండియన్ సెక్షను కార్యాలయమువారి సహకారముతో 2010 సంవత్సరము దీనిని నిర్మూలించి నూతన భవనమును ఏలూరు పవరుపేట నందు నిర్మించిరి. దీనిలో అన్ని మతస్థులు, అన్ని వర్ణముల వారు, వృద్ధులు, నడివయస్సువారు, యువకులు, స్త్రీలు సభ్యులుగానున్నారు. ఇందు ప్రస్తుతము 60 మంది సభ్యులు గలరు.

ఆధ్యాత్మిక దృక్పధముగల సోదర, సోదరీమణులు, పిన్నలు, పెద్దలు తమ ఆధ్మాత్మిక పురోభివృద్ధికి ఉపయోగపడు తెలుగు, ఇంగ్లీషు గ్రంథముల గల లైబ్రరీ ఈ సమాజమునగలదు. ఈ సమాజ సూక్తి "సత్యాన్నాస్తి పరోధర్మ" అనగా సత్యమును మించిన ధర్మము లేదు. ఈ శాఖ ప్రస్తుత పాలక వర్గము సో॥ తల్లాప్రగడ సుబ్బారావు గారు అద్యక్షులు ఎస.ఎవి. రాఘవాచార్యులుగారు ఉపాధ్యక్షులు, సీతంరాజు రాధాకృష్ణమూర్తి గారు కార్యదర్శి, ఎస్.ఎస్. రంగాచార్యులు గారు సహాయ కార్యదర్శి కనకదండి శ్యాంప్రసాద్.గారు కోశాధికారి సహాయ సభ్యులుగా కొందరు వ్యవహరించుచున్నారు.

ఆధ్యాత్మిక చింతన గలవారందరు సభ్యులుగా చేరి తమ అభివృద్ధికి, సమాజ అభివృద్ధికి పాటు పడుదురు అని తలచుచున్నాము.

# అస్తవ్యస్తంగా ఉన్న యీ సమాజంలో నేనెలా జీవించాలి?

జిడ్డు కృష్ణమూర్తి వాఙ్మయం ఆధారం

ఎ.టి. బాబాజి, మొబైల్ : 84639 69505



అతి సహజమైన ఈ ప్రశ్న ప్రపంచంలో నూటికి తొంబై తొమ్మిది మంది మదిలో మెదులుతూ ఆవేదనకు గురి చేస్తున్నది. జవాబు దొరకక తికమక పెడుతున్నది. ఈ ప్రశ్న బాహ్యంగా భౌతిక సమస్యగా కనిపించినా మౌళికంగా మానసిక ప్రశ్న. మానసిక సమస్యలే భౌతికంగా మారుతాయి. భౌతిక సమస్యలు సాధనవల్ల పరిష్కారం అవుతాయి. మానసిక సమస్యలు అవగాహనవల్ల సమసిపోతాయి. సాధనకు కాలం పడుతుంది. అవగాహనకు కాలంతో నిమిత్తం లేదు. అవగాహన అనేది తక్షణం జరిగేది.

"నేనెలాజీవించాలి" అనే ప్రశ్న నీలోని "నేను" నంచి ఉత్పన్నమయింది. సమాజంలో నెలకొని ఉన్న సంక్షోభం, సంఘర్షణ, అస్పష్టత, ఆయోమయం నిన్ను కలచి వేస్తున్నవి. సుఖశాంతులతో జీవించనివ్వడంలేదు. వాటి నుండి విముక్తి చెందడానికి నీ మనసు

తహతహలాడుతూ యీ ప్రశ్న వేస్తున్నది. నీలోని "నేను" యీ ప్రశ్నను తనకు తానే వేసుకోవలసి ఉంది. ఇది అవగాహన కావాలంటే సమాజము, వ్యక్తి యొక్క స్వరూప స్వభావాలు, ఆ రెంటి మధ్య ఉన్న పరస్పర సంబంధాలు, సంఘర్షణలను తరచి చూడాలి.

యావత్తు ప్రపంచ జానాభాలో ఏ వ్యక్తికావ్యక్తి ప్రత్యేకం స్వరూపస్వభావాలు వేర్వేరు. అందరి స్వభావం ఒకేలా ఉంటే సమాజం నడవదు. ప్రకృతి కూడా వైవిధ్య భరితం. పరస్పర సంబంధాలతో ప్రకృతి కొనసాగుతుంది. అలాగే మన జీవితం కూడ ప్రకృతి స్వయం సంపూర్ణం సర్వస్వతంత్రతగలది, ఎవరిమీద ఆధారపడదు, అలాగే నీవు కూడా మానసికంగా ఎవరిమీద ఆధారపడకుండా సర్వస్వతంత్రంగా జీవించవచ్చు. భౌతికంగా పరస్పర సంబంధాలు తప్పవు, కాని మానసికంగా ఎవరి ప్రమేయం అక్కరలేదు కాని దానికి కావలసింది "నేను" గురించిన అవగాహన. ఈ జీవితం, నేను వేరు కాదు. "నేనే" జీవితం, జీవితమే "నేనే" కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో, సమాజంతో, ప్రకృతితో, వస్తువులతో, భావాలతో గల సంబంధమే జీవితం. ఈ సంబందం "నేను" నా కోసం ఏర్పరచుకొన్నది సంబంధాలు ఉండడానికి, లేకపోవడానికి కారణం "నేను" ప్రపంచమే నేను ఇతరులతో ఎలా ప్రవర్తిస్తున్నాను అని చూచుకొనవలసినది నేను. ప్రపంచం నన్ను ఎలా అర్థం చేసుకుంటున్నది అనేది ముఖ్యం కాదు, నేను ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకుంటున్నాను అనేది ముఖ్యం. నేను అనేది ప్రపంచము, ప్రకృతి, సమాజం పట్ల సమస్యలను ఎలా సృష్టిస్తున్నదో తెలుసుకోవలసినది నేను. అందుచేత సమస్యలకు మూలం నేను అసలు "నేనే" సమస్య, ఈ నేను ఆలోచనలోంచి పుడుతున్న, ఆలోచనతో కలిసి ఉంటున్నది. ఆలోచన లేకపోతే "నేను" అనేది ఉండదు.

ముందుగా గమనించవలసినది నీవు యీ భూమ్మీదకు పరిణామ ఫలితంగా ప్రవేశించావు. ఇది ప్రకృతి నియమం. దీనిని ఎవరూ కాదనలేరు, తీసివేయలేరు మాతృ గర్భం నుండి ధాత్రి గర్భం వరకు కొనసాగే నీ జీవితాన్ని నీవు గడపవలసింది తప్పదు. ఎలా జీవించాలి అనే ప్రశ్నకు జవాబు మరొకరు నిర్దేశించలేరు. ఎవరి జవాబు వారు అన్వేషించుకోవలసిందే. జవాబు దొరకకపోతే ఆత్మహత్యకు పాల్పడకు. నీపై ఆధారపడిన వారి జీవితాలను చీకటిమయం చేయకు. సమస్య పరిష్కారం ఆత్మహత్య కాదు ప్రపంచంలో ఏ జీవి ఆత్మహత్యకు పాల్పడదు, ఒక మనిషి తప్ప కష్టాలు, నష్టాలు ప్రకృతిలో ప్రతి జీవికి కలుగుతాయి. పిరికితనంతో పారిపోతే సమస్య నిన్ను వెంకటాడుతుంది. అవగాహనతో గమనిస్తే సమస్య సమసిపోతుంది.

వ్యక్తుల సమూహమే సమాజం. వ్యక్తులు లేనిదే సమాజం లేదు. కాని, మనిషి మీద సమాజం అజమాయిషీ చేస్తుంది. సమాజం అనే యంత్రం నడవడానికి మనిషిని పనిముట్టుగా వాడుకుంటుంది. మనిషికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను యివ్వరు. సమాజంలో నాయకులు, ఉపనాయకులు, అధికారులు అనధికారులూ ఉంటారు. వారు తమ ఆస్తులు అధికారాలు కాపాడుకోవడానికి, అభివీద్ధి చేసుకోవడానికి అనేక పాట్లుపడుతుంటారు. వారి స్థానంలోకి మరొకరికి స్థానం, అవకాశం యివ్వరు. వారు చేసిన నిబంధనలను అందరూ విధిగా పాటించాలని ఆదేశిస్తారు. వ్యతిరేకిస్తే శిక్షిస్తారు. వ్యక్తులకోసం సమాజం పనిచేయాలి. కాని అలా చేయదు. తన మనుగడకోసం మనిషిని సమాజం వినియోగించుకుంటుంది. అందుచేత సమాజంలో అసమానతలు అంతర్యుద్ధాలు, అల్లకల్లోలం నిరంతరం జరుగుతూ ఉంటాయి. దీనిని నీవు అర్థం చేసుకోవాలి తప్ప నీవు ఆశించిన రీతిలో సమాజం నడవాలని ఆశించకూడదు. అలా ఎన్నటికీ జరగదు. ఎవరి జీవితాన్ని వారే సుఖ సంతోషాలతో గడుపుకోవాలి.

సమాజం నుంచి మానసికంగా వేరుపడాలి. సమాజాన్ని గుడ్డిగా అనుసరించకు, సామాజిక నీతి నీతి కాదు. క్రమాన్ని అపక్రమంగా, అపక్రమాన్ని క్రమంగా భావిస్తుంది. సాంప్రదాయాలు, నమ్మకాలు, కర్మకాండలు వంటివాటి నిరర్థకతను గమనించి విడిచివేయాలి. అవి మనిషి జీవితాన్ని యాంత్రికం చేస్తాయి. సృజనాత్మకతను నశింపచేస్తాయి. వాటిని విడనాడి ప్రశాంతతను పొందవచ్చు. సమాజంలో మంచి మనిషిగా జీవించు మంచి పౌరుడికి, మంచి మనిషికి తేడా ఉంది. మంచి పౌరుడు తాను చెల్లించ వలసిన పన్నులు సకాలానికి చెల్లిస్తాడు. నియమనిబంధనలు పాటిస్తాడు. ప్రభుత్వం చేసిన చట్టాలను అమలు చేస్తాడు, దిక్కరించడు. కాని మంచి మనిషి, మంచి పౌరుడు కంటె మిన్నగా ఉంటాడు. మంచి పౌరుడు గానే కాకుండా సమాజానికి సేవ చేయడానికి సంసిద్ధంగా ఉంటాడు. పరిపాలనలోని లోపాలను చూపిన సంస్కరణలను సూచిస్తాడు. తన సంపాదనకు మూలం

సమాజం కాబట్టి, దానిలో కొంత భాగం సమాజానికి తిరిగి జమ చేస్తాడు. ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచంలో జరిగే సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉంటాడు. సమాజ శ్రేయస్సుకోసం పాటుపడతాడు. సమాజంలో జరిగే సంఘటనలను, చేర్పులు మార్పులను గమనించాలి తప్ప భౌతికంగా పోరాటాలకు, హింసాపద్ధతులు అవలంబించ కూడదు. అయితే తన రక్షణ, భద్రతలను తప్పనిసరిగా కాపాడుకోవాలి. సమాజం కోసం ప్రాణాన్ని త్యాగం చేయనక్కరలేదు. రాజకీయరంగం అంతా విభిన్న సిద్ధాంతాలతో కూడుకొని ఉంటుంది. అవి పరస్పరం విరుద్ధంగా ఉంటాయి. ఎన్నటికీ వాటిలో సమన్వయం రాదు. నిరంతరం ఘర్షణతో ఉంటాయి. వాటికి దూరంగా ఉండాలి.

నిరంతరము ఎరుకతో గమనిస్తూనే స్వీయ జ్ఞానం కలిగి ఉండాలి. స్వీయ జ్ఞానం అంటే యీ క్షణం నేనెలా ఉన్నాను అని కనుగొనడం ప్రాణం లేని వస్తువులను వాటి నిర్మాణం పనితీరులను అర్థం చేసుకోగలం, పక్షులను, జంతువులను వాటి నడవడికలను అర్థం చేసుకోవచ్చు. జీవితాంతం అవి తమ సహజాతులతోనే బ్రతుకుతాయి. మార్చుకోవు, కాని మనిషి తన ఆలోచనలను, అభిప్రాయాలను నిరంతరం మార్చుకుంటూ ఉంటాడు. మనసులో ఒక మాట, చెప్పేది మరొక మాట, ఆచరణలో మరోకార్యం అయి ఉంటాయి. ఒక దానికొకటి సమన్వయం ఉండదు. ఇది మనసు చేసే జంతర్ మంతర్ మాయాజాలం. జీవితానికి చుక్కాని వంటిది మనసు. మనసు తన స్థితిని క్షణక్షణం మార్చుకుంటుంది. నీవు కూడా క్షణక్షణము దాన్ని గమనించాలి. జీవన గమనానికి స్వీయ జ్ఞానం పునాది. పునాది లేని కట్టడం నిలబడదు. సక్రమమైన ఆలోచనకు, ఆచరణకు స్వీయ జ్ఞానమే ఆలోచన. జీవితం కామేడీనా, ట్రాజడీనా అని అడిగితే మనలో ఎక్కువ మంది ట్రాజడీ అనే జవాబిస్తారు. ప్రతి వ్యక్తి జీవతంలో కష్టాలు, నష్టాలు, సమస్యలు, సంక్లిష్టతలు ఉంటాయి. జీవితం అంటే అలాగే ఉంటుంది. జీవితాన్ని అర్థం చేసుకొని సుఖసంతోషాలతో గడపాలి. కష్టనష్టాలను అదిగమించాలి. అది మన చేతిలోనే ఉంది. సమస్యల సృష్టి కర్తలము, సమస్యల పరిష్కారులము మనమే. మనసే సమస్యలను సృష్టిస్తుంది. కాని వాటిని పరిష్కరించలేదు. పరిష్కరించలేక కాలానికి, కర్మకు వదలివేస్తుంది. మానసిక సమస్యలన్నీ మనసుకు ఆవలనే పరిష్కరింబడతాయి. మనసు మౌనం వహించినపుడు, విజ్ఞత, అవగాహన ఉనికిలోకి వస్తాయి. ఎంపిక లేని ఎరుకద్వారా పరిష్కారం లభిస్తుంది. జీవితం అంటే సంబంధాల కదంబం. ఇతరులతో, వస్తువులతో సంఘటనలతో, ఆలోచనలతో నీకు గల సంబంధం. వాటి పట్ల నీ ప్రవర్తన, తిరిగి నీ ప్రవర్తన పట్ల అవి స్పందించే తీరు ద్వారా నిన్ను నీవు అర్థం చేసుకోగలవు. జీవితం ఒక క్రీడావిన్యాసం ప్రేక్షకుడిగా కాకుండా చురుకైన క్రీడాకారుడిగా జీవించాలి. క్రీడను చూసేవారు కేరింతలు కొడతారు. అల్లరి చేస్తారు. కాని, క్రీడా కారుడు క్రీడకోసం, క్రీడతోనే నిమగ్నమవుతాడు, దానికోసం తపిస్తాడు. సమాజం క్రీడను చూచే ప్రేక్షకుల వంటిది. నిన్ను ప్రేమిస్తుంది. హేలన చేస్తుంది, అనుసరిస్తుంది, నాశనం కూడా చేస్తుంది. "నేను"ను గమనించడం ద్వారానే జీవితం సునాయాసంగా గడుస్తుంది.

# సమాజ జ్ఞానము

సమాజము అనగానే ఒకరికి మించిన జీవుల సమీకరణ గా గుర్తింపబడుతున్నది. దీనియందు గల అందరికి సమత, సమానత కలిగింపబడి ఆదరింప బడుచున్నది. జీవులన్నిటియందు గల ఆత్మ ఒక్కటే నన్న పరమ సత్యమును పెద్దలగు ఆప్త లెందరో గుర్తించి యున్నందున యీ సమత సమానతను ప్రతిపత్తిగా రూపొందించినందున దీనికి దివ్యత్వము ప్రాప్తించినది. తానొక్కడే సర్వమనుకొను భావన సాగి సాగి తానే అన్నిటియందున గలనన్న భావము స్థిరపడుటవలన తనలోని దివ్యత్వము నకు ఒక ప్రతిపత్తి రూపడి, అది సమాజ పరంగా వ్యాప్తి చెందినది. పలురకాలుగా గోచర మయ్యే తాను ఒక్కడేనన్న ఐక్యతా భావము అందరిలో సమీక రించడం సహజ కార్యక్రమము. ఇట్టి ధర్మాచరణకు బద్ధమైన కార్యక్రమము సాగించుటవలన సత్యదర్శనము కలుగగలదు. సత్యము సత్యకాల సర్వావస్థలయందున స్థిరత కలిగి పుట్టుక, చావులు లేక శాశ్వత మైనది. వహింపబడక శోషించబడక తడప బడక నడపబడక ఎండింపబడక అవ్యక్త ముగా అవగాహన అగుచున్నది. దీనిని తెలుసుకొను ధర్మమును సాగిం చుచు సమా జోద్ధరణకు దివ్యజ్ఞానమవసరము. అట్టి జ్ఞానాన్ని అందించేందుకు కృషిని సమాజపరంగా

సాగించేందుకు ఏర్పాటైన సమిష్టి పూజ ఖగోళమున తిరుగుచూ భూగోళమున వ్యక్తమగుచూ సత్కార్యాచరణ లకు సత్యనిరూపణకు అవతరించే ఆ దివ్య శక్తులను సమిష్టి పూజలవలన ఆహ్వానించి వారి ఆదరాభిమానాల నందున్న సమాజేయులు పుష్టి తుష్టి కలిగియు జీవిత శక్తి యుక్తులను తమ తమ కార్యములను నిర్వర్తించి కర్మలొకింత రానీక వైకుంఠ పదవిని పొందు మార్గము లను కల్పించుటను గమ నింపదగినదే. ఆత్మ పారిశుధ్యమును పొందు టలో అగ్న్యా ధానము హోమము విధిగా జరుపు పూజాక్రమము మర్త్యలోకవాసులకు మంగళప్రదము. పరమేశ్వర సంకల్ప వికల్ప భావనమే సామాజిక పరివర్తనగాన నిత్య పూజలు, వలన మహర్షులను దివ్యశక్తులను ఉపాసించి ప్రార్థించుచు అనుగ్రహమును అందుకోవటమే సార్థత మార్గ సాధన. భువర్లోక, సువర్లోక ద్రవ్యములతో మిశ్రిత మైన పృధ్వీతత్త్వము ఆకాశ పదార్థములతో నుపాసకులను చుట్టుచు. ప్రాకారమేర్పరు చుట వలన ప్రార్ధనా ప్రదేశ ప్రాంత మంతయు దైవదత్తమైన భూమికగా నేర్పడి అందరి జీవులు నెంతయో. కరుణాసాంద్ర గమనికతో పరిరక్షించుననుట వేలాది అనుభ వజ్ఞుల ఆనంద ఘనముగా తెలియ చేయబడినది. తన్ను తాను పవిత్ర మొనరించు కొనుచు తన పరివారమును పరిసర ప్రాంతములను పవిత్రమొనర్చుటకు ముఖ్యోద్దేశంతో సమాజ సమిష్టి పూజ సంబంధింపబడినది. సహజ ప్రాంగణమున విఘ్న కారకము లైన శక్తులను జారనీయక దివ్యశక్తుల సాయమును అరించుచు తేజో దేవత సాయ మున నిత్య వస్తువి వేళమును పొందును. పాపమును కలిగించుకొందురు. స్వారమను దైవిక లక్షణమును నై వేద్య మిడుచు మానసిక దిగ్బంధక విడుదల కై ఆత్మపుష్పమును అర్పించి సర్వగ్రంధి స్వరూప మైన పరమేశ్వరుని ఆశీర్వాదము వలన మంగళకరమైన జీవనము సాగింప గలుగుదురు. కారణము లేని కార్య ముండదు. భావం లేని భాష లేదు. అదే విధముగ జీవులు తమ తమ కర్మఫలాప్తిని పొందుటకు ఉద్భవించి తిరిగి పరమాత్మను చేరుటకు పరమేశ్వర ధ్యానాభ్యాసలను పెంచుకొనుటకే కర్మలను చేయవలెను. కర్మానుబంధితుడు గాక అకర్మకుడుగా భాసించుటకు సర్వము పరమేశ్వ మాయయని గ్రహించి పరమేశ్వర శరణాగతి నొంది పాంచభౌతికమైన యీ ప్రపంచము సదా మార్పులకు గురి అగుట నెరింగి దేహ ప్రాధాన్యమును విసర్జించి వైరాగ్యమునో నియమమున ఆత్మనెరిగి అమృత త్వమును పొందుటకై సామాజిక ప్రార్థనలు సాగించుట అవసరమని తెలుపబడినది. నియామక ధర్మవర్తనతో మన కర్మలన్నియు బ్రహ్మార్పణము చేయుటచే కలుగు పరమ పుణ్యపదవి వలన ప్రారబ్ద అగామి, కర్మ నివృత్తిని కలిగించుకొన వచ్చును. భయము నెరిగి భక్తి గలిగి పరహితార్థము పరమేశ్వర సదుపాసనలతో పారమార్థిక జీవ సంపత్తి సమోదరత్వము సాహచర్యములను పొందుటయే దివ్యజ్ఞాన ప్రయోజనము. దివ్యత్వమును ఆకాంక్షించి దైవ ప్రార్థన చేయుచూ దివ్యమార్గావలంబనతో దీవెన లందించు పరమ జీవాత్మల ప్రత్యక్ష సాక్షత్వమును ప్రసాదించుటకు వీలైన విజ్ఞాన సముపార్జనకు దివ్యజ్ఞాన సమాజకృషి నిర్విరామముగ సాగుచున్న సాధనయని చెప్ప వచ్చును. విజయవాడ దివ్యజ్ఞాన సమాజమున జన్మాంతర సుకృత జీవులెందరో తమ తమ స్వానుభవదర్శిత యోగ రాజీవులుగ విలసిల్లు చున్నందుననే నేటి ఈ శతవత్సర జయంతి వార్షి కోత్సవము జరుపుకొను అవకాశము, కలిగి ముందు కాలములలో మరుపు కొన కుండ సాగుటకు వీలుగా శాశ్వత ఆనంద చిద్రూప సత్యదర్శనమునకు స్థాయీ భావము నిలుపబడినది.

# దివ్యజ్ఞాన సమాజం ఏమి చేస్తుంది ?

అవినీతి, అక్రమాలు ప్రపంచం నలుమూలలో ప్రబలిపోయాయి. సత్యానికి, మంచితనానికి వీలువేలేదు. మొత్తం వాతావరణమే కలుషితమయి పోయింది. విద్వేషాలు, విధ్వంస క్రియలు మితిమీరి ఎక్కడపడితేక్కడ అగు పిస్తున్నాయి. అట్లాంటి పరిస్థితులు బాగుపడా లంటే భగవంతుడు మరల అవతారం ఎత్తిరావలసి వుంటుందేమో అని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో దివ్యజ్ఞాన సమాజ కర్తవ్య మేమి?

అట్లాంటి పరిస్థితుల్లో నుండి బయటపడాలంటే ప్రతి ఒక్కరు తీవ్రంగా ఆత్మపరీక్ష చేసు కోవాలి. లోతుగా ఆలోచన చేయాలి. ఈ పరిస్థితులు ఏర్పడ్డానికి కారణ మేమో యోచించాలి.

జనాభా పెరగడం, ఉత్పత్తి దానికి సమంగా పెరుగక పోవడం, అందువల్ల ధరలు పెరిగి పోవడం

జరుగుతుంది. సామాన్య జీవిత మే ఒక దుర్భర సమస్య అయింది. స్థితంగా ఉండే దానికి, నెమ్మదిగా ఆలోచించే దానికి సగటు మనిషికి సాధ్యం కావడం లేదు. నిదుర లేచినప్పటి నుండి ఒకటే ఉరుకులు పరుగులు. దీనికి తోడు సుఖాపేక్ష కోరికలు అధికమయినాయి. స్వార్థం పెల్లుబికింది.

అన్ని అపవర్గాలకు కారణం దేహాభిమానమే. ప్రతి మానవుడూ భగవదంశయే. ఈ అంశలన్నీ ముందు వెనుకల తరతమ భేదాలతో పరిణామాన్ని చెందుతున్నాయి. అందుకే మానవులందరు సోదరులే. ఈ విషయాన్ని విస్మరించి తాను వేరు, ఇతరులు వేరు, అనే భేద భావంతో ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా మాత్రమే యోచిస్తూ, స్వార్థంతో వ్యవహరి స్తున్నారు ఈ సత్యాన్ని తెలియజేసి, ఏ జాతికి, మతానికి, కులానికి, వర్గానికి చెందినా, మానవులందరూ సోదరు లే అని విశ్వమానవ సోదర త్వాన్ని పెంపొందింప జేసేందుకు దివ్యజ్ఞాన సమాజం కృషి చేస్తుంది. "జాతి మత కుల లింగ వర్ణ భేదాలకు అతీతమైన సోదర భావానికి అంకు రార్పణ చేయుట" అనేది దివ్యజ్ఞాన సమాజము యొక్క ప్రధానమైన లక్ష్యం.

పెద్దల్లోకంటే పిన్నల్లో సోదర భావాన్ని పెంపొంది పజేయడం మిక్కిలిఅవసరం. ఈ నాటి బాల బాలికలు రేపటి పౌరులు. వారు బాగుపడితే భవిష్యత్తు బాగుపడుతుంది. వారిలో సరియైన సాధనాలు అభివృద్ధి పొంద జేసేంద కు 1868లో "భారత ఉజీవన సంస్థ" (**New life for India**) అనే వ్యవస్థగా స్థాపిచబడింది ! నైతిక సూత్రాలను అంగీకరించి వాటిని అనుసరిస్తూ జీవించాలి భావిభారత పౌరుడిగా ప్రతి వ్యక్తి తన బాధ్యతలను నిర్వర్తించి, ఆదర్శ పౌరుడిగా జీవించాలి. ఎంచుకున్న ఆశయాలను సరిఅయిన మార్గాలలో ముఖ్యంగా సెకండరీ విద్యా సంస్థలో వుండే విద్యార్థులకు తెలియ జెప్పి, వారిని సంఘాలుగా ఏర్పరచి సమాజ సంక్షేమం కొరకు తీవ్రమయున కృషి సలుపాలి. ఇట్టి ఉన్న తాశయాలతో విద్యార్థులను సమాజ సేవ కొరకు ప్రోత్సహించడం జరిగింది, జరుగుతుంది. ఇందుకు గాను ఆంగ్ల భాషలో **Wake up India** అనే పత్రిక అడయారు నుండి వెలువడుతుంది. అందులోని విషయాలు అధ్యయనం చేసి, చర్చించి సరయిన విధానంలో అచరింప జేసేందుకు కృషి జరుగుతుంది. ఈ విషయాలన్నీ ప్రచారం చేయగలందులకు విజ్ఞులు, అనుభవజ్ఞులైన వారు, సుశిక్షితులైన ! ప్రచారాలను తీర్చిదిద్దేరు" (**Workers Training Camps**) శిక్షణా శిబీరాలను అడయాగ లోను మరియు తర ప్రదేశాలలోను నిర్వహిస్తున్నారు. దివ్యజ్ఞాన సేవా సమితి (**Theosophical order of service**) ద్వారా కష్టాలలో సతమతమవుతున్న సోదరులకు సాయపడుతుంది.

సత్యము ఒక్కటే (వకంసత్). ఈ సత్యాన్ని పొందేందుకు విభిన్న మార్గాలెన్నో వున్నాయి. మతాలు, శాస్త్రాలు, తత్వాలు, ఇవి సత్యాన్ని పొందే మార్గాల్లో ప్రధానమైనవి స్వార్ధపరులు తమగొప్ప కొరకు ఈ విషయాన్ని మరుగుపరచి, సత్యాన్ని తాము అనుసరిస్తున్న మార్గానికే ప్రాధాన్యతనిస్తూ, ఆ ఒక్క మార్గమే ఉత్తమోత్తమ మయిన దని, ఇతర మార్గాలను తూలనాడుతూ విభేదాలను సృష్టించారు. కొన్నాళ్ళు మత పెద్దలు శాస్త్రాన్ని కాదన్నారు. శాస్త్రజ్ఞులను విపరీతమైన హింసకు గురి చేసారు. కొంత కాలము శాస్త్రజ్ఞులు మతాలు ఉత్త బూటకాలని, మతమ నే మత్తుమందు చల్లి ప్రజలను పెడత్రోవ త్రోవ పట్టి స్తున్నారని, మతాల పై దుమ్మెత్తిపోశారు. తత్వజ్ఞులలో ఎన్నో పంథాలు, ఎన్నో భేద భావాలు, పరస్పర ద్వేషాలు ఉండేవి. కాని నిష్పక్షపాతంగా గమనిస్తే అవన్నీ ఒక మహా వృక్షానికి ఉండే బహుశాఖలు మాత్రమే ని గోచరమవుతుంది. కనక దివ్యజ్ఞాన సమాజం ఈ భేద బావాలన్నీ సమసి పోయేందుకు, మత, శాస్త్ర, తత్వమును నిష్పక్షపాతంగా అధ్యయనం చేసి, అవి బోధించే సత్యమంతా ఒకటే అని తెలిసికొనేందుకు సభ్యుల ను ప్రోత్సహిస్తుంది. ఇట్లాంటి అధ్యయనం చేస్తూ అంతర్జాతీయ సభల్లో కలసిమెలసి మెలగడం ద్వారా సోదర భావం మరింత పటిష్టతలను పొందుతుంది. సహనము, సామరస్యత అధికమవుతుంది. విశాల దృక్పథం అలవడుతుంది.

